www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16 అనంతపురం
మంగళవారం 29 ఆగస్టు 2017



కొత్త బాస్..
సరికొత్త ని'బంధనాలు'

అంతా వారు
చెప్పినట్లుగానే..!

విఘ్నాధిపతికీ తప్పని విఘ్నాలు!
గణేశ్ ఉత్సవాల నిర్వహణపై పోలీసుల ఆంక్షలు
ఐదు రోజులకే ఉత్సవాలు ముగించాలని ఆదేశాలు
స్వేచ్ఛను హరిస్తున్నారని పోలీసులపై నిర్వాహకుల మండిపాటు



6

గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది గణేశ్ ఉత్సవాల నిర్వహణపై పోలీసుల ఆంక్షలు కొనసాగుతున్నాయి. నిమజ్జనం తేదీని పోలీసులే ఖరారు చేయడంతో యాడికిలో తప్పనిసరి పరిస్థితుల్లో నిర్వాహకులు మూడు రోజుల ముందుగానే విగ్రహాలను ఏర్పాటుచేశారు. ఇప్పుడు కణేకల్లులోనూ ఉత్సవాలపై గడువు విధించడంతో కమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిమజ్జనం సమయాన్ని కూడా వారే నిర్దేశిస్తుండడంతో మండిపడుతున్నారు.

ఆనందోత్సాహాలు

- నంద్యాలలో తెలుగుదేశం విజయంతో శ్రేణుల్లో జోష్
- జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు
- 2019లో టీడీపీదే అధికారమంటూ నినాదాలు



అనంతపురంలో ఎన్‌టీఆర్ విగ్రహం వద్ద విజయ నినాదాలు చేస్తున్న చంద్రదండు నాయకులు, కార్యకర్తలు

నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు. అనంతపురంలో చంద్రదండు ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి, స్వీట్లు పంచుకున్నారు. మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు.

12

టీడీపీలో నూతనోత్సాహం

చంద్రబాబు కష్టానికి నంద్యాల ప్రజల కానుక

16 మంత్రి కాలవ శ్రీనివాసులు

చీకటిపడేలోగా..
నిమజ్జనం చేద్దాం

శింగనమల చెరువులో ఏర్పాట్లు పూర్తి
తాడిపత్రి బస్టాండు వరకే ఊరేగింపులు
చిన్న ప్రతిమల నిమజ్జనం కోసం
ఆర్‌డీఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు
నేడు నగరంలో మద్యం దుకాణాల బంద్
యంత్రాంగం నిర్ణయాలకు సహకరించాలి
డీఎస్పీ మల్లికార్జున వర్మ

6

సర్వర్ కష్టాలు
తొలగేదెన్నడో..?

వరుసగా ఐదో రోజూ మొరాయింపు
తీవ్ర అవస్థలు పడ్డ రైతులు
ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు బంద్

16

ఖరీఫ్.. తప్పించడానికేనా..?

హెచ్చెల్సీకి నీటి విడుదలలో ఆలస్యం వెనుక రహస్యమిదే!
సెప్టెంబర్ 15 వరకు వేచి చూసే యోచనలో బోర్డు
70 టీఎంసీలు లభ్యమైతే ఆరుతడి సాగుపై స్పష్టత
80 శాతం వరకు వరి సాగు లేనట్లే..
సవాలుగా మారనున్న 9 టీఎంసీల నీటి విడుదల
ఆంధ్రా సరిహద్దు వరకు జలచౌర్యం కట్టడి ఎలా..
కర్ణాటక సహకారంపై అనుమానాలు
నేడు వెలువడనున్న కర్ణాటక అభిప్రాయం
మంత్రి కాలవ ఒత్తిడితో నీటి విడుదలకు చర్యలు



నీటిజాడలేని హెచ్చెల్సీ

రాయదుర్గం: తుంగభద్ర ఎగువ కాలువ(హెచ్చెల్సీ) ద్వారా జిల్లాకు నీటి విడుదలను ఆలస్యం చేయడం వెనుక ఖరీఫ్ సీజన్‌ను దాటించే యోచన ఉన్నట్లు తెలుస్తోంది. దీనివల్లనే జూలైలో విడుదల కావాల్సిన జలాలు ఆగస్టు నెల ముగుస్తున్నా విడుదల చేయలేదని భావిస్తున్నారు. ఇంకా ఇప్పటివరకు నీటి విడుదలపై స్పష్టత రాలేదు. ముఖ్యంగా తుంగభద్ర జలాశయంలో 70 టీఎంసీల వరకు నీరుంటే.. కనీసం ఆరుతడి పంటల సాగుపై స్పష్టత వచ్చే అవకాశము ంటుందని తెలుస్తోంది. జలాశయం ఎగువ ప్రాంతం లోని అగుంబె, శివమొగ్గ లాంటి చోట్ల

(మిగతా 6లో...)

'మీకోసం'కు తగ్గిన ఫిర్యాదులు




వినతులు స్వీకరిస్తున్న జేసీ రమామణి, అర్జీదారులు లేక వెలవెలబోతున్న కుర్చీలు

అనంతపురం కలెక్టరేట్: స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన జిల్లా స్థాయి మీకోసం కార్యక్రమానికి అర్జీల సంఖ్య తగ్గింది. ప్రతివారం 400కు పైగా అర్జీలు వచ్చేవి. ఈ వారం 339 మాత్రమే వచ్చాయి. ఇందులో 26 అర్జీలు ఇన్‌పుట్ సబ్సిడీ కోసమే ఉన్నాయి. ఫిర్యాదుదారులు తక్కువగా రావడంతో కలెక్టరేట్ ఆవరణ పలుచగా కనిపించింది. జేసీ రమామణి, జేసీ-2 ఖాజామొహిద్దీన్, డీఆర్ఓ మల్లీశ్వరి, యువజన సంక్షేమ శాఖాధికారి వెంకటేశం ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. తొలుత జేసీ రమామణి సమీక్షించారు. మీకోసంతోపాటు జన్మభూమి, సాధారణ రోజుల్లో వచ్చిన అర్జీలపైనా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కొన్ని శాఖల్లో గడువు దాటినా సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడ్డారు. ఆయా శాఖాధికారులు అప్రమత్తమై సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఈ విషయంలో ఎవరు నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధిత రైతు కుటుంబానికి నష్టపరిహారం ఇప్పించండి

రైతు నబీరసూల్ కుటుంబానికి కేపీటీసీఎల్ కంపెనీ ద్వారా నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌యూఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిప్పిరెడ్డి నాగార్జునరెడ్డి, కమిటీసభ్యులు భాస్కర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి జేసీని కోరారు. మడకశిర మండలం మేలవాయికి చెందిన రైతు నబీరసూల్ పొలం మీదుగా కర్ణాటకకు చెందిన హైటెన్షన్ విద్యుత్‌లైన్ వేశారన్నారు. నష్టపరిహారం ఇవ్వకపోవడంతో నిరసన తెలిపిన రైతులను విద్యుత్ తీగలతో క్రెయిన్ ద్వారా పైకి లాగారన్నారు. ఈ సమయంలో నబీరసూల్ కుమారుడికి వెన్నముక దెబ్బతినిందన్నారు. బెంగళూరులోని ఆస్పత్రిలో ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడన్నా రు. ఇప్పటికే రూ.5లక్షలకుపైగా ఖర్చు అయిందన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి పొలంలో విద్యుత్‌లైన్ వెళ్లినందుకు నష్టపరిహారం ఇవ్వడంతోపాటు రైతు కుమారుడి వెన్నెముక దెబ్బతినేందుకు కారణమైన కాంట్రాక్టర్ ద్వారా వైద్య ఖర్చులు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మా ఊరికి రోడ్డు వేయించండి

- అక్కంపల్లి గ్రామస్థుల వినతి

తమ ఊరికి రోడ్డు లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని పరిగి మండలం అక్కంపల్లి వాసులు జగదీష్, సుబ్బరాయుడు, మునిస్వామి, గణేష్ తదితరులు జేసీని కోరారు. తమ గ్రామానికి మట్టి రోడ్డులోనే వెళ్లాల్సి వస్తోందన్నారు. ఇదివరకే పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదన్నారు. దీని మూలంగా తమ గ్రామ ప్రజలు నానా అవస్థలు పడుతున్నారన్నారు. ఊటుకూరు నుంచి తమ గ్రామానికి తారు రోడ్డు వేయించి అవస్థలు తప్పించాలని కోరారు.

- తమ భూమిని తమ ఊరికి చెందిన వ్యక్తి దౌర్జన్యంగా ఆక్రమించుకున్నాడని రొళ్ల మండలం పిల్లిగుండ్లకు చెందిన రైతు వెంకటరమణప్ప జేసీకి ఫిర్యాదు చేశాడు. తన తండ్రి వెంకటేశయ్య నుంచి సర్వే నెంబర్ 108, 267-3లలో 7.26 ఎకరాల భూమి తన పేరుపై రాయించారన్నాడు. అప్పట్లోనే అడంగల్‌లో కూడా తన పేరు ఎక్కించారన్నాడు. అయితే తన తండ్రి అమ్మినట్లు నకిలీ డాక్యుమెంట్లు చూపిస్తూ తమ ఊరికి చెందిన వ్యక్తి దైర్జన్యం చేసి భూమి ఆక్రమించాడన్నాడు. తన పేరుపై పట్టాదారు పుస్తకం రాకుండా అడ్డుకుంటున్నారన్నాడు. విచారణ చేసి భూమిని తిరిగి దక్కేలా న్యాయం చేయాలని కోరాడు.

- తన కుమార్తె శిరిషకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ), లేదా గురుకుల పాఠశాలలో ఆరోతరగతి ప్రవేశం ఇప్పించి ఆదుకోవాలని ఓడీసీ మండలం కుసుమవారిపల్లికి చెందిన అంధుడు తిరుపాల్ జేసీని కోరాడు. తన భార్య కూడా అంధురాలేనని, పాటలు పాడుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నామని చెప్పాడు. తమ కుటుంబంపై దయ ఉంచి తన కుమార్తెకు కేజీబీవీ లేదా గురుకుల పాఠశాలలో ప్రవేశం కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరాడు.




అర్జీదారులు లేక ఖాళీగా కూర్చున్న అధికారులు, జనం లేని కౌంటర్లు

సౌదీలో మా తల్లిని హింసిస్తున్నారు

రక్షించి జిల్లాకు తీసుకు వచ్చేలా చర్యలు తీసుకోండి - మీకోసంలో కుమార్తెల వేడుకోలు

సౌదీలో పని చేసేందుకు వెళ్లిన తమ తల్లి అఫ్రోజ్ బేగంను అక్కడి వారు చిత్ర హింసలకు గురి చేస్తున్నారని అనంతపురం నగరం ఆజాద్ నగర్‌కు చెందిన అఫ్రోజ్ కుమార్తెలు సిమ్రాన్, నుజహత్ ఆవేదన చెందారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసంలో తమ తల్లి ఆధార్ కార్డులోని ఫొటోను చూపిస్తూ జేసీ ఎదుట కన్నీటి పర్యంతమయ్యారు. తమ తండ్రి అనారోగ్యంతో బాధపడుతున్నాడని, కుటుంబాన్ని పోషించేందుకు కదిరికి చెందిన ఏజెంట్ అజ్మీర్ ద్వారా ఏడాదిన్నర క్రితం సౌదీలోని రియాద్‌కు వెళ్లిందన్నారు. అక్కడ సౌదీలు ఆమెను చిత్ర హింసలకు గురిచేస్తున్నట్లు తమకు ఫోన్ ద్వారా తెలియజేసిందన్నారు. ఇంటికి వెళ్లిపోతానని ఆమె ఎంతగా బ్రతిమలాడినా.. 'మీ ఏజెంట్ రూ.3 లక్షలకు నిన్ను అమ్మేశాడు. అగ్రిమెంట్ అయిపోయే వరకు చెప్పిన పనులన్నీ చేయాల్సిందే'నంటూ వారు హింసిస్తున్నారని ఆవేదన చెందారు. తమ తల్లి ఆరోగ్యం పూర్తిగా క్షీణించిందని, సౌదీల నుంచి ఆమెను రక్షించి జిల్లాకు రప్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే ఆమెను అక్కడి వారు చంపేస్తారని ఆందోళన చెందారు.



బాధితురాలి కూతుళ్లు సిమ్రాన్, నుజహత్

పింఛన్ కోసం రెండేళ్లుగా తిరుగుతున్నా...

వికలాంగుడైన తన కుమారుడు వెంకటేశ్‌కు పింఛన్ ఇప్పించాలని రెండేళ్లుగా తిరుగుతున్నట్లు కొత్తచెరువు మండలం తలమర్లకు చెందిన శ్రీనివాసులు ఆవేదన చెందాడు. ఇదివరకే పలుమార్లు స్థానిక అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని వాపోయాడు. పేద కుటుంబానికి చెందిన తమపై దయ ఉంచి పింఛన్ ఇప్పించేలా చర్యలు తీ సుకోవాలని కోరాడు.



కుమారుడితో వచ్చిన శ్రీనివాసులు

11 నుంచి సమ్మేటివ్-1 పరీక్షలు

19 నుంచి అక్టోబర్ 2 వరకూ దసరా సెలవులు

అధికారికంగా ఉత్తర్వుల విడుదల

అనంతపురం అర్బన్: సమ్మేటివ్-1(క్వార్టర్లీ)పరీక్షలపై కొనసాగుతున్న సందిగ్ధానికి రాష్ట్ర విద్యాశాఖ తెరదించింది. సెప్టెంబర్ 11వ తేదీ నుంచి పరీక్షలు ప్రారంభమై 18న ముగియనున్నాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను విద్యాశాఖ డైరెక్టర్ సంధ్యారాణి అధికారికంగా విడుదల చేశారు. కాగా, సెప్టెంబర్ 19నుంచి దసరాసెలవులు మొదలై.. 30 వరకూ ఉంటాయి. అయితే అక్టోబర్ 1న ఆదివారం, 2న గాంధీ జయంతి కలిసి రావడంతో 3న పాఠశాలు పునఃప్రారంభంకానున్నాయి. ఈమేరకు జిల్లా విద్యాశాఖకు ఉత్తర్వులు అందాయి.

సమ్మేటివ్-1 పరీక్షల షెడ్యూల్ ఇదీ..

సెప్టెంబర్ 11న ఓరియంటల్, 12న తెలుగు, 13న హిందీ, 14న ఇంగ్లీష్, 15న లెక్కలు, 16న సైన్స్, 18న సోషియల్ పరీక్షలుంటాయి. ఉదయం, మధ్యాహ్నం పేపర్-1, పేపర్-2 పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది.

ఆలయ సమాచారం

కసాపురం



కసాపురంలోని శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు అభిషేకాలు, అలంకారాలు, పూజా కార్యక్రమాలు. 5 గంటలకు సర్వదర్శనం. మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన, మహా మంగళ హారతి. మంగళవారాన్ని పురస్కరించుకుని మధ్యాహ్నం ఆలయం మూసివేత ఉండదు. సాయంత్రం స్వామి వారిని ఒంటె వాహనంపై ఊరేగిస్తారు. రాత్రి శ్రీ సీతారామ లక్ష్మణ సహిత ఆంజనేయ స్వామి ఉత్సవ మూర్తులను పల్లకీలో కొలువుదీర్చి ప్రాకారోత్సవాన్ని నిర్వహిస్తారు. రాత్రి 8 గంటలకు మహామంగళ హారతి.

ఖాద్రి

శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో 29 మంగళవారం ఉదయం 5.30 గంటల నుంచి 7 గంటల వరకు శ్రీవారి దర్శనం. 7.30 గంటల నుంచి 10 గంటల వరకు అభిషేకాలు. 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శ్రీవారి దర్శనం. సాయంత్రం 4.30 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు శ్రీవారి దర్శనం ఉంటుంది.



నలుగురు డీటీలకు ప్రమోషన్

అనంతపురం కలెక్టరేట్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో పనిచేస్తున్న నలుగురు డిప్యూటీ తహసీల్దార్లకు ఉద్యోగోన్నతి లభించింది. ఈ మేరకు సోమవారం విజయవాడలో సీసీఎల్‌ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన డీపీసీలో నిర్ణయం తీసుకున్నారు. ఉరవకొండ డీటీ అనిల్‌కుమార్, డీఎస్‌ఓ కార్యాలయ డీటీ జయరామప్ప, అమరాపురం డీటీ రామశేఖర్, డ్వామాలో పనిచేస్తున్న రామాంజనేయులురెడ్డి తహసీల్దార్లుగా ప్రమోషన్ పొందిన వారిలో ఉన్నారు. కాగా, ఇటీవల తహసీశీల్దార్ల పదోన్నతుల కోసం డీపీసీ నిర్వహించారు. దీంతో జిల్లాలో మరో మూడు తహసీల్దార్ పోస్టులు ఖాళీ కానున్నాయి. ఈ నేపథ్యంలో పదోన్నతుల జాబితాలోని మిగిలిన ముగ్గురు డిప్యూటీ తహసీల్దార్లు ఓబన్న, నారాయణ, భాస్కర్‌నారాయణకు మరో వారం రోజుల్లోగా తహసీల్దార్లుగా పదోన్నతులు లభించే అవకాశం ఉన్నట్లు ఆశాఖ వర్గాలు పేర్కొంటున్నాయి.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి రూ.13.75 కోట్ల మంజూరు

- ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్



ఉరవకొండ: ఉరవకొండ మేజర్ పంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు రూ.13.75 కోట్లు మంజూరైనట్లు ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్ సోమవారం ఫోన్ ద్వారా ఆంధ్రజ్యోతికి తెలిపారు. పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ స్కీం కింద 55 కిలో మీటర్ల మేర అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. జీఓ నెంబరు 568 ద్వారా ప్రభుత్వం నిధులు విడుదల చేసిందన్నారు. కౌకుంట్లకు నిధులు మంజూరు కాగా.. మేజర్ పంచాయతీని దృష్టిలో ఉంచుకుని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కోసం నిధులు మంజూరు చేయించానన్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. నిధులు మంజూరు చేసినందుకు పంచాయతీరాజ్ శాఖ మంత్రి నారా లోకేశ్‌కు ధన్యవాదాలు తెలిపారు. పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు.

నిధులు మంజూరు చేసినందుకు మంత్రి, ఎమ్మెల్సీకి ధన్యవాదాలు

మేజర్ పంచాయతీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీనిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసినందుకు మంత్రి నారా లోకోశ్, ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్‌కు సర్పంచు నర్రా సుజాత ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్సీ ప్రత్యేక చొరవతీసుకుని నిధులు మంజూరు చేయించారన్నారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ఎన్‌ఆర్‌ఈజీసీ కింద 70 శాతం, 14వ ఆర్థిక సంఘం నుంచి 10 శాతం, పంచాయతీ రాజ్ కమిషన్ నుంచి 20 శాతం నిధులు ఖర్చు చేయనున్నామన్నారు.

గేట్, జీప్యాట్ అభ్యర్థులకు ముగిసిన ఎంటెక్ కౌన్సెలింగ్

జేఎన్‌టీయూ: గేట్, జీప్యాట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఎంటెక్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన కౌన్సెలింగ్ సోమవారంతో ముగిసినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం నాటి కౌన్సెలింగ్‌కు 30 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. ఏపీ పీజీ ఈసెట్‌లో అర్హత సాధించిన వారికి ఎంసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్ 1 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

ఎంటెక్ స్పాన్సర్డ్ సీట్ల దరఖాస్తు గడువు పొడిగింపు

జేఎన్‌టీయూ: అనంతపురం జేఎన్‌టీయూలో ఎంటెక్, ఎంఫార్మసీ.. 2017-18లో స్పాన్సర్డ్ కేటగిరీ కింద చేరడానికి దరఖాస్తు గడువు సెప్టెంబర్ 11 వరకూ పొడిగించినట్లు అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

ముగ్గురు తహసీల్దార్లకు ప్రమోషన్లు

అనంతపురం కలెక్టరేట్: జిల్లాకు చెందిన ముగ్గురు తహసీల్దార్లకు డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగోన్నతి లభించింది. సోమవారం ప్రభుత్వం ఆమోదం తెలిపింది. త్వరలో జిల్లా యంత్రాంగానికి ఉత్తర్వులు అందే అవకాశం ఉంది. తహసీల్దార్లు రామకృష్ణారెడ్డి, సుధారాణి, హైకోర్టులో పనిచేస్తున్న తహసీల్దార్ పద్మావతి డిప్యూటీ కలెక్టర్లుగా ప్రమోషన్లు పొందారు.

వైద్య సేవలే లక్ష్యంగా పని చేయండి

- విధుల్లో సమయపాలన పాటించండి
- ఓపీలో అపరిశుభ్రత ఉంటే ఎలా..?
- వివరాల నమోదులో నిర్లక్ష్యం చేయకండి
- జిల్లా ట్రెయినీ కలెక్టర్ వెంకటేశ్వర్





ఆసుపత్రిలో రికార్డులు పరిశీలిస్తున్న ట్రైనీ కలెక్టర్, అనంతరం వైద్య సేవలపై డాక్టర్లతో ఆరా తీస్తూ...

అనంతపురం వైద్యం: స్థానిక ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో రోగులకు సకాలంలో వైద్యసేవలందించడమే లక్ష్యంగా ప్రతిఒక్కరూ పనిచేయాలని జిల్లా ట్రెయినీ కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన సర్వజనాస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత ఆయన ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్ వెంకటేశ్వరావుతో కలిసి ఓపీ విభాగాల్లో వైద్యసేవలు, రికార్డులను పరిశీలించారు. కొన్ని ఓపీల్లో అపరిశుభ్రత.. మరికొన్నింటిలో ఎక్కడ పడితే అక్కడ వైద్య పరికరాలు, వంట సామగ్రి పడి ఉండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులందరూ విధుల్లో సమయపాలన పాటించాలన్నారు. ఓపీలు, వార్డుల్లో రోగులు, తదితర వివరాల నమోదులో ఎలాంటి నిర్లక్ష్యం చేయరాదన్నారు. వైద్యం, వసతులు, ఎక్స్‌రే, స్కానింగ్ వంటి సేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. విధుల్లో ఎవరు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా తగిన చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి సూపరింటెండెంటును అదేశించారు. ప్రతిఒక్కరూ బయోమెట్రిక్ పాటిస్తూ అంకితభావంతో పనిచేసేలా చూడాలన్నారు. మందుల కొరత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎంఓ విజయమ్మ, ఆర్థోవిభాగం హెచ్ఓడీ జయచంద్రారెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న, ఆయా విభాగాల హెచ్ఓడీలు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్స్ కోసం దరఖాస్తుల ఆహ్వానం : డీఈఓ

అనంతపురం అర్బన్: నేషనల్ మీన్స్ మెరిట్ స్కాలర్‌షిప్స్(ఎన్ఎంఎంఎస్) కోసం విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈఓ లక్ష్మీనారాయణ, ఏసీ గోవిందు నాయక్ తెలిపారు. ఈ పరీక్ష రాయడానికి ప్రభుత్వ, జిల్లాపరిషత్, మున్సిపల్, ఎయిడెడ్, ఆదర్శ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలు ww-w.-bea-d-p.o-rg వెబ్‌సైట్ ద్వారా తెలుసుకోవచ్చునన్నారు. అయితే జనరల్, బీసీ విద్యార్థులు రూ.100లు, ఎస్సీ,ఎస్టీ, పీహెచ్ కేటగిరీ విద్యార్థులు రూ.50లు చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సెప్టెంబర్ 18లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని 20లోగా ఎస్‌బీఐలో పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ప్రింట్ నామినల్ రోల్స్, ధృవపత్రాలను సెప్టెంబర్ 22న జిల్లా కార్యాలయంలో హెచ్ఎంలు అందించాలని డీఈఓ ఆదేశాలు జారీచేశారు.

ఎన్‌టీఎస్ఐకీ..

ఈ ఏడాది నవంబర్ 5న జరగనున్న ఎన్‌టీఎస్ఈ పరీక్షకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీఈఓ తెలిపారు. ఇందుకు పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు మాత్రమే అర్హులన్నారు. జిల్లాలోని అన్ని గుర్తింపు పొందిన విద్యాసంస్థలు, కేంద్రీయ విద్యాలయాలు, సీబీఎస్ఈ, ఐసీఎస్ఈల నుంచి గుర్తింపు పొందిన విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థులు అర్హులన్నారు. పరీక్ష ఫీజు రూ.200లు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సెప్టెంబర్ 18లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 20లోగా పరీక్ష ఫీజు (చలానా) కట్టాల్సి ఉం టుందన్నారు. 22న జిల్లా కార్యాలయంలో అందజేయాలని డీఈఓ తెలిపారు.

రేపు గ్రిగ్స్ పోటీలపై సమావేశం

అనంతపురం అర్బన్: జిల్లా సెకండరీ పాఠశాలల అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 30న గ్రిగ్స్ పోటీలపై పీడీ, పీఈటీలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు సంఘం జిల్లా సెక్రటరీ నరసింహారెడ్డి తెలిపారు. స్థానిక కృష్ణకళామందిర్‌లో సమావేశం ఉంటుందన్నారు. ఆర్జేడీ ప్ర తాప్‌రెడ్డి, డీఈఓ లక్ష్మీనారాయణ, ఆర్ఐటీఈ రామకృష్ణ, డిప్యూటీ డీఈఓలు హాజరవుతారన్నారు. గ్రిగ్స్ పోటీల షెడ్యూల్ ఖరారు చేస్తారన్నారు. జిల్లాలోని అన్ని యాజమాన్యాల పాఠశాలల పీడీలు, పీఈటీలు తప్పనిసరిగా సమావేశానికి హాజరుకావాలని కోరారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం



సమావేశంలో మాట్లాడుతున్న పర్యవేక్షణాధికారి విజయ్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్: ప్రకృతి వ్యవసాయం లాభదాయకమని ఆ వ్యవసాయం సలహాదారుడు విజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఏఎఫ్ ఎకాలజీ సెంటర్‌లో ప్రకృతి వ్యవసాయం సాగు, పురోగతిపై సోమవారం సంబంధిత అధికారులు, రైతులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా వేరుశనగ, ఇతరపంటలు సాగు చేసే రైతులతో ఆయన ముఖా ముఖిగా మాట్లాడారు. సాధారణ సాగు, ప్రకృతి వ్యవసాయం ఆచరణలో వారి అనుభవాలడిగి తెలుసుకున్నారు. సాధారణ సాగుతో పోలిస్తే ప్రకృతి వ్యవసాయంలో ఖర్చులు తగ్గాయని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. అనంతరం విజయ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయాన్ని మరింతగా విస్తృతం చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించడంపై చొరవచూపాలన్నారు. కార్యక్రమంలో జేసీ-2 ఖాజామొహిద్దీన్, జేడీఏ శ్రీరామమూర్తి, ఆత్మా పీడీ నాగన్న, పలువురు వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

పామిడి : మండలంలో వేరుశనగ పంటను సాగుచేయని రైతులకు ప్రత్యామ్నాయ పంటల సాగుకు వంద శాతం రాయితీతో విత్తనాలు అందజేస్తున్నట్లు వ్యవసాయాధికారి మల్లీశ్వరి పేర్కొన్నారు. పెసలు, అలసంద, ఉలవ విత్తనాలతో పాటు సూక్ష్మపోషకాలైన జింక్, జిప్సం, బోరాన్ కూడా అందజేస్తామన్నారు. వీటితో పాటు విత్తనశుద్ధి మందు టీ విరిడే, ఫిరమోన్ ట్రాప్స్ ఇస్తామన్నారు. విత్తనశుద్ధి మందుకు రైతులు రూ.100లు అందజేయాలన్నారు.

విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, తీసుకొని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

అభివృద్ధికే ఓటు

నంద్యాలలో టీడీపీ గెలుపుపై ఎమ్మెల్యే జితేంద్రగౌడు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జితేంద్ర గౌడు

గుంతకల్లు: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసే నంద్యాల ఓటర్లు తమ పార్టీ అభ్యర్థిని గెలిపించారని గుంతకల్లు ఎమ్మెల్యే జితేంద్రగౌడు పేర్కొన్నారు. సోమవారం ఉదయం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపే నాయకుడు చంద్రబాబే అని నమ్మి 2014 ఎన్నికల్లో టీడీపీని గెలిపించారని, ఇప్పుడు కూడా ఆయన చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాల ఓటర్లు తమ పార్టీని ఆదరించారని పేర్కొన్నాడు. వైసీపీ నాయకుడు జగన్ తన స్థాయిని మరచి చిల్లరగా వ్యవహరించినందుకే భారీ ఓట్ల తేడాతో ఆ పార్టీ ఓటమి పాలైందన్నారు. నంద్యాల పట్టణంలో ముస్లిం, క్రిస్టియన్ ఓటర్లు ఎక్కువగా ఉన్నారని, వారు ఓటేస్తే సునాయాసంగా గెలిచి తీరుతాననే గుడ్డి నమ్మకంతో జగన్ విర్రవీగాడని, కానీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాన్ని చూసి సంతృప్తి చెందిన మైనార్టీలు టీడీపీకి ఓట్లేసి గెలిపించారని వెల్లడించారు.

మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్‌గౌడు మాట్లాడుతూ చంద్రబాబు నాయకత్వాన్నే జనం కోరుకుంటున్నారన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం ఎదుట టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం నుంచి పట్టణంలో ప్రధాన రహదారిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడు, టీడీపీ అధ్యక్షుడు బండారు ఆనంద్, కార్యదర్శి గుజరీ మహమ్మద్ ఖాజా, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఇజంతకర్ చంద్రశేఖర్, సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు పాల మల్లికార్జున, కౌన్సిలరు ఆమ్లెట్ మస్తాన్ యాదవ్, నాయకులు రామప్ప చౌదరి, తెలుగు యు వత పట్టణ అధ్యక్షుడు లక్ష్మయ్య యాదవ్, తలారి మస్తానప్ప, ఆటో ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సంబరాలు


సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

గుత్తి: నంద్యాల ఉప ఎన్నికల్లో తమ పార్టీ గెలుపుపై స్థానిక టీడీపీ నాయకులు సోమవారం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద పెద్దఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరభద్రయ్య, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ శ్రీనివాసయాదవ్, పట్టణ అధ్యక్షుడు రవిశంకర్ గౌడ్, కార్యదర్శి భాస్కర్‌స్వామి, మండల కన్వీనర్ బర్దీవలి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దిల్‌కా శీన, టౌన్‌బ్యాంకు అధ్యక్షుడు అబ్దుల్ జిలాన్, నాయకులు క్రిష్టా, కౌన్సిలర్లు సుంకన్న పాల్గొన్నారు.

పామిడిలో అంబరాన్నంటిన సంబరాలు

పామిడి : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ విజయకేతనం ఎగురవేయడంతో పామిడిలో తెలుగు తమ్ముళ్ల సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. బాణసంచా పేల్చారు. మండల పరిషత్ కార్యాల యంలో ఎంపీపీ గుర్రం సుమిత్రమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. పట్టణంలో టీడీపీ జెండాలు ద్విచక్రవాహనాలకు కట్టి నాయకులు, కార్యకర్తలు బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా, మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మామోహన్‌కృష్ణ, శ్రీరాములు, నాయకులు గుర్రంనారాయణస్వామి, నల్లబోతుల శ్రీనివాసులు, రామయ్య, మారుతిరెడ్డి, విజయభాస్కర్, హుసేన్‌పీరా, జాఫర్, రఫీ, బాబా, రంగముని, టపాల్, తాజ్, సుంకప్ప, తిమ్మప్ప, సూరి, విశ్వరూపాచారి, సుబ్బు, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

గుంతకల్లు: స్థానిక ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ విజయవాడకు వెళ్లారు. మంగళవారం ప్రజలు, కార్యకర్తలకు అందుబాటులో ఉండరు.

కూరగాయల ధరలు



కిలో.. టమోట రూ. 30, మిరప రూ. 20, బీరకాయ రూ. 30, ఉర్లగడ్డ రూ. 20, వంకాయ రూ. 30, బెండకాయ రూ. 20, క్యారెట్ రూ. 50, ఉల్లిగడ్డ రూ. 40

సినిమా గైడ్

గుంతకల్లు

వాసవి : జయ జానకి నాయక
చైతన్య : అర్జున్‌రెడ్డి
కేపీఎస్: నేనే రాజు నేనే మంత్రి

గుత్తి

అమృత్: నేనే రాజు నేనే మంత్రి
కేపీఎస్ : జయ జానకి నాయక

పామిడి

మంజు: ఆనందో బ్రహ్మ
హనుమాన్ : జయ జానకి నాయక

రూ.17వేలు పలికిన వినాయకుడి లడ్డూ


లడ్డూను వేలం వేస్తున్న దృశ్యం

పామిడి: పట్టణంలోని పాండురంగస్వామి దేవాలయం వద్ద భావసార క్షత్రియుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లాల్ బాగ్‌ఛారాజా వినాయక విగ్రహం లడ్డు వేలంపాటలో రూ.17,100లు పలికింది. పామిడికి చెందిన జవళ్‌కర్ శ్రీనివాసరావు ఈ లడ్డూను సొంతం చేసుకున్నారు. గతేడాది కంటే ఈ ఏడాది రూ.వెయ్యి అదనంగా పలికింది. ప్రతి ఏడాది లడ్డూను వేలం వేయడం ఆనవాయితీ వస్తోందని వారు తెలిపారు. లడ్డూను సొం తం చేసుకున్న వారందరికీ శుభాలు కలుగడంతో లడ్డూ వేలంలో ప్రతి ఏడాది పోటీ పెరుగుతోందన్నారు.

నష్ట పరిహారం అందలేదని మీకోసంలో వినతి


వినతి పత్రాన్ని అందజేస్తున్న రజాపురం గ్రామ రైతులు

గుత్తి: నాలుగులేన్ల రహదారికి భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం అందలేదని రజాపురం గ్రామ రైతులు సోమవారం తహసీల్దారు కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దారు మునివేలుకు ఫిర్యాదు చేశా రు. భూములు కోల్పోయిన రజాపురం గ్రామానికి చెందిన 19 మంది రైతులకు రెండవ విడతగా మూడు రోజుల్లోపు నష్ట పరి హారం చెల్లిస్తామని హామీ ఇచ్చి ఏడాది కావస్తున్నా ఇంత వరకు చెల్లించలేదని రైతులు నాగరాజు, సంజీవ, బాషా తదితరులు వినతి పత్రాన్ని అందజేశారు.

నేడు కసాపురంలో
ఆలయ హుండీ లెక్కింపు

గుంతకల్లురూరల్: మండలంలోని కసాపురం శ్రీనెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ ముత్యాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు, సర్పంచు, పోలీసు అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

యువకుల సేవా గుణం

అనారోగ్యంతో ఉన్న మహిళను ఆసుపత్రికి తరలింపు


మహిళకు కొబ్బరి నీళ్లు తాపుతున్న యువకులు

గుంతకల్లుటౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు పట్టణానికి చెందిన ముగ్గురు యువకులు ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించారు పట్టణంలోని వాసవి సర్కిల్‌లో వర్షంలో తడుస్తూ తీవ్ర జ్వరంతో కదలేని స్థితిలో ఉన్న ఆమెను గనించిన వెంకట రాఘవేంద్ర ప్రసాద్, ఎం రామాంజనేయులు, మరో యువకుడు స్పందించి ఆమెకు ఉపశమన చర్యలు చేసి 108 వాహనం ద్వారా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆమె వివరాలు అడగగా కర్ణాటక రాష్ట్రం పావగడ పట్టణమని, కుటుంబ గొడవల కారణంగా మూడేళ్ల కిత్రం ఇళ్లు వదిలి వచ్చి గుంతకల్లులో భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్టు తెలిపింది.

ప్రజా సమస్యలపై సీపీఎం జీపుజాతా


గుంతకల్లులో జీపుజాతా ప్రచారం సందర్భంగా ప్రసంగిస్తున్న సీపీఎం నాయకుడు శ్రీనివాసులు

గుంతకల్లు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం సీపీఎం చేపట్టిన జీపుజాతా సోమవారం గుంతకల్లుకు చేరుకుంది. 60 అడుగుల రోడ్డులోని సీపీఎం కార్యాలయం వద్దకు చేరుకున్న ఈ జీపు జాతా మండల పర్యటనను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీఎం డివిజన్ కార్యదర్శి డీ శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటబాట పట్టాలని తమ పార్టీ నిర్ణయించుకుని రైతులను జాగృతం చేయడానికి ఈ జీపుజాతా కార్యక్రమాన్ని చేపట్టామని తెలియ జేశారు. గుంతకల్లు నియోజకవర్గంలోని అన్ని చెరువు లకూ హంద్రీనీవా నీటి కేటాయింపు చేయాలని, పంట పరిహారం, బీమా క్లెయింలను రైతుల ఖాతాల్లో వేయా లని, కరువు సహాయక చర్యలను చేపట్టాలని, ఉపాధి పనులు 200 రోజులకు తగ్గకుండా కల్పించి రూ. 200 ల కూలి ఇవ్వాలని, రైతు వలసలను, ఆత్మహత్యలను ఆపడానికి నిర్మాణాత్మక చర్యలను చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాసులు, సీపీఎం నాయకుడు మారుతీ ప్రసాద్, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

గుత్తి: సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతా సోమవారం గుత్తికి చేరుకుంది. పట్టణంలోని గాంధీ స ర్కిల్లో సీపీఎం డివిజన్ సభ్యుడు మారుతి మాట్లా డుతూ పట్టణంలోని జడ్‌వీరా రెడ్డి కాలనీ, కర్నూలు రోడ్డులోని సర్వేనెంబరు 570లో పేదలకు పట్టాల ఇవ్వాలని, బసినేపల్లిలో దళితులకు సంబంధించి ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ఈ నెల 31వ తేదీన తహసీల్దారు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కార్యదర్శి సునీత, ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు రమేశ్, సీపీఎం నాయకులు మల్లికార్జున, నిర్మల, రామకృష్ణ, శ్రీదేవి పాల్గొన్నారు.

పామిడి: కరువుతో ప్రతి ఏడాది రైతాంగం సంక్షోభంలోకి కూరుకుపోతోందని సీపీఎం డివిజన్ నాయకుడు మారుతీప్రసాద్ పేర్కొన్నారు. రైతాంగ సంక్షోభంపై సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన జీపుజాతా సోమవారం పామిడికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన అన్ని పంటల ధరలు పాతాళానికే పరిమితమయ్యాయన్నారు. వ్యాపారులు మాత్రం వాటి ధరలను అమాంతం పెంచేసి సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నారన్నారు. పంటల కు కనీస మద్దతు ధర కల్పించే చట్టాన్ని కేంద్ర ప్రభు త్వం తీసుకురావాలన్నారు. రైతు రుణాలన్నీ మాఫీ చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం గుత్తి, పామిడి నాయకులు రామచంద్ర, మల్లికార్జున, హనిమిరెడ్డి, ముత్యాలు, బోగిరెడ్డి, చంద్రమోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ సమావేశం

గుత్తి: గుత్తి పురపాలక సంఘం సాధారణ కౌన్సిల్ సమావేశం మంగళవారం ఉదయం 10-30 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇబ్రహీంసాబ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డు సమస్యలు, అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చిస్తారని, అధికారులు, కౌన్సిలర్లు హాజరుకావాలని కోరారు.

బాల్య వివాహాలపై అవగాహన సదస్సు

విడపనకల్లు: స్థానిక ఐకేపీ కార్యాలయంలో బాల్య వివాహాలపై అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా సంఘాలకు అవగాహనా సదస్సును సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దారు శంకరయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికలు అనేక విధాల నష్టపోతారన్నారు. 18 సంవత్సరాలు నిండిన తరువాతనే వివాహం చేయాలన్నారు. ఎంపీడీఓ షకిలాబేగం మాట్లాడుతూ బాలికలకు చిన్న వయసులో వివాహం చేయడం వల్ల శరీరక ఎదుగుదల, ఆలోచనా శక్తి తక్కువగా ఉండటం వల్ల ప్రసవ సమయంలో తల్లీబిడ్డ మరణించే అవకాశముంటుందన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీదేవి, ఏపీఎం రామేశ్వరరెడ్డి, ఏఎస్‌ఐ మహమ్మద్ రఫి, ఐకేపీ, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

రైతు సదస్సు విజయవంతం కోసం గ్రామాల్లో పర్యటన

గుంతకల్లురూరల్: రైతు సదస్సును విజయవంతం చేయాలని కోరు తూ మండలంలోని నాగసముద్రం, గుర్రబ్బాడు, దోనిముక్కల, నెలగొండ, వెంకటాంపల్లి తదితర గ్రామాల్లో సీపీఐ జిల్లా కార్యదర్శి జగదీష్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంతకల్లు మీదుగా హంద్రీనీవా కాలువ పోతున్నప్పటికీ గుంతకల్లు మండల రైతులకు ఏమాత్రం ఉపయోగం లేకుండా పోయిందన్నారు. హంద్రీనీవా కృష్ణజలాలను రాగులపాడు వద్ద లిఫ్ట్ ద్వారా మళ్లించుకోవడం మన హక్కుగా భావించాలన్నారు. లేకపోతే మండలంలోని భూములు బీళ్లుగా మిగిలి పోతాన్నారు. మంగళవారం గుంతకల్లు పట్టణంలోని బీరప్ప సర్కిల్ వద్ద ఉన్న కల్యాణమండపంలో జరిగే రైతు సదస్సుకు పెద్ద ఎత్తున రైతులు తరలి రావాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు గోవిందు, వీరభద్రస్వామి, ఎస్ఎండీ గౌస్, మహేశ్, ఓబులేశు, రైతు సంఘం నాయకులు మందాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

గ్యారేజీ కార్మికులపై వేధింపులు మానుకోవాలి


గేట్‌మీట్‌ను నిర్వహిస్తున్న నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు

గుంతకల్లుటౌన్: స్థానిక ఆర్టీసీ డిపోలో గ్యారేజీ కార్మికులపై అధికారుల వేధింపులు మానుకోవాలని ఎన్ఎంయూ జోనల్ నాయకుడు ఎస్వై స్వామి పేర్కొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో వద్ద సోమవారం గేట్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కండక్టర్ టికెట్ మిస్ అయితే సస్పెండ్ చేస్తారని, కానీ విద్యార్థుల బస్ పాసులు గోల్‌మాల్ జరిగితే వీటిపై విచారణ జరగలేదన్నారు. డిపోలో కార్మికులపై దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎంయూ జోనల్ కార్యదర్శి రాము, గ్యారేజీ కార్యదర్శి నాగరాజు, నాయకులు హనుమంతు, నరసింహులు, గోవిందమ్మ, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లను త్వరగా పూర్తి చేయండి : ఎంపీడీఓ

పామిడి: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నిర్మిస్తున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీఓ రమేష్‌నాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆయన చాంబర్‌లో అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణాల అసంపూర్తిపై ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ చంద్రమోహన్, ఏఈలు దీపిక, మధుసూదన్, ఏపీఓ తులసీప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి అదృశ్యంపై కేసు

పామిడి : పట్టణంలోని కటికవీధికి చెందిన కే మహేష్(36) అనే యువకుడు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందిందని ఎస్‌ఐ రవిశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్‌ఐ తెలిపిన మేరకు... ఈనెల 19న పట్టణంలోని పోలీసు కాంప్లెక్స్‌లోని ఓ వ్యాపార దుకాణానికి రంగులు వేసేందుకు మహేష్ వెళ్లాడన్నారు. మరో పెయింటర్ అల్తాఫ్ తన ద్విచక్రవాహనంపై కటికవీధిలో వదిలాడన్నారు. ఇంటికి వెళ్లకుండా అదృశ్యమయ్యాడన్నారు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లను వెదికినా ఆచూకీ లభించకపోవడంతో తమ్ముడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రాయితీ రుణాలకు విశేష స్పందన


ఇంటర్వ్యూలను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీరా

పామిడి: నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం రాయితీ రుణాలకు నిర్వహించిన ఇంటర్వ్యూలకు విశేష స్పందన లభించింది. 2017 - 18 సంవత్సరానికి సంబంధించి ఉదయం కాపు, బీసీ, మైనార్టీలకు, మధ్యాహ్నం ఎస్సీ, ఎస్టీలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కాపులకు 70, బీసీలకు 40, మైనార్టీలకు 24, ఎస్సీలకు 104, ఎస్టీలకు 7 యూనిట్లు మంజూరైనట్లు కమిషనర్ నాసీర్‌హుసేన్ తెలిపారు. ఇంటర్వ్యూలను మున్సిపల్ చైర్మన్ దూదేకుల గౌస్‌పీరా పరిశీలించారు. ఇంటర్వ్యూలకు అభ్యర్థులు భారీగా రావడంతో నగర పంచాయతీ కార్యాలయ ఆవరణం కిక్కిరిసిపోయింది.

అర్ధంతరంగా ఆగిన నిర్మాణాలు


ఓబులాపురంలో నిలిచిపోయిన అంగన్‌వాడీ భవన నిర్మాణపు పనులు


ప్రమాదకరంగా మారిన గుంతలు

నిధుల కొరతతో మధ్యలోనే వదిలేసిన కాంట్రాక్టర్లు

గ్రామాల్లో ప్రమాదకరంగా మారిన గుంతలు

గుంతకల్లురూరల్: మండలంలో ప్రారంభమైన అంగన్‌వాడీ భవన నిర్మాణాలు నిధుల కొరతతో ఆగిపోయాయి. మండలానికి 2016లో 17 అంగన్‌వాడీ భవనాలు మంజూరయ్యాయి. వీటిని ఆరు నెలల్లో పూర్తి చేయాలన్న లక్ష్యంతో పనులు అట్టహాసంగా ప్రారంభించారు. ఒక్కొక్క భవనానికి రూ. 7లక్షలతో పనులు చేపట్టారు. ఇందులో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 5లక్షలు, ఐసీ డీఎస్ కింద రూ. 2 లక్షలు మొత్తం రూ. 7లక్షల వ్యయంతో మండలంలో 15 అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు ప్రారంభించారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులు మినహా ఐసీడీఎస్ నిధులు సంవత్సరమైనా మంజూరు కాలేదు. దీంతో ఎక్కడి పనులు అక్కడే కాంట్రాక్టర్లు నిలిపివేశారు. కనీసం నిర్మాణాలు చేసి న పనులకు క్యూరింగ్ కూడా చేయడం లే దు. మండలంలోని దోసలుడికి, నాగసముద్రం గ్రామాలలో చేపట్టిన అంగన్‌వాడీ భవనాలకు స్థల సేకరణ జరుగలేదు. ఇక మిగిలిన అంగన్‌వాడీ భవనాలు బేసిమట్టం నుంచి లెంటిల్ స్లాబ్ వరకూ పనులు జరిగాయి.

ప్రమాదకరంగా మారిన భవనం గుంతలు

ములకలపెంటతండాలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాన్ని పగులగొట్టి దాని స్థానంలో నూతన భవనాన్ని నిర్మించడానికి ఏడాది కిందట ఇళ్ల మధ్యలో బేసిమట్టం వేయడానికి ఓ కాంట్రాక్టర్ పిల్లర్ల కోసం 5 అడుగుల లోతు గుంతలు తవ్వి వదిలేశాడు. దీంతో ఈ గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఈ విషయాన్ని పలుమారు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఇళ్ల మధ్య ప్రమాదకరంగా మారిన అంగన్‌వాడీ భవనాన్ని వెంటనే పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోని ఒక గదిలో పాలబడిని నిర్వహిస్తున్నారు. అయితే పాఠశాల ఉపాధ్యాయులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో 21 మంది చిన్నారులను పాలబడికి ఎక్కడకు పంపాలో తెలియడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిధులు మంజూరైన వెంటనే ప్రారంభిస్తాం : లక్ష్మీనారాయణ, మండల ఇంజనీర్

నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ. 5 లక్షల మంజూరవుతున్నాయి. కాని ఐసీడీఎస్ నిధులు మంజూరు కావడం లేదు. దీంతో అంగన్‌వాడీ భవనల నిర్మాణపు పనులు ఆలస్యం అవుతున్నాయి.

యువతి ఆత్మహత్యాయత్నం

గుత్తిరూరల్: కర్నూలు జిల్లా తుగ్గిలి మండలం ఉప్పర్ల గ్రామానికి చెందిన నాగలక్ష్మి అనే మహిళ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈమె కొంతకాలంగా కడుపునొప్పితో బాధపడుతుండేదని బంధువులు తెలిపారు. కడుపు నొప్పి ఎక్కువ కావడంతో ఇంట్లో ఎవ్వరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. అపస్మార స్థితిలో పడి ఉన్న ఆమెను గమనించిన బంధువులు గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రస్తా సమస్య పరిష్కరించాలంటూ వినతి

బెళుగుప్ప : తమ పొలాలకు వెళ్లే రస్తా సమస్యను పరిష్కరించాలంటూ రామసాగరం రైతులు లక్ష్మిదేవి, చెన్నప్పరెడ్డి మీకోసంలో తహసీల్దార్‌కు విన్నవించారు. రిజర్వాయర్ వద్ద ఉన్న 339, 340సర్వేనెంబర్లలో 6ఎకరాల పొలం ఉండగా, సమీప పొలాల రైతులు వారి పొలం గుండా తమ పొలంలోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని వాపోయారు. వీటితో పాటు బియ్యం కార్డుకు 1, సర్వేకు 3, వెబ్‌ల్యాండ్‌కు 2, ఇంటి పట్టాలకు 7అర్జీలు వచ్చాయన్నారు. ఎంఈఓ తిరుపాల్‌రెడ్డి, సీఎస్‌డీటీ బాలమ్మ, ఏపీఎం నాగేంద్ర, ఏపీఓ గో పాల్, హెడ్ కానిస్టేబుల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

వజ్రకరూరు: స్థానిక తహసీల్దారు కార్యాలయంలో సోమవారం మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. పందికుంట గ్రామానికి తాగునీటిని సరఫరా చేయాలని, పించన్లు, నూతన రేషన్ కార్డు, జింకల నుంచి పంటలను కాపాడాలని వినతులు అందినట్లు తహసీల్దారు ఆదిలింగయ్య తెలిపారు. మొత్తం ఆరు వినతులు అందాయని వాటిని త్వరలో పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ షౌకత్ అలీ, ఎంపీ డీఓ పజాషవా, ఈఓఆర్డీ మద్దిలేటి స్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ మంజునాథ్, ఏపీఓ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రవికృప ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు


విజేతలకు బహుమతులు అందిస్తున్న దృశ్యం

కూడేరు: వినాయక చవితి సందర్భంగా రవికృప గ్రూప్స్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు. సోమవారం సంగమేశ్వర స్కూల్ ఆవరణలో నిర్వహించిన పోటీలకు వివిధ గ్రామాలకు చెందిన కబడ్డీ జట్లు పాల్గొన్నట్టు రవికృప రామానాయుడు తెలిపారు. మొదటి బహుమతి రూ.3వేలు రెంటాల హరినాథ్ విజేతలకు అందించారు. రెండవ బహుమతిని శ్రీధర్ నాయుడు అందజేశారు. కార్యక్రమంలో వారితోపాటూ ఏవన్ ఫ్రెండ్స్, స్కూల్ కరస్పాండెంట్ లోక్‌నాథ్, తిప్పేస్వామి, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్లో స్వచ్ఛభారత్

వజ్రకరూరు: స్థానిక బీసీ హాస్టల్‌లో వార్డెన్ అశ్వత్థ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. హాస్టల్ ఆవరణం, క్రీడా మైదానంలోని పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లను తొలగించారు. క్రీడా మైదానంలో ముళ్లచెట్లు పెరిగి విద్యార్థులు ఆడుకోవడానికి ఇబ్బందిగా ఉండటంతో ఎక్స్‌కవేటర్ ద్వారా తొలగించారు. వార్డెన్ తన సొంత ఖర్చుతో వసతి గృహానికి రంగులు వేయించారు. హాస్టల్ సిబ్బంది మల్లికార్జున, లాలెప్ప, పాల్గొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

కూడేరు: జోడు లింగాల సంగమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. ఆలయ ఈఓ రమేష్, ఇన్ స్పెక్టర్ లక్ష్మీనారాయణ, గ్రామస్థులు ఆధ్వర్యంలో హుండీ లెక్కించారు. రూ.80,682 వచ్చిందని, రెండు నెలల హుండీ సొమ్మును లెక్కించి బ్యాంకులో జమచేస్తామని ఆలయ అధికారులు తెలిపారు.

ఖరీఫ్ తప్పించడానికేనా..?

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలుస్తోంది. దీంతో మరో రెండు రోజుల్లో జలాశయానికి 20 వేల క్యూసెక్కులకు పైగా నీరు చేరే అవకాశముంటుందని బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, చరిత్రలో తొలిసారిగా ఈ సమయానికి వంద టీఎంసీలలోపు (60 టీఎంసీలు) నీరున్నట్లు రికార్డుల్లో నమోదైంది. దీంతో బోర్డు అధికారులు సాగు, తాగునీటి పంపిణీకి సంబంధించి నిర్ణయం తీసుకోవడానికి సాహసించలేకపోతున్నారు.

ఖరీఫ్ దాటవేతే లక్ష్యం

హెచ్చెల్సీ పరిధిలో బళ్లారి, అనంతపురం జిల్లాల్లో ఖరీఫ్ సీజన్ కింద వరిసాగు చేస్తారు. కాగా, గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత దయనీయ పరిస్థితులు ఎదురుకావడంతో ఆయకట్టులో రైతులు వరిసాగుపై సందిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జలాశయంలో ఉన్న నీటిని కేవలం తాగేందుకు మాత్రమే వినియోగించాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్రా వాటా కింద హెచ్చెల్సీకి లభ్యమయ్యే తొమ్మిది టీఎంసీలు జిల్లాలోని తాగునీటికే సరిపోతాయి. పైగా మరో టీఎంసీ దాకా నీరు తాగునీటి వాటాలో కోత పడుతుంది. దీంతో ఆయకట్టు సాగుకు ఏ మాత్రం నీరివ్వలేని పరిస్థితి. ఖరీఫ్ సీజన్ జూన్ నుంచి డిసెంబర్ వరకు ఉంటుంది. జూన్ చివరలో వరినారు వేసుకుంటే జూలై చివర్లో నాట్లు పడతాయి. అనంతరం వంద రోజుల నుంచి 135 రోజుల వరకు నీరందించాలి. సగటున డిసెంబర్ చివరి వరకు వరి సాగుకు నీరందించాలి. కాగా, జలాశయంలో నీటి లభ్యత పూర్తిగా తగ్గిపోవడంతో ఏ మాత్రం తొందరగా నీరు విడుదల చేసినా వాటిని రైతులు ఆయకట్టుకు మళ్లించుకునేందుకు జలచౌర్యం చేస్తారనే అనుమానం ఉంది. దీంతో బళ్లారితో పాటు కణేకల్లు, బొమ్మనహాళ్ మండలాల్లోని వరి సాగును పూర్తిగా నియంత్రించేందుకు సెప్టెంబర్ 15 వరకు నీరు విడుదల చేయకుండా ఆపాలని కర్ణాటక భావించింది. పైగా నీటి సరఫరా సక్రమంగా అందించలేమనే భావనతో బోర్డు కూడా ఆ అభిప్రాయాన్ని సమర్థించింది. కనీసం సెప్టెంబర్ 15 వరకు 70 టీఎంసీలకు పైగా నీటి లభ్యత ఉంటుందని అంచనా వేసింది. 70 టీఎంసీల నీరు జలాశయంలో చేరగానే నీరు విడుదల చేయాలని అంతర్గతంగా నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగా ప్రణాళిక ప్రకారం ఇటు ఆంధ్రా అధికారులు ఇండెంటు సమర్పించినప్పటికీ.. కర్ణాటక మాత్రం ఇండెంట్ సమర్పించకుండా జాప్యం చేస్తూ వస్తోంది. దీంతో ఇరు రాష్ట్రాల ఇండెంట్ అందిన వెంటనే నీరు విడుదల చేస్తామని బోర్డు కుండబద్దలు కొట్టినట్లు చెబుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాలో తాగునీటి సమస్య పరిష్కారానికి హెచ్చెల్సీ జలాలే శరణ్యంగా మారాయి. ఎలాగైనా వాటిని వీలైనంత త్వరగా తీసుకోవాలనే ఆలోచనతో జిల్లా యంత్రాంగం కృషి చేస్తున్నప్పటికీ కర్ణాటక మాత్రం సహకరించడం లేదనే వాదన వినిపిస్తోంది. దీంతో జూలైలో విడుదల కావాల్సిన జలాలు ఆగస్టు ముగుస్తున్నా విడుదల కాలేదు. దీంతో రబీలో ఆరుతడి పంటలకు నీరందించాలని కర్ణాటక యోచిస్తోంది. అక్టోబర్‌లో ఆరుతడి పంటల సాగు ప్రారంభమై జనవరిలో ముగుస్తుంది. ఖరీఫ్‌ను దాటవేస్తే.. ఆ పాటికి జలాశయంలో నీరు అనుకున్న స్థాయికి చేరితే.. కనీసం రబీకి నీరు తీసుకోవాలనే ఆలోచనతో కర్ణాటక ఉంది. అందుకే ఇండెంట్ ఇవ్వడంలో జాప్యం చేస్తున్నట్లు తెలియవచ్చింది.

జలచౌర్యం కట్టడిపై అనుమానాలు

తుంగభద్ర జలాశయం నుంచి 105 కిలోమీటర్ల మేరకు ప్రవాహంలో ఎలాంటి చౌర్యం జరుగకుండా ఆంధ్రా సరిహద్దుకు నీరు చేరడం కష్టతరంగా ఉంటుంది. జలచౌర్యాన్ని కట్టడి చేయడానికి కర్ణాటక ప్రభుత్వం సంపూర్ణంగా సహకరించినప్పుడే అది సాధ్యపడుతుంది. ప్రధానంగా దరోజీ చెరువును నింపుకునేందుకు కొంతవరకు చౌర్యం జరిగే అవకాశాలున్నట్లు అనుమానిస్తున్నారు. ఇప్పటికే బోర్డు వర్గాలు హెచ్చెల్సీని అన్ని విధాలుగా నీటి తరలింపునకు సిద్ధం చేసి ఉంచారు. పైగా బోర్డు ఆధీనంలో ఉండే 80 మంది సిబ్బందినీ గస్తీ నిర్వహించేందుకు సన్నద్ధం చేశారు. అయినప్పటికీ కర్ణాటకలో కొంతవరకు సాగైన వరిని కాపాడుకునేందుకు డిస్ట్రిబ్యూటరీల వద్ద అక్కడి రైతులు వచ్చి తూములు ధ్వంసం చేసే అవకాశాలున్నట్లు అనుమానాలున్నాయి. దీంతో బళ్లారి జిల్లా కలెక్టర్, ఎస్పీ ప్రత్యేక చొరవ తీసుకుని పోలీసు పహారా ఉంచాల్సిన అవసరం ఉంది. అయితే ఆంధ్రావాటా కింద ముందస్తుగా నీరు విడుదల చేసుకుంటే ప్రత్యేక నిఘా ఏర్పాటుకు అంతగా సహకరించే అవకాశాలు లేనట్లు అనుమానాలు కలుగుతున్నాయి. దీంతో ఇరురాష్ట్రాలు ఇండెంట్ సమర్పిస్తే నీటి సరఫరా సులువవుతుందని బోర్డు ఆలస్యం చేస్తున్నట్లు తెలుస్తోంది. కాగా, మంగళవారం బెంగళూరులో జరిగే ఐసీసీ సమావేశంలో ఆరుతడి పంటల సాగుకు సెప్టెంబర్ 2 లేక 10వ తేదీ నుంచి కర్ణాటక తమ వాటా నీటిని తీసుకునేలా తన అభిప్రాయాన్ని బోర్డు ముందుంచే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. అయితే జిల్లాలో తాగునీటి సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ఇప్పటికే మంత్రి కాలవ శ్రీనివాసులు బోర్డుపై తీవ్ర ఒత్తిడి తెచ్చిన విషయం తెలిసిందే. దీంతో 30వ తేదీ ఉదయం నుంచి ఆంధ్రా ఇండెంట్ నీటిని మాత్రమే విడుదల చేసేలా బోర్డు అధికారులు నిర్ణయం తీసుకునేందుకు చర్యలు కొనసాగిస్తున్నారు. ఒక వేళ 30వ తేదీ నుంచి నీరు విడుదల చేస్తే ఆంధ్రా సరిహద్దు వరకు పకడ్బందీగా పహారా అవసరం ఉంటుంది.

డ్యామ్ ఎగువన భారీ వర్షాలు

తుంగభద్ర జలాశయం ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురుస్తున్నట్లు తెలుస్తోంది. అల్పపీడన ద్రోణి కారణంగా ఆగుంబెలో పది సెంటీమీటర్ల వర్షం కురిసినట్లు బోర్డు వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో తుంగ జలాశయం నుంచి దిగువకు 22 వేల క్యూసెక్కుల మేరకు నీరు విడుదల చేస్తున్నట్లు ఇంజనీరింగ్ వర్గాలు తెలిపాయి. రెండు రోజుల్లో టీబీ డ్యామ్‌కు 20 వేల క్యూసెక్కులకుపైగా ఇన్‌ఫ్లో వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సెప్టెంబర్ మొదటి వారానికి 65 టీఎంసీల నీరు డ్యామ్‌లో చేరే అవకాశాలున్నట్లు బోర్డు అంచనా వేస్తోంది. దీంతో ఆంధ్రా వాటా కింద మరో టీఎంసీ నీరు అదనంగా చేరి పది టీఎంసీల వరకు విడుదలయ్యే అవకాశాలున్నాయి. బోర్డు వర్గాలు భావించిన విధంగా ఆగస్టులో 40 టీఎంసీల మేరకు నీటి లభ్యత ఉంటుందని అనుకున్నప్పటికీ ఆ మేరకు వర్షాలు కురవకపోవడంతో ఆగస్టు కూడా అంచనాలను తారుమారు చేసి నిరాశ మిగిల్చింది.

చీకటిపడేలోగా.. నిమజ్జనం చేద్దాం



విలేకరులతో మాట్లాడుతున్న ఆర్డీఓ మలోల, డీఎస్పీ మల్లికార్జున వర్మ

ఆంధ్రజ్యోతి, అనంతపురం: వినాయక చవితి వేడుకల్లో ఆఖరు ఘట్టం నిమజ్జనం కార్యక్రమాన్ని చీకటి పడకముందే పూర్తి చేసుకుందామని అనంతపురం డీఎస్పీ మల్లికార్జున వర్మ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆయన నిర్వాహకులకు సోమవారం పలుసూచనలు చేశారు. అనంతపురం నగరంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను మంగళవారం నిమజ్జనం చేయాలన్నారు. శింగనమల చెరువులో నిమజ్జనం కోసం ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఈ అవకాశాన్ని నిర్వాహకులు వినియోగించుకోవాలన్నారు. మంగళవారం సాయంత్రం 6.30 గంటల్లోగా నిమజ్జనం ముగించేలా ఉత్సవ కమిటీలు, నిర్వాహకులు, ప్రజలు సహకరించాలన్నారు. నగరంలో నిర్వహించే ఊరేగింపులు తాడిపత్రి బస్టాండు సమీపంలోని చెరువు కట్టవరకే అనుమతిస్తామన్నారు. అక్కడి నుంచి ఒక్కో ప్రతిమకు నలుగురిని మాత్రమే అనుమతించి నిమజ్జనానికి పంపుతామన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడకుండా అక్కడినుంచి శింగనమల చెరువుకు వెళ్లి వచ్చే వరకు ఉత్సవకమిటీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న ప్రతిమల నిమజ్జనం కోసం అనంతపురం ఆర్డీఓ మలోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు సిద్ధం చేశారన్నారు. నగరంలో ఊరేగింపుగా తీసుకువచ్చిన చిన్నచిన్న ప్రతిమలను స్థానిక చెరువుకట్ట వద్ద ప్రత్యేక బృందాలు సేకరించి తరలింపు కోసం సిద్ధం చేసిన వాహనాల్లో నిమజ్జన ప్రాంతాలకు తీసుకువెళ్లి నిమజ్జనం చేయిస్తాయన్నారు. నగరంలోని ప్రధాన కూడళ్లు, రహదారుల వెంబడి వెళ్లే ఊరేగింపుల పర్యవేక్షణకు సీసీ కెమెరాల సహకారం తీసుకుంటున్నామన్నారు. నిమజ్జనం రోజు అనంతపురం నగరంలో మద్యం దుకాణాలు పూర్తిగా బంద్ చేయిస్తున్నామన్నారు. ఊరేగింపు వాహనాలు, నిమజ్జనం ప్రాంతం వద్ద ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే వారిని ఉంచరాదన్నారు. ఈ మేర కు నిర్వాహకులే జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాద రహిత నిమజ్జనానికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. సుమారు 750 మంది పోలీసులను నిమజ్జనం బందోబస్తుకు వినియోగిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

వినాయక ఉత్సవాలపై
పోలీసుల ఆంక్షలు

- ఐదు రోజులకే ముగించాలని ఆదేశాలు
- స్వేచ్ఛను హరిస్తున్నారని నిర్వాహకుల మండిపాటు

కణేకల్లు: వినాయక చవితి ఉత్సవాలపై పోలీసుల ఆంక్షలు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నాయని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. పవిత్రంగా కొనసాగే ఈ ఉత్సవాల విషయంలో పోలీసులు వ్యవహరిస్తున్న తీరు ఆగ్రహం తెప్పించేలా ఉందని ఉత్సవ కమిటీలు మండిపడుతున్నాయి. ఉత్సవాల నిర్వహణకు కణేకల్లులో కేవలం ఐదు రోజుల గడువు విధించి పోలీసులు ఆదేశాలు జారీ చేయడంపై వారు మండి పడుతున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఉత్సవ కమిటీలతో తహసీల్దార్ శ్రీవాణి అధ్యక్షతన ఎస్‌ఐ యువరాజు సోమవారం నిర్వహించిన సమావేశంలో ఉత్సవకమిటీ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. సాధారణంగా వారం, 11 రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించుకునేవారమని, ఈ ఏడాది కూడా అలాగే ఉంటుందనే భావనతో 11 రోజులకు సరిపడా ఏర్పాట్లు ముందస్తుగా చేసుకున్నామన్నారు. అయితే పోలీసులు మాత్రం ఐదు రోజులకే ఉత్సవాలు ముగించాలని ఆదేశించడం భావ్యం కాదన్నారు. దీనిపై మూడు రోజులుగా పోలీసుల ఎదుట ఆవేదన, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదన్నారు. పైగా నిమజ్జనం ఉదయం ప్రారంభించి మధ్యాహ్నం లోగా ముగించాలని మరో నిబంధన విధించడం మరింత ఆగ్రహం తెప్పిస్తున్నట్లు వాపోయారు.దీనికి తోడు నేరస్థుల మాదిరిగా కమిటీ సభ్యుల ఫొటోలను సెల్‌ఫోన్లో పోలీసులు చిత్రీకరించడం, విద్యుత్ సరఫరాపై ఆంక్షలు పెట్టడంపై వారు మండిపడ్డారు. అలాగే రాత్రివేళల్లో ఉత్సవాలు త్వరగా ముగించాలని ఆదేశిస్తున్నారని వాపోయారు. ఐదు రోజులకల్లా నిమజ్జనం చేయాలని గట్టిగా హెచ్చరికలు చేయడంతో భవిష్యత్తులో వినాయక చవితి నిర్వహించేందుకు సాహసించలేని పరిస్థితి తీసుకువస్తున్నారని ధ్వజమెత్తారు.

ఉత్సవాల్లో పోలీస్ హల్‌చల్...

వినాయక చవితి సందర్భంగా ఆదివారం రాత్రి నిర్వహించిన నిమజ్జన వేడుకల్లో కానిస్టేబుల్ హల్‌చల్ సృష్టించినట్లు ఉత్సవకమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ సరిహద్దులోని వేదవతి హగరిలో విగ్రహ నిమజ్జనానికి వెళుతుండగా ఉరవకొండ రోడ్డులో ప్రకాష్ అనే వ్యక్తి విగ్రహాన్ని ఫొటో తీస్తుండగా బందోబస్తులో ఉన్న కానిస్టేబుల్ కమల్ బాషా అకారణంగా చేయి చేసుకున్నాడు. దీంతో యువకులతో పాటు భక్తులు ఆయనపై కోపోద్రిక్తులై ఎదురుతిరిగారు. దీనిపై కానిస్టేబుల్ క్షమాపణ చెప్పాలని యువకులు ఆందోళనకు సిద్ధమయ్యారు. అక్కడే ఉన్న ఎస్‌ఐ యువరాజు కానిస్టేబుల్ తరపున క్షమాపణ చెప్పడంతో యువకులు శాంతించారు. దీనిపై కళ్యాణదుర్గం డీఎస్పీ వెంకటరమణ సీరియస్‌గా స్పందించి కానిస్టేబుల్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసి.. వివరణ తీసుకుని విచారణ చేపడతామని స్పష్టం చేశారు.

సెలవు చీటీ లేకుండా పాఠశాలకు హెచ్ఎం గైర్హాజరు

మెమో జారీ చేస్తాం : ఎంఈఓ



రికార్డులు పరిశీలిస్తున్న ఎంఈఓ

తలుపుల: మండలంలోని కొరుగుట్టపల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం గంగిశెట్టి ఎలాంటి సమాచారం, సెలవుచీటీ లేకుండా సోమవారం పాఠశాలకు గైర్హాజరు అయినట్లు ఎంఈఓ వెంకటరాముడు తెలిపారు. పాఠశాలను తనిఖీ చేసినప్పుడు పాఠశాల రికార్డుల్లో కేవలం ఆరుగురు విద్యార్థులున్నారని, వారికి ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలలో నిర్వహించాల్సిన సమగ్ర, నిరంతర మూల్యాంకన రిజిస్టర్ నిర్వహించలేదన్నారు. విద్యార్థులకు ఎఫ్ఏ పరీక్షలు నిర్వహించలేదన్నారు. విద్యార్థుల నుంచి ఈ విషయాలు అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన రిజిస్టర్ అస్తవ్యస్తంగా ఉందని, అందులో కొన్ని నెలలుగా బియ్యం నిల్వలు, ఖర్చులు , మధ్యాహ్న భోజనం నిధుల సమాచారం రాయలేదన్నారు. హెచ్ఎం గంగిశెట్టి తన సెలవు చీటీని ఎంఆర్సీలో ఇవ్వాల్సి ఉన్నా.. అక్కడ ఇవ్వలేదని, సీఆర్పీలకు, తనకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని చెప్పారు. పాఠశాలకు గైర్హాజరు అయిన హెచ్ఎంకు మెమో జారీ చేయనున్నట్లు ఎంఈఓ వెంకటరాముడు పేర్కొన్నారు.

మాతాశిశు మరణాలపై ప్రత్యేక దృష్టిసారించండి

- ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరగేలా చూడండి
- డీఎంహెచ్ఓ వెంకటరమణ

అనంతపురం వైద్యం: జిల్లాలో మాతాశిశు మరణాలపై ప్రత్యేక దృష్టి సారించి గర్భిణీలు, బాలింతలకు తగిన వైద్యసేవలందించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి వెంకటరమణ పేర్కొన్నారు. స్థానిక డీఎంహెచ్ఓ కార్యాలయంలో సోమవారం ఆయన సూపర్‌వైజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న వైద్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వారికి తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్, జేఎస్‌వై, జేఎస్‌కే తదితర సంక్షేమ ఫలాలు అందించేలా చూడాలన్నారు. అలాగే రుబెల్లా వ్యాక్సిన్ పై కూడా ప్రత్యేక దృష్టిసారించి అర్హులైన పిల్లలందరికీ వేయించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో అదనపు వైద్యశాఖాధికారి పద్మావతి, అనిల్‌కుమార్, వెంకటేశ్వర్లు, డీపీహెచ్ఎన్ఓ రాణి, గంగాధర్ పాల్గొన్నారు.

గణేశ్ నిమజ్జనంలో అపశ్రుతి

లేపాక్షి/రాయదుర్గంరూరల్: గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి. లేపాక్షి మండలం కల్లూరు గ్రామంలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేసేందుకు సోమవారం ఊరేగింపుగా తీసుకెళ్లారు. అదే గ్రామానికి చెందిన కిష్టప్ప కుమారుడు వెంకటేశ్ (19) ఇందులో పాల్గొన్నాడు. ఉదయం నుంచి ఊరేగింపులో నృత్యం చేశాడు. పంచాయతీ కార్యాలయం వద్దకు రాగానే ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే యువకుడిని ఆటోలో ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆనందోత్సాహాలతో నిండిన గ్రామంలో ఈ ఘటన విషాదఛాయలు నింపింది. వెంకటేశ్ మగ్గం నేస్తూ తండ్రికి చేదోడువాదోడుగా ఉండేవాడు. అతడి మృతితో తల్లిదండ్రులు బోరున విలపించారు.

ఘర్షణలో వృద్ధుడు..

రాయదుర్గం మండలం కెంచానపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి వినాయక నిమజ్జనం సందర్భంగా తలెత్తిన ఘర్షణలో వృద్ధుడు బోయ సంజీవరాజు (65) మరణించాడు. ఇతడి కుమారుడు నాగరాజు.. నిమజ్జన కార్యక్రమంలో ధనుంజయ అనే యువకుడిని తన ఇంటికి తీసుకెళ్లాడు. సంజీవరాజు తన ఇంట్లోకి రావొద్దంటూ ఘర్షణ పడ్డాడు. ఈ నేపథ్యంలో ధనుంజయ తోసేయడంతో సంజీవరాజు సీసీ రోడ్డుపై పడి, తీవ్రంగా గాయపడ్డాడు. అపస్మారక స్థితిలో పడివున్న అతడిని స్థానికులు కళ్యాణదుర్గం ఆర్డీటీ ఆస్పత్రికి తరలించారు. అతడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఎస్‌ఐ మహానంది ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు.

రెండు ఆలయాల్లో చోరీ

ఉరవకొండ: మండలంలోని పీపీబీఆర్ సమీపానగల ఏటిగడ్డ సిద్దేశ్వరస్వామి ఆలయాల్లో దుండగులు ఆదివారం రాత్రి చోరీ చేశారు. సోమవారం ఉదయం పూజలు చేసేందుకు అర్చకులు వెళ్లగా ఆలయంలోని వెండి కవచం, శఠగోపం, వెండి వస్తువులు, హుండీలోని రూ.10 వేలు కనిపించలేదు. వీటి విలువ రూ.లక్ష ఉంటుందని అంచనా. చోరీ అయినట్లు గ్రహించి, వెంటనే గ్రామస్థులకు సమాచారం చేరవేశారు. వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు.

రూ.5 లక్షల టపాసుల సీజ్



టపాసులను సీజ్ చేస్తున్న వన్‌టౌన్ పోలీసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: జనవాసాల నడుమ అక్రమంగా గోదాములో నిల్వ ఉంచిన టపాసులను వన్‌టౌన్ పోలీసులు సీజ్ చేశారు. వీటి విలువ రూ.5లక్షలు ఉంటుందని అంచనా. రాబడిన సమాచారం మేరకు వన్‌టౌన్ సీఐ సాయిప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్‌ఐలు వెంకటరమణ, రంగడు, నాగమధు.. సిబ్బందితో కలిసి తిలక్‌రోడ్డులోని పవన్ ట్రేడర్స్‌పై సోమవారం సాయంత్రం దాడి చేశారు. లైసెన్స్ లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన రూ.5లక్షల విలువ చేసే టపాసులను గుర్తించి, సీజ్ చేశారు. నిర్వాహకుడు నందకిశోర్‌పై కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు. గతంలోనూ ఇదే తరహాలో నందకిశోర్ పోలీసుకు పట్టుబడటం గమనార్హం.

గుర్తుతెలియని వ్యక్తి మృతి



మృతిచెందిన గుర్తుతెలియని వ్యక్తి

హిందూపురం టౌన్: మండలంలోని తూమకుంట చెక్‌పోస్టులో గుర్తుతెలియని వ్యక్తి సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందాడు. తూమకుంట చెక్‌పోస్టు ఆర్‌ఐ కార్యాలయం ఎదురుగా శవమై పడివున్నాడు. స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. రూరల్ ఎస్‌ఐ ఆంజనేయులు మృతదేహాన్ని పరిశీలించి, కేసు నమోదు చేసుకున్నారు. శవాన్ని హిందూపురం ఆసుపత్రికి తరలించారు. అతడి వయసు 50 ఏళ్లు ఉంటుందనీ, కుడి చేతిపై ఆంజనేయస్వామి పచ్చబొట్టు పోయించుకున్నాడని ఎస్‌ఐ తెలిపారు. అతడి జేబులో కంటి అద్దాల పర్సు పెనుకొండలో కొనుగోలు చేసినట్లు ఆధారం ఉందన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ..



చనిపోయిన మహబూబ్‌బాషా

నల్లచెరువు: కదిరి పట్టణంలోని నిజాంవలి కాలనీకి చెందిన మహబూబ్ బాషా (48) ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ సోమవారం మృతి చెందాడు. ఇతడు కదిరి నుంచి మదనపల్లికి ఆర్టీసీ బస్సులో బయల్దేరాడు. నల్లచెరువు వద్దకు రాగానే మృతి చెంది ఉండటాన్ని గుర్తించిన బస్సు డ్రైవర్, కండక్టర్, తోటి ప్రయాణికులు నల్లచెరువు పోలీసులకు సమాచారం అందించారు. హెడ్ కానిస్టేబుల్ ధనుంజయరెడ్డి బస్సు వద్దకు చేరుకుని, మృతదేహాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

విద్యుదాఘాతంతో చిన్నారి..

గుత్తిరూరల్: మండలంలోని రజాపురం గ్రామానికి చెందిన చిన్నారి అరుణ (6) సోమవారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. రంగయ్య, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె అరుణ ఇంటి వద్ద చెరుకు తింటుండగా కోతి వచ్చి దానిని ఎత్తుకెళ్లింది. చెరుకు ముక్కను కోతి మిద్దెపైన వదిలి వెళ్లి ఉంటుందనుకున్న అరుణ ఇంటిపైకి వెళ్లింది. ఈ నేపథ్యంలో సర్వీసు వైరు అర్త్‌ను పట్టుకోవడంతో విద్యుత్ షాక్ తగిలి, అక్కడికక్కడే మృతిచెందింది. సీఐప్రభాకర్ గౌడ్ ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని గుత్తి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నారు.



చనిపోయిన అరుణ

హంద్రీనీవా సప్లై చానల్‌లో పడి వృద్ధుడి మృతి



సప్లై చానల్‌లో మృతదేహాన్ని చూస్తున్న గ్రామస్థులు

తనకల్లు: మండలంలోని కురుమవాండ్లపల్లికి చెందిన గుడే మల్లయ్య (61) సోమవారం ప్రమాదవశాత్తు హంద్రీనీవా సప్లై చానల్‌లో పడి మృతిచెందాడు. ఇతడు ఈనెల 26న పక్కనే ఉన్న మార్పూరివాండ్లపల్లికి వెళ్తానని, చెప్పి వెళ్లాడు. అదే రోజు రాత్రి ఇంటికి తిరిగొస్తూ ప్రమాదవశాత్తు హంద్రీనీవా సప్లై చానల్‌లో పడి, మృతిచెందాడు. భర్త ఎంతసేపటికీ ఇంటికి రాకపోవడంతో బంధువులు, తెలిసినవారిని భార్య సాలెమ్మ విచారించింది. సోమవారం ఉదయం గ్రామం పక్కనే ఉన్న హంద్రీనీవా సప్లై చానల్‌లో శవం ఉన్నట్లు తెలుసుకున్న కుటుంబ సభ్యులు వెళ్లి చూశారు. చనిపోయినది మల్లయ్యేనని గుర్తించారు. విషయం చుట్టుపక్కల గ్రామాలకు చేరడంతో పెద్ద సంఖ్యలో జనం తరలివచ్చారు. హంద్రీనీవా సప్లై చానల్‌కు ప్రహరీ నిర్మించక పోవడం వల్లే అతడు మరణించాడని అందరూ ఆరోపించారు. ఈ విషయాన్ని తాము ఎన్నిమార్లు హంద్రీనీవా కాంట్రాక్టర్ల దృష్టికి తీసుకొచ్చినా పట్టించుకోలేదన్నారు. సాలెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, శవాన్ని కదిరి ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు ఎస్‌ఐ శ్రీనివాసులు తెలిపారు. మల్లయ్యకు ముగ్గురు కుమారులున్నారు.

ముగిసిన బాస్కెట్‌బాల్ టోర్నీ

లేపాక్షి: మండలంలోని నవోదయ పాఠశాలలో మూడు రోజులపాటు కొనసాగిన బాస్కెట్‌బాల్ టోర్నీ సోమవారం ముగిసింది. దక్షిణ భారతదేశంలోని ఐదు రాష్ట్రాల నుంచి 320 మంది నవోదయ విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. సోమవారం నిర్వహించిన ఫైనల్ పోటీల అండర్-19 బాలుర విభాగంలో ఎర్నాకులంపై తూర్పుగోదావరి జిల్లా జట్టు విజయం సాధించింది. అండర్-19 బాలికల్లో తూర్పుగోదావరి జట్టుపై ఎర్నాకులం గెలుపొందింది. అండర్-17 బాలబాలికల విభాగాల్లో ఎర్నాకులం జట్లపై తూర్పుగోదావరి జట్లు విజయం సాధించాయి. అండర్-14 బాలురలో కొప్పల్ జట్టుపై తూర్పుగోదావరి, బాలికల్లో ఎర్నాకులం జట్టుపై తూర్పుగోదావరి జట్లు గెలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ తెలిపారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరచిన వారిని హైదరాబాద్‌లో నిర్వహించనున్న జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశామన్నారు. క్రీడాకారులను కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌ఘని సన్మానించారు. గెలుపొందిన విద్యార్థులను వీరిరువురు అభినందించారు.

క్రీడలతో ఉన్నత ఉద్యోగాలు..

విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉన్నత ఉద్యోగాలు సాధించే అవకాశముంటుందనీ, అందుకు తానే ఉదాహరణ అని కస్టమ్స్ సెంట్రల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, అంతర్జాతీయ బాస్కెట్‌బాల్ క్రీడాకారుడు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. నవోదయ పాఠశాలల బాస్కెట్‌బాల్ పోటీల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం క్రీడాకారులకు ప్రభుత్వం ప్రోత్సాహం అందజేస్తున్న తీరు అభినందనీయమన్నారు. క్రీడల్లో రాణిస్తున్న వారిని ప్రభుత్వాలు గుర్తించి, ఉద్యోగాలు కల్పిస్తున్నాయన్నారు. తాను క్రీడల్లో రాణించడం వల్లే ఈ ఉద్యోగం దక్కిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని, ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని సూచించారు. మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ ఘని మాట్లాడుతూ.. నవోదయ విద్యార్థులకు మంచి చదువుతోపాటు అన్ని రంగాలపైన అవగాహన కల్పిస్తుండటం హర్షించదగ్గ విషయమన్నారు. నవోదయలో సీటు దొరకడం గొప్ప విషయమన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ, క్రీడల్లో రాణించి అంతర్జాతీయ స్థాయిలో దేశానికి గుర్తింపు తేవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్‌కుమార్ పాల్గొన్నారు.



జాతీయ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఘని, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు

ఎన్నాళ్లీ నిరీక్షణ?

బిడ్డ కోసం మూడేళ్లుగా తల్లిదండ్రుల ఆవేదన..
మిస్టరీగా మిగిలిన మిస్సింగ్..
దర్యాప్తులో కనిపించని పురోగతి..

హిందూపురం అర్బన్: కంటికి రెప్పలా 25 ఏళ్లు కాపాడుకున్న బిడ్డ కనిపించకపోతే ఆ కన్నవారు ఎంతగా విలపిస్తారు. వయసు మీద పడుతున్న సమయంలో చేతికొచ్చిన బిడ్డ కనిపించకపోయే సరికి ఆ దంపతుల ఆవేదన వర్ణనాతీతం. బిడ్డ ఆచూకీ కోసం వారు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. పట్టణంలోని నానెప్ప నగర్‌కు చెందిన భాస్కర్, సుమిత్ర దంపతుల పెద్ద కుమారుడు అశోక్ మూడేళ్ల క్రితం కనిపించకుండా పోయాడు. అతడు ఆటోడ్రైవర్ కావడంతో పని నిమిత్తం ఎక్కడికైనా వెళ్తుంటాడని ఎదురు చూశారు. వారం రోజులైనా ఇంటికి రాకపోవడంతో 2015 సెప్టెంబర్ 24న టూటౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. అశోక్ బెంగళూరు ప్రాంతంలో ఉన్నట్లు మిత్రుల ద్వారా తెలిసిందని అతడి తల్లిదండ్రులు పేర్కొన్నారు. అతడి మిత్రులను పిలిపించి, పోలీసులు విచారించారు. ప్రయోజనం దక్కలేదు. తన బిడ్డ ప్రాణాలతో ఉన్నాడో.. లేదో తెలిస్తే చాలంటూ తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. అశోక్ తప్పిపోయి 3 ఏళ్లు అవుతున్నా.. ఈ కేసులో ఎటువంటి పురోగతి లేదు. కనీసం పరిశీలించిన దాఖలాలు కూడా లేవని బాధితులు ఆరోపిస్తున్నారు.

చాలా ప్రాంతాలు వెతికాం:
మధుభూషణ్, టూటౌన్ సీఐ

అశోక్ ఆచూకీ కోసం పలు ప్రాంతాల్లో వెతికాం. అయినా తెలియలేదు. అతడి మిత్రులను పిలిపించి, విచారించాం. అవసరమైతే మరోమారు విచారణకు పిలుస్తాం.

విద్యార్థిని మృతిపై అనుమానాలు





మృతి చెందిన భవ్య, రోదిస్తున్న తండ్రి, బంధువులు

హిందూపురం అర్బన్: పట్టణంలోని మోతుకపల్లికి చెందిన విద్యార్థిని భవ్య (16) సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. మోతుకపల్లికి చెందిన ప్లాస్టిక్ వ్యాపారి గంగాధర్ కుమార్తె భవ్య సోమవారం సాయంత్రం ఇంటి పైకప్పునకున్న పైపునకు ఉరేసుకుని, ఆత్మహత్య చేసుకుంది. ఆమె స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. సోమవారం కళాశాలలో పరీక్ష కూడా రాసింది. సాయంత్రం ఇంటికొచ్చి, ఉరేసుకుంది. తండ్రి గమనించి వెంటనే కిందకు దించాడు. చలనం లేకపోవడంతో ఆటోలో హిందూపురం ఆస్పత్రికి తీసుకొచ్చారు. ఆమె అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. భవ్య మృతితో కుటుంబ సభ్యులు బోరున విలపించారు. వన్‌టౌన్ ఏఎస్‌ఐ జయలత కేసు నమోదు చేసుకుని, విచారణ చేస్తున్నారు. భవ్య ఉరేసుకుని చనిపోయుంటే గొంతు భాగంలో అలాంటి ఆనవాళ్లు లేవనీ, మృతిపట్ల అనుమానాలున్నాయని పలువురు చర్చించుకుంటున్నారు.

అమ్మభాషపై.. మమకారం..!





కనిపించని తెలుగు వెలుగులు..
ప్రభుత్వాలు చొరవ చూపితేనే మనుగడ..
నిర్బంధ తెలుగు బోధనే మార్గం..
నేడు తెలుగు భాషా దినోత్సవం..

అమ్మ భాషను అందరూ
ఆదరించాలంటారు..
ఏ ఒక్కరూ ఆచరించరు..
ఉత్తరప్రత్యుత్తరాలన్నీ తెలుగులోనే
చేయాలంటారు..
ఎక్కడా అమలు చేయరు..
నిర్బంధంగా బోధించాలంటారు..
ఆ దిశగా అడుగులేయరు..

ఈ లెక్కన అందరికీ..
అమ్మ భాషపై 'మమ'కారమే!
ఈ ధోరణి మారితేనే తెలుగు బతుకుతుంది..
మనకు బతుకునిస్తుంది..




ఎస్కేయూలోని తెలుగు విభాగం

ఎస్కేయూ/అనంతపురం ఫీచర్స్

ఒకప్పుడు గ్రాంధిక బాషలో ఉండే తెలుగును వ్యవహారిక భాషలో అందరికీ అర్థమయ్యేలా రచించి, ప్రోత్సహించారు గిడుగు రామ్మూర్తి. భాషను బోధించడానికి, నేర్చుకోవడానికి భాషాశాస్త్ర అధ్యయనం అవసరమని మొదటిసారిగా గుర్తించిన వ్యక్తి రామ్మూర్తి. ఆయన జయంతిని పురస్కరించుకుని ఏటా ఆగస్టు 29న తెలుగు భాషా దినోత్సవం చేసుకుంటారు. ప్రస్తుతం పరభాష వ్యామోహంలో పడి తెలుగును విస్మరిస్తున్నారు. ఈ ధోరణి మారి, తెలుగు భాషాభివృద్ధికి తోడ్పాటునందించడమే గిడుగు రామ్మూర్తికిచ్చే నిజమైన నివాళి.

మాతృభాష మీద పట్టుంటే ఏ భాషయినా అనర్గళంగా నేర్చుకోవచ్చు. భాషాభివృద్ధితోనే తెలుగు జాతి అభివృద్ధి సాధ్యం. తెలుగు బాషకు శాఖ ఉంది కానీ, ప్రత్యేకంగా తీసుకున్న నిర్ణయాలు అమలు కాలేదు. రాష్ట్రంలో తెలుగు భాషాధికార సంఘం పనిచేస్తున్న దాఖలాల్లేవు. పర భాషా వ్యామోహంలో తెలుగును పూర్తిగా మరచిపోతున్నారు. తెలుగును రక్షించి, భాషాభివృద్ధికి కృషి చేయాలని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రపంచ తెలుగు మహాసభల కూడా కేవలం కళా రూపాన్ని ప్రదర్శించే జాతరలా మారిపోతున్నాయే తప్పా... తెలుగు అభివృద్ధికి పాటుపడటం లేదని వారు విమర్శిస్తున్నారు. ప్రపంచ మహాసభల్లో సరైన నిర్ణయాలు తీసుకుని, అమలుకు కృషి చేయాలని కోరుతున్నారు.



గోడలపై రాసిన తెలుగు సూక్తి

తెలుగు భాషాభివృద్ధిపై ఎవరేమన్నారంటే..?



అన్ని స్థాయిల్లో ప్రోత్సహించాలి

గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ, ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నతస్థాయి వరకూ తెలుగును ప్రోత్సహించాలి. తెలుగు పండిత శిక్షణ పొందిన వారికి ఉద్యోగాల్లో ప్రాధాన్యమివ్వాలి. రాష్ట్రంలో ఇంటర్మీడియట్ స్థాయిలో తెలుగు స్థానంలో సంస్కృతాన్ని ప్రవేశపెట్టడం అన్యాయం. తెలుగు భాష పట్ల చిన్న చూపును అధికారులు పోగొట్టాలి.

డా. కొంకా మల్లికార్జున



భాషతోనే జాతి అభివృద్ధి

ఒక జాతి అభివృద్ధి చెందాలంటే భాష ముఖ్యం. ఆంగ్ల భాషా ప్రాధాన్యం వల్ల తెలుగు వెనుకబడిపోతోంది. ఇంగ్లీష్ మాధ్యమం మూలంగా పిల్లల్లోని సృజనాత్మక భావనలను మొగ్గలోనే తుంచేస్తున్నారు. తెలుగు భాషను ప్రభుత్వం ప్రోత్సహించాలి. భాషాభివృద్ధికి కృషి చేయాలి.

శ్రావణి, తెలుగు విద్యార్థిని



నిర్బంధంగా అమలు చేయాలి

తెలుగు గురించి చాలామంది చాలా రకాలుగా చెబుతున్నారు. తెలుగు చదివిన వారికి ఉపాధి లేదు. ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాష వారికి సరైన గుర్తింపునివ్వాలి. మాతృ భాషాభివృద్ధికి కృషి చేయాలి. పాఠశాల దశ నుంచి తెలుగును ప్రోత్సహించాలి.

కాంచన, తెలుగు విద్యార్థిని



ఇంగ్లీష్ పట్ల వ్యామోహం పెరిగిపోతోంది

తెలుగు భాషాభివృద్ధి అటకెక్కింది. వర్శిటీలో పరిపాలన తెలుగులోనే సాగించే లా చర్యలు తీసుకోవాలి. కవులు, రచయితలు, మేధావులు భాషాభివృద్ధికి ముందుకు నడవాలి. ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగులోనే చేసుకోవాలి.

సదాశివారెడ్డి, ఆచార్యుడు, ఎస్కేయూ



మమకారం పెంచుకోవాలి: డా. నాగేంద్ర

మాతృభాష పట్ల ప్రతిఒక్కరూ మమకారం, అభిమానం పెంచుకోవాలి. ప్రస్తుత పరిస్థితుల్లో మాతృ భాషను ఒకటి నుంచి పదో తరగతి వరకూ నిర్బంధంగా అమలు చేయాలి. ప్రభుత్వ ఉత్తర్వులు, శిలాఫలకాలను తెలుగులోనే ముద్రించాలి. ఉతర ప్రత్యుత్తరాలు తెలుగులోనే అమలయ్యేలా కృషి చేయాలి.

అంకితభావంతో పని చేయాలి

భాస్కర్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్, కలెక్టరేట్



తెలుగు భాష అంటే మమకారం, అంకితభావంతో పనిచేయాలని కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా పనిచేస్తున్న సి భాస్కర్ నారాయణ పేర్కొన్నారు. హెచ్ సెక్షన్‌లోని రికార్డులను తెలుగులోనే రాయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. 2008లో ఆయనకు అధికార భాషా సంఘం ప్రత్యేక ప్రశంసాపత్రాన్ని అందజేసింది. ప్రభుత్వ ఉత్తరప్రత్యుత్తరాలు అన్నీ తెలుగులోనే రావడం మంచి సంప్రదాయమన్నారు.

సమాజానికి ఉపయోగం



తెలుగు భాషను వాడుకభాషలోనే వినియోగించడం, మాట్లాడటం సమాజానికి ఉపయోగం. కార్పొరేట్ సంస్కృతి నుంచి తెలుగు సంస్కృతిలోకి తెలుగుజాతి అలవాటు పడాలి. వాడుక భాషను ఈరోజు అన్ని పాఠశాలల విద్యార్థులు.. సులభంగా తెలుసుకుంటున్నారంటే అది గిడుగు రామ్మూర్తి చొరవే. అమ్మభాషలో నేర్పు ఉన్నవారికే సర్కారీ నియామకాల్లో ప్రాధాన్యం కల్పించాలి.

సింగమనేని నారాయణ, ప్రముఖ కవి

కఠినంగా అమలు చేయాలి



తెలుగు రాష్ట్రాలు, పాలకులు తెలుగు భాష పరిరక్షణకు అన్ని చర్యలు తీసుకోవడమే గిడుగు రామ్మూర్తికిచ్చే నిజమైన నివాళి. ప్రభుత్వం ఇప్పటికైనా కఠినంగా తెలగుభాషను బోధన, పాలన రంగాల్లో అమలు చేయాల్సి ఉంది. కనీసం, ఏడో తరగతి దాకా అయినా.. అన్ని పాఠశాలల్లో తెలుగు భాషలోనే బోధించాలి.

రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి,
విశ్రాంత తెలుగు ఆచార్యుడు

నిర్వాసితుల గోడు పట్టేదెవరికి?

పెండేకల్లు ముంపు గ్రామంలో ముసురుకున్న సమస్యలు

- అర్ధాంతరంగా ఆగిన పాఠశాల, దేవాలయాల నిర్మాణం
- నిరుపయోగంగా కమ్యూనిటీ హాలు
- పట్టించుకోని అధికార యంత్రాంగం

పెండేకల్లు ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నిర్వాసితుల గోడు కన్నీరుపెట్టిస్తోంది. నమ్ముకున్న ఊరు మునిగిపోయింది. ఇళ్లు, భూములు మాయమయ్యాయి. కట్టుబట్టలతో వీధిన పడ్డారు. పరిహారం ఇచ్చి ఆదుకుంటామని ఆశ చూపిన ప్రభుత్వం మొండిచేయి చూపింది. చీమలవాగుపల్లి సమీపంలో కొత్త పెండేకల్లు ఊరును నిర్మిస్తామని నమ్మబలికారు. పాఠశాల, కమ్యూనిటీ హాలు, దేవాలయాల నిర్మాణాలు చేపడతామని భూమిపూజ చేశారు. అరకొర నిర్మాణాలు చేపట్టి అర్ధాంతరంగా పనులన్నీ అటకెక్కించారు. గ్రామం వైపు కన్నెత్తిచూడని అధికారులు ఈ పనులు చేపట్టకుండానే చాపచుట్టేశారు. ఫలితం నేటికీ మొండిగోడలే కొత్త పెండేకల్లు గ్రామ నిర్వాసితులకు మిగిలాయి.



అర్ధాంతరంగా ఆగిన పాఠశాల భవన నిర్మాణం



నిలిచిపోయిన ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం



ఆగిపోయిన ఈశ్వరుడు, చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణం



కమ్యూనిటీ భవనం

తాడిపత్రి

పెద్దపప్పూరు మండలం పెండేకల్లు ముంపు గ్రామం సమస్యలతో సతమతమవుతోంది. ఈ గ్రామంలోని నిర్వాసితుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గతంలో అడపాదడపా వచ్చే అధికారులు సైతం ఇటీవల చాపచుట్టేశారు. వీరి నిర్లక్ష్య వైఖరి గ్రామానికి శాపంగా మారింది. పాఠశాల, పలు దేవాలయాల నిర్మాణాలు అర్ధంతరంగా నిలిచిపోయాయి. నేటికీ మొండిగోడలే దర్శనమిస్తున్నాయి. లక్షల రూపాయలు వ్యయం చేసిన కమ్యూనిటీ హాలు కూడా శిథిలావస్థకు చేరుకుంటోంది. పెద్దపప్పూరు మండలం పెండేకల్లు వద్ద దాదాపు రూ.100 కోట్లతో పెండేకల్లు ప్రాజెక్టును నిర్మించారు. ప్రాజెక్టు ముంపులో భాగంగా పెండేకల్లు గ్రామాన్ని మరో చోటుకు తరలించారు. చీమలవాగుపల్లి సమీపంలో భూసేకరణ చేసి కొత్త పెండేకల్లు గ్రామాన్ని నిర్మించారు. ఈ గ్రామంలో ఎక్కడ చూసినా సమస్యలే తాండవిస్తున్నాయి. పెండేకల్లు గ్రామంలో దాదాపు రూ.10 లక్షల వ్యయంతో కమ్యూనిటీ హాలు నిర్మించారు. ఆలనాపాలనా లేకపోవడంతో కమ్యూనిటీ హాలుకు ఉన్న అద్దాలు, ఇతర సామగ్రి ధ్వంసమయ్యాయి. లోపలి భాగం కూడా దెబ్బతినింది.



కమ్యూనిటీ భవనానికి అమర్చిన అద్దాలు పగిలిన దృశ్యం



నీటితొట్టెలో పడేసిన భూదేవి, శ్రీదేవి అమ్మవార్లతో పాటు ఇతర దేవతా విగ్రహాలు



చెన్నకేశవస్వామి విగ్రహం

ఈ మొండిగోడలకు మోక్షమెన్నడో..?

కమ్యూనిటీ హాలు ఆవరణలో చేపట్టిన పాఠశాల భవనంతో పాటు పలు దేవాలయాల నిర్మాణాలు అర్ధంతరంగా ఆగిపోయాయి. పాత పెండేకల్లు గ్రామంలో ఆంజనేయస్వామి, ఈశ్వరుడు, చెన్నకేశవస్వామి దేవాలయాలు ఉండేవి. వీటికి సంబంధించిన మాన్యాలు కూడా ఉన్నాయి. కొంతవరకు భూములు ముంపునకు గురయ్యాయి. అందుకు సంబంధించిన పరిహారం కూడా వచ్చింది. పెండేకల్లు గ్రామం ముంపు కారణంగా చీమలవాగుపల్లి ప్రాంతానికి తరలిపోవడంతో గ్రామంలోని దేవాలయాలు నిరుపయోగంగా మారాయి. దీప ధూప నైవేద్యాలు కరువయ్యాయి. ఈ నేపథ్యంలో కొత్త పెండేకల్లులో దేవాలయాల నిర్మాణం కోసం శ్రీకారం చుట్టారు. అనంతరం పట్టించుకునే నాథుడే లేక అర్ధంతరంగా పనులు ఆగిపోయాయి. పాత పెండేకల్లు దేవాలయాల్లోని చెన్నకేశవస్వామి, భూదేవి, శ్రీదేవి, నంది, ఈశ్వరుడు విగ్రహాలను కొత్త పెండేకల్లుకు తీసుకొచ్చారు. దేవాలయ నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో ఈ విగ్రహాల ఆలనాపాలనా కరువైంది. కమ్యూనిటీ హాలు వద్ద ఉన్న తొట్టెలో విగ్రహాలను ఉంచారు. కమ్యూనిటీ హాలు వద్ద నంది విగ్రహంతో పాటు శివుడి విగ్రహానికి సంబంధించిన పానపట్టం ఉంది. వీటిని పట్టించుకునేవారే కరువయ్యారు.

నిర్లక్ష్యం... ఏరులై పారుతోంది..!



పాఠశాల గేటు వద్ద భారీగా చేరిన లీకేజీ నీరు

- శ్రీరామిరెడ్డి పైపులైన్ లీకేజీ..
- పాఠశాల ఆవరణం, తరగతి గదుల్లో చేరిన నీరు..
- కుంటను తలపిస్తున్న వైనం..

పరిగి: మండలంలోని ధనాపురం క్రాస్ వద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓవర్‌హెడ్ ట్యాంక్ అడుగుభాగాన పైపులైన్ లీకవుతూ.. భారీ పెద్దఎత్తున వృథాగా వెళ్తోంది. పాఠశాల భవనాలకు ట్యాంక్ ఆనుకుని ఉండటంతో లీకేజీ అయిన నీరు తరగతి గదుల్లో ఉబుకుతోంది. దీంతో ఆ తరగతి గదుల్లోని పిల్లలను మరో చోటికి మార్చారు. భారీగా లీకేజీ అవుతున్న నీరు పాఠశాల ప్రాంగణంలో చేరి, చిన్నపాటి చెరువును తలపిస్తోంది. పాఠశాల గేటు వద్ద మోకాళ్లలోతు వరకు నిలువ ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం నుంచి నీరు వృథా అవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం.



ట్యాంకు వద్ద లీకవుతున్న నీరు

ఈ విషయమై పాఠశాల హెచ్‌ఎం వెంకటేశ్వర్లును అడగ్గా.. ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్ దివ్యకు సమాచారం అందించానన్నారు. ఏఈని వివరణ కోరగా.. వెంటనే మరమ్మతులు చేపట్టి, సమస్య పరిష్కరిస్తామన్నారు.

The new Chairman of Railway Board?

Current Affairs & GK



A. Ravi Prakash Reddy
Senior Faculty

1. Who is the winner of World Food Prize for 2017?
1) David Grossman
2) Alvin Carl Plantinga
3) Yves Meyer 4) Akinwumi Adesina
5) None of these

2. Find the correct statement?
1) Ram Nath Kovind is the 14th President of India, assumed office on 25 July 2017.
2) Venkaiah Naidu is the 13th Vice-President of India, assumed office on 11 August 2017.
3) Justice Dipak Mishra is the 45th Chief Justice of India, assumed office on 28 July 2017.
4) Achal Kumar Jyoti is the 21st Chief Election Commissioner of India, assumed office on 6 July 2017. 5) All of the above

3. Shanghai Cooperation Organisation (SCO) summit 2017 was held in Astana, Kazakhstan. Who is the President of Kazakhstan?
1) Nursultan Nazarbayev
2) Almazbek Atambayev
3) Emomali Rahmon
4) Shavkat Mirziyoyev 5) None of these

4. International Day Against Drug Abuse and Illicit Trafficking is observed on…
1) June 26 2) July 26 3) August 26
4) September 26 5) October 26

5. Which state government has launched an exclusive 24×7 helpline '181' for women?
1) Andhra Pradesh 2) Karnataka
3) Kerala 4) Tamil Nadu 5) Telangana

6. Which state chief minister has been chosen for the National Agriculture Leadership Award-2017 by the Indian Council of Food and Agriculture (ICFA) under the chairmanship of well known agriculture scientist Prof.M.S. Swaminathan?
1) Uttar Pradesh 2) Madhya Pradesh
3) Telangana 4) Maharashtra
5) Andhra Pradesh

7. The ONGC board recently approved the acquisition (51.11% equity stake) of which of the following public sector companies?
1) IOC 2) BPCL 3) HPCL 4) OIL 5) None

8. Who is the author of the book "I am HIV positive, so what"?
1) Ch.Pradip Kumar Singh
2) Jayanta Kalita 3) Arundhati Roy
4) Chetan Bhagat 5) Salman Rushdie

9. At present the number of Regional Rural Banks (RRBs) in India?
1) 36 2) 46 3) 56 4) 66 5) None of these

10. The winners of Rajiv Gandhi Khel Ratna Award for 2017?
1) Viswanathan Anand and Karnam Malleswari
2) Sachin Tendulkar and Mahendra Singh Dhoni
3) P.V.Sindhu and Dipa Karmakar
4) Jitu Rai and Sakshi Malik
5) Devendra Jhajharia and Sardara Singh

11. The first regional office of New Development Bank (NDB) was opened in..
1) Sao Paulo 2) Moscow 3) Mumbai
4) Shanghai 5) Johannesburg

12. Who is the Pakistan's new High Commissioner to India?
1) Shahid Khaqan Abbasi
2) Sohail Mahmood
3) Khawaja Muhammad Asif
4) Mamnoon Hussain
5) Khurram Dastgir Khan

13. The Government of India's Disin vestment Target for 2017-18?
1) Rs 42,500 crore 2) Rs 52,500 crore
3) Rs 62,500 crore 4) Rs 72,500 crore
5) None of these

14. The Andhra Pradesh Grameena Vikas Bank(APGVB) is a regional rural bank sponsored by….
1) State Bank of India 2) Andhra Bank
3) Syndicate Bank 4) Indian Bank
5) None of these

15. Which of the following countries is NOT a member of G7 group?
1) Germany 2) Britain 3) France
4) Italy 5) Sweden

16. Who is the winner of Men's Singles in 2017 Rogers Cup?
1) Alexander Zverev 2) Roger Federer
3) Pierre-Hugues Herbert
4) Nicolas Mahut 5) None of these

FOR ALL COMPETITIVE EXAMS

17. Match the following?

Summit	Hosting Place
A. G7 Summit 2017	(i) Taormina, Italy
B. G20 Summit 2017	(ii) Hamburg, Germany
C. SCO Summit 2017	(iii) Astana, Kazakhstan
D. APEC Summit 2017	(iv) Da Nang, Vietnam
E. BRICS Summit 2017	(v) Xiamen, China

	A	B	C	D	E
1)	(ii)	(iii)	(iv)	(v)	(i)
2)	(v)	(i)	(iii)	(ii)	(iv)
3)	(iv)	(ii)	(i)	(v)	(iii)
4)	(iii)	(iv)	(ii)	(i)	(v)
5)	(i)	(ii)	(iii)	(iv)	(v)

18. Which city will host the Summer Olympics in 2028?
1) Rio de Janeiro 2) Tokyo 3) Paris
4) Los Angeles 5) None of these

19. Who is Hun Sen?
1) The Prime Minister of Singapore
2) The Prime Minister of Australia
3) The Prime Minister of Bhutan
4) The Prime Minister of Cambodia
5) The Prime Minister of China

20. The new Chairman of Railway Board?
1) Suresh Prabhu 2) Ashwani Lohani
3) K.K.Venugopa 4) Achal Kumar Jyoti
5) Rajiv Kumar

21. Which of the following is the Super Regulatory Body and the idea to create was first mooted by the Raghuram Rajan Committee on Financial Sector Reforms in 2008?
1) Reserve Bank of India (RBI)
2) Securities and Exchange Board of India (SEBI)
3) Insurance Regulatory and Development Authority of India (IRDAI)
4) Pension Fund Regulatory and Development Authority (PFRDA)
5) Financial Stability and Development Council (FSDC)

22. Who occupies top place in the Forbes' list of highest paid female athletes of 2017, with $27 million in earnings between June 2016 and June 2017?
1) Serena Williams 2) Maria Sharapova
3) Venus Williams 4) Martina Hingis
5) Garbine Muguruza

23. World's largest Gold consuming country?
1) China 2) India 3) USA 4) Turkey
5) None of the above

24. Who resigns as MD & CEO of Infosys?
1) Vishal Sikka 2) U.B.Pravin Rao
3) Natarajan Chandrasekaran
4) Rajesh Gopinathan 5) None of these

25. Which of the following statements is correct regarding 2017 Global Retirement Index?
1) This Index is published by French asset management company Natixis Global.
2) Norway topped the list followed by Switzerland and Iceland.
3) India was ranked last at 43rd position.
4) The index ranks 43 countries on the basis of four factors viz. the material means to live comfortably in retirement (Material Well-being); access to quality health services (Health); access to quality financial services to help preserve savings value and maximize income (Finances) and a clean and safe environment (Quality of Life).
5) All of the above

26. Who is the President of Argentina?
1) Mauricio Macri 2) Michel Temer
3) Raul Castro 4) Michelle Bachelet
5) Enrique Pena Nieto

27. Which of the following statements is correct about Vice-President of India?
1) The Vice-President of India (article 63) is the second-highest constitutional office in India after the President of India.
2) The Vice-President of India is also ex officio Chairperson of the Rajya Sabha.
3) The Vice-President is elected indirectly by members of an electoral college consisting of the members of both Houses of Parliament.
4) The Vice-President holds office for five years. 5) All of the above.

28. As per Census 2011 Final data, India's Literacy Rate?
1) 72.98% 2) 80.9% 3) 64.6% 4) 94%
5) 61.8%

29. The day which is celebrated as the Good Governance Day in India is...
1) 28 February 2) 21 April 3) 29 June
4) 31 October 5) 25 December

30. Who is the new non-executive Chairman of Infosys?
1) N.R.Narayana Murthy
2) Nandan Nilekani 3) S. Gopalakrishnan
4) S. D. Shibulal 5) Vishal Sikka

31. Which of the following novel won the 2017 Man Booker International Prize?
1) A Horse Walks into a Bar
2) The Vegetarian
3) A Brief History of Seven Killings
4) The Sellout 5) None of the above

32. The Union government has recently hiked OBC creamy layer ceiling limit to how much for central government jobs?
1) Rs 6 lakh 2) Rs 8 lakh 3) Rs 10 lakh
4) Rs 12 lakh 5) None of the above

33. Who is the author of book "I Do What I Do: On Reform, Rhetoric & Resolve"?
1) Urjit Patel 2) Raghuram Rajan
3) D.Subbarao 4) Y.V.Reddy
5) Bimal Jalan

34. As per 2017 UNWTO report on least-visited countries, which is the least visited country in 2016?
1) Tuvalu 2) Kiribati
3) Sao Tome and Principe
4) Montserrat 5) Comoros

35. As per 2017 UNWTO report on most-visited countries, which is the most visited country in 2016?
1) France 2) USA 3) Spain
4) China 5) Italy

36. Who is the new Chairman and Managing Director of Air India?
1) Rajiv Kumar 2) Rajiv Bansal
3) Shashi Shanker 4) Ashwani Lohani
5) None of the above

37. The 8th World Renewable Energy Technology Congress summit was held in..
1) New Delhi 2) Mumbai 3) Kolkata
4) Chennai 5) Bengaluru

38. Rural Infrastructure Development Fund (RIDF) was set up by the Government in 1995-96 for financing ongoing rural Infrastructure projects. RIDF is maintained by..
1) RBI 2) SBI 3) NABARD
4) NHB 5) None of these

39. The current member countries of Asia Pacific Economic Cooperation (APEC)?
1) 17 2) 19 3) 21 4) 23 5) None of these

40. Which of the following countries has topped the sustainable development goals (SDGs) index 2017?
1) Sweden 2) Denmark 3) Finland
4) Norway 5) None of the above

Answers

			19) 4	27) 5	35) 1
			20) 2	28) 1	36) 2
1) 4	7) 3	13) 4	21) 5	29) 5	37) 1
2) 5	8) 2	14) 1	22) 1	30) 2	38) 3
3) 1	9) 3	15) 5	23) 1	31) 1	39) 3
4) 1	10) 5	16) 1	24) 1	32) 2	40) 1
5) 5	11) 5	17) 5	25) 5	33) 2	
6) 3	12) 2	18) 4	26) 1	34) 1	

స్కాలర్‌షిప్స్

పోస్ట్ మెట్రిక్ స్కీమ్

మైనారిటీ వర్గాలకు చెందిన విద్యార్థులు పిహెచ్‌డి వరకు అన్ని రకాల ఉన్నత విద్య అభ్యసించడానికి వీలు కల్పిస్తూ వారి ప్రతిభ ఆధారంగా ప్రోత్సహించేందుకు ఉద్దేశించిన **పోస్ట్ - మెట్రిక్ స్కాలర్‌షిప్ స్కీమ్**కు ప్రకటన వెలువడింది. ఈ స్కీమ్‌లో బాలికలకు 30 శాతం రిజర్వేషన్ వర్తిస్తుంది.

అర్హత: గుర్తింపు పొందిన పాఠశాలల్లో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే ఇప్పటివరకు అన్ని తరగతుల్లో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2 లక్షల లోపు ఉండాలి.

రివార్డు: విద్యార్థులు అభ్యసించే కోర్సును అనుసరించి అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, మెయింటెనెన్స్ ఫీజు చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/PMS21

మెరిట్ కం మీన్స్

మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, భారత ప్రభుత్వం ఉమ్మడిగా నిర్వహిస్తున్న **మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్**నకు ప్రకటన వెలువడింది. అసమాన ప్రతిభ గల మైనారిటీ వర్గాల విద్యార్థులకు ఆర్థికంగా తోడ్పాటు నందించేందుకుగాను ఈ స్కాలర్‌షిప్‌ను ఉద్దేశించారు.

అర్హత: గుర్తింపు పొందిన కళాశాలల్లో టెక్నికల్ & ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్/ పన్నెండో తరగతి స్థాయిలో కనీసం 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. కుటుంబ వార్షికాదాయం రూ.2.5 లక్షలకు మించరాదు

రివార్డు: హాస్టల్ విద్యార్థులకు మెయింటెనెన్స్ అలవెన్స్ కింద ఏడాదికి రూ.10,000, డే స్కాలర్స్‌కు రూ.5000 ఇస్తారు. కోర్సు ఫీజు కింద రూ.20,000/ కళాశాల ఫీజు రెంటిలో ఏది తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని చెల్లిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.b4s.in/edge/MCM9

ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?

అయస్కాంతత్వం

1. కిందివాటిలో ఫెర్రో అయస్కాంత పదార్థాలు కానివి ఏవి ?
ఎ) లోహాలు బి) ఘన
సి) వాయు డి) మిశ్రమ లోహాలు
2. అయస్కాంతం చుట్టూ అయస్కాంతత్వం-----
ఎ) ఏక మితీయం బి) త్రిమితీయం
సి) ద్విమితీయం డి) పైవేవీకావు
3. ఒక సమదైశిక యానకంలో B, μ_0, H, M ల మధ్య ఉన్న సంబంధం?
ఎ) $H = \mu_0[B + M]$ బి) $M = \mu_0[B + H]$
సి) $B = \mu_0[H + M]$ డి) $B - M = \mu_0 H$
4. అయస్కాంత అభివాహాన్ని ఏ ప్రమాణంలో కొలుస్తారు?
ఎ) ఆంపియర్/ మీటర్ బి) ఆంపియర్ - మీటర్
సి) వెబర్ డి) న్యూటన్ - ఆంపియర్ /మీటర్
5. సర్వ సమానాలైన మూడు దండయస్కాంతాలను ఒక త్రిభుజంగా అమర్చారు. ఒక్కోదానికి M అయస్కాంత భ్రామకం ఉంది. ఒక అయస్కాంత ఉత్తర ధృవాన్ని తరవాతి దాని దక్షిణ ధృవంతో కలిసేటట్లుగా అమరిస్తే ఫలిత అయస్కాంత భ్రామకం?
ఎ) 0 బి) $\sqrt{3}$ M సి) 3 M డి) $\sqrt{2}$ M
6. 400 యూనిట్లు అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని రెండు ముక్కలుగా విభజించారు. అయితే ఇపుడు ఒక్కో ముక్క అయస్కాంత భ్రామకం ఎంత?
ఎ) 100 బి) 200 సి) 300 డి) 400
7. ఒక దండయస్కాంతంలో తటస్థ బిందువులు, దాని మధ్య లంబరేఖ మీద లభించాలంటే దాని ఉత్తర ధృవాన్ని ఉంచాల్సిన భూమి ధృవం?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
8. రెండు అయస్కాంత బలరేఖలు--------
ఎ) ఒక చోట కలుసుకోవాలి
బి) ఒకదానినొకటి ఖండించుకోవు
సి) ఎప్పుడూ సమాంతరంగా ఉండాలి
డి) లంబంగా ఉండాలి
9. అయస్కాంత ససెప్టిబిలిటి ఉష్ణోగ్రత మీదగానీ, అనువర్తిత అయస్కాంత క్షేత్రం మీదగానీ ఆధారపడని పదార్థం?
ఎ) పారా అయస్కాంత బి) ఫెర్రో అయస్కాంత
సి) డయా అయస్కాంత డి) అనయస్కాంత
10. M అయస్కాంత భ్రామకం ఉన్న ఒక దండయస్కాంతాన్ని అర్ధ వృత్తాకారంగా వంచినపుడు దాని అయస్కాంత భ్రామకం------
ఎ) M/π బి) $M/2\pi$ సి) $4M/\pi$ డి) $2M/\pi$
11. అయస్కాంతత్వానికి అసలైన పరీక్ష?
ఎ) వికర్షణ బి) ప్రేరణ
సి) ఆకర్షణ డి) ఏకస్పర్శ
12. ఒక సాధారణ ఇనుప ముక్కలో-----
ఎ) అయస్కాంత ద్వి ధృవాలు ఒక నియమిత దిశలో అమరి ఉంటాయి
బి) అయస్కాంత ద్వి ధృవాలు క్రమరహితంగా అమరి ఉంటాయి
సి) అయస్కాంత ద్వి ధృవాలు ఉండవు
డి) పైవేవీకావు
13. అయస్కాంతీకరణ తీవ్రతకు అయస్కాంతీకరణ క్షేత్ర తీవ్రతకు గల నిష్పత్తి?
ఎ) ప్రవేశ్యశీలత బి) అయస్కాంత తీవ్రత
సి) ససెప్టిబిలిటి డి) అయస్కాంత ప్రేరణ
14. దండయస్కాంతం మధ్య లంబరేఖ మీద అయస్కాంత ప్రేరణ-----
ఎ) $B = (\mu_0 /4\pi)(2M/ d^3)$
బి) $B = (\mu_0 /2\pi)(M/ d^3)$
సి) $B = (\mu_0 /2\pi)(2M/ d^3)$
డి) $B = (\mu_0 /4\pi)(M/ d^3)$
15. లోడ్ స్టోన్స్ అంటే?
ఎ) ఇనుప ఖనిజాలు బి) వజ్రాలు
సి) ఆకర్షణ గల పదార్థాలు డి) బొగ్గు
16. విద్యుదయస్కాంతం తయారు చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) మెత్తని ఇనుము బి) గట్టి ఇనుము
సి) నికెల్ డి) ఫాస్ఫర్ బ్రాంజ్
17. కింది వాటిలో భిన్నంగా ఉన్న పదార్థం?
ఎ) నికెల్ బి) కోబాల్ట్
సి) క్రోమియం డి) ఉక్కు
18. ఆకర్షించే స్వభావం గల ఇనుప ఖనిజం?
ఎ) మాగ్నటైట్ బి) మాగ్నసైట్
సి) హెమటైట్ డి) డోలమైట్
19. శూన్యంలో అయస్కాంత ప్రవేశ్య శీలత(μ_0) = ----- హెన్రీ/ మీటర్
ఎ) $4\pi \times 10^{-7}$ బి) $4\pi \times 10^{7}$
సి) $2\pi \times 10^{-7}$ డి) 10^{-7}
20. ఒక పదార్థ అయస్కాంతీకరణ అవధిని ఏమంటారు?
ఎ) ప్రవేశ్య శీలత బి) అయస్కాంత సంతృప్తత
సి) రిటెంటివిటి డి) అయస్కాంతత్వం
21. I, V, H ల మధ్య సంబంధం?
ఎ) $H = I + V$ బి) $H^2 = I^2 + V^2$
సి) $I^2 = H^2 + V^2$ డి) $V^2 = I^2 + H^2$


శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - ఫిజిక్స్

22. ఏదైనా ఒక వైశాల్యంలో ఉన్న అయస్కాంత బలరేఖల సంఖ్య------
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత అభివాహం
సి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
డి) అయస్కాంత అభివాహ సాంద్రత
23. ఒక అయస్కాంత ధృవం, మరో అయస్కాంత ధృవాన్ని ఆకర్షించే లేదా వికర్షించే స్వభావాన్ని ఏమంటారు?
ఎ) ధృవసత్వం బి) అయస్కాంతత్వం
సి) అయస్కాంతీకరణం డి) ప్రవేశ్యశీలత
24. ఒక ధృవం నుంచి ఒక మీటర్ దూరంలో ఉన్న మరో సర్వ సమాన ధృవం 10^{-7} న్యూటన్ల బలంతో వికర్షిస్తే ఆ ధృవం ధృవసత్వం?
ఎ) 10^{-7} ఆంపియర్ - మీటర్
బి) 10^{7} ఆంపియర్ - మీటర్
సి) 1 ఆంపియర్ - మీటర్
డి) $1/10^4$ ఆంపియర్ - మీటర్
25. శూన్యంలో విలోమ వర్గ నియమం------
ఎ) $F = (\mu/4\pi)(m_1 m_2/r^2)$
బి) $F = (\mu_0/4\pi)(m_1 m_2/r^2)$
సి) $(4\pi/\mu)(m_1 m_2/r^2)$
డి) $F = m_1 m_2/r^2$
26. ఒక ప్రదేశంలోని భూ అయస్కాంత క్షేత్రాన్ని నిర్ణయించే రాశులు
ఎ) భూ అయస్కాంత అయస్కాంత రాశులు
బి) భూ అయస్కాంత మూల రాశులు
సి) భూ అయస్కాంత దిశా రాశులు
డి) భూ అయస్కాంత ఉప రాశులు
27. భూమి లోపల ఊహించిన దండయస్కాంత ఉత్తర ధృవం ఏ భౌగోళిక దిశ వైపు ఉంటుంది?
ఎ) ఉత్తరం బి) దక్షిణం సి) తూర్పు డి) పడమర
28. అయస్కాంతంలో అయస్కాంతత్వం ఎక్కువగా ఉండే ప్రదేశం?
ఎ) ధృవాల వద్ద బి) మధ్యలో
సి) కేంద్రం వద్ద డి) పైవన్నీ
29. అయస్కాంత భ్రామకం ఎస్ఐ ప్రమాణం
ఎ) ఆంపియర్ - మీటర్ బి) ఆంపియర్ / మీటర్
సి) ఆంపియర్ / మీటర్ ^{2}
డి) ఆంపియర్ - మీటర్ ^{2}
30. ఆంధ్రప్రదేశ్‌లో B_0 విలువ?
ఎ) 0.25×10^{-4} టెస్లా బి) 0.39×10^{-4} టెస్లా
సి) 0.29×10^{-4} టెస్లా డి) 0.35×10^{-4} టెస్లా
31. కింది వానిలో యానకం ఆధారపడనిది?
ఎ) అయస్కాంత ప్రేరణ
బి) అయస్కాంత క్షేత్ర తీవ్రత
సి) విలోమ వర్గ నియమం డి) పైవేవీకావు
32. ధృవసత్వం m, పొడవు 2l గల దండయస్కాంత భ్రామకం M ?
ఎ) m/2l బి) m x 2l
సి) 2l/m డి) 2m/l
33. భౌగోళిక ఉత్తర ధృవాన్ని చూస్తున్న ఒక దండయస్కాంత దక్షిణ ధృవం వల్ల ఏర్పడే తటస్థ బిందువుల సంఖ్య?
ఎ) 1 బి) 3 సి) 2 డి) 4
34. తటస్థ బిందువులు దండయస్కాంత మధ్య బిందువు 'o' నుంచి అక్షీయ రేఖపై 'd' దూరంలో ఉన్నపుడు అయస్కాంత భ్రామకం-----
ఎ) $M = 390\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
బి) $M = 250\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
సి) $M = 210\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
డి) $M = 195\ d^3$ ఆంపియర్ - మీటర్^{2}
35. స్వేచ్ఛగా వేలాడదీసిన దండయస్కాంతం సూచించే దిక్కులు?
ఎ) తూర్పు- పడమర బి) ఉత్తరం - దక్షిణం
సి) ఉత్తరం - తూర్పు డి) దక్షిణం - పడమర
36. 1 టెస్లా = -------గాస్
ఎ) 10^7 బి) 10^{-7} సి) 10^4 డి) 10^{-4}
37. అయస్కాంత వికర్షణకు లోనయ్యే పదార్థాలు?
ఎ) కాపర్ బి) బిస్మత్ సి) ఇనుము డి) ఎ, బి
38. అయస్కాంత ధృవాల ధృవసత్వాలు ఎలా ఉంటాయి?
ఎ) అసమానంగా
బి) కొన్ని సమానంగా, మరికొన్ని అసమానంగా
సి) సమానంగా డి) ఏదీకాదు
39. సాపేక్ష ప్రవేశ్య శీలత ప్రమాణాలు?
ఎ) హెన్రీ/ మీటర్ బి) హెన్రీ మీటర్
సి) ఉండవు డి) ఏదీకాదు
40. ఇనుప కడ్డీని అయస్కాంతంగా మారిస్తే దాని పొడవు?
ఎ) కొద్దిగా పెరుగుతుంది బి) పెరిగి తగ్గుతుంది
సి) కొద్దిగా తగ్గుతుంది డి) మారదు
41. భూమి భౌగోళిక అక్షానికి, అయస్కాంత అక్షానికి మధ్య గల కోణం?
ఎ) అవపాతం బి) దిక్పాతం
సి) అనుపాతం డి) క్షేత్ర తీవ్రత
42. భూ అయస్కాంత క్షేత్రం భూమి ఉపరితలం నుంచి ఎంత ఎత్తు వరకు విస్తరించి ఉంటుంది?
ఎ) 2,58,000 కి.మీ. బి) 2,85,000 కి.మీ.
సి) 5,28,000 కి.మీ. డి) 8,20,000 కి.మీ.
43. ఒకే అవపాతం గల ప్రాంతాలను కలుపుతూ గీసిన రేఖలను ఏమంటారు?
ఎ) ఐసోబార్లు బి) ఐసోక్లినిక్
సి) ఐసోగోనిక్ డి) ఐసోటోన్
44. పరమ శూన్య ఉష్ణోగ్రతను కొలిచేందుకు ఉపయోగించే అయస్కాంత ఉష్ణోగ్రత మాపకంలో దేనిని వాడతారు?
ఎ) నియాన్ బి) పాదరసం
సి) ద్రవస్థితిలోని హీలియం డి) ఆల్కహాల్
45. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ జియో మేగ్నటిజం సంస్థ గల ప్రదేశం?
ఎ) బెంగళూరు బి) ముంబై
సి) ఢిల్లీ డి) చెన్నై
46. ఫెర్రైట్స్ అంటే?
ఎ) పారా అయస్కాంత పదార్థాలు
బి) ఫెర్రో అయస్కాంత పదార్థాలు
సి) డయా అయస్కాంత పదార్థాలు డి) ఎ, సి

సమాధానాలు

1) సి	9) సి	17) సి	25) బి	34) డి	43) బి
2) బి	10) డి	18) ఎ	26) బి	35) బి	44) సి
3) సి	11) ఎ	19) ఎ	27) బి	36) సి	45) బి
4) సి	12) బి	20) బి	28) ఎ	37) డి	46) బి
5) ఎ	13) సి	21) సి	29) సి	38) సి	
6) బి	14) డి	22) బి	30) బి	39) ఎ	
7) ఎ	15) సి	23) ఎ	31) బి	40) ఎ	
8) బి	16) ఎ	24) సి	32) బి	41) బి	
			33) సి	42) సి	

ఉద్యోగాలు

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్

ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ - **అసిస్టెంట్స్, అసిస్టెంట్ మేనేజర్స్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 264

అసిస్టెంట్ మేనేజర్

ఖాళీలు: 100 **ట్రైనింగ్ వ్యవధి:** ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో ఎంబిఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వేతనం: నెలకు రూ.49,805

అసిస్టెంట్

ఖాళీలు: 164(తెలంగాణకు 5, ఆంధ్రప్రదేశ్‌కు 11 పోస్టులను కేటాయించారు)
ట్రైనింగ్ వ్యవధి: ఆరు నెలలు
అర్హత: 60 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ స్కిల్ ఉండాలి.
వయసు: జూలై 1 నాటికి 21 నుంచి 28 ఏళ్ల మధ్య ఉండాలి.
వేతనం: నెలకు రూ. 21,236
ఎంపిక: ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
ఆన్‌లైన్ ఎగ్జామ్‌కు కాల్ లెటర్ డౌన్‌లోడింగ్: సెప్టెంబరు 26 నుంచి
ఆన్‌లైన్ ఎగ్జామ్: అసిస్టెంట్ మేనేజర్‌కు అక్టోబరు 10న, అసిస్టెంట్‌కు అక్టోబరు 12న
తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7
వెబ్‌సైట్: www.lichousing.com

ఇండియన్ కోస్ట్ గార్డ్

ఇండియన్ కోస్ట్ గార్డ్ - **నావిక్ (జనరల్ డ్యూటీ) 10 + 2** ఎంట్రీ పోస్టులకు దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ (మేథ్స్, ఫిజిక్స్) లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులైన పురుషులు దరఖాస్తుకు అర్హులు.
వయసు: 18 నుంచి 22 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా
పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు సికింద్రాబాద్, విశాఖపట్నం కేంద్రాలను కేటాయించారు.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
వెబ్‌సైట్: www.joinindiancoastguard.gov.in

సిఎస్ఐఆర్ - సిఇఇఆర్ఐ

సిఎస్ఐఆర్ - సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిఇఇఆర్ఐ) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 20

సైంటిస్ట్ **ఖాళీలు:** 16
వయసు: దరఖాస్తు నాటికి 32 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.77178
సీనియర్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 37 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.89832
ప్రిన్సిపల్ సైంటిస్ట్ **ఖాళీలు:** 2
వయసు: దరఖాస్తు నాటికి 45 ఏళ్లు మించరాదు
వేతనం: రూ.135090
అర్హత: సంబంధిత విభాగంలో ఎంఇ/ ఎంటెక్/ పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: అనుభవం, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఇచ్చిన దరఖాస్తు ఫారం నమూనాను డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: Controller of Administration, CSIR - Central Electronics Engineering Research Institute, Pilani - 333031
వెబ్‌సైట్: www.ceeri.res.in

నంద్యాల గెలుపుతో టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి-అనంతపురం: నంద్యాల ఉప ఎన్నికల్లో అధికార టీడీపీ సాధించిన ఘన విజయం.. ఆ పార్టీ జిల్లా శ్రేణుల్లో నూతనోత్సాహం నింపింది. 2019 ఎన్నికల్లో వైసీపీ గట్టిపోటీ ఇవ్వగలదని కొందరు, అధికారంలోకి రాగలదని మరికొందరు చర్చించుకుంటున్న క్రమంలో జరిగిన నంద్యాల ఉప ఎన్నిక టీడీపీకి అనూహ్య విజయం చేకూర్చి పెట్టింది. దీంతో జిల్లాలో అటుఇటుగా ఉంటున్న ప్రజలు టీడీపీకి జనంలో ఉన్న పట్టుపై చర్చించుకోసాగారు. అక్కడ కొద్దోగొప్పో మెజారిటీ సాధించి ఉంటే అది అధికార బలంతో సాధించిందని చెప్పవచ్చని, భారీ మెజారిటీ రావడంతో మరోసారి చంద్రబాబును ప్రజలు సీఎంగా చూడాలనుకుంటున్నారనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27, 456 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ విజయం వెనుక జిల్లాకు చెందిన మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర నేతల కృషి ఉంది. కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా బాధ్యతలు చూస్తున్న కాలవ శ్రీనివాసులును ప్రత్యేకంగా నంద్యాల విజయంపైనే దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. దీంతో ఆయన నంద్యాల ఉప ఎన్నిక నోటిఫికేషన్‌కు ముందునుంచి అక్కడి పరిస్థితులపై దృష్టి సారించారు. అనంతపురం ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర చౌదరి నంద్యాలలో 20 రోజులపాటు మకాం వేసి ప్రచారం సాగించారు. ఇందులో భాగంగా ఆయన కిరణ్ అనే దళితుడికి గుండెమార్పిడి అవసరం కాగా స్వయంగా సీఎం చంద్రబాబుతో మాట్లాడి రూ.17 లక్షలు మంజూరు చేయించి హైదరాబాద్ అపోలో ఆస్పత్రికి పంపించారు. ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గోస్పాడు మండల ఇన్‌చార్జిగా వ్యవహరించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణతో రోడ్‌షో నిర్వహించడంతో ఓటర్లు ఆకర్షితులయ్యారు. ఎమ్మెల్సీ పయ్యావుల కేశవ్, జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్ పూర్తికాలం ప్రచారంలో పాల్గొన్నారు. మంత్రి పరిటాల సునీత నంద్యాల ప్రచారంలో పాల్గొని జగన్ ప్రవర్తన తీరును ప్రజలకు వివరించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరితో పాటు విప్ యామినీబాల, గుంతకల్లు ఎమ్మెల్యే జితేందర్‌గౌడ్, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్ తదితరులు టీడీపీ అభ్యర్థి విజయంకోసం ప్రచారం చేశారు. చంద్రదండు రాష్ట్ర వ్యవస్థాపకుడు, మాంసం అభివృద్ధి సంస్థ చైర్మన్ పీ ప్రకాష్‌నాయుడు తన అనుచరులతో కలిసి టీడీపీ అభ్యర్థి విజయం కోసం నంద్యాలలో ప్రచారం చేశారు. వారితోపాటు కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాయల్‌మురళి, న్యాయవాది ఆదెన్న, అనంతపురం మార్కెట్‌యార్డ్ చైర్మన్ ఆదినారాయణ, వడ్డెర్ల కార్పొరేషన్ చైర్మన్ దేవళ్ల మురళి, అనంతపురం మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న తదితరులు ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

నంద్యాల టీడీపీ అభ్యర్థి విజయం జిల్లా టీడీపీ శ్రేణుల్లో నూతనోత్సాహం నింపుతోంది. నంద్యాల ఉప ఎన్నిక ఫలితంతో జిల్లాలో వైసీపీ డీలా పడిందని చెప్పవచ్చు. ఇప్పటికే సీట్ల పోరాటంలో ఉన్న వైసీపీ నేతలు రాబో యే ఎన్నికల్లో టీడీపీని ఎదుర్కోవడం కష్టమనే అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నట్టు సమాచారం.





అనంతపురంలోని మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద సంబరాలు చేసుకుంటున్న తెలుగు తమ్ముళ్లు, కేక్ తినిపిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్

నంద్యాల విజయంతో తమ్ముళ్లలో జోష్

- జిల్లావ్యాప్తంగా పెద్దఎత్తున సంబరాలు
- 2019లో మనదే అధికారమంటూ నినాదాలు

అనంతపురం అర్బన్: నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఊహించని హవా కొనసాగించడంతో తెలుగు తమ్ముళ్లలో జోష్ ఏర్పడింది. ఆ పార్టీ తరపున బరిలోకి దిగిన భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారు. ఈ ఎన్నికపై ఆదినుంచి జిల్లాలోనూ ఆసక్తి, ఉత్కంఠ నెలకొన్నాయి. ఈ ఎన్నికల ప్రచారంలోనూ జిల్లా టీడీపీ నేతలు కీలకంగా వ్యవహరించారు. కర్నూలు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా జిల్లాకు చెందిన కాలవ శ్రీనివాసులు కొనసాగుతుండడంతో ఆయన ఈ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారు. అలాగే మరో మంత్రి పరిటాల సునీత, ఎమ్మెల్యేలు వైకుంఠం ప్రభాకర్ చౌదరి, వరదాపురం సూరి, ఉన్నం హనుమంతరాయచౌదరి, యామినీబాల, జడ్పీ చైర్మన్ చమన్‌సాబ్, మేయర్ మదమంచి స్వరూప తదితరులు నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం కోసం ప్రచారం నిర్వహించారు. కొందరు ఎమ్మెల్యేలు సుమారు 20 రోజుల పాటు అక్కడే మకాం వేసి గెలుపు బాధ్యతలను తమ భుజస్కంధాలపై వేసుకున్నారు. దీంతో ఓట్ల లెక్కింపు కోసం జి ల్లా నాయకులు, తెలుగు తమ్ముళ్లు టెన్షన్‌గా ఎదురుచూస్తూ వచ్చారు. కొందరయితే విజయం ఖాయమంటూ పెద్దఎత్తున పందేలు వేసుకున్నారు. సోమవారం కౌంటింగ్ ప్రారంభం నుంచి టీవీలకు అతుక్కుపోయారు. తొలి రౌండ్ నుంచి టీడీపీ అభ్యర్థి మెజార్టీ కనబరుస్తూ రావడంతో వారి కళ్లలో ఆనందం వ్యక్తమయింది. 10 రౌండ్లు పూర్తి కాగానే ఇక గెలుపు ఖాయమని నిర్ణయించుకుని రోడ్లపైకి చేరుకున్నారు. 'టీడీపీ జిందాబాద్.. ముఖ్యమంత్రి జిందాబాద్..' అని నినాదాలు చేస్తూ ర్యాలీలు నిర్వహించారు. అనంతపురంలో చంద్రదండు వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాంసం అభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్‌నాయుడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. నగరంలో అభిమానులతో ర్యాలీగా ఆర్ట్స్ కళాశాల సమీపంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ పెద్దఎత్తున టపాసులు పేల్చి.. మిఠాయిలు పం చి ఆనందం పంచుకున్నారు.

అలాగే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఇంటివద్ద కూడా తెలుగుతమ్ముళ్ల సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. ఎమ్మెల్యేకి పూలమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అలాగే మంత్రి పరిటాల సునీత ఇంటి వద్ద కూడా సంబరాలు జరుపుకున్నారు. మంత్రి సోదరులు బాలాజీ, మురళి ఆధ్వర్యంలో పెద్దఎత్తున టీడీపీ శ్రేణులు, పరిటాల అభిమానులు అక్కడికి చేరుకున్నారు. టపాసులు పేల్చి.. మిఠాయిలు పంచి పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలుగుయువత జిల్లా అధ్యక్షుడు తమ్మినేని పవన్‌కుమార్ ఆధ్వర్యంలో పార్టీ జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్ ఆధ్వర్యంలోనూ సంబరాలు జరుపుకున్నారు. బాలకృష్ణ అభిమానులు భారీ కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. మేయర్ మదమంచి స్వరూప, కార్పొరేటర్లు, టీడీపీ నాయకులు జిల్లాకేంద్రంలో టపాసులు పేల్చి.. మిఠాయిలు పంచుకుని.. సంతోషం వ్యక్తం చేశారు. కళ్యాణదుర్గంలో ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి, ఆయన కుమారుడు మారుతీచౌదరి నేతృత్వంలో సంబరాలు జరిగాయి. పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించి టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకుని.. తమ సంతోషం పంచుకున్నారు.

ధర్మవరంలోనూ టీడీపీ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే వరదాపురం సూరి అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి నంద్యాల విజయంపై పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలియజేశారు. హిందూపురంలో టీడీపీ నాయకులు, బాలకృష్ణ అభిమానులు టపాసులు పేల్చి స్వీట్లు పంచుకున్నారు. రాయదుర్గంలోనూ తెలుగుతమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. గుంతకల్లు, ఉరవకొండ నియోజకవర్గాల్లో కూడా పెద్దఎత్తున టపాసులు పేల్చి.. మిఠాయిలు పంచుకుని.. ఆనందం వ్యక్తం చేశారు.

నంద్యాల గెలుపు 2019 విజయానికి నాంది

- మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ ప్రకాష్‌నాయుడు
- ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం, టపాసులు పేల్చి సంబరాలు

అనంతపురం అర్బన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ విజయం రాబోయే 2019 శాసనసభ ఎన్నికల్లో విజయానికి నాంది అని రాష్ట్ర మాంసం అభివృద్ధి సంస్థ చైర్మన్, చంద్రదండు వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రకాష్‌నాయుడు పేర్కొన్నారు. నంద్యాల విజయంపై చంద్రదండు ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలో సంబరాలు జరుపుకున్నారు. టవర్‌క్లాక్ నుంచి ఎన్టీఆర్ విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. అక్కడ ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి.. పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడే పెద్ద ఎత్తున టపాసులుపేల్చి, మిఠాయిలు పంచి.. ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్‌నాయుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వం, చేస్తున్న అభివృద్ధికి నంద్యాల ప్రజలు పట్టంకట్టారన్నారు. అరాచకవాది, ఉన్మాది, అవినీతిపరుడైన ప్రతిపక్ష నాయకుడు జగన్‌కు జనమే బుద్ధి చెప్పారన్నారు. జగన్ ఇలాగే సీఎం చంద్రబాబును దుర్భాషలాడుతూపోతే భవిష్యత్తులో వైసీపీ సర్వనాశనం కావడం ఖాయమన్నారు. నంద్యాల విజయం రాష్ట్రంలో తెలుగుదేశం శ్రేణులకు మరింత ఉత్సాహమిచ్చిందన్నారు. ఇదే ఉత్సాహంతో కార్యకర్తలు పనిచేసి 2019లో మళ్లీ టీడీపీని అధికారంలోకి తీసుకువస్తారన్నారు. కార్యక్రమంలో చంద్రదండు జిల్లా అధ్యక్షుడు, కార్పొరేటర్ రాజారావు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, వడ్డుపల్లి సర్పంచ్ నారాయణస్వామి, నాయకులు దబ్బర శ్యామ్‌ప్రసాద్‌చౌదరి, జగదీష్, తారక్, ఖాసీం, సలీం, రవితేజ, జగదీశ్వరరెడ్డి, సుదర్శన్, మారుతీనాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం.. స్వీట్లు తినిపిస్తున్న ప్రకాష్‌నాయుడు



సీఎంను కలిసిన ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల

బంపర్ మెజార్టీతో నంద్యాలలో గెలుపుపై శుభాకాంక్షలు



ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే గోనుగుంట్ల

ధర్మవరం: స్థానిక ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ సోమవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నంద్యాల ఉపఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి కనీవినీ ఎరుగని రీతిలో 27,466 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వైసీపీకి గోస్పాడు పెట్టింది పేరు. అలాంటి మండలానికి ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనాయణ ఇన్‌చార్జిగా వ్యవహరించడం, ఆ మండలంలోనే టీడీపీకి 1900 పైచిలుకు మెజార్టీ రావడం చెప్పుకోదగ్గ విషయం. అక్కడ పూర్తిగా ప్రచార బాధ్యతలు తీసుకుని పకడ్బందీగా వ్యూహం రచించి మెజార్టీ తీసుకురావడంలో ఎమ్మెల్యే గోనుగుంట్ల కీలకపాత్ర పోషించారు. ఈ క్రమంలో అమరావతికి చేరుకుని సీఎంను కలిసి గోస్పాడు మండలంలో మెజార్టీ రావడానికి చేపట్టిన చర్యల గురించి ఎమ్మెల్యే వివరించినట్టు తెలిసింది. అనంతరం సీఎంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. సీఎం కూడా నంద్యాల ఉప ఎన్నికల్లో కష్టపడి పనిచేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేసి ఆనందం పంచుకున్నట్టు టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

నంద్యాల విజయం వైసీపీకి చెంపపెట్టు

- ఎమ్మెల్యే బీకే పార్థసారథి



పెనుకొండ టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం ఘన విజయం సాధిచడం వైసీపీకి చెంపపెట్టులాంటిదని ఎమ్మెల్యే బీకే పార్థసారథి పేర్కొన్నారు. స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇరుపార్టీల వైఖరులను గమనించి అభివృద్ధికి బాటలువేసిన తెలుగుదేశం పార్టీని అధిక మెజార్టీతో గెలిపించారన్నారు. వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి 14 రోజుల పాటు నియోజకవర్గంలో పర్యటించి ప్రచారం చేశారన్నారు. గతంలో ఏ ప్రతిపక్షనేతా ఇన్ని రోజులు ప్రచారం చే పట్టలేదన్నారు. రాజకీయ పక్షాలు హుందాగా వ్యవహరించాల్సి ఉందన్నారు. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని, అయితే జగన్మోహన్‌రెడ్డిచేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజలను ఆలోచింపచేశాయన్నారు. ఓట్ల రూపంలో వారు తగు గుణపాఠం చెప్పారన్నారు. రాబోయే ఎన్నికల్లో సైతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అవినీతిపరుడైన జగన్, ఆయన పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అశ్వర్థనారాయణ, కన్వీనర్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ సిద్దయ్య, శ్రీనివాసులు, గుట్టూరు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.36 లక్షలు

కదిరి టౌన్: కదిరి శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం శ్రీవారి హుండీని లెక్కించారు. 33 రోజులకు గాను హుండీ లెక్కించగా 36,87,142 రూపాయల నగదు, 45 గ్రాముల బంగారం, 100 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పచ్చిపులుసు నరేంద్రబాబు, ఆలయ ఈఓ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ సిబ్బంది, ఆలయ సిబ్బంది, పాలక వర్గ సభ్యులు మోపూరిశెట్టి చంద్రశేఖర్, రఘునాథరెడ్డి, నాగరాజు, కరే నాగరాజు, హనుమంతు, డబ్బాలరవి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఉరవకొండ

మల్లేశ్వరి : జయ జానకి నాయక
వెంకటేశ్వర : నేనే రాజు నేనే మంత్రి
బాలాజీ : వివేకం

ప్రజా సమస్యలపై పోరాటం : సీపీఎం

కూడేరు: ఉరవకొండ డివిజన్‌లోని అన్ని మండలాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని సీపీఎం నాయకులు సోమవారం పేర్కొన్నారు. కూడేరులో ప్రజాసమస్యలపై మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట జరిగే ధర్నాకు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు నగేష్, మధుసూదన్, వీరుపాక్షి, తిమ్మయ్య తదితరులు కోరారు.

నంద్యాలలో గెలుపుపై టీడీపీ సంబరాలు


కేక్ కట్ చేస్తున్న పయ్యావుల శ్రీనివాసులు


కూడేరులో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు

ఉరవకొండ: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం సాధించడంపై స్థానిక టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో సోమవారం పయ్యావుల శ్రీనివాసులు కేక్ కట్ చేశారు. కార్యకర్తలు ఆయనకు మిఠాయిలను తినిపించారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి టీడీపీ నాయకులు టవర్‌క్లాక్ వరకు ర్యాలీ చేపట్టారు. టవర్‌క్లాక్ కూడలిలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. టీడీపీ నాయకుడు పయ్యావుల శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి చంద్రబాబు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. నంద్యాలో జరుగుతున్న అభివృద్ధికి అక్కడి ప్రజలు పట్టం కట్టారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకరత్నమ్మ, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ యేళ్ల శంకరప్ప,పట్టణ కన్వీనర్ ఎం రామాంజినేయులు, రేగాటి నాగరాజు, లాయర్ శీన, కంద్యాల నారాయణస్వామి, భూషప్ప, టౌన్ బ్యాంకు డైరెక్టర్ చందావెంకటస్వామి, మాజీ మార్కెట్‌యార్డు ఛైర్మన్ బీసీ మారన్న, మండల ఉపాధ్యక్షుడు రాజేశ్, తెలుగు యువత అధికారప్రతినిధి మదమంచి శ్రీనివాసులు, కాపు సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు దండాప్రసాద్, స్థానిక టీడీపీ నాయకులు పాల గోవిందు, ఉప్పర శీన, ఎర్రిస్వామి, రఫి, భగవాన్, చల్లా ఆంజనేయులు, ఆసిఫ్, రహంతుల్లా, అల్లాబకాష్, సుదర్శన్, వరప్రసాద్, పల్లా నరసింహులు వడ్డే గంగన్న, తదితరులుపాల్గొన్నారు.

2019లోనూ టీడీపీనే...

కూడేరు: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో కూడేరులో టీడీపీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. సోమవారం కౌంటింగ్ ప్రారంభం నుండి టీడీపీ ఆధిక్యత కొనసాగుతుండటం, భారీ మెజార్టీ రావడంతో కూడేరు ప్రధాన రహదారిపై బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. 2019లో జరిగే ఎన్నికల్లో టీడీపీదే అధికారమని నాయకులు ధీమా వ్యక్తం చేశారు.

స్టేట్ బ్యాంక్‌లో వెంటనే పంట రుణాలివ్వాలి

మీకోసంలో ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ వినతి

కూడేరు: కూడేరు స్టేట్ బ్యాక్‌లో అర్హులైన రైతులకు పంట రుణాలు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు సోమవారం మీకోసం కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు పెద్దన్న ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు లక్ష్మన్న మాట్లాడుతూ.... స్టేట్ బ్యాంక్‌లో రుణాల కోసం నెలల తరబడి రైతులు ఎదురు చూస్తున్నా పట్టించుకోలేదన్నారు. తక్షణం రుణాలు ఇవ్వకుంటే రైతులతో కలిసి బ్యాంక్ ఎదుట ధర్నాచేస్తామన్నారు. తహసీల్దార్ వసంతలత బ్యాంక్ అధికారులకు సమాచారం పంపారు. అర్హులైన వారికి ఇళ్లు, ఇన్‌పుట్ సబ్సిడీ తదితర వాటిని వర్తింపచేయాలని తహసీల్దార్‌ను కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీరాములు, రమణ, పెన్నోబులు, సంగప్ప, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీతోనే దేశాభివృద్ధి'


సమావేశంలో పాల్గొన్న బీజేపీ నాయకులు

కూడేరు: కాంగ్రెస్ పాలనలో భారతదేశం ఏమాత్రం అభివృద్ధి చెందలేదని, అవినీతి, స్కాముల్లో పాలన సాగిందని బీజేపీ జిల్లా నాయకులు ఓలేటి రత్నమయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటప్ప నాయుడు మండిపడ్డారు. సోమవారం కూడేరులో పార్టీ బూత్‌లెవల్ కమిటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయన్నా రు. కాంగ్రెస్‌ను ప్రజలు తిరస్కరించారని, బీజేపీతోనే ప్రజలు ఉన్నాద్నూరు. కార్యక్రమంలో బీజేపీ దళితమోర్చా నాయకులు ఎర్రిస్వామి, మండల అద్యక్షుడు రామాంజినేయులు, గురుస్వామి, అనసూయమ్మ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం


ప్రచారజాతా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

బెళుగుప్ప : ఉరవకొండ డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందంటూ సీపీఎం డివిజన్ ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, ఆపార్టీ నాయకులు విమర్శించారు. బెళుగుప్పలో సోమవారం సీపీఎం నాయకులు ప్రచార జాతాను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో రైతులకు పంపిణీ చేయాల్సిన పంటనష్ట పరిహారం అందరికి అందలేదన్నారు. పంటనష్ట పరిహారం కౌలు రైతులకు కూడా అందించాలని, అర్హులైన చేనేత కార్మికులందరికి రుణమాఫీ చేయాలని కోరారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 31న మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సైటీయూ నాయకులు భీమన్న, మారెన్న, తిప్పేస్వామి, తిమ్మన్న, చిన్నపురెడ్డి పాల్గొన్నారు.

నేడు మండల సమావేశం

బెళుగుప్ప: మండల సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జయరాం తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే ఈ సమావేశానికి అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరు కావాలని కోరారు.

రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే జరిమానా

కూడేరు: రికార్డులు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజు హెచ్చరించారు. సోమవారం కూడేరులో ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనాలను తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. వాహనదారులకు ట్రాఫిక్ నియమనిబంధనల గురించి అవగాహన కల్పించారు.

ఆలస్యంగా రుణాల ఇంటర్వ్యూలు ప్రారంభం


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న బ్యాంకు అధికారులు

ఉరవకొండ: స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో సోమవారం కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ క్రిస్టియన్ రుణాల మంజూరుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు పెద్దఎత్తున తరలివచ్చారు. మొత్తం 274 యూనిట్లకు 1,323 మంది అభ్యర్థులు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉదయం 10 గంటలకే అభ్యర్థులు పెద్ద సంఖ్యలో ఎంపీడీఓ కార్యాలయం చేరుకున్నారు. 12 గంటకు ఇంటర్వ్యూలు ప్రారంభించడంతో అభ్యర్థులు ఒక్కసారిగా కార్యాలయంలోకి చొచ్చుకొచ్చారు. దీంతో ఇంటర్వ్యూ కేంద్రం వద్ద గందరగోళం ఏర్పడింది. ఎంపీడీఓ వెంటనే చొరవ తీసుకుని అభ్యర్థులందరినీ బయటకు పంపి ఇంటర్వ్యూలను నిర్వహించారు. ఇంటర్వ్యూలను ఎంపీపీ సుంకరత్నమ్మ పరిశీలించారు.

దరఖాస్తుదారులందరికీ రుణాలివ్వాలి

వివిధ కార్పొరేషన్లకు రుణాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులందరికీ రుణాలు మంజూరు చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ గది వద్ద బైఠాయించి ధర్నా చేపట్టారు. అర్హులైన అభ్యర్థుందరికీ రుణాలు మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వన్నూరుసాబ్, సుల్తాన్ మల్లి, తదితరులు పాల్గొన్నారు.

బెళుగుప్ప: వ్యక్తిగత రుణాల మంజూరు కోసం లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 181యూనిట్లు మంజూరయ్యాయి. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓ జయరాము లు, ఈఓఆర్డీ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ తిమ్మప్ప, ఎం పీటీసీ కెంచిరాముడు, కమిటీ సభ్యులు మల్లికార్జున, పెద్దతిప్పయ్య, తిప్పేస్వామి, కాలువపల్లి సర్పంచ్ మల్లికార్జున, శశిభూషణ్, మండల కన్వీనర్ ప్రసాద్, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

నాణ్యమైన ట్రాన్స్‌ఫార్మర్ల సరఫరాకు చర్యలు

- ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ పుల్లారెడ్డి
- ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాన్ని తనిఖీ చేసిన అధికారులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: వినియోగదారులకు నాణ్యమైన ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఏపీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ పుల్లారెడ్డి వెల్లడించారు. సోమవారం స్థానిక బళ్లారి బైపాస్‌లోని ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కేంద్రాన్ని సంస్థ ఉన్నతాధికారులు తనిఖీ చేశారు. ఇందులో డైరెక్టర్ పుల్లారెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాసులు, చీఫ్ ఇంజనీర్ పీరయ్య, క్వాలిటీ కంట్రోల్ ఎస్‌ఈ ప్రసాద్‌రెడ్డి, ఎస్‌ఈ వరకుమార్, డీఈ సంపత్‌కుమార్, విజిలెన్స్ డీఈ జయరాజ్ తదితరులు ఉన్నారు. సంస్థకు ట్రాన్స్‌ఫార్మర్లు సరఫరా చేస్తున్న షిర్డీసాయి కంపెనీకి సంబంధించిన 16కేవీ కాపర్, 25 కేవీ అల్యూమినియం ట్రాన్స్‌ఫార్మర్లను క్షుణ్ణంగా పరిశీలించారు. వాటిని ఓపెన్ చేయించి ఆయిల్ శాతం తదితర అంశాలు పరిశీలించారు. అనంతరం డైరెక్టర్ పుల్లారెడ్డి మాట్లాడుతూ.. రైతులకు నాణ్యమైన ట్రాన్స్‌ఫార్మర్ల మంజూరుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గతంలో ట్రాన్స్‌ఫార్మర్లలో ఆయిల్, కాపర్ అల్యూమినియం వైర్ చౌర్యానికి గురయ్యేవన్నారు. అయితే ప్రస్తుతం యాంటీతెఫ్ట్ బోల్టన్లు ట్రాన్స్‌ఫార్మర్‌కు నాలుగు వైపులా బిగించారన్నారు. ఈ కార్యక్రమంలో డీఈలు రవీంద్ర, రవికుమార్, విజిలెన్స్ సీఐ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.


ట్రాన్స్‌ఫార్మర్లను పరిశీలిస్తున్న అధికారులు

విపత్తుల సమయంలో యువత పాత్ర కీలకం

- ప్రతి ఒక్కరూ సామాజిక దృక్పథం అలవరుచుకోవాలి
- జిల్లా యువజన సంక్షేమాధికారి వెంకటేశం

అనంతపురం వైద్యం: జిల్లాలో ఎక్కడైనా విపత్తులు సంభవించినప్పుడు.. యు వత పాత్ర ఎంతో కీలకమని.. ఆ దిశగా ప్రతిఒక్కరూ సామాజిక దృక్పథంతో బాధితులకు సేవలందించాలని జిల్లా యువజన సంక్షేమాధికారి వెంకటేశం పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం యువజన సంక్షేమశాఖ సహకారంతో రెడ్‌క్రాస్ సొసైటీ, విపత్తు స్పందన సర్వీసుల శాఖ సంయుక్తంగా స్థానిక ఆర్ట్స్ కళాశాలలో విపత్తుల నిర్వాహణ-ప్రథమ చికిత్సపై విద్యార్థులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించాయి. ముఖ్యఅతిథులుగా జిల్లా యువజన సంక్షేమాధికారి వెంకటేశం, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ రంగస్వామి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ శిరప్ప హాజరయ్యారు. విపత్తుల సమయంలో విద్యార్థులు, యువత, తదితరులు బాధితులకు చేపట్టాల్సిన సేవలు, ప్రథమచికిత్స గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేశం మాట్లాడుతూ శిక్షణ పొందిన ప్రతి విద్యార్థీ విపత్తుల సమయంలో తగిన సేవలందించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అలాగే విద్యార్థులందరూ తల్లిదండ్రుల ఆశయాలు వమ్ము చేయకుండా క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.

మూడు రోజుల పాటు శిక్షణ ఇచ్చి.. హాజరైన ప్రతిఒక్కరికీ ప్రశంసాపత్రాలందజేస్తామన్నారు. ప్రిన్సిపాల్ రంగస్వామి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ శిరప్ప మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితుల దృష్ట్యా ప్రతి విద్యార్థీ విరివిగా మొక్కలు నాటి పర్యావరణం కాపాడాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ రీజియనల్ కో ఆర్డినేటర్ శంకర్‌రెడ్డి, యువజన సంక్షేమ ప్రతినిధి భవాని, ఎన్‌ఎస్‌ఎస్ కో ఆర్డినేటర్ శ్రీరామ్, సలీంబాషా, శ్రీధర్, రెడ్‌క్రాస్ ఫీల్డ్ ఆఫీసర్ రమేష్, తదితర వాలంటీర్లు, కళాశాల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న యువజన సంక్షేమాధికారి వెంకటేశం

రేపు ఉద్యోగ మేళా

అనంతపురం అర్బన్: నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించడం కోసం ఈ నెల 30వ తేదీ బుధవారం జాబ్‌మేళా ఏర్పాటు చేసినట్లు డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, జేడీఎం సూర్యనారాయణ తెలిపారు. శామ్‌సంగ్, ఎల్‌జీ షోరూమ్‌లలో సేల్స్ ప్రమోటర్లుగా అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. జీతం నెలకు రూ. 12 వేలు ఇస్తారని... టెన్త్, ఇంటర్, డిగ్రీ చదివినవారు మాత్రమే అర్హులన్నారు. అలాగే గాలిమరలకు సంబంధించి.. అదానీగ్రీన్ ఎనర్జీసంస్థలో ఉద్యోగాలు కల్పించనున్నారన్నారు. నెలకు రూ. 10 వేల నుంచి రూ. 20 వేల వరకూ జీతం ఉంటుందన్నారు. ఐటీఐ, డిప్లమో (ఎలక్ట్రికల్) చేసిన అభ్యర్థులు ఇందుకు అర్హులన్నారు. టోకాయ్ అనే మ్యానుఫ్యాక్చర్ కంపెనీలోనూ ఉద్యోగాలు కల్పిస్తారన్నారు. నెలకు రూ. 9500 వేతనం ఉంటుందన్నారు. డిప్లమో మెకానికల్ చేసిన అభ్యర్థులు అర్హులన్నారు. పై మూడింటిలోనూ యువకులకు మాత్రమే ఉద్యోగావకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఎంపికైన వారు బెంగళూరులో ఉద్యోగాలు చేయాల్సి ఉంటుందన్నారు. అర్హత ఉండి ఆసక్తిగల నిరుద్యోగ అభ్యర్థులు బుధవారం ఉదయం 10 గంటలకు టీటీడీసీలో హాజరుకావాలని కోరారు.

హార్మోనిస్టు పోస్టుకు దరఖాస్తు చేసుకోండి

- సాంఘిక, పౌరాణిక నాటకాల్లో శిక్షణ
- లలిత కళాపరిషత్ కార్యదర్శి నారాయణస్వామి

అనంతపురం టౌన్: రంగస్థల కళాకారులకు శిక్షణ ఇచ్చేందుకు గాను హార్మోనిస్టు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక లలిత కళాపరిషత్ కార్యదర్శి నారాయణస్వామి పేర్కొన్నారు. స్థానిక లలిత కళాపరిషత్ (ఎల్‌కేపీ)లో సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గతంలో ఉన్న హార్మోనిస్టులు ప్రస్తుత కాలానికనుగుణంగా నాటక ఇతివృత్తాన్ని ప్రజలకు ఒకే నాటకంలో తెలియజేయడం లేదన్నారు. రాగాలకే అధిక సమయం కేటాయిస్తూ.. పూర్తినాటకం కాకుండా కొన్ని సీన్లు మాత్రమే ప్రదర్శిస్తూ ప్రజల్లో నాటకాలకున్న ఆదరణను తగ్గిస్తున్నందున.. ఆ పోస్టుల నుంచి వారిని తొలగించామన్నారు. ప్రస్తుతం ఆ పోస్టుల్లో ఇతరులకు అవకాశం కల్పించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థుల ఎంపిక కోసం ముగ్గురు సభ్యులతో కమిటీ వేవామన్నారు. దరఖాస్తుదారులు ఒక కథలోని పద్యాలకు రాగాలు కూర్చి, సుదీర్ఘ రాగాలు లేకుండా నాటకాన్ని పొందుపరచగల అనుభవం ఉండాలన్నారు. 30 నుంచి 55 సంవత్సరాల మధ్య వయసు గల హార్మోనిస్టులు అర్హులని తెలిపారు. అలాగే పలకల కోలన్న శిక్షణ ఇచ్చేందుకు 30 నుంచి 50 సంవత్సరాల మధ్య వయసు గల మాస్టర్, కోలన్న నేర్చుకునేందుకు కళాకారులు కావాలన్నారు. సాంఘిక, పౌరాణిక నాటకాల్లో శిక్షణ పొందేందుకు 10 నుంచి 16 సంవత్సరాల మధ్య వయసు గల బాలబాలికలనుంచి కూడా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ 6వ తేదీలోపు లలిత కళాపరిషత్‌లో సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సమావేశంలో ఎల్‌కేపీ సహాయ కార్యదర్శి రాము, కొండప్ప, రమేష్, అస్లాం పాల్గొన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఎల్‌కేపీ కార్యదర్శి నారాయణస్వామి

సినిమా గైడ్

అనంతపురం

గంగ	: అర్జున్‌రెడ్డి
గౌరి	: ఫిదా
గాయత్రి	: వీఐపీ-2
గౌతమి	: లై
త్రివేణి	: వివేకం
తరంగిణి	: ఆనందో బ్రహ్మ
తేజస్వీణి	: ఏ జెంటిల్‌మెన్
శాంతి	: నేనే రాజు నేనే మంత్రి
సుధ	: అర్జున్‌రెడ్డి
స్వప్న	: లయన్స్ గేట్
శ్రీవెంకటేశ్వర	: జయ జానకీ నాయక
నీలిమా	: అమీ తుమీ

ఈ క్రాపింగ్‌లో అవకతవకలు జరిగితే చర్యలు : జేసీ

అనంతపురం కలెక్టరేట్: ఈ క్రాపింగ్‌లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని జేసీ రమామణి హెచ్చరించారు. ఈ క్రాపింగ్, ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ, వ్యక్తిగత మరుగుదొడ్లు, హౌసింగ్, ఉద్యాన పంటలసాగు తదితర అంశాలపై జేసీ-2 ఖాజామొహిద్దీన్‌తో కలిసి సోమవారం సాయంత్రం సంబంధిత అధికారులతో ఆమె వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో ఇప్పటి వరకు 68 శాతం ఈ క్రాపింగ్ పూర్తయిందన్నారు. వ్యవసాయ, డీఆర్‌డీఏ సిబ్బంది కలిసి పకడ్బందీగా ఈ క్రాపింగ్ నిర్వహించాలన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసుకుంటున్నారన్నారు.ఆయా పంటలను ఈ క్రాపింగ్ చేయాలన్నారు. ఇందులో పెనుకొండ డివిజన్ ప్రథమ స్థానంలో, ఉరవకొండ డివిజన్ చివరి స్థానంలో ఉన్నాయన్నారు. అర్హులైన రైతులందరికీ ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. రైతు రథకం కింద జిల్లాకు 855 ట్రాక్టర్లు మంజూరయ్యాయన్నారు. అర్హులైన వారితో దరఖాస్తు చేయించడంతోపాటు మంజూరు చేయాలని ఆదేశించారు. పెండింగ్‌లోని వ్యక్తిగత మరుగుదొడ్లను వెంటనే పూర్తి చేసేలా చూడాలన్నారు. అర్హులైన నిరుపేదలు పక్కా గృహాలు నిర్మించుకునేలా ఇళ్ల మంజూరు మరింత వేగవంతం చేయాలన్నారు. సీఎం చంద్రబాబునాయుడు జిల్లాను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఉన్నారన్నారు. ఈమేరకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీకి ఒక కిలో మీటరు చొప్పున 1003 కిలో మీటర్ల మొక్కల పెంపకం చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ వెంకటేశ్వర్లు, జేడీఏ శ్రీరామమూర్తి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ హరేరాంనాయక్, ఆర్‌డీఓలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 2, 9


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సమావేశాలు, వేడుకల్లో ఆశాభంగం కలుగుతుంది. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు ఆటంకాలు ఎదరయ్యే అవకాశం ఉంది. ఉన్నత విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలించకపోవచ్చు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రియతముల ఆరోగ్యం కలవరపెడుతుంది. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడులు, పొదుపు పథకాల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఆర్థిక లావాదేవీల్లో గత అనుభవం ఉపయోగపడుతుంది.


మిథునరాశి: (మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి వైఖరి ఆవేదన కలిగిస్తుంది. వేడుకలకు ఏర్పాట్లలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. బంధుమిత్రుల కారణంగా మనస్తాపానికి గురవుతారు. అనుబంధాలు విస్తరిస్తాయి.


కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఇంటర్వ్యూలలో నిరాశ ఎదురవుతుంది. వైద్యం, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి ఒక సమాచారం కలవరం కలిగిస్తుంది. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి. విందుల్లో ఖర్చులు అధికం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ప్రియతముల కోసం ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో ఆచితూచి వ్యవహరించాలి. విద్యార్థులకు అవసరమైన నిధులు అందడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.


కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులు అసౌకర్యం కలిగిస్తాయి. రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగా వారు కీలక నిర్ణయాలు వాయిదా వేయడం మంచిది. కుటుంబ సభ్యుల వైఖరి గురించి ఆలోచిస్తారు.


తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది. స్టేషనరీ, రవాణా, బోధన, రచనా రంగాల వారికి ఆటంకాలు ఎదురవుతాయి. వాగ్వివాదాలకు దూరంగా ఉండాలి.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తి కావడంలో ఇబ్బందులు ఎదురవుతాయి. ఖర్చులు అంచనాలు మించే అవకాశం ఉంది. బృందకార్యక్రమాలకు అవసరమైన నిధులు సర్దుబాటు కావడంలో ఆలస్యం జరుగుతుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి తగిన సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ప్రయోగాలను వాయిదా వేయండి. పెద్దల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఊహించని అవాంతరాలు ఎదురవుతాయి. ప్రయాణాలు, చర్చలు ఫలించకపోవచ్చు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించిన సమాచారం కలవరపెడుతుంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సమావేశాలు, వేడుకలు, బృందకార్యక్రమాల కోసం ఖర్చులు అధికం. ఆర్థిక విషయాల్లో ఆచితూచి వ్యవహరించాలి. పూర్వ మిత్రులను గుర్తు చేసుకుంటారు. విలువైన వస్తువుల కొనుగోలు సమయంలో జాగ్రత్త అవసరం.


మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవుల విషయంలో నిరాశకు గురవుతాయి. పెద్దలు, పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సమావేశాల్లో ఈ గౌరవ, మర్యాదలకు భంగం కలిగే పరిణామాలు చోటుచేసుకుంటాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

1. LBIL ▶ ....
2. DEIS ▶ ....
3. WLLA ▶ ....
4. DERI ▶ ....

జంతర్ మంతర్

1. బంనుఅధం ▶ ....
2. తరంనిరం ▶ ....
3. లపొపాడి ▶ ....
4. చపందార ▶ ....

మీకు తెలుసా?



ఇంగ్లాండ్‌కు 600 ఏళ్లపాటు 'ఫ్రెంచ్' అధికార భాషగా కొనసాగింది.

టంగ్ ట్విస్టర్స్

1. A big black bug bit a big black bear and made the big black bear bleed blood.
2. Larry Hurley, a burly squirrel hurler, hurled a furry squirrel through a curly grill.
3. The king would sing, about a ring that would go ding.
4. National Sheepshire Sheep Association

ఔనా!



కవలలకు కూడా వేలిముద్రలు ఒకేలా ఉండవు.

సూక్తి

ఏ పనిలోనైనా అత్యుత్తమ ప్రదర్శన చూపించు. అప్పుడు ఒక విజయం మరో విజయానికి పునాదిగా నిలుస్తుంది.

ఆకాశమే హద్దుగా..



నిండైన ఆత్మవిశ్వాసంతో.. ఏదైనా చేయగలను.. ఎప్పటికైనా సాధించగలను అని అడుగు ముందుకు వేస్తే... విధి వెక్కిరించినా.. సంకల్పంతో అనుకున్నది సాధిస్తే.. ఈ ప్రపంచమే నీకు సలామ్ చేస్తుంది. సమాజం కీర్తిస్తుంది. ప్రతి ఒక్కరూ నిన్ను చూసి స్ఫూర్తి పొందుతారు. పుట్టుకతోనే రెండు చేతులు లేకపోయినా ఏనాడూ అధైర్యపడలేదా చిన్నారి. వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఐదేళ్లకే సైకిల్ నేర్చుకుని ఔరా అనిపించుకుంది రూత్ ఎవ్లిన్ ప్రాంకే.



ఆమె పేరు రూత్ ఎవ్లిన్ ప్రాంకే. పుట్టుకతోనే చేతులు లేవు. కానీ ఆ చిన్నారిలో పట్టుదల మాత్రం కొండంత ఉంది. ఏదైనా చేయగలను అనే ఆత్మవిశ్వాసం ఆమె సొంతం. అందరిలానే తాను అన్ని పనులు చేసుకోగలదు. బ్రష్ చేసుకుంటుంది, బొమ్మలకు రంగులేస్తుంది, హోంవర్క్ అయితే సరేసరి! అన్నం కూడా తింటుంది. ఇటీవలే తాను సైకిల్ రైడ్ చేయడం కూడా నేర్చుకుంది. వైద్యులు ప్రత్యేకంగా రూపొందించిన 'బ్రేసెస్' ఆధారంగా రూత్ సైకిల్ హ్యాండిల్ చేస్తుంది. అమెరికాలోని మిన్నసోటాలో రూత్ కుటుంబం ఉంటుంది.

రూత్ సంకల్పానికి ఆమే కారణం

జెస్సికా కాక్స్‌కు కూడా పుట్టుకతోనే రెండు చేతులు లేవు. జీవితంలో ఎన్నో అవరోధాలు దాటి తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్న ధీర వనిత ఆమె. ప్రపంచంలోనే తొలి 'ఆర్మ్‌లెస్ ఎయిరోప్లేన్ పైలట్'గా చరిత్ర సృష్టించింది. గ్రాడ్యుయేట్ డిగ్రీతో పాటు, తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ సాధించింది. మోటివేషన్ స్పీకర్‌గా ఎంతోమందిలో స్ఫూర్తినింపుతోంది. 'దివ్యాంగుల'కు మెంటర్‌గా వ్యవహరిస్తోంది. పియానో అద్భుతంగా ప్లే చేస్తుంది. జెస్సికా జీవితకథ 'రైట్ ఫుటెడ్' పేరుతో డాక్యుమెంటరీగా వచ్చింది. రూత్ తల్లి కర్లీన్ 'జెస్సికా' గురించి చెప్పడంతో రూత్ ఆలోచనల్లో ఎంతో మార్పు వచ్చింది. ఆ చిన్నారి ఆ రోజు నుంచి జెస్సికాను కలవాలని ఉవ్విళ్లూరింది.

కల ఫలించింది.



కర్లీన్ తన కూతురు కోరిక తీర్చడానికి జెస్సికా గురించి గూగుల్‌లో ఎంతో శోధించింది. జెస్సికా ఫేస్‌బుక్ అకౌంట్ తెలుసుకుని తనతో మాట కలిపింది. తన కూతురు పరిస్థితి గురించి జెస్సికాకు వివరించింది. ఆ చిన్నారి కోరికనూ తెలియజేసింది. రూత్‌ను కలవడానికి జెస్సికా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అంతే కూతురిని తీసుకుని కర్లీన్ అరిజోనాకు బయలుదేరింది. రూత్ కల ఫలించే సమయం రానే వచ్చింది. రూత్‌కు వంద అడుగుల దూరంలో జెస్సికా నిలుచుంది. ఒకరినొకరు చూసుకున్న ఆ ఇద్దరూ కొన్ని సెకన్ల పాటు నిశ్శబ్దంగా ఉండిపోయారు. రూత్, జెస్సికా దగ్గరికి ఆప్యాయంగా పరుగెత్తింది. చేతులు లేకపోతేనేం.. ప్రేమతో ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఈ ఫొటో నెట్‌లో ప్రస్తుతం వైరల్‌గా మారింది.

'రూత్‌ను చూడగానే నా చిన్నతనం గుర్తుకు వచ్చింది. నన్ను నేను మరోసారి తనలో చూసుకున్నాను. ఎంతో దూరం ప్రయాణించి నన్ను కలవడానికి వచ్చారు. ఆ ప్రేమను మాటల్లో చెప్పలేను. రూత్‌ను నాతో ఎంతో ఆప్యాయంగా మాట్లాడింది. "నువ్వు నడిపే ఎయిర్‌ప్లేన్ ఏదీ" అని అడిగింది. వెంటనే తనను అక్కడికి తీసుకువెళ్లాను. అది చూసి రూత్ ఎంతో ఆనందించింది.'

- జెస్సికా కాక్స్



నవ్వుల్ నవ్వుల్

శ్రీధర్ : అలా వర్షంలో తడిసి వచ్చేకంటే ఓ గొడుగు కొనుక్కొని రావచ్చు కదా!

మిస్టర్ మేధావి : కొన్నాను. కొత్తది కదా.. తీస్తే తడిసిపోతుందని... వాడలేదు.

శ్రీధర్ : !!!!!!!!

చెప్పగలరా?

చీరలో ఉన్నా కానీ
మూరలో లేను
కరువులో ఉన్నా కానీ
ఎరువులో లేను
తాటిలో ఉన్నా కానీ
తారులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో
చెప్పగలరా?

జవాబులు

చెప్పగలరా? : చీకటి

జంతర్‌మంతర్:

1. అనుబంధం 2. నిరంతరం 3. పాలపొడి 4. పంచదార

జంబ్లింగ్ వర్డ్స్:

1. BILL 2. SIDE

చుక్కలు కలపండి







బెంగుళూరుకు వేసిన స్పెషల్ బస్సు, మూటాముల్లె సర్దుకుని బస్సు కోసం వేచిఉన్న వలసదారులు

వెళ్తున్నాం... దసరాకొస్తాం!

- **గణేశ్ పండుగ ముగియగానే నగర బాట పట్టిన వలస పక్షులు**
- **కదిరి ఆర్టీసీ బస్టాండ్ కిటకిట**
- **బెంగుళూరుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు**



ఆదివారం రాత్రి ప్రయాణికులతో కిక్కిరిసిన కదిరి ఆర్టీసీ బస్టాండు

కదిరి రూరల్ : ఉన్న ఊళ్లో ఉపాధి లేక... వలస వెళ్లి గత కొన్నేళ్లుగా నగరాల్లో ఉంటున్న వారంతా గణనాథుడి పండుగకు స్వగ్రామాలకు చేరుకున్నారు. వరుసగా మూడు రోజులు సెలవు రావడంతో గ్రామాలకు వచ్చి పండుగ పూట తల్లిదండ్రులు, బంధువులతో సరదాగా గడిపారు. బంధుమిత్రుల సరదాల మధ్య రెండు రోజులు రెండు క్షణాల్లా గడిచిపోయాయి. మూడో రోజు కర్తవ్యం గుర్తుకు రావడంతో తిరిగి నగరబాట పట్టారు. దీంతో మూటాముల్లె సర్దుకున్న వలస పక్షులంతా ఒకే సారి తరలిరావడంతో రెండు రోజులుగా కదిరి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు కిటకిటలాడుతోంది. ఆదివారం అర్ధరాత్రి వరకు బస్టాండు ప్రాంగణమంతా ప్రయాణికులతో నిండిపోయింది. కాలు కదపడానికి వీల్లేనంత రద్దీగా మారింది. ముందస్తుగా టికెట్లు రిజర్వు చేసుకున్న వారు సీట్లు వెతుక్కుంటూ... టికెట్లు లేని వారు సీట్ల కోసం పడిగాపులు కాస్తూ కన్పించారు. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. కదిరి ప్రాంతంలోని వారు ఎక్కువగా బెంగుళూరుకు వెళ్తుంటారు.

ఈ రూట్లో కదిరి డిపో నుంచి ప్రతి రోజూ ఎనిమిది బస్సులు నడుస్తుండగా ఆది, సోమవారాల్లో మొత్తం 11 బస్సులు రెండు షిప్టుల మేర నడిపినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. కదిరి డిపోకు టికెట్ల అమ్మకం ద్వారా ఆదివారం రూ.16 లక్షలు, సోమవారం రూ.17 లక్షలు ఆదాయం సమకూరింది.

పండుగ ముగించుకుని వెళ్తున్నాం... దసరాకు కర్ణాటకలో మూడు రోజులు ప్రభుత్వ సెలవులు ఇస్తారని, అపుడు మళ్లీ వస్తామని వలస వెళ్తున్న వారు తెలిపారు.

ఉలవల కోసం రైతుల పాట్లు

సర్వర్ మొరాయింపుతో తప్పని నిరీక్షణ





పరిగి ఎంపీడీఓ కార్యాలయం వద్ద తోసుకుంటున్న రైతులు, వ్యవసాయ కార్యాలయం ఎదుట క్యూ

పరిగి: ప్రత్యామ్నాయ విత్తనాల (ఉలవల) పంపిణీకి సోమవారం కూడా సర్వ ర్ సమస్యగా మారింది. ఉదయం నుంచి సర్వర్ మొరాయించడంతో పంపిణీకి అంతరాయం కలిగింది. దీంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు రైతులు క్యూలైన్‌లో పడిగాపులు కాయాల్సి వచ్చింది. ఎక్కువమంది రైతులు రావడంతో వ్యవసాయ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన పంపిణీ కేంద్రానికి తోడు ఎంపీడీఓ కార్యాలయం వద్ద మరో కౌంటర్ ఏర్పాటు చేశారు. అయినప్పటికీ సర్వర్ పనిచేయకపోవడంతో కౌంటర్లవద్ద రైతులు ఒకరినొకరు తోపులాడుకోవడం, ఘర్షణకు దిగడం కనిపించింది. కౌంటర్ వద్ద బ్యారికేడ్లులేక తొక్కిసలాట జరిగింది. వ్యవసాయ కార్యాలయం వద్ద కూడా క్యూలైన్ భారీగా కనిపించింది. సాయంత్రమైనా పంపిణీ ప్రక్రియ ముందుకు సాగకపోవడంతో రైతులు నిరాశతో వెనుతిరిగారు. ఈ విషయమై వ్యవసాయాధికారిణి చైతన్యను విచారించగా సోమవారం విట్టాపల్లి, బీచిగానిపల్లి, ఊటకూరు గ్రామాలకు ఉలవలు పంపిణీ చేయాల్సి ఉండగా.. ఒకేసారి రైతులు అన్ని గ్రామాల నుంచి రావడంతోపాటు సర్వర్ మొరాయిస్తుండడంతో కొంత గందరగోళం ఏర్పడిందన్నారు. అర్హులందరికీ పంపిణీ చేస్తామన్నారు.



చిత్రావతి నదిలో ఇసుకలోనే వినాయకున్ని నిమజ్జనం చేసిన దృశ్యం

పాపం.. గణపయ్య..!

- **నీళ్లు లేక ఇసుకలోనే నిమజ్జనం**
- **కరువు మిగిల్చిన సంబరమిది..**

యల్లనూరు : విఘ్నాలు తీర్చే వినాయకుడికీ నీటి కష్టాలు తప్పడం లేదు. కరువు మిగిల్చిన కన్నీళ్లతోనే ఉండ్రాళ్లయ్యను సాగనంపుతున్నారు. వర్షం జాడ లేక... గ్రామాల్లో చుక్కనీరు కరువైంది. కాపాడమంటూ గణనాథున్ని శరణు కోరుతూ వినాయక చవితిని జనం చేసుకున్నారు. తీరా నిమజ్జనమే విఘ్నంగా మారింది. పల్లెచుట్టూ కనుచూపు మేర కానరాని నీళ్లు.. ఈ నేపథ్యంలో వినాయకున్ని ఇలా ఇసుకలోనే నిమజ్జనం చేశారు. యల్లనూరు చిత్రావతి నదిలో సోమవారం కనిపించిన వైచిత్రి ఇది. గత ఐదారేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. చిత్రావతిలో నీరు లేకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల్లో కొలువైన వినాయక విగ్రహాలను ప్రజలు ఇసుకలోనే నిమజ్జనం చేస్తున్నారు.



ఇసుకలోనే వినాయక విగ్రహాన్ని వదిలేసిన దృశ్యం


సర్వర్ కష్టాలు తొలగేదెన్నడో..?

- **వరుసగా ఐదో రోజూ మొరాయింపు**
- **తీవ్ర అవస్థలు పడ్డ రైతులు**
- **ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు బంద్**

అనంతపురం కలెక్టరేట్: ప్రత్యామ్నాయవిత్తన పంపిణీకి సర్వర్ సమస్య అడ్డంకిగా మారింది. వరుసగా ఐదో రోజూ సర్వర్ మొరాయించింది. దీంతో సర్వర్ సమస్య ఎప్పటికి తొలగుతుందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. సోమవారం జిల్లాలోని పలుమండలాల్లో ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కొనసాగింది. ఉదయం 10 గంటల నుంచి 11.25 గంటల వరకు సర్వర్ పనిచేసింది. ఆ తర్వాత 11.30 నుంచి మధ్యాహ్నం 3 వరకు బంద్ అయింది. దీంతో ప్రత్యామ్నాయ విత్తనాల కోసం కేంద్రాల వద్ద గంటల తరబడి క్యూలో నిల్చోలేక రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. జిల్లాయంత్రాంగం పలుమార్లు రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకుండాపోయింది. దీంతో వ్యవసాయ అధికారులు,సిబ్బంది తీవ్ర అసంతృప్తితో పనిచేయాల్సిన దుస్థితి ఏర్పడింది. సోమవారం జిల్లాలోని పలు మండలాల్లో 5730 మంది రైతులకు 986 క్వింటాళ్ల ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేశారు. ఇప్పటివరకు 19944 మంది రైతులకు 3517 క్వింటాళ్ల పంపిణీ చేయగలిగారు.

తుంగభద్ర జలాశయ సమాచారం

28-8-17	ప్రస్తుతం	గత ఏడాది
నీటిమట్టం (అడుగులు)	1620.76	1617.75
సామర్థ్యం (టీఎంసీలు)	60.31	52.35
ఇన్‌ఫ్లో (క్యూసెక్కులు)	6,928	6,875
ఔట్ ఫ్లో (క్యూసెక్కులు)	850	8,878



చంద్రబాబు కష్టానికి నంద్యాల ప్రజల కానుక

-మంత్రి కాలవ శ్రీనివాసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కష్టానికి నం ద్యాల ఉప ఎన్నికల్లో ప్రజలు టీడీపీని గెలిపించి కానుకగా ఇచ్చారని సమాచార, గ్రామీణ గృహ నిర్మాణ శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. భూమా బ్రహ్మానందరెడ్డి విజయంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఉప ఎన్నికల ఫలితం వెలుబడిన నేపథ్యంలో సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నంద్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకున్నారన్నారు. అందుకే టీడీపీని ఆదరించి విలక్షణ తీర్పు ఇచ్చారన్నారు. సీఎం సమర్థవంతమైన నాయకత్వాన్ని నంద్యాల ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి గట్టిగా సమర్థించారన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధితో పాటు నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధికి అక్కడి ప్రజలు పట్టంకట్టారని, వారి రుణం తీర్చుకునేందుకు నంద్యాల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిచేసేందుకు కృషి చేస్తామన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో దే శంలోనే చంద్రబాబు తిరుగులేని నాయకుడనే సంగతి రుజువైందన్నారు. 2024 దాకా సమర్థవంతమైన, సుస్థిరమైన చంద్రబాబు పాలన కొనసాగనున్న నేపథ్యంలో పారిశ్రామిక వేత్తలు రాష్ట్రంలో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పేందుకు విశ్వాసంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. చంద్రబాబు చేతల కష్టం వృథా కాకుండా ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. రాజకీయ సంప్రదాయాలకు తిలోదకాలిచ్చిన వైసీపీకి ఇది చెంపపెట్టులాంటిదన్నారు. అహంకారం, నీతిమాలిన రాజకీయం, అప్రజాస్వామిక వ్యాఖ్యలు, అసభ్య భాషతో జగన్ ఆడిన జగన్నాటకానికి 2019 ఎన్నికలకన్నా ముందే ప్రజలు తెరదించారన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయానికి కారకులైన ఓటర్లు, ప్రజలు, టీడీపీ నేతలు,కార్యకర్తలకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గుంతకల్లు, గుత్తిలో 16 మి.మీ. వర్షపాతం

గుంతకల్లురూరల్/టౌన్/గుత్తి: పట్టణంతో పాటు మండలంలోని పలు గ్రామాలు, గుత్తిలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. 16 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు ఏఎస్ఓ సిద్దప్ప తెలిపారు. నాగసముద్రం, గుర్రబ్బాడు, నెలగొండ, దోనిముక్కల, తిమ్మాపురం, నక్కనదొడ్డి, నరసాపురం, వైటీ చెరువు, పాతకొత్తచెరువు, గొల్లలదొడ్డి, కసాపురం, దోసలుడికి, ములకలపెంట, కొంగనపల్లి తదితర గ్రామాల్లో వర్షం కురిసింది. దీంతో ఆయా గ్రామాల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కాగా, గుంతకల్లు పట్టణంలో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరింది. గుత్తి, గుత్తి ఆర్ఎస్‌లో సోమవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. కాలనీలే జలమయంకాగా రోడ్లపై వర్షపు నీరు నిలిచింది. వర్షం కురవడంపై రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు సన్నద్ధమవుతున్నారు. ముందస్తుగా సాగు చేసిన వేరుశనగ పంట కూడా ఈ వర్షంతో కళకళలాడుతోంది.



గుత్తిలో వర్షం కురుస్తున్న దృశ్యం

నేడు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి రాక

అనంతపురం వైద్యం: జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం జిల్లాకు రానున్నారు. నగరంలో మంగళవారం ఉదయం 11:30 గంటలకు నిర్వహించే పార్టీ జిల్లా సమన్వయ సమావేశంలో ఆయన పాల్గొననున్నట్లు సమాచారం. అనంతరం జిల్లాలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. అలాగే బుధవారం మధ్యాహ్నం జరిగే ఐఏబీ సమావేశంలో ఆయన పాల్గొననున్నట్లు తెలిసింది. అనంతరం విజయవాడకు తిరిగి వెళతారు.

'గోపాల మిత్రలపై నిర్లక్ష్యం వీడాలి'

అనంతపురం కలెక్టరేట్ : బాధిత గోపాల మిత్రలను తిరిగి విధుల్లోకి తీసుకోవడంలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని సీఐటీయూ నాయకులు వెంకటేష్ డిమాండ్ చేశారు. పశుసంవర్ధక శాఖ కార్యాలయం ఎదుట గోపాల మిత్రలు చేపట్టిన ధర్నా కార్యక్రమం సోమవారం పదో రోజు కొనసాగింది. ఇదే క్రమంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన మీకోసంలో జేసీ-2 ఖాజామొహిద్దీన్‌కు వినతి పత్రం అందించారు. అంతకు ముందు కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

ఆటో డ్రైవర్ ఆత్మహత్యాయత్నం

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగరంలోని నాయక్ నగర్‌లో నివాసముంటున్న ఆటో డ్రైవర్ రాజు ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటనకు సంబంధించి టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు... రాజు ఆటో నడుపుకుంటూ భార్యపిల్లలను పోషించుకుంటున్నాడు. ఇతనికి మద్యం తాగే అలవాటు ఉంది. ఈ క్రమంలో భార్యా,భర్త మధ్య మనస్పర్థలు వచ్చాయి. నిత్యం కుటుంబంలో కలహాలు చోటు చేసుకుంటుండటంతో రాజు అతిగా మద్యం తాగేవాడు. ఈ క్రమంలో మద్యం మత్తులో ఉన్న అతను సోమవారం ఇంట్లోనే చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఉరినుంచి తప్పించి కిందకు దించారు. చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. సకాలంలో ఆస్పత్రికి తీసుకువెళ్లడంతో ప్రాణాపాయం తప్పింది. టూటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఉచితంగా రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు

అనంతపురం వైద్యం : నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో సోమవారం రెడ్ డ్రాప్స్ బ్లడ్ ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఉచితంగా రక్తగ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించినట్లు సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రాజేష్, సర్ధార్‌వలి పేర్కొన్నారు. వినాయక చవితి పురస్కరించుకొని ఉచిత రక్తగ్రూపు నిర్ధారణ పరీక్ష ఉచిత శిబిరం నిర్వహించామన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు మనోజ్ కుమార్, షంషీద్, వినోద్, తేజ, ఉత్సవ సమితి సభ్యులు మహేంద్ర, చైతన్య, బాబు, ప్రతాప్ పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో కాలుష్య నియంత్రణ

అనంతపురం సప్తగిరిసర్కిల్: మొక్కలు పెంచడం వల్ల కాలుష్యాన్ని నియంత్రించవచ్చని జనబలం వ్యవస్థాపకుడు బాబా ఫకృద్దీన్ పేర్కొన్నారు. సోమవారం జనబలం ఆధ్వర్యంలో 12వ డివిజన్‌లో మొక్కలు నాటారు. డివిజన్‌లో మొక్కలు నాటి, మొక్కల సంరక్షణ కోసం ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో నాయకులు సాధిక్, జాకీర్, నజీర్, ప్రసాద్, శేఖర్, నూర్, పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై కేసులు

ఆంధ్రజ్యోతి, అనంతపురం : రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసులు వాహనాల తనిఖీ ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఆదివారం రాత్రి కళ్యాణదుర్గం, రుద్రంపేట ప్రాంతాల్లో డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో ఎస్ఐ నాగేంద్ర, ఏఎస్ఐ అజయ్‌కుమార్ సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టారు. ఇందులోభాగంగా బ్రీత్ అనలైజనర్‌తో వాహనదారులను పరీక్షించారు. 33 మంది మద్యం తాగి వాహనాలు నడిపినట్లు నిర్ధారించారు. వీరందరినీ సోమవారం సెకండ్ క్లాస్ జుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చారు. ఒక్కొక్కరికి రూ.2వేలు జరిమానా విధిస్తూ న్యాయమూర్తి క్రిష్ణమూర్తి ఆదేశాలు జారీ చేశారు.

'క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి'

అనంతపురం ప్రెస్‌క్లబ్: క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చకపోతే ఉద్యమాలను ఉధృతం చేస్తామని క్రైస్తవ ప్రజాస్వామ్య ఉద్యమ వ్యవస్థాపక అధ్యక్షుడు మిల్కి సెదెక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందువులు, బౌద్దులు, సిక్కులను ఎస్సీలుగా గుర్తించి, క్రైస్తవులను మాత్రం గుర్తించకపోవడం శోచనీయమన్నారు. క్రైస్తవులు కూడా ఎస్సీ జాబితాలో చేర్చుతామని ఇప్పటి వరకూ చేర్చకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్యాంసుందర్, శ్రీనివాసులు, భాగ్యమ్మ, సుధాకర్, వలీసా, జాన్‌మార్క్ పాల్గొన్నారు.

పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ

అనంతపురం కార్పొరేషన్: పేద పిల్లలకు మేయర్ స్వరూప పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. వినాయక చవితి వేడుకల నేపథ్యంలో హాయ్ ఫ్రెండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత నోట్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

ప్రీ రిపబ్లిక్ డే ఎంపికకు పోటీలు

ఎస్కేయూ: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం జాతీయ సేవాదళం ఆఫీసు, వర్శిటీ స్టేడియం నందు ప్రీ రిపబ్లిక్ డే ఎంపిక పోటీలు నిర్వహించారు. వర్శిటీ పరిధిలోని వివిధ ఎన్ఎస్ఎస్ యూనిట్స్ నుంచి 40 మంది వలంటీర్లు పాల్గొనగా.... వారి ఎత్తు, బరువు ఆధారంగా పరుగు పందెం నిర్వహించి, మౌఖిక పరీక్షల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేశారు. ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఆచార్య కృష్ణకుమారి, ఎన్ఎస్ఎస్ స్టేట్ ఆఫీసర్ రామకృష్ణ విద్యార్థులను ఎంపిక చేశారు.

భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజలు





రామచంద్రనగర్‌లో కొలువుదీరిన గణనాథుడు, రహమత్‌నగర్‌లో చీరలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు, సప్తగిరి సర్కిల్లో అన్నదానం

అనంతపురం టౌన్ : వినాయక చవితి వేడుకల్లో భాగంగా నాలుగోరోజు సోమవారం గణనాథుడికి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వాడవాడలా రకరకాల రూపాల్లో కొలువుదీరిన లంబోదరుడికి పూజలతో నీరాజనం పలికారు. మండపాలన్నింటిలోనూ స్వామికి అభిషేకాలు, అర్చనలు, వివిధరకాల పుష్పాలంకరణలు చేశారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో వినాయక మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సప్తగిరి సర్కిల్‌లో వినాయకచవితి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఉదయం సామూహిక గీతాపారాయణం, విష్ణుసహస్రనామ పారాయణాలు, సహస్ర మోదక సహిత మహావిఘ్నేశ్వర హోమం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన వినియోగం చేశారు. సాయంత్రం ఆలమూరు చెన్నకేశవస్వామి భజన బృందం, కందుకూరు ఆంజనేయస్వామి భజన బృందాలచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఆజాద్ నగర్‌లోని వడ్డే వీధినందు గణనాథుడికి ప్రత్యేక అలంకరణలు, విశేష పూజలు చేసి అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కమలానగర్ జీఎస్‌టీ వినాయకుడివద్ద నృత్యకళానిలయం నాట్యాచార్యులు సంధ్యామూర్తి శిష్య బృందం శాస్త్రీయ సంగీతానికి నాట్యం చేస్తూ స్వామికి నాట్యనీరాజనం పలికారు. రహమత్‌నగర్‌లో ఎస్ఎస్ఎస్ కళాశాల వద్ద క్రియేటివ్ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజే వినాయక మండపం వద్ద గణనాథుడికి విశేష పూజలు నిర్వహించారు. పేద మహిళలు దాదాపు 200 మందికి చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆనంద్, శ్రీనివాసులు, జాని, భరత్, జీవన్, గణేష్ పాల్గొన్నారు.

నేడు నిమజ్జనోత్సవం...

గత ఐదురోజులుగా వివిధ రూపాల్లో పూజలందుకున్న పార్వతీనందనుడికి మంగళవారం నిమజ్జనం గావించనున్నారు. గతంలో అనంతపురం నగరంతోపాటు సమీప గ్రామాల ప్రజలు సైతం జిల్లాకేంద్రంలోని హెచ్చెల్సీలో నిమజ్జనం చేసేవారు. ఈసారి కెనాల్‌కు నీరు రాని కారణంగా శింగనమల చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. మంగళవారం ఉదయం నుంచి ఏకదంతుడికి విశేషపూజలు నిర్వహించడంతో పాటు పురవీధుల్లో ఊరేగించి, సాయంత్రం శింగనమల చెరువులో నిమజ్జనం గావించనున్నారు.

శింగనమల చెరువును సందర్శించిన ఎమ్మెల్యే



శింగనమల చెరువును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే, డీఎస్పీ, ఆర్డీఓ

అనంతపురం అర్బన్: గణేష్ నిమజ్జనం మంగళవారం జరుగుతున్న నేపథ్యంలో ఏర్పాట్లపై ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి దృష్టిసారించారు. సోమవారం ఆయన వినాయక నిమజ్జనం జరుగుతున్న శింగనమల చెరువును సందర్శించారు. డీఎస్పీ మల్లికార్జునవర్మ, ఆర్డీఓ మలోల, ఇతర రెవెన్యూ, పోలీసు అధికారులు కూడా పాల్గొన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతంలో ఏర్పాట్లను ఎమ్మెల్యే చౌదరి స్వయంగా పరిశీలించారు. నిమజ్జనం ముగిసే వరకూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. రాత్రిపూట అవసరం మేరకు వెలుగులు వచ్చేలా విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనం వెళ్లే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బుగ్గయ్యచౌదరి, బంగి సుదర్శన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

'టీడీపీదే మళ్లీ అధికారం'



స్వీట్లు పంచుకుంటున్న టీడీపీ నాయకులు

అనంతపురం కార్పొరేషన్ : రానున్న ఎన్నికల్లో టీడీపీకే ప్రజలు పట్టం కట్టడం ఖాయమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో సోమవారం రాంనగర్‌లో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్వీట్లు పంచి ఎన్నికల ఫలితాలపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, నెట్టెం వెంకటేషులు, రాము, లక్ష్మినారాయణ మరికొందరు మాట్లాడుతూ సీఎం రాష్ట్రాభివృద్ధి కోసం చేస్తున్న కృషి చూసి అక్కడి ప్రజలు తమ పార్టీ అభ్యర్థికి భారీగా ఓట్లు వేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు శేషప్ప, సుధాకర్‌నాయుడు పాల్గొన్నారు.

ఎస్కేయూలో: నంద్యాల ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టారని ఎస్కేయూ తెలుగునాడు విద్యార్థి విభాగం నాయకులు పేర్కొన్నారు. సోమవారం జరిగిన నంద్యాల ఉప ఎన్నికల కౌంటింగ్‌లో తెలుగు దేశం అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందిన నేపథ్యంలో వర్శిటీ ముఖద్వారం వద్ద టీఎన్ఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు బాణసంచా పేల్చి కేక్ కోసి విజయానందాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో నాయకులు సురేష్‌నాయుడు, రాజేంద్రప్రసాద్, వెంకీయాదవ్, సురేంద్ర, అనిల్, రమణ, నాగేంద్ర, కిష్టప్ప, తిరుపాలు పాల్గొన్నారు.

శిక్షణ కోసం ఢిల్లీ వెళ్లనున్న ఈఈ

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థ ఈఈ రామ్మోహన్‌రెడ్డి శిక్షణా తరగతుల్లో భాగంగా మూడు రోజులపాటు ఢిల్లీ వెళ్లనున్నారు. అమృత్ స్కీంలో భాగంగా కెపాసిటీ బిల్డింగ్‌పై ఈనెల 30వ తేదీ నుంచి మూడు రోజులపాటు ఢిల్లీలో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో శిక్షణ తరగతుకు నగర పాలక సంస్థ నుంచి ఈఈ రామ్మోహన్‌రెడ్డిని ఎంపిక చేశారు. దీంతో ఈనెల 30, 31, వచ్చేనెల1వ తేదీ జరిగే శిక్షణ కార్యక్రమాలకు ఆయన హాజరుకానున్నారు. దీనిపై సోమవారం ఈఈ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ...కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ తరగతులు తనకు విధి నిర్వహణలో ఎంతో ఉపయోగపడుతాయన్నారు. ఈ శిక్షణకు హాజరయ్యేందుకు తనకు అవకాశం రావడంతో సంతోషదాయకమన్నారు.

స్మార్ట్ సిటీపై ప్రజంటేషన్

అనంతపురం కార్పొరేషన్: స్మార్ట్ సిటీపై కన్సల్టెన్సీ ప్రతినిధులు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. సోమవారం క్రిసల్‌రిస్క్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సొల్యూషన్స్ లిమిటెడ్ ప్రతినిధులు కమిషనర్ మూర్తిని ఆయన చాంబర్‌లో కలిశారు. కన్సల్టెన్సీ ప్రతినిధులు సుష్మిత, సంస్కృతి విద్వాన్ అనంతపురం స్మార్ట్ సిటీపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. స్మార్ట్ సిటీ ద్వారా నగరంలో చేపట్టబోయే పనులు, ఇతర కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో ఈఈ రామ్మోహన్‌రెడ్డి, టీపీఓ మునిచంద్ర, అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పలు వాహనాల సీజ్

ఆంధ్రజ్యోతి, అనంతపురం : జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ క్రమ బద్దీకరణకు డీఎస్పీ నరసింగప్ప ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు ఆచరణలోకి దిగారు. ఈ మేరకు సోమవారం వ్యాపార సముదాయాల ముందు అడ్డంగా పార్కింగ్ చేసిన 30 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. ఆ వాహనాలన్నింటినీ ప్రత్యేక వాహనంలో స్టేషన్‌కు తరలించారు. ప్రధాన రహదారిలో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు డీఎస్పీ నరసింగప్ప తెలిపారు. వ్యాపార సముదాయాల ముందు వాహనాలు పార్కింగ్ చేయకూడదని, సెల్లార్లల్లోనే వాహనాలు పార్కింగ్ చేయాలని మూడు రోజుల క్రితమే ఆయా వాణిజ్య సముదాయాల నిర్వాహకులు,యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశామన్నారు. ఈ నేపథ్యంలోనే వాహనాలను సీజ్ చేశామన్నారు. వ్యాపార సముదాయాల ఎదుట వాహనాలు పార్కింగ్ చేయకుండా సెల్లార్లల్లోనే పార్కింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుని పోలీసులకు సహకరించాలన్నారు.

3న జలస్వప్న్ పుస్తకావిష్కరణ

అనంతపురం టౌన్ : స్థానిక ఎన్జీఓ హోమ్‌లో సెప్టెంబర్ 3న 'జలస్వప్న్' అనువాద కావ్యాన్ని ఆవిష్కరిస్తున్నట్లు రచయిత జూటూరి షరీఫ్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కవి మల్లెల నరసింహమూర్తి తెలుగులో రచించిన జలస్వప్నంను తాను హిందీ అనువాదం చేసినట్లు తెలిపారు. రాయలసీమలో ఛిద్రమౌతున్న రైతుల జీవితాలను, కరువు పోటుకు కుదేలవుతున్న వ్యవసాయ రంగాన్ని, వలస బతుకుల వ్యథలను కావ్యాత్మకంగా చిత్రీకరించారన్నారు. కబీర్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్‌రెడ్డి, ఆచార్య శివరామిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు.

పైప్‌లైన్ పనులు వేగవంతం చేయండి : మేయర్


తవ్వకాలను పరిశీలిస్తున్న మేయర్ స్వరూప

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని ఆర్వోబీ వంతెన వద్ద పైప్‌లైన్ మళ్లింపు పనులు వేగవంతం చేయాలని మేయర్ స్వరూప అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె జడ్జి బంగ్లా వద్ద మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులతో కలసి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వంతెన నిర్మాణం నేపథ్యంలో సర్వీసు రోడ్ల కింద తాగునీటి పైప్‌లైన్లు మళ్లించాల్సి ఉందన్నారు. పైప్‌లైన్ మళ్లింపు పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు. తాగు నీటికి ఎలాంటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ డీఈ కిష్టప్ప, ఆర్ అండ్‌బీ డీఈ సంజీవయ్య, ఏఈ మహదేవప్రసాద్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు ఖాదర్‌బాషా, రామ్మోహన్, మహబూబ్ బాషా పాల్గొన్నారు.

'కాంట్రాక్ట్ కార్మికులందర్నీ క్రమబద్ధీకరించాలి'


పవర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేస్తున్న నాయకులు, కార్మికులు

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందర్నీ క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగరాజు, వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పవర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి ర్యాలీగా వెళ్లి ఎస్ఈకి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ. 10 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రామచంద్ర, మారుతీకుమార్, రమాదేవి, జిలాన్, సుబ్రమణ్యం, మురళీ, రమేష్, శివ, దస్తగిరి, పవన్‌కుమార్, విజయ్ పాల్గొన్నారు.

'పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి'

అనంతపురం కార్పొరేషన్: పిల్లలందరికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని 4వ డివిజన్ కార్పొరేటర్ కోగటం శ్రీదేవి పేర్కొన్నారు. సోమవారం నగరంలోని ఛత్రపతి శివాజీ స్కూల్, సెయింట్ ఆగస్టిన్ స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఛత్రపతి స్కూల్‌లో జరిగిన కార్యక్రమానికి కార్పొరేటర్ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంఆర్ వ్యాక్సిన్‌తో మీజెల్లా, రూబెల్స్ వ్యాధులు దూరమవుతాయన్నారు. ఉపాధ్యాయులు పిల్లలకు అవగాహన కల్పించి ఈ వ్యాక్సిన్‌లు వేయించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రఘురామ్, ఉపాధ్యాయులు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం

ఎస్కేయూ: ఎస్కేయూ మేనేజ్‌మెంట్ విభాగం ఫైనల్ ఇయర్ విద్యార్థి దీపక్ నాయక్ గత సంవత్సరం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ఈ నేపథ్యంలో ఎస్కేయూ విద్యార్థులు ఒకరోజు మెస్‌బిల్ మొత్తం రూ. 1.38 లక్షలు దీపక్‌నాయక్ కుటుంబానికి అందించారు. ఈ మొత్తాన్ని చెక్‌రూపంలో వార్డెన్ ఉస్సేన్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య సుధాకర్‌బాబుకు సోమవారం అందజేశారు. మేనేజ్‌మెంట్ విభాగాధిపతి వేణుగోపాల్‌రావుకు రిజిస్ట్రార్ చెక్కు అందజేసి బాధిత కుటుంబానికి ఆ మొత్తాన్నిఆన్‌లైన్ విధానంలో వారి బ్యాంకు అకౌంటుకు బదిలీ చేశారు. కార్యక్రమంలో అడ్మిషన్స్ డైరెక్టర్ ఆచార్య తిమ్మానాయక్ పాల్గొన్నారు.

పనుల్లో జాప్యం వీడండి : ఈఈ


అధికారులతో మాట్లాడుతున్న ఈఈ రామ్మోహన్‌రెడ్డి

అనంతపురం కార్పొరేషన్ : తాగునీటి పైప్‌లైన్ మళ్లింపు పనుల్లో జాప్యం వీడాలని ఈఈ రామ్మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈఈ రామ్మోహన్‌రెడ్డి సోమవారం తన చాంబర్‌లో వాటర్ సప్లై విబాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నగరంలోని ఆర్వోబీ వంతెన నిర్మాణం నేపథ్యంలో జడ్జి బంగ్లా వద్ద వంతెన పరిసర ప్రాంతాల్లో వచ్చే పైప్‌లైన్లను వెంటనే షిఫ్ట్ చేయాలన్నారు. వీటిని మళ్లించడంలో తీవ్ర జాప్యమయిందన్నారు. వంతెన పనులు వేగంగా జరుగుతున్నాయని వెంటనే డిస్ట్రిబ్యూషన్, సత్యసాయి పైప్‌లైన్లను మళ్లించాలన్నారు. జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఈ కిష్టప్ప, ఏఈ మహదేవ ప్రసాద్, ట్యాప్ ఇన్‌స్పెక్టర్లు ఖాధర్‌బాషా, రామ్మోహన్, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

మీ కోసం వెలవెల..!

- పట్టుమని ఆరు ఫిర్యాదులు
- అరకొరగా అధికారుల హాజరు


ఫిర్యాదిదారులు లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

అనంతపురం కార్పొరేషన్ : నగరపాలక సంస్థలో నిర్వహించిన మీకోసం కార్యక్రమం వెలవెలబోయింది. ప్రతి వారం నిర్వహించే మీ కోసం ప్రజలు, కార్పొరేటర్లు, ఫిర్యాదుదారులతో కిటకిటలాడేది. అయితే సోమవారం నిర్వహించిన మీకోసం వెలవెలబోయింది. కేవలం ఆరుగురు మాత్రమే ఫిర్యాదులు అందించారు. కమిషనర్ మూర్తి, డిప్యూటీ కమిషనర్ సన్యాసిరావు పాల్గొన్నారు. చెత్త సేకరణ ఆటో మరమ్మతుకు వచ్చిందని, అదేవిధంగా ఉన్న ట్రాక్టర్‌ను తొలగించారని, ప్రత్యామ్నాయం ఏర్పాటుచేయాలని 50వ డివిజన్ కార్పొరేటర్ బిందుప్రియ ఫిర్యాదు చేశారు. కాలువ పనులు గత కొంతకాలంగా ముందుకు సాగడం లేదని, దీనిపై దృష్టి సారించాలని 11వ డివిజన్ కార్పొరేటర్ వెంకటరమణమ్మ విన్నవించారు. హౌసింగ్ ఫర్ ఆల్ స్కీం కింద ఇళ్లు మంజూరు చేయాలని నవోదయకాలనీకి చెందిన సుశీలాభాయి విన్నవించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి మంజూరు చేయాలని రహమత్ నగర్‌కు చెందిన హయతిబీ కోరారు. ఆదర్శనగర్‌లో మురుగు కాలువలు నిర్మించాలని ఆ కాలనీకి చెందిన రవికుమార్ కోరారు. వీరితో పాటు మరికొందరు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. అధికారులు సైతం పట్టీపట్టనట్లుగా హాజరయ్యారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి జ్యోతిలక్ష్మి, డీఈలు కిష్టప్ప, షూకుర్, టీపీఓ మునిచంద్ర, ఆర్వోలు సుజాత, లక్ష్మీదేవి, ఎస్ఎస్ గంగిరెడ్డి హాజరయ్యారు.

అదృశ్యమైన బాధిత మహిళ అప్పగింత

ఆంధ్రజ్యోతి, అనంతపురం : నగర శివారులోని చంద్రబాబుకొట్టాలలో నివాసముంటున్న కవిత అనే మహిళ పది రోజుల క్రితం అదృశ్యమైన విషయం తెలిసిందే. ఆ మేరకు ఆ మహిళ భర్త పుల్లయ్య నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సంబంధిత పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇందులో భాగంగా అందిన సమాచారం మేరకు బెంగళూరులో ఉన్న ఆ మహిళను అనంతపురానికి తీసుకువచ్చారు. బాధిత మహిళ తల్లి అంజినమ్మను నాలుగో పట్టణ సీఐ శ్యామ్‌రావు స్టేషన్‌కు పిలిపించి ఆమెను అప్పగించారు. కాగా బాధిత మహిళ బెంగళూరులో డిప్లమో చేసింది. ఆ క్రమంలో కొందరుసహచర విద్యార్థినులతో స్నేహం ఏర్పడింది. కుటుంబ కలహాల నేపథ్యంలో ఆ మహిళ బెంగళూరుకు వెళ్లి స్నేహితురాళ్ల వద్ద ఆశ్రయం పొందింది. పోలీసులు ఎట్టకేలకు ఆమెను కుటుంబ సభ్యుల వద్దకు చేర్చారు. దీంతో మహిళ అదృశ్యం మిస్టరీ వీడింది.

జగన్ అహంకారానికి చెంపపెట్టు

- టీడీపీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శింగవరం రవి

ఆంధ్రజ్యోతి, అనంతపురం : వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అహంకారానికి నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం చెంపపెట్టు అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి శింగవరం రవి పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. ఉప ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబునాయుడుపై జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నంద్యాల ప్రజలు జీర్ణించుకోలేకపోయారన్నారు. ఓటు రూపంలో ఆ పార్టీ అభ్యర్థిని ఓడించి జగన్‌కు తగిన బుద్ధి చెప్పారన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ జగన్‌కు ఇదే పరాభవం తప్పదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా నాబలుపును వాపు అనుకోకుండా హుందాగా వ్యవహరిస్తే మంచిదని హితవు పలికారు.


నంద్యాలలో టీడీపీ విజయం సాధించడంతో స్వీట్లు పంచుకుంటున్న మేయర్ స్వరూప, డిప్యూటీ మేయర్ గంపన్న, గ్రంథాలయ సంస్థ చైర్మన్ గౌస్‌మోద్దీన్, మార్కెట్ యార్డు చైర్మన్ ఆదినారాయణ తదితరులు

రెండోరోజు ఉత్సాహంగా అథ్లెటిక్స్ ఫుట్‌బాల్ పోటీలు

అనంతపురం స్పోర్ట్స్: ఈ నెల 29వ తేదీన జరిగే జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్డీటీ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు క్రీడా పండుగలో భాగంగా రెండో రోజు పోటీలు ఉత్సాహంగా సాగాయి. సోమవారం స్థానిక అనంత క్రీడా గ్రామంలో ఉదయం అథ్లెటిక్స్ పోటీలతో ప్రారంభించారు. అథ్లెటిక్స్‌లో రిలే పోటీలు మాదిరిగా 100 మీటర్ల పరుగు పందెం, గోనె సంచె రన్నింగ్, లెమన్ రన్, తదితర రన్‌లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఫుట్‌బాల్ పోటీలు...

మొత్తం పోటీల్లో 170 వివిధ క్రీడాకారులను 17 జట్లుగా విభజించి ప్రతి జట్టుకు జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులు పేర్లు పెట్టారు. లీగ్ పద్ధతిలో జరిగిన లీగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన భైజింగ్ భూటియా, సైనా నెహ్వాల్ జట్ల మధ్య జరిగిన పోటీల్లో భూటియా జట్టు విజయం సాధించింది.

క్రీడా సంబరాలు చేసుకోవాలి
- జేవీయార్, ఆర్డీటీ డైరెక్టర్

క్రీడా సంబరాలు చేసుకోవాలని ఆర్డీటీ కమ్యూనికేషన్ డైరెక్టర్ జేవీయార్ పిలుపునిచ్చారు. రెండో రోజు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జేవీయార్ విచ్చేశారు. ఈసందర్భంగా జేవీయార్ మాట్లాడుతూ.... గ్రామ గ్రామాల్లో క్రీడా సంబరాలు చేసుకోవాలన్నారు. జిల్లాలో రాణించి ఉన్నత స్థానానికి ఎదిగిన వారికి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం అబ్దుల్ రజాక్, వైసీ ప్రభాకర్, చంద్రమౌళిలు ఘనంగా సన్మానించారు. జిల్లాలో టెన్నిస్ క్రీడలో రాణించి, పోలీస్ ఉద్యోగంలో ఏఎస్‌వి విధులు నిర్వర్తించి నేటికి టెన్నిస్ క్రీడా ప్రాక్టీసు అబ్దుల్ రజాక్, షటిల్ బ్యాడ్మింటన్‌లో రాణించిన చంద్రమౌళి రైల్వేలో ఉద్యోగం సాధించుకున్నారు. ఫుట్‌బాల్ క్రీడలో సంతోష్ ట్రోఫీను ప్రాతినిధ్యం వహించిన వైసీ ప్రభాకర్‌లు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ డైరెక్టర్ నిర్మల్‌కుమార్, ఆర్డీటీ స్పోర్ట్స్ సెంటర్ మేనేజర్ సురేంద్ర బాబు, ఆర్డీటీ కోచ్‌లు లక్ష్మీనారాయణ, దాదా ఖలందర్, అనిల్, క్యూరేటర్ మధుసూదన్ ఆచారీ, ఆర్డీటీ గ్రాస్ రూట్ కో-ఆర్డినేటర్ వంశీ తదితరులు క్రీడా పండుగను పర్యవేక్షించారు.

నేడు హాకీ పోటీలు, ముగింపు సమావేశం

ఉదయం 6.30 గంటల నుంచి 7.30 గంటల వరకూ, తరువాత హాకీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్డీటీ హాకీ సంచాలకుడు నిర్మల్‌కుమార్ తెలిపారు. అనంతరం కబడ్డీ విశ్వనాథ్‌చౌదరి, వాలీబాల్ నరేష్, బాస్కెట్‌బాల్ శ్రీకాంత్‌రెడ్డి సన్మాన కార్యక్రమంతో కార్యక్రమం ముగుస్తుందన్నారు.

సమస్యలు పరిష్కరించండి

తాడిమర్రి: తమ సమస్యలు పరిష్కరించకపోతే ఇక సమరానికి సిద్ధమవుతామని సత్యసాయి నీటి సరఫరా విభాగం కార్మికులు పేర్కొన్నారు. సోమవారం తాడిమర్రిలోని సత్యసాయి నీటి సరఫరా విభాగం పంప్‌హౌస్ వద్ద కార్మికులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికులు తమ సమస్యలను యూనియన్ నాయకుల దృష్టికి తెచ్చారు. అనంతరం సమస్యల పరిష్కారం కోరుతూ కార్మిక సంఘం నాయకులు శంకర్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. శాంతియుత మార్గంలో ప్రజల అవసరాలు తీరుస్తూ మనం ధర్నా చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఇక మంత్రులు, ఎమ్మెల్యేల దృష్టికి మన సమస్యలు తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.





వినాయక విగ్రహాలను ప్యాదిండి చెరువులో నిమజ్జనానికి తీసుకెళ్తున్న యువకులు, చిన్నారులు

కోలాహలంగా గణేశుడి నిమజ్జనోత్సవం

ధర్మవరంఅర్బన్: గణేశ్ నిమజ్జనాన్ని యువకులు, పెద్దలు సోమవారం కూడా పట్టణంలో కోలాహలంగా నిర్వహించారు. పట్టణంలో పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహాలను ప్రత్యేకంగా అలకరించి ట్రాక్టర్లపై ఉంచి నిమజ్జనానికి తీసుకెళ్లారు. యువకులు, పెద్దలు, పిల్లలు ఊరేగింపులో కలర్లు చల్లుకుంటూ నృత్యాలు, చెక్కభజనలు కోలాటాలు చేస్తూ డప్పువాయిద్యాల మధ్య నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.అనంతరం పలు ఉత్సవ కమిటీ సభ్యులు భక్తులకు అన్నదానం చేపట్టారు. ఈ నిమజ్జనంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ఇన్‌చార్జ్ డీఎస్పీ ముక్కాశివరామిరెడ్డి ఆధ్వర్యంలో సీఐ హరినాథ్, ఎస్ఐలు జయానాయక్, సురేశ్‌లు గట్టి బందోబస్తు నిర్వహించారు. పట్టణ శివారులోని ప్యాదిండి వద్ద ఉన్న చందమూరి చెరువుల్లో నిమజ్జనం చేశారు.




కేరింతలు కొడుతూ వినాయక విగ్రహాన్ని ఊరేగిస్తున్న యువకులు



ప్రత్యామ్నాయ్య విత్తనాల పంపిణీ

ఉచిత విత్తనాల పంపిణీ

ధర్మవరంరూరల్: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో స్థానిక డివిజన్ కార్యాలయంలో సోమవారం రైతులకు ఉచితంగా విత్తనాలు పంపిణీ చేసినట్లు ఏడీఏ విశ్వనాథం, ఏఓ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో రైతుకు 25కేజీల అలసందలు, 25 కేజీల ఉలవలు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు తమ భూమి పట్టాదారు పాసు పుస్తకాన్ని ఆధార్‌కార్డు, జిరాక్స్‌లతో రావాలన్నారు. ప్రత్యామ్నాయ పంటకు విత్తనాలు వేసే రైతులు మాత్రమే తీసుకోవాలన్నారు. అలాగే ప్రైవేట్ హైబ్రీడ్ రకాలైన ప్రొద్దుతిరుగుడుకు సజ్జ, జొన్న, మొక్క జొన్న, విత్తనాలను కేజీరూ. 50 సబ్సిడీతో అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీ రామాంజనేయులు పాల్గొన్నారు.

నేడు సబ్సిడీ రుణమేళా

ధర్మవరంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రుణమేళా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరాముడు తెలిపారు. సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు తమ ఆన్‌లైన్ దరఖాస్తు పత్రాలతో పాటు ఆధార్, రేషన్‌కార్డులు, బ్యాంకు పాసు పుస్తకం తదితర ధ్రువీకరణ పత్రాలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సి ఉందన్నారు. అనంతరం ఉదయం 10 గంటలకు కార్యాలయంకు హాజరుకావాలన్నారు.

చేనేతకు ప్రత్యేక పాలసీని ప్రకటించాలి

ధర్మవరంఅర్బన్: చేనేతకు ప్రత్యేక పాలసీని ప్రకటించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోలా రామాంజినేయులు డిమాండ్ చేశారు. సోమవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేత పరిశ్రమ రోజురోజుకు తీవ్ర సంక్షోభంలోకి కూరుకుపోయిందన్నారు. చేనేతపై జీఎస్టీని మినహాయించాలని డిమాండ్ చేశారు. చేనేత సంక్షేమ బోర్డును ఏర్పాటుచేయాలని, చేనేతకు రూ.1000కోట్లు బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా ముద్రా స్కీంను అమలుచేసి చేనేత కార్మికులకు రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చేనేతల సమస్యలపై ఈనెల 9న హైదరాబాద్‌లో సమావేశం ఉంటుందని, ఈ సమావేశానికి చేనేత కార్మికులు, నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు బాలక్రిష్ణ, ఖాదర్‌బాషా తదితరులు పాల్గొన్నారు.



విలేకరులతో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా రైతు సహాయక సహకార సంఘ వార్షికోత్సవం

ధర్మవరంఅర్బన్: ఆర్డీటీ ఆధ్వర్యంలో స్థానిక శివానగర్‌లోని పరమేశ్వరీ ఫంక్షన్ హాల్‌లో రైతుల పరస్పర సహాయక సహకార సంఘం మొదటి వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీటీ ఎకాలజీ సెంటర్ డైరెక్టర్ మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదివరకు సహకార సంఘం సభ్యత్వానికి రూ. 110 ఉండేదని, ప్రస్తుతం రూ.1000 చేయడం జరిగిందన్నారు. ఈ సభ్యత్వం ద్వారా వచ్చిన డబ్బును రైతుల సదుపాయాలను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, కోశాధికారి కొండారెడ్డి, కార్యదర్శి అలివేలమ్మ, ఏటీఎల్ వెంకటేశులు, ఎస్‌టీఎలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎకాలజీ డైరెక్టర్ మల్లారెడ్డి

విద్యార్థి మృతిపై ఎమ్మెల్యే గోనుగుంట్ల ఆరా

తాడిమర్రి: మండలంలోని మద్దులచెరువు గ్రామంలో నరేశ్ అనే విద్యార్థి విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందడంపై ధర్మవరం ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ తన సానుభూతిని తెలిపారు. కుటుంబ ఆర్థిక స్థితిగతులను గ్రామస్థుల ద్వారా తెలుసుకున్నారు. ఆ కుటుంబానికి ఎన్టీఆర్ స్వగృహ పథకం కింద ఇల్లు మంజూరయ్యేలా చేయాలని కమిటీ సభ్యులను ఆదేశించారు. అదేవిధంగా ఆ కుటుంబ సభ్యులు ఏమేమి పనులు చేస్తారు, వారు ఆర్థికంగా స్థిరపడటానికి ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై అడిగినట్లు తెలిసింది. బీసీ కార్పొరేషన్ ద్వారా వారికి సబ్సిడీ రుణం మంజూరయ్యేలా చర్యలు తీసుకోనున్నట్లు తెలిసింది.

విద్యుత్‌షాక్‌తో విద్యార్థి మృతి చెందిన స్థలాన్ని ధర్మవరం ఇన్‌చార్జ్ డీఎస్పీ ముక్కా శివరామిరెడ్డి సోమవారం పరిశీలించారు. స్థానిక ఎస్ఐ రాంబాపాల్‌తో కలిసి ఆయన మద్దులచెరువు గ్రామానికి చేరుకుని మంటపం వేసిన స్థలాన్ని, విద్యుత్‌కు గురైన పరిస్థితిపై ఆరా తీశారు.

లోకల్ గైడ్

ఎమ్మెల్యే డైరీ

ధర్మవరం: ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ మంగళవారం నియోజకవర్గంలో అందుబాటులో ఉండటం లేదు. వివిధ సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం విజయవాడలో ఉంటున్నారు.

ధర్మవరం మార్కెట్‌లో కూరగాయల ధరలు



పచ్చిమిర్చి 30, వంకాయలు 30, కాకర 50 టమోట 30, క్యారెట్ 60, బీన్స్ 50, ఎర్రగడ్డలు 20, బంగాళాదుంప 20, ముల్లంగి 20, క్యాబేజి 40, చౌడేకాయలు 30, బీరకాయలు 40, బీట్‌రూట్ 30, బెండ 40.

ధర్మవరం సినిమాలు

సిద్ధార్థ: ఫిదా, **లక్ష్మీనారాయణ:** గౌతమ్‌నందా, **లక్ష్మీచక్రవర్తి:** గౌతమ్‌నందా, **వరలక్ష్మి:** వీవీపీ-2, **విజయలక్ష్మి:** నిన్నుకోరి, **రంగా సెంట్రల్:** నిన్నుకోరి, అర్జున్‌రెడ్డి,వివేకం, ఆనందోబ్రహ్మ

ధర్మవరం డిపో నుంచి ఆర్టీసీ బస్ సర్వీస్‌లు

ధర్మవరం-హైదరాబాద్ : ఉదయం 11.30 గంటలకు, మధ్యాహ్నం 1.30, 3.30, రాత్రి 8.30, 9.30, **ధర్మవరం-చెన్నై:** రాత్రి 8 గంటలకు, **ధర్మవరం-విజయవాడ:** సాయంత్రం 4.30, 6.30 గంటలకు, **ధర్మవరం-నెల్లూరు:** సాయంత్రం 6.15కు, **ధర్మవరం-ఒంగోలు :** మధ్యాహ్నం 3.30గంటలకు, **ధర్మవరం-తిరుపతి :** సాయంత్రం 4.30గంటలకు

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ధర్మవరంఅర్బన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపుకార్పొరేషన్ కింద సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో సోమవారం అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కోటాలో 127 యూనిట్లు ఉండగా 253 మంది, ఎస్టీలకు 16 యూనిట్లకు గాను 124మంది, బీసీలకు 50 యూనిట్లకు గాను 1123 మంది, మైనార్టీలకు 67కు547మంది, క్రిష్టియన్ మైనార్టీలకు 06 యూనిట్లకు 12మంది, కాపులకు 75 యూనిట్లకు 866, బీసీఫెడరేషన్ 8 యూనిట్లకు 15 మంది మొత్తం 2940 మంది దరఖాస్తు చేసుకోగా ఇందులో 1637 మంది హాజరయ్యారు. వీరికి ఇన్‌చార్జ్ కమిషనర్ నాగమోహన్, టీపీఓ చిన బాబయ్య, అన్ని బ్యాంకుల మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు.

గుండెపోటుతో పారిశుధ్య కార్మికుడి మృతి

ధర్మవరంఅర్బన్: ధర్మవరం మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న వెంకటేశ్(57) సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతిచెందాడు. వెంకటేశ్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుడుగా విధులు నిర్వర్తిస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే సోమవారం తెల్లవారుజామున ఉన్నపలంగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న శానటరీ ఇన్స్‌పెక్టర్లు లక్ష్మీనారాయణశర్మ, బాబ్జాన్, పారిశుధ్య కార్మికులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మృతుడికి భార్య వెంకటలక్ష్మి, కుమారుడు చంద్రశేఖర్‌లు ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికులందర్నీ క్రమబద్ధీకరించాలి

అనంతపురం సప్తగిరిసర్కిల్: విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందర్నీ క్రమబద్ధీకరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షకార్యదర్శులు నాగరాజు, వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ఆ యూనియన్ ఆధ్వర్యంలో పవర్ ఆఫీస్ ఎదుట ధర్నా చేసి ర్యాలీగా వెళ్లి ఎస్ఈకి సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల నష్టపరిహారం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు విజయ్, శౌకత్ తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు లైసెన్సు తప్పనిసరి : ఎస్ఐ

ధర్మవరంరూరల్: లైసెన్స్‌లు, రికార్డులు లేని వాహనదారులపై కఠిన చర్యలు తప్పవని ధర్మవరం రూర్‌ల్ ఎస్ఐ యతేంద్ర హెచ్చరించారు. మండల పరిధిలోని పోతుకుంట పోలీసుస్టేషన్ వద్ద సోమవారం ఆయన స్పెషల్ డ్రెవ్ చేపట్టారు. ఈ సందర్భంగా లైసెన్సులు, రికార్డులు లేని, ఓవర్‌లోడ్ వేసిన, ఓవర్‌స్పీడ్‌తో వెళ్తున్న వాహనాలపై కేసులు నమోదు చేసి సీజ్ చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఎస్పీ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరించడంతో పాటు వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. హెల్మెట్లు ధరించాలని, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు.

రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

బత్తలపల్లి: వేరుశనగపంటను సాగు చేయని రైతులకు సబ్సిడీతో ప్రత్యామ్నాయపంటల విత్తనాలను పంపిణీ చేస్తున్నామని మండల వ్యవసాయాధికారి పెన్నయ్య సోమవారం తెలిపారు. గతంలో వేరుశనగను సాగు చేసి ఈక్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులకు పంపిణీ జరగదన్నారు. ఎవరైతే వేరుశనగను సాగు చేయకుండా ఉంటారో వారు మాత్రమే ప్రత్యామ్నాయ విత్తనాలకు అర్హులన్నారు.

ఉపాధ్యాయ వృత్తి వెల కట్టలేనిది : ఏపీటీఎఫ్

తాడిమర్రి: ఉపాధ్యాయ వృత్తి వెల కట్టలేనిదని ఎంఈఓ కృష్ణమోహన్, మండల ఏపీటీఎఫ్ అధ్యక్షుడు రామలింగారెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకోట్ల గ్రామంలో ఇటీవల బదిలీపై వెళ్లిన నరసింహారెడ్డి, కృష్ణమూర్తి, మధుమతి, వరలక్ష్మి, విక్టర్, నిర్మళలను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణయ్య, సావిత్రి, నాగజ్యోతి, వెంకటనాయుడు, రాణి, భాగ్యలక్ష్మి, సునిత, పద్మజ పాల్గొన్నారు.

నేడు ఎంపీడీఓ కార్యాలయంలో రుణమేళా

ధర్మవరంరూరల్: మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రుణమేళా నిర్వహిస్తున్నట్టు ఇన్‌చార్జ్ ఎంపీడీఓ వెంకటరాముడు తెలిపారు. సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

రేపు నందోత్సవ వేడుకలు

ధర్మవరంఅర్బన్: స్థానిక తొగటవీరక్షత్రియ కల్యాణ మండపంలో ఈనెల 30 బుధవారం అనంతపురం ఇస్కాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నందోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్టు శ్రీజగన్నాథ భజన మందిరం , ధర్మవరం ఇస్కాన్ టెంపుల్ నిర్వాహకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శ్రీకృష్ణాష్టమి వేడుకలలో చివరి కార్యక్రమం నందోత్సవంగా ప్రతి ఏడాది నిర్వహిస్తున్నామన్నారు .ఇస్కాన్ గురు శ్రీ త్రిదండ జయపథాకస్వామి, సత్యగోపీనాథ్‌దాస్ మందిర అధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

సబ్సిడీ రుణాలకు ఇంటర్వ్యూలు

ముదిగుబ్బ: ఎంపీడీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రుణమేళాకు అనూహ్య స్పందన వచ్చింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీఓ మల్లికార్జున ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఆంధ్రా, ఏపీజీబీ, సిండికేట్ బ్యాంకుల ఎఫ్ఏలు రవి, మల్లికార్జున ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ప్రభాకర్, రమేశ్‌నాయుడు, వైస్ఎంపీపీ ఆదినారాయణ, మహబూబ్‌పీరా, కళావతి, హమీద తదితరులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలకు ఆర్థిక సాయం

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని రాజ్‌కుమార్, నాగవేణి అనే విద్యార్థులకు గడ్డం రాజశేఖర్ సోమవారం రూ.6 వేల ఆర్థిక సాయం అందించారు. వారి తల్లిదండ్రులు మృతి చెందడంతో అవ్వ శాంతమ్మ వద్దే వారు ఉంటున్నారు. ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నారు. వారి పరిస్థితి దీనంగా ఉండటంతో అవ్వ శాంతమ్మ తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లి సమస్యను విన్నవించింది. తహసీల్దార్ మాధవరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ప్రసన్నకుమార్ వీరి పరిస్థితి దాత రాజగోపాల్‌కు తెలిపారు. దీంతో రాజగోపాల్ వారికి రూ.6 వేల ఆర్థికసాయం అందించారు. పిల్లలకు మరింత ఆర్థికసాయం అందిస్తానని దాత పేర్కొన్నాడు. ఈకార్యక్రమంలో జనార్ధన, రెడ్డప్ప, నరసింహులు, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందిస్తున్న రాజగోపాల్

నంద్యాల విజయంపై తెలుగు తమ్ముళ్ల సంబరాలు






ధర్మవరం పట్టణంలో ఎన్టీఆర్‌కు నాయకుల నివాళి - తెలుగు తమ్ముళ్ల బైక్‌ర్యాలీ - గొట్లూరులో... - టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌కు నివాళి

ధర్మవరం: కర్నూలు జిల్లా నంద్యాలలో జరిగిన ఉపఎన్నికలో తెలుగుదేశం ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి పనులకే ప్రజలు టీడీపీని ఆదరించి భూమా బ్రహ్మానందరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించేలా చేసిందని మున్సిపల్, మార్కెట్‌యార్డ్ చైర్మన్లు బీరే గోపాల్, కాటమయ్యలు పేర్కొన్నారు. నంద్యాలలో ఊహించని విధంగా టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, ప్రత్యర్థి శిల్పామోహన్‌రెడ్డిపై 27,366 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై పట్టణ టీడీపీ కార్యాలయంలో శ్రేణులు టపాసులు కాల్చి కేక్ కట్ చేశారు. అనంతరం పట్టణంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళురల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ ఎప్పుడూ ప్రజల పక్షానే ఉంటుందని, వారి అభివృద్ధినే కాంక్షిస్తోందన్నారు. ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ నందన్యాల ఎన్నికల ప్రచారంలో బాధ్యతలు స్వీకరించిన గోస్పాడు మండలంలో కూడా టీడీపీకే మెజార్టీ రావడం వెనుక ఆయన కృషి మరవలేనిదన్నారు. నంద్యాల ఎన్నికలు రాబోయే ఎన్నికలకు రెఫరెండం అని బాహాటంగా పేర్కొన్న వైఎస్ జగన్ ఇందుకు ఏమి సమాధానం చెబుతారంటూ వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు చిప్పల మల్లికార్జున, జడ్పీటీసీ మేకల రామాంజినేయులు, ఎంపీపీ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్ శివయ్య, విజయసారథిచౌదరి, శ్యామరావు, కౌన్సిలర్లు అంబటి బద్రి, చింతా గోవిందు, ఇనయతుల్లా, కేహెచ్.ప్రకాశ్, నాయకులు తలారి చంద్రమోహన్‌బాబు, జిలకర శీనా, అనంతయ్య, మార్కెట్ రహీం, గంధమనేని నారాయణస్వామి, పురుషోత్తంగౌడ్, సాకే కుళ్లాయప్ప, అరవిందరెడ్డి, పార్థారెడ్డి, నాగేంద్రరెడ్డి, రాళ్లపల్లి బాబు, ముల్లా షేక్షావలి, జయచంద్రరెడ్డి, బెస్త వెంకటరాముడు, అంకే శ్రీరాములు, చల్లా రామ్మూర్తి నాయుడు, ఏజెంటు శివ, బొట్టు కిష్ట, శంకర ఓబిలేశు తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని గొట్లూరులో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. నంద్యాలలో బంపర్ మెజార్టీతో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలో స్వీట్లు పంపిణీ చేసిన తరువాత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మైనార్టీసెల్ మండలాధ్యక్షుడు ఆజాద్‌బాబు, జన్మభూమి కమిటీ సభ్యులు గంగాధర్, తిప్పయ్య, సూరప్ప, చాకలి శ్రీరాములు, డీలర్లు రామ్మోహన్, చెన్నప్ప, వెంకటేశు పాల్గొన్నారు.

ధర్మవరంఅర్బన్: నంద్యాల ఎన్నికల ఫలితాలు 2019 ఎన్నికలలో టీడీపీ గెలుపు నాంధి అని వరదాపురంసూరి యువసేన నాయకులు పేర్కొన్నారు. నంధ్యాల ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపొందడంతో టీఎన్ఎస్ఎఫ్ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ముందుగా కేక్‌కట్ చేసి అనంతరం ఎన్టీఆర్ సర్కిల్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువసేన నాయకులు తలారి చంద్రమోహన్‌బాబు, రాంపురంశీన, జాస్తీ ప్రకాశ్, పఠాన్‌బాబూఖాన్, గంగారపురవి, రాము, మరుసహరి, ఓలేటిమురళి, బిల్లేశీన పాల్గొన్నారు.

టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నంద్యాల ఎన్నికల ఫలితాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజారీటితో గెలుపొందడంతో సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు విజయ్‌చౌదరి, నాయకులు శ్యాంప్రసాద్, అమరాసుధాకర్ నాయుడు, ప్రభాకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ: తెలుగుదేశంపార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి నంద్యాల ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో ముదిగుబ్బలో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకున్నారు. టపాసులు పేల్చి ర్యాలీ చేపట్టారు. అంబేడ్కర్ సర్కిల్, పులివెందుల రహదారిలోకి వెళ్లి అక్కడ కూడా టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు నారాయణస్వామి, దేవేంద్రరెడ్డి, రమేశ్‌బాబు, లింగానాయుడు, పుల్లానాయుడు, రమణ, ద్వారక, పెద్దరెడ్డప్ప, సర్పంచ్ లు వెంకటేశు, రమేశ్‌నాయుడు, తుమ్మల సూరి, ఎంపీ టీసీ వెంకటేశు, కుళ్లాయప్ప, చికెన్ తిరుపాలు, మహబూబ్ పీరా, విశ్వనాథరెడ్డి, శీనా, రవి, దిలీప్, కేశప్ప, కృష్ణమూర్తి, మనోహర్‌రెడ్డి, మహబూబ్‌పీరా, కృష్ణమనా యుడు, ల్యాబ్ నారాయణస్వామి, జయకృష్ణ, జనార్ధన్, గుత్తా వెంకటనాయుడు, కేశప్ప, చిన్నకోట్ల రాజా, కొండయ్య, రాముడు, రామాంజినేయులు, సుధాకర పాల్గొన్నారు.

బత్తలపల్లి: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో బత్తలపల్లి మండల నాయకు లు నాలుగురోడ్ల కూడలిలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకుని ఆనందోత్సవాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ...నంద్యాల ఉప ఎన్నికల్లో ధర్మమే గెలిచిందని, చంద్రబాబునాయుడు ధర్మపాలన చేస్తుండటంతో ధర్మమే గెలిపించిందన్నారు. అవినీతిపరుడు జగన్ ఎన్ని అపద్దాలు చెప్పినా నంద్యాల ప్రజలు మాత్రం చంద్రబాబునాయుడి అభివృద్ధికే ఓటు వేశారని తెలిపారు. జగన్ పార్టీ పూర్తిగా ఖాళీ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కంపూటి సేవాదళ్ సభ్యులు, టీడీపీ నాయకులు భారీగా పాల్గొన్నారు.

తాడిమర్రి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా 27 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందడపై టీడీపీ మండల నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. స్థానిక బస్టాండ్ కూడలికి చేరుకుని టపాసులు పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. టీడీపీ ఊహించిన దానికంటే నంద్యాల ప్రజలు అత్యధిక మెజార్టీ ఇచ్చి చంద్రబాబుపై తమకున్న నమ్మకాన్ని చాటుకున్నారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సాయి, నాయకులు రామానాయుడు, కేశవరెడ్డి, నాగేంద్ర, జయనాగిరెడ్డి, రంగయ్య, పక్కీరెడ్డి, కాటమయ్య, రాజశేఖర్, మధుసూదనరెడ్డి, బాసినేని రమణ, దేవర రాము తదితరులు పాల్గొన్నారు.






వరదాపురం సూరి యువసేన ఆధ్వర్యంలో.. ముదిగుబ్బ, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల్లో టీడీపీ శ్రేణుల విజయోత్సాహం

హంద్రీనీవా రెండోదశ పనులు పూర్తి చేయాలి : సీపీఎం

ధర్మవరంఅర్బన్/ ముదిగుబ్బ/ బత్తలపల్లి: హంద్రీనీవా రెండో దశ పూర్తి చేయడానికి అవసరమైన నిధులు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలా రామాంజినేయులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు మూడన్నర ఏళ్లలో రైతులను ఆదుకోవడంలో విఫలమయ్యాయంటూ సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో నిర్వహించిన జీపుజాతను పార్టీ కార్యాలయం వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడన్నర ఏళ్ల బీజేపీ పాలనలో రైతుల పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. ఈ జీపు జాత మండలంలోని ఓబుళనాయనిపల్లి, నడిమిగడ్డపల్లి, నేలకోట, నేలకోటతాండా, దర్శినమల తదితర గ్రామాల్లో కొనసాగింది. అనంతరం ముదిగుబ్బ, బత్తలపల్లిలో కూడా జీపుజాతా కొనసాగింది. ఈ జీపుజాతలో రైతుసంఘం డివిజన్ ప్రధానకార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, సీపీఎం డివిజన్ కార్యదర్శి ఎస్‌హెచ్‌బాషా, సీఐటీయూ డివిజన్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎల్ ఆదినారాయణ, జేవీరమణ, నాయకులు ఖాదర్‌బాషా, రామకృష్ణారెడ్డి, ఆటో పెద్దన్న, కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



జీపు జాతాలో మాట్లాడుతున్న నాయకులు

ఆంధ్రజ్యోతి హిందూపురం
4
మంగళవారం 29, ఆగస్టు 2017
● హిందూపురం ● లేపాక్షి ● చిలమత్తూరు ● పరిగి

ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలపై కేసు నమోదు

చిలమత్తూరు : మండలంలోని మరువకొత్తపల్లి ఎస్సీ కాలనీలో ఆదివారం గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన ఘర్షణకు సంబంధించి ఇరువర్గాలపై కేసులు నమోదుచేసినట్లు ఎస్‌ఐ జమాల్‌బాషా తెలిపారు. హరిజన సురేష్‌పై దాడిచేసిన సంఘటనకు సంబంధించి నిందితులు అంగడి రామ్మూర్తి, శ్రీకాంత్, గంగాధర్‌లపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. అదేవిధంగా హరిజన లక్ష్మీనర్సమ్మపై దాడికి పాల్పడ్డ సంఘటనకు సంబంధించి నిందితులు సురేష్, నరసింహమూర్తిపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

భద్రతా వలయంలో 'పురం'

నిమజ్జనానికి భారీ బందోబస్తు - వేయి మంది ప్రత్యేక బలగాలు


రోబో టీంతో డీఎస్పీ కరీముల్లా షరీఫ్

హిందూపురం: అత్యంత సమస్యాత్మక ప్రాంతమైన హిందూపురంలో వినాయక నిమజ్జనం ప్రశాంతగా నిర్వహించేందుకు గతంలో ఎన్నుడూ లేని విధంగా పోలీస్ బలగాలు మొహరించనున్నాయి. రెండు ప్రధాన పండగలు వినాయక చవితి, బక్రీద్‌లు వెనువెంటనే రావడంతో హిందూపురంలో ప్రత్యేక పోలీసులను పహారాకు రానున్నాయి. కొన్ని రోజుల పాటు పూర్తిగా పురం పోలీసుల వలయంలోకి తీసుకోనున్నట్లు బలగాల మోహరింపును బట్టి తెలుస్తోంది. పట్టణంలో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలకు ఈనెల 31న వినాయక నిమజ్జనం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన పోలీసుల బలగాల నివేదిక ను సిద్ధం చేశారు. ఇటీవల హిందూపురంలో వరుసగా జరిగిన సంఘటనలు, ఉద్రిక్తల నేపథ్యంలో రాష్ట్రంలోనే పురం అత్యంత సమస్యాత్మక ప్రాంతంగా తయారైంది. గత ఏడాది నుంచి ప్రతి చిన్న విషయానికీ ఉద్రిక్తతలు చోటు చేసుకుని పోలీసు బలగాలు వారాల తరబడి బందోబస్తు నిర్వహించిన సంఘటనలు ఇటీవల చోటు చేసుకున్నాయి. ఈ నేపథ్యంలోనే ఈఏడాది వైభవంగా జరిగే వినాయక నిమజ్జనంలో ఎటువంటి అపశృతులు చోటు చేసుకోకుండా ముందస్తుగా పటిష్ఠ బందోబస్తులో పోలీసు యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే శాంతి కమిటీలతో పోలీసులు శాంతి సంఘం సమావేశాలు నిర్వహించారు. అదేవిధంగా విగ్రహాలు ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ ఉత్సవ కమిటీలతో సమావేశాలు సైతం నిర్వహించారు. ఈనేపథ్యంలోనే గతంలో ఎన్నడూ లేని విధంగా వేయి మంది ప్రత్యేక బ లగాలను వినియోగించేందుకు పోలీసు యంత్రాంగం ప్రణాళిక సిద్ధమైంది. ఇప్పటికే పట్టణంలో ప్రత్యేక పోలీస్ బలగాలు మొహరించగా వినాయక నిమజ్జనం నాటికి ఆరుగురు డీఎస్పీలు, 18 మంది సీఐలు, 70 మంది ఎస్‌ఐలు, ఏఎస్‌ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, కాని స్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు, హోంగార్డులు కలిపి 700 మందికి పైగా మోహరించనున్నారు. అదే విధంగా ఏఆర్, స్పెషల్ పార్టీ బృందాలు-16, టియర్ గ్యాస్-1, రోబోటీంలు-2, వజ్రా-1, ఎన్‌సీసీ క్యాడెట్‌లు 70 మందితో పాటు స్థానిక పోలీసులతో భద్రత కల్పి స్తున్నారు. నిమజ్జనం రోజు చీమ చిటికేసినా పట్టేసే విధంగా భద్రత చేపడుతున్నారు.

ఇటీవల జరిగిన వరుస సంఘటనలు జరిగిన నేపథ్యంలో భారీ భద్రత ఏర్పాటు చేసినట్లు వచ్చే నెల 2వ తేదీ వరకు కొన సాగుతునట్లు పెనుకొండ డీఎస్పీ కరీముల్లా షరీఫ్ వెల్లడించారు. రెండు ప్రధాన పండుగలు వినాయక విగ్రహాల నిమజ్జనం, బక్రీద్ పండుగలు వెనువెంటనే రావడంతో ప్రశాంతగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు చేపట్టారు.

లోకల్ గైడ్

localguide

హిందూపురం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట రూ.40, ఉల్లి 40, మిరప 60, బీరకాయ 40, ఉర్లగడ్డ 20, వంకాయ 30, బెండకాయ 40, క్యారెట్ 60, బీన్స్ 60, కోసు 30, మునగ 60, ముల్లంగి 40, బటాణి 120, సీమవంకాయ 60, నెమలికోసు 60, దొండకాయ 40, బీట్‌రూట్ 40, క్యాబేజీ 20, తెల్లగడ్డలు 100, కాకరకాయ 60, సొరకాయ 30, గోరుచిక్కుడు 40, చిక్కుడు 40, క్యాప్సికమ్ 80, అల్లం : 80

పట్టుగూళ్ల ధరలు



కనిష్ఠం (సీబీ) రూ.300.00, (బైవోల్టీన్) 360.00, గరిష్ఠం(సీబీ)400.00, (బైవోల్టీన్) 511.00, సగటు (సీబీ) 350.00, (బైవోల్టీన్)485.00.

చింతపండు ధరలు

కర్పూలి 10 కిలోలు రూ.600-1575, ఫ్లవర్ రకం రూ.350-850, బోటురకం రూ.200-250

హిందూపురంలో సినిమాలు

శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి -2, **విష్ణు** - వివేకం, **గురునాథ్**- జయ జానకి నాయక, **అమృత్** - బాహుబలి -2, **లక్ష్మి** - అర్జున్‌రెడ్డి, **బాలాజీ** - ఆనందో బ్రహ్మ

నిమజ్జనానికి తరలిన గణపయ్యలు


బేవనహళ్లిలో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహాలు


చౌళూరులో...


కొడిగెనహళ్లిలో ....

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లి మండల పరిధిలోని చౌళూరు, పూలకుంట తదితర చోట్ల సోమవారం గణపయ్యలు నిమజ్జనానికి తరలాయి. ముద్దిరెడ్డిపల్లిలోని శివబాలయోగి కాలనీలోని శివబాల గణపతితో పాటు పలు విగ్రహమూర్తులను పెన్నానదిలో నిమజ్జనం చేశారు. అయితే మహిళలు నిమజ్జనం చేయడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. విగ్రహా న్ని ఊరేగిస్తూ నృత్యాలు చేస్తూ ఆనందడోలికల్లో ము నిగితేలారు. రంగులు జల్లుకుని బాణసంచా పేలుస్తూ సంభరాలు జరుపుకున్నారు. అదే విధంగా చౌళూరులో లంబోదరురుడిని గ్రామాంలో ఊరేగిస్తూ యువత నృత్యాలు చేస్తూ కేరింతలు, ఈలలతో ఊరేగించారు. పక్కనే ఉన్న రామచంద్రాపురం గ్రామంలోని కుంటల్లో నిమజ్జనం చేశారు. బీసీ కార్పొరేషన్ చైర్మన్ రంగనాయకులు, శ్రీధర్, వైసీపీ కౌన్సిలర్ నాగభూ షణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం రూరల్ : మండల పరిధిలోని బేవనహళ్లి, చౌళూరు, తూమకుంట, కిరికెర, పూలకుంట, గ్రామాల్లో సోమవారం గణేష్ నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం నుంచే యువకులు గణేష్ విగ్రహాలను తరలించడంలో నిమగ్నమయ్యారు. డప్పులు వాయిద్యాలతో యువత నృత్యాలతో కేరింతలు కొడుతూ పలు గ్రామవీధుల గుండా గణనాథులను ఊరేగించారు. ఆయా గ్రామాల్లో వినాయక విగ్రహాల ఊరేగింపు సందర్భంగా చిన్న పిల్లలతో మొదలుకుని వృద్ధుల వరకు ఊరేగింపులో పాల్గొన్నారు. ఉత్సవాల్లో సర్పంచ్ పద్మావతమ్మ, మాలతి, లక్ష్మమ్మ, హనుమంతరాయప్ప, హెచ్‌ఎన్ రాము, పెద్దఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పరిగి : వినాయక చవితి సందర్బంగా ఏర్పాటు చేసుకున్న వినాయక విగ్ర హా ల నిమజ్జన కార్యక్రమం నాలుగోరోజు ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో నిమజ్జన కార్యక్రమాన్ని యువత అత్యంత ఉత్సాహంగా జరుపుకొన్నారు. డప్పులు, టపాసులు పేల్చుతూ, రంగులు చల్లుకుంటూ గ్రామ సమీప నీటి కుంటల్లో నిమజ్జనం చేశారు.




ముద్దిరెడ్డిపల్లిలో విగ్రహాలను నిమజ్జనానికి తరలుతున్న దృశ్యాలు

ప్రశాంతంగా నిమజ్జనం చేద్దాం

అధికారుల సమీక్షలో డీఎస్పీ


అధికారులతో సమీక్ష జరుపుతున్న డీఎస్పీ కరీముల్లా షరీఫ్

హిందూపురం టౌన్ : అన్నిశాఖల అధికారులు సమన్వయంతో సనిచేసి వినాయక నిజమ్జనాన్ని ప్రశాంతంగా ముగించేందుకు సహకరించాలని పెనుకొండ డీఎస్పీ కరీముల్లాషరీఫ్ అన్నారు. పట్టణంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహాలను గురువారం నిమజ్జనం చేయనున్నారు. ఈ సందర్భంగా సోమవారం టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో రెవెన్యూ, ఆర్‌అండ్‌బీ, అగ్నిమాపక, మున్సిపల్, ఎక్సైజ్, విద్యుత్, ఆరోగ్యశాఖ, పోలీస్ సిబ్బందితో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు సహకరించాలని ఎక్సైజ్ అధికారులు నిమజ్జనం ముందు రోజునుంచే మద్యం షాపులు బంద్ చేయించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిమజ్జనం రోజున గుడ్డంతో పాటు ముఖ్యమైన ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అంతే కాకుండా 108వాహనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఆర్‌అండ్‌బీ అధికారులు విగ్రహాలు తీసుకెళ్లే గుంతలను పూడ్చేయాలని ఆర్టీసీ అధికారులు నిమజ్జనం రోజున రూట్లు మళ్లించాలని సూచించారు. మున్సిపాలిటీ అధికారులు కోనేరులో నీరు నింపాలన్నారు. అదేవిధంగా పారిశుధ్యం పనులు చేపట్టాల న్నారు. విగ్రహాలు తీసుకెళ్లే రోడ్డులో విద్యుత్ తీగలు తగలకుండా విద్యుత్‌శా ఖాధికారులు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐలు మధుభూషణ్, ఈదుర్‌బాషా, డీ టీ మైనుద్దీన్, ఎక్సైజ్‌సీఐ ప్రతాప్‌రెడ్డి, అగ్నిమాపక అధికారి అశ్వత్థ, ఆర్టీసీ డీఎం గోపీనాథ్, మున్సిపాల్ ఎంఈ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వీఆర్‌ఏ మృతి

పరిగి : మండలకేంద్రమైన పరిగి వీఆర్‌ఏగా విధులు నిర్వహిస్తున్న మద్ద న్న(55) ఆదివారం రాత్రి గుండెపోటుతో మరణించారు. అర్ధరాత్రి తీవ్ర అవస్థతకు గురైన మద్దన్నను ఆటోలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఆయన చికిత్సపొందుతూ మృతిచెందారు. ఆయనకు భార్య, కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. మద్దన్న మృతిపట్ల తహసీల్దార్ సుబ్బారెడ్డి, ఆర్‌ఐ హారతి, సుబ్బారావు, రెవెన్యూ సిబ్బంది, ఎంపీడీఓ కార్యాల య సిబ్బంది సంతాపం వ్యక్తంచేశారు.

ప్రత్యేక ఆకర్షణలో కొలువుదీరిన గణనాథులు



సత్యనారాయణపేట, సదాశివ నగర్, త్యాగరాజనగర్, మోడల్ కాలనీ, మున్సిపల్ కార్యాలయం వినాయకగుడిలో కొలువుదీరిన వినాయకులు

హిందూపురం అర్బన్: పట్టణ పరిధిలో వీధి వీధిని గణనాథు లు ప్రత్యేక ఆకర్షణలో కొలువుదీరారు. భక్తి శ్రద్ధలతో నిర్వా హకులు వివిధ ఆకృతులతో కొలవుదీరిన విగ్రహాలను ప్రత్యేకం గా అలంకరించారు. నాలుగో రోజు వేడుకల్లో మండపాల వద్ద భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా నింకంపల్లి రో డ్డులోని డేంజర్ బాయిస్ ఆధ్వర్యంలో బాలయేసు కళాశాలలో అన్నధానం చేశారు. కార్యక్రమంలో రాయల్‌గోపాల్, లక్ష్మీరెడ్డి, రామంజనేయులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



వినాయకుడి గుడి వద్ద అన్నదానం చేస్తున్న భక్తులు

నేడు రుణమేళా

పరిగి : ప్రభుత్వం బ్యాంక్‌ల ద్వారా అం దిస్తున్న రుణాల కోసం ఇటీవల ఆన్ లైన్‌లో దరఖాస్తుచేసుకున్న అభ్యర్థులకు మండలపరిషత్ కార్యాలయంలో మంగ ళవారం ఇంటర్వ్యూలు నిర్వహించనున్న ట్లు ఎంపీడీఓ బాలమునయ్య తెలిపారు. హిందూపురం ఏడీబీ బ్యాంక్ పరిధిలోని అభ్యర్థులు హాజరు కావాలన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఆన్‌లైన్ దరఖాస్తును తీసుకు రావాలని ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు.

స్పెషల్ గ్రేడ్ కమిషనర్‌గా

విశ్వనాథ్‌కు పదోన్నతి

హిందూపురం: పురపాలకం స్పెషల్‌గ్రేడ్ కమిషనర్‌గా పురం కమిష నర్ విశ్వనాథ్‌కు పదోన్నతి కల్పిస్తూ సోమవారం రాత్రి ప్రభుత్వం ఉత్త ర్వులు జారీ చేసింది. గత ఏడాది సెప్టెంబర్ 15న పురపాలక సంఘం కమిషనర్‌గా విశ్వనాథ్ బాధ్యతలు చేపట్టారు. కొన్నాళ్ళుగా ఛైర్‌పర్సన్, కమిషనర్ మధ్య ఆదిపత్య పోరు వల్ల సయోధ్య కుదరని విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లాలని కమిషనర్ ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఇందులో బాగంగానే ఈ నెల 17 నుంచి 31 వరకు సెలవులో ఉన్నారు. టీటీడీకి డిప్యూటీ కమిషనర్‌గా వెళ్లాలని ప్రయత్నాలు మొదలు పెట్టారు. అయితే ఉన్నట్టుండి స్పెషల్ గ్రేడ్ మున్సిపాలిటీ కమిషనర్‌గా పదోన్నతి కల్పిస్తూ డీఎంఏ కార్యాల యం నుంచి ఆదేశాలు అందాయి. మంగళవారం ఆయన తిరిగి విధుల్లోకి చేరనున్నట్లు తెలిసింది.

పురం ఆసుపత్రిలో ముగ్గురు చిన్నారుల మృతి



మృతి చెందిన చిన్నారి వీరేష్

హిందూపురం అర్బన్: హిందూపురం ప్రభుత్వా సుపత్రిలో ఒకే రోజు ముగ్గు రు చిన్నారులు మృతి చెం దారు. అందిన వివరాల మేరకు... కర్ణాటక రాష్ట్రం రాయచూర్‌కు చెందిన కూలీ శాంతమ్మ కుమారుడు వీ రేష్(2) సోమవారం మృతి చెందాడు. దీనిపై సూపరింటెండెంట్ కేశ వులు మాట్లాడుతూ.. వీరేష్‌కు వారం రోజులుగా ఆర్యోం సరిగా లేక పోవడంతో మడకశిరలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించా రని తెలిపారు. పరిస్థితి విషమించడంతో హిం దూపురం వెళ్లాలని సూచించినట్లు తెలిసిందన్నారు. అయితే చిన్నారి ఆదివారం సాయం త్రం 5.30కి హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చేరాడని, బాలుడిని పరిశీలించి పరిస్థితి విషమంగా ఉందని తెలిపామన్నారు. బాలుడు శ్వాస కోశ వ్యాధితో బాధపడుతూ సోమవారం మధ్యాహ్నం 3.30కి మృతిచెందాడన్నారు. బాలుడికి గుండె కుడిపక్కన ఉందన్నారు. అదే విధంగా నెలలు నిండకుండా జన్మించడంతో ఐసీయూలో ఉన్న ఓ ఐ దు నెలల చిన్నారి, అలాగే రెం డేళ్ల మరో చిన్నారి ఉన్నపలంగా మృతి చెందారు. మేనరిక వివాహాల కారణంగా ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఇందులో వైద్యుల నిర్లక్ష్యం ఏమాత్రం లేదని నిరంతరం సేవలందిస్తున్నారన్నారు.

ద్విచక్రవాహనం, ట్రాక్టర్ ఢీ

ఒకరికి గాయాలు



రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి, ట్రాక్టర్, ద్విచక్రవాహనం ఢీకొన్న దృశ్యం

చిలమత్తూరు : మండలంలోని టేకులోడు క్రాస్ సమీపంలో సోమవారం సాయంత్రం కంకరలోడ్ తీసుకెళ్తున్న ట్రాక్టర్ ద్విచక్రవా హనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో ద్విచక్రవాహనంపై వెళ్తున్న వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండగా అతడి వివరాలు తెలియడం లేదు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

చిలమత్తూరు : ఆల్ ఇండియా ఎన్‌బీకే ఫ్యాన్స్ అసోసియేషన్ కన్వీ నర్ నంబూరి సతీష్ జన్మదిన వేడుకలు సంబంధించి మండలంలోని మరువకొత్తపల్లి పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నోటుపుస్త కాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సతీష్ కేక్‌కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. హెచ్ ఎం శోభారాణి, ఎన్‌బీకే ఫ్యాన్స్ నరేష్, మూర్తి, మహేంద్ర, మల్లికార్జున, ఫజులు, షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాలలో టీడీపీ విజయంపై సంబరాలు



పురంలో ద్విచక్రవాహనాల ర్యాలీ ప్రారంభిస్తున్న ఉమాశంకర్



పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు

హిందూపురం టౌన్ : నంద్యాల ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల హిందూపురం లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా బీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ రంగనాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి నంద్యాలలో తెలుగుదేశంపార్టీకి పట్టం కట్టారన్నారు. వైసీపీ ఎన్ని కుయుక్తులు పన్నినా విజయం టీడీపీనే వరించిందన్నారు. కాకినాడ కార్పొరేషన్‌లో కూడా టీడీపీ, బీజేపీ అభ్యర్థులే గెలుపొందుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. టపాసులు పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ లక్ష్మి, వైస్ ఛైర్మన్ జేపీకే రాము, ఆసుపత్రి కమిటీ ఛైర్మన్ వెంకట స్వామి, ఎమ్మెల్యే పీఏ వీరయ్య, టీడీపీ నాయకులు నాగరాజు, ఆర్‌ఎంఎస్ షఫీ, వెంకటరమణ, అంజి, డైమండ్ బాబా, నజీర్, నెట్టప్ప, సుమోశీన, డీఈ రమేష్, నింకంపల్లి రామాంజి, సురేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు ఉమాశంకర్‌రెడ్డి, ఆధ్వర్యంలో నంద్యాల గెలుపుపై వంద ద్విచక్రవాహనాలతో కొటిపి, కంచనపల్లి నుంచి పట్టణానికి ర్యాలీగా వచ్చారు.

ఎమ్మెల్యే నివాసంలో...

నంద్యాల ఉప ఎన్నిక సందర్భంగా తెలుగుదేశం పా ర్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపట్ల సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నివాసంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్ వైస్ ఛైర్మన్ ఆదిరెడ్డి, రూరల్ మండల కన్వీనర్ అశ్వర్థనారాయణరెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు ఆదినారాయణ, ఎమ్మెల్యే పీఏ వీరయ్య, సర్పంచ్ రాము, సంతేబిదునూరు శ్రీరామ్, రామచంద్ర, అంజన్‌రెడ్డి, నరింహులు తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు :

నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిపై టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో ఆ పార్టీ స్థానిక నాయకులు సోమవారం మండలంలో సంబరాలు జరుపుకొన్నారు. చిలమత్తూరులో ఎంపీపీ నౌజియా, జడ్పీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి, బాణసంచా పేల్చారు. కార్యకర్తలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చంద్రదండు రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్సార్‌అహ్మద్, నందీశ్, అశ్వత్థప్ప, సోమశేఖర్, బాబురెడ్డి, ఆవుల నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు. కొడికొండలో సర్పంచ్ బాలాజీ ఆధ్వర్యంలో టీడీపీ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ కార్యకర్తలు గోవిందప్ప, ఉప సర్పంచ్ సమీవుల్లా, జయరాంరెడ్డి, వీరనాగప్ప, నర్సింహమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పరిగి :

రాష్ట్ర వ్యాప్తంగా ఉత్కంఠ కలిగించిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితంలో తెలుగుదేశంపార్టీ ఘన విజయం సాధిచండంతో పరిగిలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు చేసుకున్నారు. స్థానిక పైడేటి సర్కిల్‌లో బాణసంచా పేల్చి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, టీడీపీ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ చౌడప్ప, జిల్లా తెలుగు యువత కన్వీనర్ లక్ష్మీరెడ్డి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



చిలమత్తూరులో సంబరాలు చేసుకుంటున్న జడ్పీటీసీ సభ్యుడు తదితరులు



కొడికొండలో సంబరాలు చేసుకుంటున్న సర్పంచ్ తదితరులు



పరిగిలో ...

నేడు కదిరిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

కదిరి : గణేష్ నిమజ్జనం సందర్భంగా మంగళవారం పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతున్నట్లు విద్యుత్ ఏడీఈ శివరాం తెలిపారు. పట్టణంలో భారీ వినాయక విగ్రహాలు ఉండటంతో ఊరేగింపు సందర్భంగా ఎక్కడా ప్రమాదాలు జరుగకుండా ముందు జాగ్రత్తగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏడీఈ తెలిపారు. మంగళవారం ఉదయం 8 గంటల నుంచి నిమజ్జనం పూర్తి అయ్యే వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఇది గమనించి పట్టణ ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రశాంతంగా నిమజ్జనం నిర్వహించాలి


సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్‌కుమార్

కదిరి : పట్టణంలో మంగళవారం నిర్వహించే వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎస్పీ అశోక్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి పట్టణంలోని పోలీసు గెస్ట్ హౌస్‌లో వినాయక నిమజ్జనానికి బందోబస్తు ఏర్పాట్లపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలతో సమీక్ష సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గత యేడాదిలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వినాయక నిమజ్జన కార్యక్రమం నిర్వహించాలన్నారు. పోలీసు సిబ్బంది తమకు కేటాయించిన రూట్‌లలోను, కేటాయించిన విగ్రహాల వద్ద పర్యవేక్షణ చేయాలన్నారు. ఎవరైనా విధులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అదే విధంగా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే అల్లరి మూకలపై నిఘా ఉంచి వారిని అదుపులో కి తీసుకోవాలని సూచించారు. ఇతర శాఖ అధికారులతోను, పట్టణ ప్రముఖలతోను సమన్వయంతో ఉంటూ నిమజ్జనంలో పోలీసులు కీలక పాత్ర వహించాలన్నారు. బందోబస్తు కార్యక్రమాన్ని పర్యవేక్షించడానికి అవసరమైతే తాను

అల్లరిమూకలపై నిఘా ఉంచండి : ఎస్పీ

కానీ లేక ఏఎస్పీ మాల్యాద్రి హాజరవుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ, కరీముల్లాషరీఫ్, మహ బూబ్‌బాష, సీఐలు శ్రీనివాసులు, శ్రీధర్, బాలసుబ్రహ్మణ్యంరెడ్డి, ఎస్ఐలు పాల్గొన్నారు.

భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు

పట్టణంలో మంగళవారం జరిగే వినాయక నిమజ్జన కార్యక్రమానికి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. నలుగురు డీఎస్పీలు, తొమ్మిది మంది సీఐలు, 33 మంది ఎస్ఐలు, ఏఎస్ఐలు 34 మంది, హెడ్‌కానిస్టేబుళ్ళు 87 మంది, కానిస్టేబుళ్లు 266 మంది, మహిళా కానిస్టేబుళ్లు 10 మంది, హోంగార్డులు 145 మంది , రెండు టీఆర్ఈ గ్యాస్ ,స్పెషల్ ఫోర్స్ సిబ్బంది 50 మందిని ఏర్పాటు చేశారు.

లోకల్ గైడ్

localguide

కదిరి మార్కెట్‌లో కూరగాయల ధరలు



వంకాయ కిలో రూ.22, టమోటా 40, బెండ 30, బీరకాయ 30, కాకరకాయ 40, క్యారెట్ 60, బీట్‌రూట్ 60, బీన్స్ 65, ముల్లంగి 40, పచ్చిమిర్చి 30, ఉర్లగడ్డ 22, కోసుగడ్డ 30, మునగ 50, కాప్సికమ్ 60, ఉల్లిపాయలు 40

కదిరి సినిమాలు

సంగం - వివేకం, **రాధిక** - వీఐపీ-2
వేమల - అర్జున్‌రెడ్డి , **మౌనిక** - జయ జానకి నాయక

ఎమ్మెల్యే డైరీ

కదిరి టౌన్ : ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా మంగళవారం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారు.

మురుగు కాలువల పరిశీలన

సర్వే చేయించి కాలువ తీయించాలని అధికారుల ఆదేశాలు

[ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్]

తనకల్లు : మండల పరిధిలోని కొక్కంటిక్రాస్‌లో దోమల బెడదపై 'లక్షలు వెచ్చించినా.. నెరవేరని ప్రభుత్వ లక్ష్యం' అనే కథనం ఆంధ్రజ్యోతిలో శుక్రవారం ప్రచురితమైంది. దీనిపై కలెక్టర్ ఆదేశాలతో స్పందించిన ఎంపీడీఓ రమేష్‌బాబు, తహసీల్దార్ లక్ష్మీనాయక్, ఈఓఆర్‌డీ ఆదినారాయణ సోమవారం మండలంలోని కొక్కంటిక్రాస్‌కు వెళ్లి మురికి కాలువలో నిలిచిపోయిన నీటిని పరిశీలించారు. నీరు వెళ్లకుండా అడ్డుకట్టలు వేసిన దృశ్యాలను చూశారు. వెంటనే ఈ కాలువ ఎక్కడ వరకు వెళ్తుందనే విషయంపై రెవెన్యూ రికార్డులను చూసి పరిశీలించారు. సత్వరం సర్వే చేయించాలని వీఆర్‌ఓకు ఆదేశాలు జారీ చేశారు. అప్పటి వరకు దోమల నివారణకు అబేట్, కిరోసిన్ స్ప్రేచేయించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదే శించారు. గ్రామస్థులు కూడా అసంపూర్తిగా ఉన్న కాలువతో దోమలు పెరిగిపోతు న్న వైనాన్ని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై తగిన విధంగా న్యాయం చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశాలత, వీఆర్‌ఓ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దు కోరుతూ... పోస్టర్ల విడుదల

గాండ్లపెంట : సీపీఎస్ విధానం రద్దు చేయాలంటూ స్థానిక ఎమ్మార్సీలో సోమవారం ఎంఈఓ బీ క్రిష్ణానాయక్ చేతుల మీదుగా పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ, ఉపాధ్యాయులు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సీపీఎస్ ఉద్యోగులు అందరూ సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలి యన్ మార్చ్‌ను జయప్ర దం చేయాలని కోరారు. సీపీఎస్ జిల్లా సంయుక్త కార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యాయులు శివారెడ్డి, బాబావలి, సాయిరాం, ఫయాజ్, చంద్రమోహన్‌రెడ్డి, ఫక్రొద్దీన్, భాస్కర్‌రెడ్డి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

దళితులపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

కదిరిటౌన్ : ఎన్పీకుంట మండలం ఎర్ర వంకవాండ్లపల్లిలో దళితులపై దాడి చేసిన వారిపై వెంటనే ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డీఎస్ఓ శంకర్‌కు సీపీఎం నాయకులు, ప్రజా సంఘాల నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ కుంట పోరంబోకు భూమిలో ఉన్న దళితుల సమా ధులను ధ్వంసం చేసి, ఆ భూమిని కబ్జా చేసిన డీలర్‌పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొమ్ము విజయభాస్కర్, తలుపుల గంగాధర్, శేషు, అహ్మద్‌హుస్సేన్, సుబ్బిరెడ్డి, జీఎల్ నరసింహులు, చంద్రమోహన్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

తలుపుల :
ఎన్పీకుంట మండలం, ఎర్ర వంకవాండ్లపల్లిలో దళితులపై దాడి చేసిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ శివయ్యకు సీపీఎం మండల కార్యదర్శి గుడిసె ఆదినారాయణ వినతి పత్రం సమర్పించారు. దళితుల మనోభావాలు దెబ్బతినకుండా... ధ్వంసం చేసిన దేవాలయం, శ్మశాన స్థలాలను వారికే కేటాయించాలని కోరారు. దోషుల పై చర్యలు చేపట్టక పోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతా మన్నారు. సీపీఎం నాయకులు బీ ఆంజినేయులు, నాగరాజు, రాజ్‌కుమార్, కేవీపీఎస్ నాయకులు ముత్యాలప్ప తదితరులు పాల్గొన్నారు.

అందరూ కలిసి సజావుగా సాగిద్దాం : ఎమ్మెల్యే

కదిరిటౌన్ : గణేష్ నిమజ్జనాన్ని పట్టణ ప్రజలు అందరమూ కలసి మంగళవారం సజావుగా సాగిద్దామని స్థానిక ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాష పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో ఆర్డీఓ ఏ వెంకటేశులు అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మా ట్లాడారు. గణేష్ నిమజ్జనాన్ని అందరమూ కలసి ప్రశాంతంగా జరుపుకోవాలని అధికారులకు సూచించారు. సోమవారం రాత్రి 10 గంటల నుంచి మద్యం దుకాణాలు బంద్ చేయాలన్నారు. పట్టణంలో విద్యుత్ సమస్య తలెత్తకుండా ట్రాన్స్‌కో అధికారులు పర్యవేక్షించాలన్నారు. ముత్యాలచెరువు దగ్గర నిమజ్జన కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విగ్రహాలను త్వరగా నిమ జ్జనానికి తర లించేట్లు చూడాలన్నారు. రాత్రి 7 గంటలలోపు కార్యక్రమం పూర్తి అయ్యేలా చూడాలన్నారు. వినాయక విగ్రహాల నిర్వాహకులు ఎవరూ మద్యం తాగి నిమజ్జనం వద్దకు వెళ్లకూడదన్నారు. వినాయక విగ్రహాలు తరలిం చే వరకు కోనేరు సర్కిల్‌లో బస్సులను నిలిపివేయాలన్నారు. ఫైర్‌స్టేషన్ అధికారులు ముందు జాగ్రత్త చర్యల చేపట్టాలన్నారు. అధికారులు అందరూ కలసి నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పీవీ రమణ, డీఎస్పీ వెంకటరమణ, సీఐ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ భవానీప్రసాద్, ఎస్ఐలు, ట్రాన్స్‌కో అధికారులు, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసే దేవానంద్, జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్‌బాబు, కౌన్సిలర్లు శివశంకర్ నాయక్, మైనుద్దీన్, టీడీపీ నాయకులు అల్ఫాముస్తఫా, శ్రీకాంత్‌నాయుడు, ఇంతి యాజ్, గోపాల్‌నాయుడు, నాయుడు, ఫైర్ స్టేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా

ఐఎల్ఏపై అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ

తలుపుల : మండలంలోని వేపమానిపేట అంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి కార్యకర్తలకు ఐఎల్ఏపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనుబంధ పోషకాహా రం, వైవిధ్యంపై వివరించారు. అలాగే ప్రభుత్వం అందిస్తున్న పౌష్ఠికాహారాన్ని చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు తప్పక అందిం చాలన్నారు. ఆరోపణలు వస్తే విచారణ చేపట్టి శాఖా పరమైన చర్యలు తీసుకుం టామన్నారు. వేపమానిపేట సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ముత్యాలచెరువులో నిమజ్జనం ఏర్పాట్లు


ముత్యాల చెరువు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

కదిరి : పట్టణంలో ప్రతిష్ఠించిన గణేష్ విగ్రహాల నిమజ్జనం మంగళ వారం జరుగనుంది. కదిరి రూరల్ మండలం ముత్యాలచెరువులో విగ్రహాలను నిమజ్జనం చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు మూడు రోజులుగా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం ముత్యాలచెరువును కదిరి ఆర్డీఓ వెంకటేశం, తహసీల్దార్ పీవీ రమణ, మున్సిపల్ కమిషనర్ భవానీ ప్రసాద్, సీఐ శ్రీనివాసులు, రూరల్ ఎస్ఐ వెంకటప్రసాద్, విద్యుత్ ఏడీఈ శివరాం తదితర బృందం పరిశీలించింది. విగ్రహాలు తీసుకువచ్చే ట్రాక్టర్లను క్యూ పద్దతిలో పంపించాలని అధికారులు నిర్ణయించారు. చెరువు వద్ద లైటింగ్ ఏర్పాట్లు, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా నిమజ్జనం ముగిసే వరకు ప్రత్యేక పోలీసులు పహారా కాయాలని అధికారులు ఆదేశించారు.

'మా గోడు పట్టించుకోండి'


వృథాగా వెళ్తున్న నీరు

తనకల్లు : సారూ... మా గోడు పట్టించుకోరా.. అంటూ మండలంలోని మారప్పగారిపల్లికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామంలో నెల రోజులుగా నీళ్ళు వృథాగా పోతున్నాయని దీంతో గ్రామంలోని రోడ్లు పాచిపట్టి పోయాయని నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగిపోయి స్వైర విహారం చేస్తున్నాయన్నారు. దోమల వలన తమ పిల్లలు, తాము జ్వరాల భారిన పడుతున్నామని తెలిపారు. ఈ విషయాన్ని ఎన్ని మార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. వెంటనే వృథాగా పోతున్న నీటిని ఆపివేయించాలని తెలిపారు. పంచాయతీ వారు పట్టించుకోక పోవడం వల్ల తాము రోగాల భారిన పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ఈ సమస్య పరిష్కరించాలన్నారు.

'మన సంస్కృతికి బాసట తెలుగు భాష'

కదిరిఅర్బన్ : తెలుగు భాష మన సంప్రదాయ, సంస్కృతులకు బాసట అని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం కుటాగుళ్ళ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో కనకమహాలక్ష్మి మహిళా మండలి ఆధ్వర్యంలో "తెలుగు సంప్రదాయ, సంస్కృతుల పరిరక్షణలో తెలుగు భాష ప్రాధాన్యత" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. సదస్సులో తెలుగు భాష అభిమానులు, వక్తలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగు భాషను వ్యాప్తిచేసి పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి, మహిళా మండలి అధ్యక్షురాలు వనజ, వక్తలు రమాదేవి, రమణ, డాక్టర్ టీఎన్ రెడ్డి, రామలింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అతిగా మద్యం తాగి వ్యక్తి మృతి

తనకల్లు : మండలంలోని ఎర్రచెరువుపల్లికి చెందిన శ్రీనివాసులు (30) అతిగా మద్యం తాగి సోమవారం రాత్రి మండలంలోని కొక్కంటిక్రాస్‌లో వారపు సంత జరిగే ప్రాంతంలో రోడ్డు పక్కన మృతి చెందాడు. విషయం తెలుసుకున్న గ్రామస్థులు పరిశీలించారు. విషయాన్ని స్థానిక పోలీసులకు తెలియజేశారు. దీనిపై కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వఆసుత్రికి తరలించనున్నట్లు పోలీసులుతెలిపారు. కాగా మృతి చెందిన శ్రీనివాసులుకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. నాలుగు రోజులుగా కొక్కంటిక్రాస్ ప్రాంతంలోనే మద్యం తాగుతూ... పగలంతా అక్కడే తిరుగుతున్నట్లు స్థానికులు తెలిపారు.

కనువిందు చేస్తున్న వినాయకుడు

కదిరిఅర్బన్ : పట్టణంలోని రాజేంద్రప్రసాద్ వీధిలో ఏర్పాటు చేసిన ఫ్రెండ్స్ వినాయకుడు భక్తులకు కనువిందు చేస్తున్నాడు. వినాయక విగ్రహం ఎదుట ప్రతి రోజూ రాత్రి పూట రకరకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ విగ్రహాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. సోమవారం రాత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. నిర్వాహకులు జగన్‌మోహన్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, రత్నమయ్య, యువకులు తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో వినాయకుడు


భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

రైతులకు ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ

తలుపుల : ప్రత్యామ్నాయ సాగు కోసం ఉలవలు, అలసందలు, కొర్రలను సోమవారం పంపిణీ చేసినట్లు ఏఈఓ నయాజ్ పేర్కొన్నారు. ఉలవలను 16 మంది రైతులకు 400 కిలోలు, అలసందలు 23 మందికి 460 కిలోలు, కొర్రలు ఒక రైతుకు 4 కిలోలు చొప్పున పంపిణీ చేసినట్లు తెలిపారు. కావాల్సిన రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు జిరాక్స్, సెల్‌ఫోన్ నెంబర్ తీసుకుని ఏఓ కార్యాలయం వద్ద విత్తనాలు ఉచితంగా పొందవచ్చన్నారు.

ఘనంగా వినాయక నిమజ్జనం

నంబులపూలకుంట : మండల కేంద్రంలోని చాకలబజారు, పెడబల్లి రోడ్డులో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. భక్తులు బాణా సంచా పేల్చుతూ, తప్పెట్లు, తాళాలతో ఊరేగించి కడప జిల్లా వెలిగల్లు ప్రాజెక్టులో నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టే కార్యక్రమానికి యువకులు ఎగబడ్డారు. అలాగే మండలకేంద్రంలో వినాయక లడ్డును వేలంలో గ్రామానికి చెందిన పెద్ద పోతిరెడ్డి శివారెడ్డి రూ. 15,600కు దక్కించుకున్నారు.


వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న దృశ్యం


ఉట్టి కొట్టడానికి ఎగబడుతున్న యువకులు


కదిరిలో ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న ఎమ్మెల్యే అత్తార్, నాయకులు


తనకల్లులో కేక్‌కట్ చేస్తున్న టీడీపీ నాయకుడు బీఎస్ అబ్దుల్ కలాం


కొక్కంటిక్రాస్‌లో సంబరాలు చేసుకుంటున్న తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు

నంద్యాలలో టీడీపీ విజయంపై సంబరాలు

కదిరిటౌన్ : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి గెలుపుపై పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా ఆధ్వర్యంలో ర్యాలీ, సంబరాలు నిర్వహించారు. సోమవారం అత్తార్ రెసిడెన్సీహాలులో కేక్ కట్ చేశారు. ఇందిరాగాంధీ సర్కిల్‌లో కార్యకర్తలు బాణా సంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టారు. అత్తార్ లాడ్జి నుంచి ఇందిరా గాంధీ సర్కిల్ మీదుగా ర్యాలీగా వచ్చి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ఉన్న ఎన్టీ రామారావు విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. రాబోవు ఎన్నికల్లోనూ టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సంక్షేమ పథకాలే టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి విజయం చేకూర్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గుడిసే దేవానంద్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు అరవింద్‌బాబు, కౌన్సిలర్ శివశంకర్‌నాయక్, మైనుద్దీన్, చంద్రశేఖర్, టీడీపీ నాయకులు ఆల్ఫాముస్తఫా, కిరణ్‌షౌకత్, నాగభూషణం నాయుడు, ఇంతియాజ్, శేషు, రఫి, గోపాల్‌నాయుడు, శ్రీకాంత్ నాయుడు, మధుసూదన్‌నాయుడు, రాజేంద్రనాయుడు, షా మీర్, రామాంజనేయులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కదిరిఅర్బన్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం పట్ల పట్టణంలో తెలుగుదేశం నాయకులు సోమవారం టీడీపీ కదిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్ నివాసం ఎదుట టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు రాష్ట్రాభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బాబ్‌జాన్ , సీఏ ఇస్మాయిల్, అయూబ్, షఫీ, జిలాన్, ఎంఆర్‌పీఎస్ నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువులో..

నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపొందారన్న సమాచారం తెలుసుకుని, మండల కేంద్రానికి అధిక సంఖ్యలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు హాజరై బాణ సంచా పేల్చి, స్వీట్లు పంచి పెట్టారు. మండల కన్వీనర్ దాదెం శివారెడ్డి, ఎంపీపీ తాటిచెర్ల మాబూసాబ్, నాగ భూషణం నాయుడు, బషీర్‌అహ్మద్, అబ్దులఖాదర్, సింగిల్ విండో అధ్యక్షుడు రాయల్ వేణు, అంజనప్పతో పాటు టీడీపీ నాయకులు వెంకటరమణయాదవ్, జక్కా లక్ష్మీనారాయణ, ఆనంద్, బేకరీ నాగరాజు, అబ్దుల్‌సాబ్, ఘాజే ఖాన్ ఫయాజ్, తిరుపాల్, జింకా శివయ్య, దేవలంవేణు, వలి, ఆదినారాయణ, నాగిరెడ్డి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


కందికుంట నివాసం వద్ద...

గాండ్లపెంటలో..

భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపుపై మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో ఆ పార్టీ మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బాణ సంచా పేల్చి, ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమం లో నాయకులు హైదర్‌వలి, అల్లాబకష్, ఫారుక్, తాజుద్దీన్, ఆనంద్, సికిందర్, హుస్సేన్‌పీరా, యూసూఫ్, అక్రంబాష, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తనకల్లులో..

నంద్యాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి గెలుపుపై తెలుగు తమ్ముళ్లు సంబరాలు జరుపుకున్నారు. టీడీపీ నాయకుడు బీఎస్ అబ్దుల్ కలాం నాయకత్వంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. బాణా సంచా పేల్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చంద్రప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కొక్కంటిక్రాస్‌లో టీడీపీ నాయకులు సోంపాలెం నాగభూషణం, బుగిడే చంద్ర, తవళం ట్రస్ట్ బోర్డు చైర్మన్ రమణయ్య ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, అశోక్‌వర్ధన్‌రెడ్డి, క్రిష్ణానాయక్, షామీర్, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని టీ సదుం గ్రామంలో సర్పంచు చిలకల హమీద ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. పలువురికి మిఠాయిలు పంచి పెట్టారు. నాయకుడు షామీర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తలుపులలో..

నంద్యాల ఉప ఎన్నికల ఘన విజయం పట్ల టీడీపీ శ్రేణులు సోమవారం మూడు రోడ్ల కూడలిలో బాణ సంచా పేల్చుతూ, మిఠాయిలను పంచి పెట్టారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర భార్గవరెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. అనంతరం సర్పంచు ఫయాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో మూడు రోడ్ల కూడలిలో బాణా సంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. మార్కెట్‌యార్డు డైరెక్టర్ ఎద్దుల రాముడు, ముబారక్, జయచంద్ర, రమేష్‌బాబు, మహేశ్వర, సిద్దయ్య, రాజారెడ్డి, అజంతుల్లా, బండ శ్రీనివాసులరెడ్డి, విశ్వనాథరెడ్డి, వివేకానందరెడ్డి, కొట్టే బాలక్రిష్ణ, ఉత్తయ్య, సూర్యశేఖర్‌రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నంబులపూలకుంటలో..

నంద్యాలలో టీడీపీ అభ్యర్థి విజయం పట్ల టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు సోమవారం బాణా సంచా పేల్చి , స్వీట్లు పంచి పెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు శ్రీరాములనాయుడు, శ్రీహరినాయుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దండేరవి, నాయకులు రామాంజులు, నరసింహులు, హనుమంత్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు పౌల్‌రెడ్డి, వంకమద్ది రవి తదితరులు పాల్గొన్నారు.


నల్లచెరువులో సంబరాలు జరుపుకుంటున్న టీడీపీ నాయకులు


నంబులపూలకుంటలో టపాసులు పేల్చుతున్న టీడీపీ నాయకులు


గాండ్లపెంటలో సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం


తలుపుల బస్టాండ్‌లో బాణసంచా పేల్చుతున్న టీడీపీ శ్రేణులు

ఆంధ్రజ్యోతి

కళ్యాణదుర్గం

4

మంగళవారం 29, ఆగస్టు 2017

● కళ్యాణదుర్గం ● కంబదూరు ● బ్రహ్మసముద్రం ● శెట్టూరు ● కుందుర్పి

కష్టపడి చదివితేనే ఫలితం

కళ్యాణదుర్గం రూరల్: కష్టపడి చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని మల్లికార్జునపల్లి జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు నాగేంద్ర పేర్కొన్నారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి 9.2గ్రేడ్ సాధించిన కిరణ్ కుమార్ అనే విద్యార్థికి సోమవారం నగదు బహుమతిని ప్రోత్సాహకంగా అందజేశారు. ఇదే పాఠశాలలో సాంఘికశాస్త్ర ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న భ్రమరాంబ తనవంతు సాయంగా విద్యార్థికి రూ. 2వేల నగదు బహుమతిని అందజేశారు. ఇలాంటి కార్యక్రమాలు మరెంతోమందికి స్ఫూర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీరాములు, పాల్గుణప్రసాద్, ఇలియాజ్, గంగాధర్, శ్రీదేవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ సంబరాలు

2019లోనూ ఇదే విజయం : ఎమ్మెల్యే ఉన్నం : బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్న తెలుగు తమ్ముళ్లు



ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపిస్తున్న నాయకులు



టీ సర్కిల్ వద్ద బాణసంచా పేల్చుతూ సంబరాలు



కుందుర్పిలో స్వీట్లు పంచుతున్న ఎమ్మెల్యే

కళ్యాణదుర్గం టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో సంబరాలు అంబరాన్నంటాయి. అధికారం, ప్రతిపక్ష పార్టీలు ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించిన ఉప ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో స్థానిక ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి ఆధ్వర్యంలో పెద్దఎత్తున బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఉదయం నుంచి ఎన్నికల కౌంటింగ్‌ను ఎంతో ఉత్కంఠతో తిలకించిన టీడీపీ శ్రేణులు రౌండ్ రౌండ్‌కు ఆధిక్యం పెరగడంతో గెలుపు తథ్యమని భావించి 15రౌండ్లు ఎన్నికల కౌంటింగ్ ముగియగానే పార్టీ కార్యాలయం నుండి బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పార్టీ కార్యాలయంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌళం మల్లికార్జున, దొడగట్ట నారాయణ, తదితరులు ఎమ్మెల్యేకు స్వీట్లు తినిపించి సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా తనయుడు ఉన్నం మారుతి చౌదరికి తెలుగు యువత నాయకులు దండా ఏకాంత్, మంజునాథరెడ్డి, అనుంపల్లి వెంకటేశులు, బొజ్జన్న, మహేంద్ర, తదితరులు కేక్ తినిపించి సంబరాలు జరుపుకున్నారు. ఇది ముమ్మాటికి ప్రజా విజయమని, రాబోవు రోజుల్లో కూడా అభివృద్ధికే ప్రజలు పట్టం కడుతారని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయచౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ పాపంపల్లి రామాంజినేయులు, టీడీపీ సీనియర్ నాయకులు ఆర్‌జీ శివశంకర్, ఉన్నం ఉదయ్‌భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ వైపీ రమేష్, అబ్దుల్ రెహమాన్, జడ్పీటీసీ కొల్లాపురప్ప, డిష్ మురళి, షామీర్, కొల్లాపురప్ప, శర్మాస్, హనుమంతరెడ్డి, డీలర్ శీన తదితరులు పాల్గొన్నారు.

కుందుర్పి: తెలుగుదేశం పార్టీ చేపట్టిన అభివృద్ధితోనే నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపొందిందని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. సోమవారం ఎమ్మెల్యేతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు స్వీట్లు పంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు అనంతరం ప్రధాన రహదారి గుండా టీడీపీ గెలుపుపై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉన్నం మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీనే గెలుపొంది చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మల్లికార్జున, వైస్ ఎంపీపీ రవి, మండల కన్వీనర్ ధనుంజయ, మాజీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

శెట్టూరు: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గెలుపు పట్ల మండల టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక మండల పరిషత్ మీటింగ్ హాల్‌లో విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో టీడీపీ మండల పార్టీ కన్వీనర్ తిప్పారెడ్డి, బీసీసెల్ నాయకుడు నగేష్, రంగప్ప, రామరాజు, తదితరులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. అనంతరం స్వీట్లుపంచిపెట్టి సంబరాలు జరుపుకున్నారు.

బ్రహ్మసముద్రం: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడంతో మండల టీడీపీ నాయకులు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. మండల కన్వీనర్ శ్రీరాములు ఆధ్వర్యంలో మాజీ ఎంపీపీ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు స్థానిక బస్టాండ్ ఆవరణంలో బాణాసంచా పేల్చి స్వీట్లు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

కంబదూరు: నంద్యాలలో టీడీపీ అత్యధిక మెజార్టీతో గెలుపొందడం ఇది ప్రజా విజయమని టీడీపీ నాయకుల అభిప్రాయపడ్డారు. సోమవారం టీడీపీ నాయకులు బాణసంచా కాలుస్తూ స్వీట్లను పంచారు. స్థానిక ఎన్టీఆర్ విగ్రహం, వైఎస్ఆర్ విగ్రహం, చెక్ పోస్టు కాలనీ, మండల పరిషత్ కార్యాలయం ఎదుట బాణాసంచా కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. జడ్పీటీసీ సభ్యుడు కరణం రామమోహన్, టీడీపీ జిల్లా కార్యదర్శి దండా వెంకటేశులు, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, కంబదూరు సర్పంచ్ గాజుల శ్రీరాములు, టీడీపీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల తిపేస్వామి తదితరులు సంబరాలు చేసుకున్నారు.





బ్రహ్మసముద్రం, కంబదూరులో బాణసంచా పేలుస్తున్న టీడీపీ నాయకులు

ఆర్డీటీ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా

బ్రహ్మసముద్రం: మండలంలోని వేపులపర్తి గ్రామంలో తీవ్రమైన తాగునీటి ఎద్దడి నెలకొంది. గ్రామస్తులు ఆర్డీటీ అధికారులకు విన్నవించుకోవడంతో వారు వెంటనే స్పందించి సోమవారం గ్రామంలో నీటిని సరఫరా చేశారు. 3వేల జనాభా ఉన్న గ్రామంలో ఒక్కో కుటుంబానికి నాలుగు బిందెలు చొప్పున నీటిని అందించి దాహాన్ని తీర్చారు. తక్షణమే స్పందించి నీటిని సరఫరా చేసిన ఆర్డీటీ అధికారులు, సిబ్బందికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



తాగునీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

రైతులకు రుణభారం తగ్గించండి : సీపీఐ

కళ్యాణదుర్గం రూరల్: తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు సాగుచేసిన వేరుశనగ పంట చేతికందని స్థితిలో నష్టపోతున్నామని, రైతుల రుణభారాన్ని తగ్గించే దిశలో రైతులను ఆదుకోవాలని సీపీఐ తాలూకా కార్యదర్శి ఎండీ సంజీవప్ప ఆధ్వర్యంలో ఆర్డీఓ కేఎస్ రామారావుకు సోమవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, తాలూకా సహాయ కార్యదర్శి మహదేవ్, రైతు సంఘం నాయకులు గోపాల్‌లు మాట్లాడుతూ పంటల బీమా, వాతావరణ బీమా ప్రకటించి పది నెలలు అయినా ఇంతవరకు 50శాతం మంది రైతులకు ఇన్సూరెన్స్ జమకాలేదని, రెవెన్యూ, వ్యవసాయాధికారుల చుట్టూ తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, సక్రమంగా పంటల సాగుకు సంబంధించిన వివరాలను నమోదు చేయకపోవడంతోను, వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంతోను రైతులు నష్టపోతున్నారన్నారు. ప్రతి ఐదు ఎకరాలకు రూ. 30వేల ఇన్‌పుట్ సబ్సీడీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.



ఆర్డీఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఇళ్ల పట్టాల పంపిణీలో నిర్లక్ష్యం : కుందుర్పి మండలం బసాపురం గ్రామ పంచాయతీ పరిధిలో మాయదార్లపల్లి, బసాపురం, బీకొత్తూరు గ్రామాల్లో ఇళ్లు లేని నిరుపేదలకు స్థలాలు కేటాయించారు. దానికి సంబంధించి పట్టాలు సిద్ధం చేశారు. అయితే గత ఎనిమిది నెలలుగా పట్టాలు పంపిణీచేయకుండా రెవెన్యూ అధికార్లు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే పట్టాలు మంజూరుచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు సంబంధించి వినతిపత్రాన్ని ఆర్డీఓకు అందజేశారు.

లోకల్ గైడ్

localguide

ఎమ్మెల్యే డైరీ

కళ్యాణదుర్గం టౌన్: శాసనసభ్యులు, ఉన్నం హనుమంతరాయ చౌదరి మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు.

కళ్యాణదుర్గం మార్కెట్‌లో కూరగాయల ధరలు



టమోట 40, పచ్చిమిర్చి 30, వంకాయలు 60, లావుమిర్చి 50, ఎర్రగడ్డలు 40, ఆలుగడ్డలు 20, బెండ 30, బీరకాయలు 30, బీన్స్ 40, కాకర 40, చౌడే కాయలు 30, క్యాబేజి 30, బీట్‌రూట్ 40, క్యారెట్ 60

కళ్యాణదుర్గంలో మాంసం ధరలు

మటన్ : 340, చికెన్ : 180, నాటుకోడి : 260
చేపలు : 120, కోడి గుడ్లు(డజన్) : 48

కళ్యాణదుర్గం సినిమాలు

సౌభాగ్య : జయజానకి నాయక , **వెంకటేశ్వర** : ఆనందోబ్రహ్మ,
నూర్‌ముబారక్ : వివిపి 2

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రూరల్: మండల పరిధిలోని చాపిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రధానోపాధ్యాయురాలు నీరజ అధ్యక్షత వహించగా సర్పంచ్ మంజునాథ, పాఠశాల కమిటీ చైర్మన్ నాగేంద్రలు పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, ఉపాధ్యాయులు వెంకటరామప్ప, చన్నమల్లప్ప, చంద్రకళ, రామకృష్ణ, తదితరులను దుశ్శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు శ్రీరాములు, సత్యనారాయణ, సాలంకేష్, ఉపాధ్యాయులు వేణుగోపాల్, గంగన్న, సతీష్, ఆనంద్, పద్మావతి, అనిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.

కూలి సొమ్ము చెల్లించరా? : ఉపాధి కూలీలు

కంబదూరు: నెలల తరబడి కూలి డబ్బుల కోసం కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా అధికారులు కనికరించరా అంటూ కూలీలు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల పరిధిలోని ఐపార్సపల్లికి చెందిన ఉపాధి కూలీలు ఇన్‌చార్జ్ ఏపీఓ హనుమంతరాయుడుతో వాధించారు. రెండు నెలలుగా చేసిన ఉపాధి పనులకు బిల్లులు చెల్లించండంటూ అధికారులకు చెబుతున్నా ఏఒక్కరు స్పందించడం లేదన్నారు. అసలు ఇస్తారా.. ఇవ్వరా అంటూ అధికారులను నిలదీశారు. ఉపాధి బిల్లులు మంజూరుచేయకపోతే పనులకు కూడా వెళ్లేది లేదని ఖరాఖండిగా తేల్చిచెప్పారు. దీంతో స్పందించిన ఏపీఓ త్వరలోనే ప్రతిఒక్కరికి బిల్లులు మంజూరవుతాయన్నారు.



ఇన్‌చార్జ్ ఏపీఓతో మాట్లాడుతున్న ఉపాధి కూలీలు

రైతు సమస్యలపై తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

శెట్టూరు: మండలవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ ధర్నాలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు టైలర్ వన్నూరుస్వామి, గౌరయ్యలు మాట్లాడుతూ 2014-16కు సంబంధించి పంట నష్ట పరిహారం అందని రైతులకు వెంటనే అందించాలని, అదేవిధంగా వాతావరణ భీమా సొమ్మును కూడా అందించాలని, ఉపాధి కూలీలకు బకాయి బిల్లులు చెల్లించాలని, అర్హులైన వారికి ఇంటిస్థలాలు, పక్కా ఇళ్లు మంజూరు చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ సుబ్రమణ్యంకు అందజేశారు. తహసీల్దార్ స్పందిస్తూ త్వరితగతిన సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

రాయదుర్గం సమాచారం

రైతు రుణమాఫీనంతా ఒకే విడతలో చేయాలి


ఆందోళన చేస్తున్న సీపీఎం నాయకులు

కణేకల్లు : వర్షాలు లేక పంటలు సాగు చేయలేక కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రకటించిన రుణాలను ఒకే విడతలో మాఫీ చేయాలని సీపీఎం, రైతు కూలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, నాగరాజు, కే నాగరాజు, జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించి తహసీల్దార్ శ్రీవాణికి వినతిపత్రం సమర్పించారు. వారు మాట్లాడుతూ రైతు రుణాలన్నీ మాఫీ చేయడంతో పాటు పంటల బీమా సొమ్మును రైతుల ఖాతాల్లోకి వెంటనే జమ చేయాలన్నారు. కార్యక్రమంలో సర్మస్, రామాంజనేయులు, వన్నూరు సాబ్, వంద్రప్ప పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు సిలిండర్ల పంపిణీ

కణేకల్లు : పాఠశాలల్లో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వహించే వారికి ప్రభుత్వం సరఫరా చేసిన గ్యాస్ సిలిండర్లను ఎంపీపీ షేక్ ఫాతిమాబీ, ఎంపీటీసీ ఫక్రుద్దీన్ అందజేశారు. సోమవారం ఎంపీపీ స్వగృహంలో స్థానిక హరిజన వాడ హెచ్‌ఎం నారాయణస్వామికి వాటిని ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీవో రెహానాబేగమ్, ఎంఈవో బసవరాజుగౌడ్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు బసవరాజు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరండి

బొమ్మనహాళ్ : కళ్యాణదుర్గం నియోజకవర్గం దాసంపల్లి వద్ద 31వ తేదీన రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో రామదాసు, మునుస్వామి, రాము, కెంచప్ప, శివన్న, యర్రప్ప పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూటరీలను పరిశీలించిన హెచ్చెల్సీ డీఈ


పనులను పరిశీలిస్తున్న డీఈ

బొమ్మనహాళ్ : హెచ్చెల్సీ ఆధునీకరణ పనుల్లో భాగంగా చేపట్టిన హెచ్చెల్సీ డిస్ట్రిబ్యూటరీల లైనింగ్ పనులను కణేకల్లు హెచ్చెల్సీ సబ్ డివిజన్ డీఈఈ రామసంజప్ప సోమవారం పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలోని 6, 6ఏ, 5, 4 డిస్ట్రిబ్యూటరీల పనులను తనిఖీ చేశారు. చేసిన లైనింగ్ పనులు, డ్రాపులు, క్రాసింగ్ వంతెనలు, వివిధ రకాల పనులను పరిశీలించారు. ప్రస్తుతం హెచ్చెల్సీ కాలువ నుంచి డిస్ట్రిబ్యూటరీలకు నీరు విడుదల చేయనున్న దృష్ట్యా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్క్‌ఇన్స్‌పెక్టర్ ఆంజనేయులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా మారెమ్మ ఉత్సవాలు ప్రారంభం


అలంకరణలో అమ్మవారు

కణేకల్లు : కణేకల్లు క్రాసింగ్‌లోని కళ్యాణదుర్గం రోడ్డులో వెలసిన మారెమ్మదేవత ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. రెండు రోజుల ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఊరేగింపుగా గంగాజలాన్ని తీసుకువచ్చి ఆలయంలో అమ్మవారికి అభిషేకం చేశారు. అలాగే అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సాయంత్రం రథంలో ఉత్సవ విగ్రహాన్ని ఉంచి భక్తులు గ్రామ పుర వీధుల్లో లాగారు. మంగళవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించండి : ఎమ్మెల్యే


ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీఓ

కళ్యాణదుర్గం రూరల్: ప్రాణాంతకమైన తట్టు, రూబెల్లా వ్యాధుల నివారణకు ఉపయోగపడే మీజిల్స్ - రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్‌ను తప్పక వేయించాలని ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక లయన్స్ క్లబ్, బీకేహెచ్ జ్యువెలర్స్ వారి ఆధ్వర్యంలో మీజిల్స్ - రూబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీనిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు ఆర్డీఓ కేఎస్ రామారావు, డీఎస్పీ వెంకటరమణ, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లయన్ వెంకటలక్ష్మయ్య, కోశాధికారి మాచన్న, వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చల్లాకిషోర్, బీకేహెచ్ అనిల్, వైద్యాధికారి కృష్ణవేణిలు పాల్గొన్నారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్న ఈ ర్యాలీని స్థానిక అంబేద్కర్ విగ్రహం నుండి ఎమ్మెల్యే చేతులమీదగా ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ తట్టు, రూబెల్లా వ్యాధులు తల్లిబిడ్డలకు ప్రాణాంతక వ్యాధులు మారాయని, మాతా శిశు మరణాలను అరికట్టడానికి తొమ్మిది నెలల నుండి 15సంవత్సరాల వయస్సు పిల్లలకు ప్రభుత్వం ఉచితంగా టీకాలను అందజేస్తోందన్నారు. న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు, గర్భంతో ఉన్న మహిళలకు రూబెల్లా సోకితే పుట్టబోయే బిడ్డకు వినికిడి లోపం, మెదడు, గుండె సంబంధిత లోపాలు ఉంటాయని, వీటన్నింటికి ఒకే టీకా ఎంఆర్ వ్యాక్సిన్ అని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ శివప్రసాద్, మాజీ జడ్పీటీసీ ఆర్‌జీ శివశంకర్, వార్డెన్ నాగరాజు, గోపారం గోవిందరాజులు పాల్గొన్నారు.

సజావుగా ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ

కంబదూరు: మండల కేంద్రంలో పంపిణీచేసే ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు బారులు తీరుతున్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయమంతా రైతులతో కిటకిటలాడింది. 38మంది రైతులకు 150బస్తాల అలసందలు, 579మందికి 2877 బస్తాల ఉలవలు, ఏడుగురికి రైతులకు 27బస్తాల పెసలు పంపిణీచేసినట్లు వ్యవసాయాధికారిణి కె. సరస్వతి తెలిపారు. అదేవిధంగా 122మంది రైతులకు 3055బస్తాల జిప్సంను పంపిణీచేశామన్నారు.

బ్రహ్మసముద్రం: మండల కేంద్రంలో సోమవారం ప్రత్యామ్నాయ పంటల విత్తనాలైన ఉలవలను 128మంది రైతులకు అందజేశారు. అర్హులైన రైతులందరికి ప్రత్యామ్నాయ విత్తనాలను అందజేస్తామని ఏఈఓ ఆంజినేయులు తెలిపారు.

శెట్టూరు: గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రత్యామ్నాయ విత్తన పంపిణీ కౌంటర్ల వద్దకు సోమవారం రైతులు భారీ ఎత్తున చేరుకున్నారు. ప్రత్యామ్నాయ విత్తనాలకు అన్ని గ్రామాల రైతులు భారీ ఎత్తున తరలిరావడంతో అధికారులు సందిగ్ధంలో ఉన్నారు. 433మంది రైతులకు గాను 109క్వింటాళ్ల విత్తనాలను పంపిణీచేసినట్లు ఏఓ దిలీప్ కుమార్ తెలిపారు.

కళ్యాణదుర్గం టౌన్: మండలంలో రైతులకు ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ సోమవారం సజావుగా సాగింది. గతంలో సర్వర్ సమస్యలతో పంపిణీ ఆలస్యమవుతున్నా సోమవారం మాత్రం ఎలాంటి సమస్యలు తలెత్తలేదు. 196మంది రైతులకు 49క్వింటాళ్ల ఉలవలు, 21 మందికి 4.20క్వింటాళ్ల సద్దలు, 29మందికి 1.16 క్వింటాళ్ల పెసలు పంపిణీ చేసినట్లు ఏఓ జగదీష్ తెలిపారు.

'ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీలో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలి'

కళ్యాణదుర్గం టౌన్: గత ఖరీఫ్ సీజన్‌లో వేరుశనగ పంట సాగుచేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం మంజూరుచేసిన ఇన్‌పుట్ సబ్సిడీ పంపిణీ లో అధికారులు నిర్లక్ష్యాన్ని వీడాలని టీడీపీ నాయకులు ఉన్నం మారుతి చౌదరి కోరారు. సోమవారం స్థానిక సబ్‌ట్రెజరీ కార్యాలయానికి చేరుకుని అక్కడికే వ్యవసాయ శాఖ అధికారులను కూడా రప్పించి జాప్యంపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం ఇన్‌పుట్ సబ్సిడీని మంజూరుచేసి మూడు నెలలు గడుస్తున్నా రైతులకు నేటికీ అందకపోవడంతో ప్రజాప్రతినిధులు, నాయకులు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి నెలకొందని, అన్ని ఉన్నా అల్లుని నోట్లో శనిగా తమ పరిస్థితి దాపరించిందన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ నిధులను ప్రభుత్వం మంజూరుచేసినా రైతులకు వర్తింపచేయడంలో వ్యవసాయాధికారుల నిర్లక్ష్యం, సబ్ ట్రెజరీ అధికారుల జాప్యం ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తోందని, ఇది అధికారులకు ఏమాత్రం తగదన్నారు. ఇకనైనా అధికారులు మేల్కొని రైతులకు న్యాయం చేయాలని, లేకపోతే ప్రజల నుంచి మిశ్రమ స్పందనలను చవిచూడాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గోళ్ల వెంకటేశులు, ఏఓ జగదీష్, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

సుస్థిర వ్యవసాయంతో అధిక దిగుబడులు : జేడీ

కుందుర్పి: సుస్థిర వ్యవసాయంతోనే అధిక దిగుబడులు సాధించవచ్చని జేడీ సురేష్‌మెహతా పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తమ్మయ్యదొడ్డి గ్రామంలో రైతులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ప్రిన్సిపల్ సెక్రటరి విజయ్‌కుమార్, ఏడీఏ రవిచంద్ర, టెక్నికల్ ఏఓ లక్ష్మినాయక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంటలను సాగుచేసుకునే రైతులు రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడడం వల్ల దిగుబడులు తగ్గిపోతాయని, దీంతో రైతులు నట్టేట మునిగిపోతారన్నారు. రసాయనిక ఎరువులకు బదులుగా సేంద్రీయ ఎరువులను ఉపయోగించడంతో అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల పంటను నష్టపోవడమే కాకుండా భూమి కూడా పంటల సాగుకు అనుకూలంగా ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మధుకుమార్, ఎంపీఈఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

దోమలపై దండయాత్ర ర్యాలీ

కంబదూరు: దోమలను నివారిస్తేనే వ్యాధులను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు సాధ్యమవుతుందని వైద్యాధికారి రంగవేణి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఆర్డీటీ ఎస్సీ కాలనీలో వైద్యాధికారిణి ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కాలనీలో వైద్యశిబిరం ఏర్పాటుచేసి రోగులకు వైద్య చికిత్సలు అందించారు. కాలనీలో సంచరించి మైకు ద్వారా నినాదాలు చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాజుల శ్రీరాములు, ఎంపీహెచ్‌ఈఓ కుమారవెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు మహమ్మద్ రఫీ, సత్యనారాయణ, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

కుందుర్పి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ నాగరాజు పేర్కొన్నారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరితో పాటు జడ్పీటీసీ మల్లికార్జున, ఎంపీపీ దీనమ్మ, వైస్ ఎంపీపీ రవిలు హాజరవుతున్నట్లు తెలిపారు.

వెలుగు ఆధ్వర్యంలో ఉద్యోగమేళా

కంబదూరు: వెలుగు ఆధ్వర్యంలో ప్రముఖ శ్యామ్‌సంగ్, ఎల్‌జీ కంపెనీల్లో సేల్స్ ప్రమోటర్స్‌గా ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వెలుగు జాబ్స్ కోఆర్డినేటర్ ఓబుళేషు సోమవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. శ్యామ్‌సంగ్, ఎల్‌జీ కంపెనీల్లో పనిచేయుటకు 18-30సంవత్సరాల వయస్సు కలిగి పదవతరగతి - డిగ్రీ ఉత్తీర్ణులైన యువకులు అర్హులన్నారు. టొకాయి ఆటో స్పేర్స్ కంపెనీ నందు వయస్సు 18-25 సంవత్సరాల యువకులు, విద్యార్హత డిప్లొమా, మెకానిక్ చేసినవారు అర్హులన్నారు. అదేవిధంగా అదాని గ్రీన్ ఎనర్జి కంపెనీనందు 18-30వయస్సు గల యువకులు, విద్యార్హత ఐటీఐ, డిప్లొమా ఎలక్ట్రికల్ చేసిన వారు అర్హులన్నారు. టీటీడీసీ అనంతపురం సెంటర్‌లో ఎంపికచేయడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. కంబదూరు, కుందుర్పి, శెట్టూరు, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, బెళుగుప్ప మండలాల్లోని నిరుద్యోగ యువతకు అవకాశమన్నారు. వివరాలకు 7702100246, 7702100254 నెంబర్లను సంప్రదించాలన్నారు

ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీకి తేదీల ఖరారు

శెట్టూరు: ప్రభుత్వం అందజేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీకి సంబంధించి రెండవ విడత షెడ్యూల్ వివరాలను వ్యసాయాధికారి దిలీప్‌కుమార్ గ్రామాల వారీగా వెల్లడించారు. మంగళవారం శెట్టూరు, 30న తిప్పనపల్లి, ములకలేడు, పెరుగుపాళ్యం, 31న అనుంపల్లి, కనుకూరు, సెప్టెంబరు 1న అయ్యగార్లపల్లి, కమతనహళ్లి రెవెన్యూ గ్రామాల రైతులకు పంపిణీచేస్తామని, ఆయా గ్రామాలకు సంబంధించిన రైతులు ఆయా తేదీల్లో కౌంటర్ల వద్దకు చేరుకుని విత్తనాన్ని పొందాలన్నారు.

ఖాళీ బిందెలతో నిరసన

రొళ్ల: మండల కేంద్రంలోని మధూడి రహదారిలో ఉన్న ఇళ్లకు తాగునీటి సమస్య ఏర్పడడంతో సోమవారం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయం చేరుకుని కార్యాలయంలో అధికారులతో తాగునీటి సమస్య పరిష్కరించాలని వాగ్వాదానికి దిగారు. సమస్యను పరిష్కరిస్తామని ఎంపీడీఓ తెలిపారు. దీంతో శాంతించి వారు వెనుదిరిగి వెళ్లారు.


నిరసన తెలుపుతున్న మహిళలు


నిమజ్జనానికి తరలివెళుతున్న గణపయ్య

ఘనంగా గణపతి నిమజ్జనం

మడకశిర రూరల్: మండల పరిధిలోని జమ్మానుపల్లి గ్రామంలో సో మవారం గణేష నిమజ్జనం వైభవంగా జరిగింది. యువకులు వినాయకుడి విగ్రహాన్ని వివిధ పూలతో అలంకరించి ట్రాక్టర్‌లో ఊరేగించారు. యువకులు వేషధారణలతో సంబరాలు జరుపుకున్నారు. సమీపకుంటలో నిమజ్జనం చేశారు.

గుడిబండ: మండలంలోని కల్లురొప్పం, ఎన్‌ఆర్‌రొప్పం, మందలపల్లి, ఎస్.రాయాపురం తదితర గ్రామాలలో సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. వినాయక విగ్రహాలను ట్రాక్టరులో కూర్చోబెట్టి పురవీధుల గుండా ఊరేగించారు. అన్నదానం అనంతరం వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు.

అమరాపురం: మండల పరిధిలోని హాలుకూరు గ్రామంలో నిలిపిన వినాయకుడిని సోమవారం నిమజ్జనం చేశారు. సాయంత్రం 4 గంటలకు వినాయకుడిని ట్రాక్టరులో ఊరేగిస్తూ సంబరాలు చేశారు. అనంతరం గ్రామ సమీపంలోని వ్యవసాయ బావిలో వినాయక నిమజ్జనం చేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

జేడీఎస్ యువత ర్యాలీ

పావగడ: భద్రనీటి కోసం గత 20 రోజుల నుంచి తాలూకా కార్యాలయం ముందు చేపట్టిన రైతు ధర్నా శిబిరానికి పావగడ యువ జనతాదళ కార్యకర్తలు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. స్థానిక శనిమహాత్ముని సర్కిల్ నుంచి ర్యాలీగా వచ్చిన కార్యకర్తలు తాలూకా కార్యాలయం వద్దకు చేరుకుని భద్రనీరు పావగడకు రావాలంటూ నినాదాలు చేశారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

అమరాపురం: గౌడనకుంట డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో సోమవారం ప్రాథమిక పాఠశాల, డిపెప్ పాఠశాలలో చదువుతున్న 110 మంది విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ఎంఈఓ సత్యనారాయణ హాజరయ్యారు. కార్యక్ర మంలో ఉపాధ్యా యులు నాగరాజు, వాసుదేవ మూర్తి, ఎస్‌బీఐ అసిస్టెంట్ మేనేజరు యూఎం సిద్దేశ్వర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగులచవితి

గుడిబండ: మండలంలోని ఎస్.రాయాపురం, ఎస్ఎస్ గుండ్లు, పూజారిపల్లి, మందలపల్లి, పీసీగిరి, కేకేపాళ్యం, కల్లురొప్పం, జమ్మలబండ, మోపురుగుండు తదితర గ్రామాలలో సోమవారం నాగులుచవితి పండుగను ఆయా గ్రామాల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. నాగుల పుట్టకు పసుపు కుంకుమ, పూలు వేసి పూజలు నిర్వహించారు. పాముపట్టలోకి పాలు పోసి పూజలు చేశారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

నంద్యాల.. 2019 విజయానికి నాంది

విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి - మండలాల్లో విజయోత్సవ ర్యాలీలు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తిప్పేస్వామి


మడకశిరలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు


అమరాపురంలో నాయకుల సంబరాలు

మడకశిర టౌన్: నంద్యాల ఎన్నికలు 2019 ఎన్నికల్లో టీడీపీ విజయానికి నాంది అని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రాభ్యున్నతికి చేసిన కృషి, సంక్షేమానికి నంద్యాల ప్రజలు బ్రహ్మారథం కట్టారని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. సోమవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో విలేకరులతో మాట్లాడారు. వైసీపీ అనేక అడ్డదారులు తొక్కినా, అసభ్యంగా మాట్లాడినా చరిత్రలో ఎన్నడూలేని విధంగా 15 రోజుల పాటు ప్రతి ఇంటి గడపతొక్కినా ప్రజలు అభివృద్ధికే పట్టం కట్టార న్నారు. ఊహకందని విధంగా 27500 మెజారిటీతో భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజా రిటీతో గెలిపించారన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ శరణ్య సుబ్బరాయుడు, ఎంపీపీ బొజ్జప్ప, మాజీ ఎంపీపీ క్రిష్ణమూర్తి, మండల కన్వీనర్ రామాంజనేయులు, మాజీ చైర్మన్‌లు ప్రకాష్, ఓబన్న, వైస్ చైర్మన్ పూలతోటపరమేష్, పట్టణాధ్యక్షుడు మనోహర్, కౌన్సిలర్ రాజా, నాగిరెడ్డి పాల్గొన్నారు.

మడకశిర అర్బన్: నంద్యాల ఉపఎన్నికల్లో టీడీపీ అఖండ మెజారిటీ సాధించడం పట్ల నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగు తమ్ముళ్లు సోమవారం విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గ కేంద్రమైన మడకశిరలో మున్సిపల్ చైర్‌పర్సన్ శరణ్య సుబ్బరాయుడు, పట్టణాధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ రామాంజనేయులు, కౌన్సి లర్ల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు జరుపుకున్నారు.

అగళి మండల కేంద్రంలోని బ స్టాండు ఆవరణంలో జడ్పీటీసీ శైలజారామకృష్ణయాదవ్, ఎంపీపీ తనయుడు బసవరాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రవికుమార్, పరిటాశ్రీరామ్ యువసేనా నాయకుడు ఉమేష్, మండల కన్వీనర్ కుమారస్వామిల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.

రొళ్లలో జడ్పీటీసీ వీఎం పాండురంగప్ప, మాజీ ఎంపీపీ జీఎస్ పాండురంగప్ప, జీకే ఈరన్నల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.

గుడిబండ: నంద్యాల నియోజకవర్గం ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించడంతో మండలంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. జడ్పీటీసీ శ్రీనివా సమూర్తి, ఎంపీపీ సన్నీరప్ప, టీడీపీ మండల కన్వీనర్ మద్దనకుంటప్పలు హర్షం వ్యక్తం చేశారు.

అమరాపురం: నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి భూమ బ్రహ్మానందరెడ్డి అత్యధిక ఓట్లతో గెలుపొందడం పట్ల ఎమ్మెల్యే తనయుడు సునీల్, టీడీపీ అధికార ప్రతినిధిమారుతీ ప్రసాద్, డీలర్ల సంఘం అధ్యక్షుడు క్రిష్ణమూర్తిల ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్‌నాయకుడు హుస్సేన్‌పీరా, దాదాపీర్ పాల్గొన్నారు.

30 మందికి సీఎం సహాయ నిధి పంపిణీ



మడకశిర టౌన్: మడకశిర నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తులుచేసుకున్న 30 మందికి దాదాపు రూ.15 లక్షలు మంజూరు కాగా సోమవారం చెక్కులను ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అందజేశారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో కార్యక్రమం నిర్వహించగా ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే మద్దనకుంట ఈరన్నలకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ బొజ్జప్ప, తెదేపా నాయకుడు సుబ్బరాయుడు, మండల కన్వీనర్‌లు రామాంజనేయులు, శివరుద్రప్ప, జిల్లా కార్యదర్శి ఉగ్రనరసింహ తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడమే ధ్యేయం

మడకశిర: కష్టాల్లో ఉన్న రైతులను అన్ని విదాల గట్టెక్కించాలని చిన్నసన్నకారు రైతులకు ఉచి తంగా వంద శాతం సబ్సిడీతో విత్తనాలు అందించి వారిని మరింత ప్రోత్సహించడమే టీడీపీ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అన్నారు. సోమవారం వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం ఆవరణంలో వందశాతం సబ్సిడీతో అందిస్తున్న ప్రత్యా మ్నాయ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో అమరా పురం జడ్పీటీసీ కృష్ణమూర్తి, నాయకుడు ఉగ్రనరసింహప్ప, ఎంపీపీ బొజ్జప్ప, ఏడీ మల్లికార్జున, ఏఓ ముస్తాక్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి చేయూత

రొళ్ల: వినాయక చవితి ఉత్సవాలు పురస్కరించుకుని మండలంలోని పిల్లిగుండ్లు గొల్లహట్టి, టీడీహళ్లి గ్రామాలలో ఉత్సవ కమిటీ సభ్యులు విద్యాభివృద్ధికి చేయూత నందించారు. సోమవారం పిల్లిగుండ్లు గొల్లహట్టిలో ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సభ్యులు పాఠశాల ఆవరణంలో శ్రమదాన కార్యక్రమం చేపట్టారు. పాఠశాల ఆవరణంలో గుంతలను పూడ్చి, పిచ్చిమొక్కలు తొలగించారు. అదేవిధంగా టీడీహళ్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థులకు ఉచితంగా నోటుపుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రొఫెసర్‌రామకృష్ణ, ప్రధానోపాధ్యా యుడు కేపీ నాగభూషణరావు, రంగనాథ్, గీతాలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రమాదాలపై అవగాహన

మడకశిర టౌన్: నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో మండల స్థాయి అధికారులు వినాయక విగ్రహాల వద్ద ప్రమాదాలపై సోమవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మడకశిర పట్టణంలో సీఐ శుభకుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు, విద్యుత్ ఏడీ రవిప్రసాద్‌తో పాటు ఏఈ, రెవెన్యూ అధికారులు పట్టణంలో పర్యటించి వినాయక విగ్రహాల వద్ద పరిశీలన కార్యక్రమాలు చేపట్టి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలిచ్చారు.


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

గర్భిణులకు వైద్య పరీక్షలు తప్పనిసరి


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ నీరజ

మడకశిర రూరల్: గర్భిణులు తప్పని సరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ నీరజ పేర్కొన్నారు. సోమవారం కల్లుమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేశారు. అనంతరం డాక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యంపై తీసు కోవాల్సిన జాగ్రత్తలు, ఆహారం గురించి తెలియ జేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సుఖప్రసవం అయితే జేఎస్‌వై కింద రూ.1000లు అందించడంతో పాటు తల్లిబిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా స్వగ్రామానికి చేర్చడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం


ఏఈ హేమ్లానాయక్‌ను సన్మానిస్తున్న తహసీల్దార్ లక్ష్మానాయక్

రొళ్ల: ఉత్తమ అవార్డు గ్రహీత పంచాయతీ రాజ్ ఏఈ హేమ్లానా యక్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సన్మాన సభను ఏర్పాటు చేశారు. కార్యక్ర మానికి తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీ డీఓ సరస్వతీ, ఏపీడీ విశ్వనాథ్, పలు శాఖల అధికారులు శాలువాలు కప్పి ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

అర్హులైన వారికే సబ్సిడీ రుణాలు


సర్టిఫికెట్ల వివరాలను స్వీకరిస్తున్న కమిషనర్

మడకశిర అర్బన్: అర్హులైన లబ్ధిదారులకే సబ్సిడీ రుణాలను అందించడం జరుగుతుందని మున్సిపల్ చైర్పర్సన్ శరణ్యసుబ్బరాయుడు, కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. సోమవారం 2017-18 సంవత్సరానికిగాను బీసీ, ఎస్సీ,ఎస్టీ, కాపు, ముస్లింమైనారిటీ, బీసీ ఫెడరేషన్‌లకు సంబంధించి సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తులుచేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌లు ప్రకాష్, ఓబన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ పూలతోట పరమేష్, కౌన్సిలర్ గోవిందప్ప తదితరులు ఉన్నారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్ష

రొళ్ల: మండలానికి మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణాలపై సోమ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మా ణాలను వేగవంతం చేయాలని జడ్పీటీసీ వీఎం పాండురంగప్ప, వైస్ ఎంపీపీ రత్నమ్మ నరసింహప్ప తెలిపారు. సమావేశంలో ఏపీడీ విశ్వనాథ్, తహసీల్దార్ లక్ష్మానాయక్, ఎంపీడీఓ సరస్వతీ, సర్పంచులు, ఎంపీటీసీ లు, పలుశాఖల అధికారులు, జన్మభూమి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అగళి: మరుగుదొడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించి వేగవంతం మయ్యేందుకు చర్యలు తీసుకోవాలని ఏపీడీ విశ్వనాథ్, జడ్పీటీసీ శైలజా రామకృష్ణయాదవ్, ఎంపీపీ లక్ష్మమ్మ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం మరుగుదొడ్ల నిర్మాణాలపై స మీక్షా సమావేశం నిర్వహించారు. ఎంపీడీఓ సోనిబాయి అధ్య క్షతన జరిగింది.

మధ్యాహ్న భోజనం అందించాలి

పెనుకొండ టౌన్ : డివిజన్ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బాబావలి తెలిపారు. సోమవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనంత జిల్లా ఎనిమిది సంవత్సరాలుగా కరువుతో కొట్టుమి ట్టాడు తుందని, ఇటువంటి సమయంలో విద్యార్థులు ఏవిధంగా చదువుకుంటారన్నారు. పాల కులు స్పందించి అర్ధాకలితో ఉన్న ప్ర భుత్వ కళాశాల విద్యార్థులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి సతీష్,వెంకటేష్, ఈశ్వర్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవం

పెనుకొండ రూరల్ : వినాయక చవితి పురస్కరించుకుని గ్రామా ల్లో ఏర్పాటుచేసిన వినా యక విగ్రహాలను సోమవారం నిమజ్జనం నిర్వహించారు. నాలుగోరోజు మండలంలోని హరిపురం, కురుబవా డ్లపల్లి, కోనాపురం, గ్రామాల్లో ఊరేగింపు అనంతరం నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ జనార్దన్ గట్టి బందోబస్తు నిర్వహించారు.

అదృశ్యమైన విద్యార్థిని లభ్యం

రొద్దం : కలిపి గ్రామానికి చెందిన విద్యార్థిని అదృశ్యమైనట్లు తండ్రి లక్ష్మీనారా యణప్ప ఈనెల 17న పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు గాలించి అమ్మాయిని సోమవారం స్టేషన్‌కు తరలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ రామక్రిష్ణ సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించారు. తల్లిదండ్రుల ఆధ్వర్యంలో చైల్డ్‌వెల్ఫేర్ సంస్థకు అప్పగించినట్లు జమేదార్ నర్సింహులు తెలిపారు.

గడ్డివాము దహనం

గోరంట్ల రూరల్ : మండలంలోని కాటేపల్లిలో లక్ష్మీనర్సప్ప అనే రైతుకు చెందిన గడ్డివాము ఆదివారం రాత్రి దగ్ధమైంది. పశువుల మేత కోసం ఎంతో కష్టపడి ట్రాక్టర్ వేరుశనగ పశుగ్రాసాన్ని నిలువ ఉంచగా దగ్ధం అవ్వడంపట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే గ్రామానికి చెందిన అశ్వర్థప్ప, గంగాధర్, రమేష్‌లు నిప్పంటించి ఉంటారనే అనుమానం వ్యక్తం చేస్తూ గోరంట్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

నలుగురిపై కేసు నమోదు

గోరంట్ల రూరల్ : మండలంలోని తమ్మినాయనపల్లికి చెందిన నలుగురు ఒకే కుటుంబ సభ్యులపై సోమవారం కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. తమతమ్మినాయనపల్లికి చెందిన లక్ష్మణ, వెంకటరమణ అనే అన్నదమ్ముల మధ్య కొంతకాలంగా భూవివాదం నడుస్తోంది. ఈనెల 22న వెంకటరమణ, అతని భార్య చౌడమ్మ కుమారుడు శ్రీరాముడు కోడలు సుప్రియాలు లక్ష్మణపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచారు. చికిత్స నిమిత్తం హిందూపురం ఆసుపత్రికి తరలించగా ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు గోరంట్ల పోలీసులు సోమవారం కేసు దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

పెనుకొండ సెషన్స్ జడ్జి డేవిడ్

సోమందేపల్లి : చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడే నేరాలు తగ్గుముఖం పడతాయని పెనుకొండ సెషన్స్ జడ్జి డేవిడ్ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని గుడిపల్లిలో న్యాయ సేవా సదస్సు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సెకెండ్‌క్లాస్ మెజిస్ట్రేట్ రంగనాథం, ఎస్ఐ ప్రసాద్, స్థానిక సర్పంచ్ వెంకటరత్నం హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజలకు న్యాయస్థానాలు, ప్రాథమిక హక్కులపై వారు అవగాహన కల్పించారు. ఎవరికైనా రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులకు భంగం కలిగిస్తే వెంటనే న్యాయస్థానాలను ఆశ్రయించాలని సూచించారు. న్యాయపరమైన సేవలు అందించేందుకు న్యాయస్థానాలు ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

ఘనంగా సంబరాలు

నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ గెలుపుపై నాయకుల విజయోత్సవ ర్యాలీలు



పెనుకొండ టౌన్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



సోమందేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టీడీపీ నాయకులు

పెనుకొండ టౌన్ : నంద్యాల ఉప ఎన్నికల్లో అవినీతి వైసీపీపై నిజాయితీకి మారుపేరైన తెలుగుదేశం గెలుపు సాధించిందని స్థానిక నాయకులు జడ్పీటీసీ నారాయణ స్వామి, సింగిల్ విండో అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ అశ్వర్థనారాయణ, కన్వీనర్ శ్రీరాములు, మహి ళా నాయకురాలు సవిత పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలో పార్టీ జెండాలు పట్టుకుని చంద్రబాబుకు జేజేలు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ శ్రీనివాసులు, కేశవయ్య, వైస్ ఎంపీపీ సిద్దయ్య, త్రివేంద్ర, దాదు, సమున్, నజీర్, గుట్టూరు సూర్యనారాయణ, బాబులరెడ్డి పాల్గొన్నారు.

గోరంట్ల రూరల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27వేల ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించడం గోరం ట్లలో టీడీపీ నాయకులు సోమవారం విజయో త్సవాలు జరుపుకున్నారు. నిమ్మల యువశేఖర్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిపారు. ఎన్టీఆర్ విగ్ర హానికి పూలమాలలువేసి మిఠాయిలు పంచి పెడుతూ బాణ సంచా పేల్చి సంబరాలు చేశారు. టీడీపీ నాయకులు సోమశేఖర్, నర్సింహులు, ఉత్తంరెడ్డి, హంపయ్య, వెంకటరంగారెడ్డి, ఈశ్వరయ్య, అజ్మతుల్లా, వృషభదేవుడు, బాలకృష్ణ, రవి, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లిలో : నంద్యాల ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై స్థానిక టీడీపీ నేతలు హర్షం వ్యక్తం చేశా రు. ఎన్నికల ఫలితాలు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఫలితాల్లో టీడీపీ భారీ మెజార్టీతో విజయం సాధించడంతో స్థానిక నేతలు ఆనందంలో మునిగి పో యారు. పార్టీ కన్వీ నర్ సిద్దలింగప్ప, పీవీ ఆంజనేయులు, మాజీ ఎంపీపీ వెంకటేశులు, సంజీవరెడ్డి, ఎంపీటీసీలు కిష్టప్ప, ప్రభాకర్, రామాంజి నేయులు, తదితరులు పాల్గొన్నారు.

రొద్దం : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంపై టీడీపీ కార్యాలయం నుంచి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఆంజనేయస్వామి దేవస్థానం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేశారు. కార్యక్రమంలో పార్టీ కన్వీనర్ చంద్రమౌళి, సర్పంచ్ అశ్వర్థనారాయణ, జెడ్పీటీసీ చిన్నప్పయ్య, పెనుకొండ మార్కెట్‌యార్డ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



రొద్దం మండలంలో ర్యాలీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు



గోరంట్లలో టీడీపీ నాయకుల సంబరాలు ఇలా..

విద్యార్థినికి గోల్డ్‌మెడల్



గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థిని చంద్రికతో ప్రిన్సిపాల్, సిబ్బంది

రొద్దం : రొద్దం గ్రామానికి చెందిన చంద్రిక అనే ఇంటర్మీడియట్ విద్యార్థిని గోల్డ్‌మెడల్ సాధించింది. రొద్దం గ్రామానికి చెందిన కురుబ మల్లికార్జున, రత్నమ్మల కుమార్తె చంద్రిక అనంతపురంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ఎంపీసీ గ్రూప్‌లో 972మార్కులు సాధించింది. దీంతో గుత్తికి చెందిన బీమా సంస్థ అమ్మాయికి గోల్డ్‌మెడల్, రూ.5వేలు నగదు, ప్రశంసాపత్రాన్ని అందజేసినట్లు ఆమెతండ్రి తెలిపారు. అనంతపురంలోని అన్ని ప్రభుత్వ కళాశాల కంటే ప్రథమ స్థానంలో మార్కులు సాధించడంతో బీమా గోల్‌మెడల్ సాధించినట్లు తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ సురేష్‌బాబు, అధ్యాపకులు సిద్దేశ్వరప్రసాద్, చౌదరి, తదితరులు అమ్మాయిని ప్రశంసించినట్లు తెలిపారు.

చంద్రన్న బీమా అందజేత

సోమందేపల్లి: మండలంలోని పాపిరెడ్డిపల్లిలో చంద్రన్న బీమా ద్వారా రూ.5 వేలు తక్షణ సాయంను సోమవారం అందజేశారు. గ్రామానికి చెందిన సంజీవరా యుడు అనారోగ్యంతో మృతిచెందాడు. దీంతో ఆయన భార్య నాగమణికి ఎంపీటీసీ కిష్టప్ప, మండల సమాఖ్య అధ్యక్షురాలు అనసూయమ్మ, రూ.5వేలు అందించారు. మిగిలిన సొమ్ము ఖాతాలో జమచేయడం జరుగుతుందన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆందోళన

గోరంట్ల రూరల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మండలంలోని కరావులపల్లి తాండావద్ద ఈనెల 21న అవె న్యూ ప్లాంటేషన్ కార్యక్రమానికి మండలపల్లి సర్పంచ్ నంజుండప్ప ఆహ్వానించకుండా అవమానపరిచారన్నారు. తహసీల్దార్ మసూద్ వలి, ఎంపీడీఓ ఆజాద్‌లకు వినతిపత్రం అందించారు. ఎస్ఐ వెంక టేశ్వర్లు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎమ్మా ర్పీఎస్ నాయకులు బండారు పోతులయ్య, చిన్న వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం తాగి వ్యక్తి మృతి

రొద్దం : స్థానిక కరెన్న వీదికి చెందిన ముత్యాలప్ప(30)తప్పతాగి సోమవారం మృతిచెందాడు.వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎక్కువ మోతాదులో మద్యం సేవించి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. సోమవారం గమనించిన కుటుంబ సభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. మెరుగైన చికిత్స కోసం బత్తలపల్లి ఆసుపత్రికి తరలించడానికి సన్నద్ధం అవుతుండగా మృతిచెందినట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు భార్యలు, కుమార్తె ఉంది.

విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ

సేవా దృక్పథంతో 400 మందికి పంపిణీ చేసిన రామచంద్ర



దాత రామచంద్రను సన్మానిస్తున్న దృశ్యం

పెనుకొండ టౌన్: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా చదువుల్లో రాణించాలని జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని దాత పోగాకు రామచంద్ర పేర్కొన్నారు. సోమవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులకు 400స్టీల్ ప్లేట్లు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంఈఓ ఆంజనేయులు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శంకరయ్య, ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, సోమందేపల్లి ఎస్ఐ ప్రసాద్ ప్రసంగించారు. నేటి సమాజంలో సేవా దృక్పథం కొరవడిందన్నారు. ఇతరుల నుంచి ఆశించేవారేతప్పా సహాయం చేసేవారు అరుదుగా ఉన్నారన్నారు. అలాంటి వారిలో రామచంద్ర ఒకరని అందులోనూ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకోసం ఆరాటపడే వారిలో రామచంద్ర మొదటి వారని ఆయన సహకారం మరువలేమని కొని యాడారు. అనంతరం దాతను సన్మానించారు.

పెట్టె బంకును తొలగించిన ఆర్అండ్‌బీ అధికారులు

పెనుకొండ టౌన్ : ఆర్అండ్‌బీ అతిథిగృహానికి వెళ్లే ప్రధాన ప్ర హరీకి అనుగుణంగా ఉన్నపెట్టెబంకు తొలగించాలంటూ ఆర్అండ్ బి అధికారులు బంక్ యజమానికి సూచించారు. ఆదివారం వరకు గడువు విధిం చిన అధికారులు బంకును తొలగించి పోలీ సులకు ఫిర్యాదుచేశారు. తొలగించిన బంకు విషయంపై మధ్య వర్తులుగా వ్యక్తులు మళ్లీ జోక్యంచేసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుం టామని ఆర్అండ్‌బి అధికారులు పేర్కొన్నారు.

డిగ్రీ కళాశాల వరకు రోడ్డు సౌకర్యం కల్పించండి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు

పెనుకొండ టౌన్ : పట్టణంలోని పరిటాల శ్రీరాములు డిగ్రీ కళాశాలకు వెళ్లే రహదారి వేయాలని సోమవారం తహసీల్దార్ హసీనాసుల్తానాకు సీపీఐ ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మడకశిర రహదారి వైఎస్ఆర్ విగ్రహం నుంచి పరిటాల డిగ్రీ కళాశాల వరకు రహదారి అధ్వానంగా మారిందన్నారు. నిత్యం ఈ రహదారిపై కొండాపురం, మం గాపురం, కోనాపురం, తదితర ప్రాంతాల నుంచి పెద్దసంఖ్యలో విద్యార్థులు, ప్రజలు వెళ్తుంటారన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్క రించాలని సీపీఐ డివిజన్ కార్యదర్శి హరి, సీఐటీయు రమేష్, పె ద్దన్న, బాబావలి, ఎస్ఎఫ్ఐ సతీష్‌లు కోరారు.

రేపు ఉద్యోగ మేళా

పుట్టపర్తిరూరల్: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వెలుగు ఈజీఎం వారి ఆధ్వర్యంలో ప్రముఖ కంపెనీలు శామ్‌శాంగ్, ఎల్‌జీ, బొకాయ్ ఆటోస్పేర్స్, ఆదాని గ్రూప్ ఎనర్జీ సంస్థలు ఈనెల 30న ఉద్యోగమేళా నిర్వహించ నున్నట్టు జేఆర్‌పీ ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30న అనంతపురం పంగలరోడ్డు వద్ద టీటీడీసీలో మౌఖిక పరీక్షలు జరుగుతాయన్నారు. 10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, ఐటీఐ, డిప్లొమా చదివిన 18-30 సంవత్సరాల్లోపు గల అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరుకావాలన్నారు. బయోడాటా, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యార్హత పత్రాలతో హాజరుకావాలన్నారు. రూ.12 వేల-20 వేల వరకు జీతభత్యాలు ఉంటాయన్నారు.

వసతి గృహంలో తీరిన నీటి కష్టాలు



తాగునీటి బోరును ప్రారంభిస్తున్న చైర్మన్ బెస్త చలపతి

పుట్టపర్తి: సాంఘిక సంక్షేమశాఖ వసతిగృహంలో విద్యార్థుల తాగునీటి కష్టం తీరింది. రెండు రోజల క్రితం వేసిన బోరుకు సోమవారం మోటారు ఏర్పాటు చేశారు. మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, స్థానిక కౌన్సిలర్ దిల్షాద్, టీడీపీ నాయకులు రామాంజినేయులు, రఫి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మధు పాల్గొని మోటారును ప్రారంభించారు. దీంతో హాస్టల్ విద్యార్థులకు నీటి సమస్య తీరింది.

లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు



లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

పుట్టపర్తి: ప్రభుత్వం అందించే సబ్సిడీ రుణాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ బెస్త చలపతి ఆధ్వర్యంలో బ్యాంకర్లు, మెప్మా అధికారుల సమక్షంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు అందించ డానికి 248 యూనిట్లు మంజూరయ్యాయి. 774 మంది దరఖాస్తు చేసుకున్నారు. చైర్మన్ బెస్త చలపతి మాట్లాడుతూ టీడీపీ పాలనలో అన్ని వర్గాల అభివృద్ధి కోసం కార్పొరేషన్ల ద్వారా సబ్సిడీ రుణాలు అందిస్తున్నామని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బారులు తీరిన రైతులు



ప్రత్యామ్నాయ విత్తనాల కోసం రైతులు ఇలా..

ఓబుళదేవరచెరువు : ఇక్కడ కనిపిస్తున్న రైతులు ఓట్లు వేయడం కోసం బారులు తీరారంటే పొరపడినట్లే.. మండ లంలో గత రెండు రోజులుగా వర్షాలు కురవడంతో ప్రత్యా మ్నాయ విత్తనాల కోసం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద సోమవారం రైతులు బారులు తీరారు. 74 మంది రైతులకు 15.35 క్వింటాళ్ళ ఉలవలు, 42 మంది రైతులకు 7.48 క్వింటాళ్ళ అలసంద, 13 మంది రైతులకు 2.40 క్వింటాళ్ళు పెసర పంపిణీ చేసినట్లు ఏఈఓ రాఘ వేంద్రనాయక్ తెలిపారు.

ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవం

ఓబుళదేవరచెరువు : మండల కేంద్రంలో సోమవారం ఘనంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగింది. తొలుత మండల కేంద్రం లో కొలువుతీరిన గణనాథులు ప్రధాన వీధుల గుండా భక్తుల దర్శనార్థం ఊరేగించారు. ఈ సందర్భంగా యువకులు రంగులు చల్లుకుంటూ, డప్పు వాయిద్యాల నడుమ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా .. ఉల్లాసంగా ఊరేగింపు నిర్వహించారు. అనంతరం మామిళ్ళకుంట్లపల్లి సమీపంలో చింతలకుంటలో వినాయక విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఎస్ఐ సత్యనారాయణ, ఏఎస్ఐ ఇస్మాయిల్‌ఖాన్, రమణారెడ్డి పోలీసు బందోబస్తు నిర్వహించారు.

గణేష్ లడ్డు వేలం : గ్రామస్తులు వినాయక లడ్డును వేలం పాట నిర్వహించారు. సత్యమ్మ వీధిలో కొలువుతీరిన గణనాథుడి లడ్డును వేలం వేయగా ఆసాది అంజి రూ. 26 వేలకు , పీర్లచావిడి వినాయక లడ్డును జగదీష్ రూ. 10 వేలు వేలంపాట పాడి దక్కించుకున్నారు.

బుక్కపట్నంలో: మండల కేంద్రంలోని కోటవీధి, గందోడివీధిల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను సోమవారం నిమజ్జనం చేశారు. ఐదురోజులుగా పూజలు చేసిన ప్రతిమలను ప్రత్యేకంగా అలంకరించి ఘనంగా ఊరేగించి స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. శివాలయంలోని వినాయకుడి లడ్డును కొండ్రాజు మురళి వేలంపాటలో రూ.4 వేలకు పొందాడు. ఏఎస్ఐ గోవిందప్ప సిబ్బందితో నిమజ్జనంలో భాగంగా బందోబస్తు చేపట్టారు.



ఓడీసీ గ్రామంలో ఊరేగుతున్న గణనాథులు



బుక్కపట్నంలో నిమజ్జనానికి తరలుతున్న వినాయకుడు

నంద్యాల విజయంపై టీడీపీ సంబరాలు



బుక్కపట్నం , పుట్టపర్తి, ఓడీసీ లో టీడీపీ నాయకులు సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

పుట్టపర్తి: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి ఘన విజయం సాధించడంతో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత సం బరాలు జరుపుకొన్నారు. సోమవా రం పెద్దకమ్మవారిపల్లి టీడీపీ నాయకులు, యువత భారీగా పట్టణంలోకి చేరు కుని బైక్‌ర్యాలీ చేపట్టారు. కార్యక్ర మం లో కోణంకి గంగాధర్‌నాయుడు, ఓబిలేశు, కిష్టప్ప, ఆవుల సుబ్ర హ్మణ్యం, ఊరువాకిలి సురేశ్, వెంకటరాముడు, యువత పా ల్గొన్నారు. అదే విధంగా నంద్యాల విజయంపై స్థానిక బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆ పా ర్టీ కన్వీనర్లు ఉక్కశం శ్రీనివాసులు, జ్యోతి ప్రసాద్, కొండమరాజు, బాలగంగాధర్, కుంటిమద్ది రామంజి, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తిరూరల్‌లో:తెలుగుదేశంపార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న నంద్యాల ఉప ఎన్నికల్లో పార్టీ ఘన విజయం సాధిం చడంతో ఆ పార్టీ మండల కన్వీనర్ విజయ్‌కుమార్ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకున్నారు.

ఓబుళదేవరచెరువు : నంద్యాల భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు పట్ల తెలుగు తమ్ముళ్ళు మండల వ్యాప్తంగా సంబరాలు జరుపుకు న్నా రు. మండల కేంద్రతో పాటు కొండకమర్లలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

పార్టీ మండల కన్వీనర్ శంకర్‌నాయుడు ,ఎంపీపీ ఇస్మాయిల్ , జడ్పీ టీసీ ఓబుళరెడ్డిలు మాట్లాడారు. పలువురు నాయకలు సంబ రాల్లో పాల్గొన్నారు.

నల్లమాడలో : నంద్యాల ఓటర్లు దేవుళ్లని మండల కన్వీనర్ శివశంకర్ , సలాంఖాన్, రంజిత్, మంజునాథరెడ్డిలు పేర్కొ న్నారు. నల్లమాడ బస్టాండ్ కూడలిలో సోమవారం బైక్ ర్యాలీ నిర్వహించి, పార్టీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.మైలే రామచంద్ర, దొడ్డెం రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అమడగూరులో : వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో సోమవారం అమడగూరు మండలంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. టీడీపీ మండల కన్వీనర్ ప్రభాకర్‌రెడ్డి , తెలుగుదేశం పార్టీ నాయకులు రామచంద్ర, సర్పంచు శివశంకర్‌రెడ్డి, నంద్యాల గెలుపుపై తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు శ్యాంబాబు నాయుడు, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు రామాంజినేయులునాయుడులు హర్షం వ్యక్తం చేశారు.

బుక్కపట్నంలో:-నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ మెజార్టీతో గెలుపొందడంతో తెలుగుదేశంపార్టీ నాయకులు మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. ఎంపీపీ చింతకాయల రవి, సర్పంచ్ యశోద, కన్వీనర్ వెంకటనారాయణరెడ్డి ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మిఠాయిలు పంచుకున్నారు.

కొత్తచెరువులో: నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం విజయ ఢంకా మోగించడం పట్ల టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. పెనుకొండరోడ్డులోని పార్టీ కార్యాలయం నుంచి నాలుగురోడ్ల కూడలి వరకు ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.



రూరల్ మండలాల్లో నాయకుల బైక్ ర్యాలీ

సుందరయ్య కాలనీలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు

ఓబుళదేవరచెరువు : స్థానిక సుందరయ్య కాలనీలో సోమవారం ప్రభుత్వ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగాలతో బాధపడుతున్న రోగులకు వైద్య చికిత్సలు నిర్వహించారు. అనంతరం పరిసరాల పరిసుభ్రత, వ్యక్తిగత పరిసుభ్రత పై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో పీహెచ్ఎన్ నాగలక్ష్మీ, ఎంపీహెచ్ఈఓ దేవలా నాయక్, హెల్త్ సూపర్‌వైజర్ రమాదేవీ, ఆరోగ్య కార్యకర్తలు నాగవేణి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

కొత్తచెరువు: మండల సర్వసభ్య సమావేశం మంగళవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ రఘునాథ గుప్తా తెలిపారు. మండలంలోని సర్పంచ్‌లు, ఎంపీ టీసీలు, అధికారులు సమావేశానికి హాజరు కావాలని కోరారు.

ఇన్‌పుట్ సబ్సిడీ అందించండి

అమడగూరు : మండలంలోని అనేక మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి అందక ఇబ్బందులు పడుతున్నారని, సోమవారం తహసీల్దార్ కార్యాలయం ముందు రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన నిర్వహించారు. రెండు నెలలుగా ఇన్‌పుట్ సబ్సిడి కోసం వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోలే దన్నారు. వ్యవసాయ అధికారులు రైతుల గోడు పట్టించుకోక పోవడంతో ఎవరికి చెప్పుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది రైతులకు అర్హత ఉన్నప్ప టికీ పరిహారం జాబితాలో పేర్లు లేక పోవడంతో నష్టపోతున్నారన్నారు. అదే విధంగా వాతావరణ భీమా మంజూరు అయినప్పటికీ ఇంత వరకు రైతులకు బ్యాంక్ వారు అందించలేదని, వెంటనే రైతులకు అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తహసీల్దార్ సుబ్బలక్ష్మమ్మకు వినతి పత్రం అందజే శారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిరుపాల్, రమణ, నరసింహులు, పెద్దన్న, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ఏర్పాటు చేయండి

బుక్కపట్నం: మండల కేంద్రంలోని పలు కాలనీల్లో వెంటనే సీసీ.రోడ్లు వేయాలని సీపీఐ ఆధ్వర్యంలో గ్రామస్థులు సోమవారం నిరసనకు దిగారు. నాయకులు షెక్షావలి, నాగభూషణ మాట్లాడుతూ...వర్షం కురవడంతో పట్టణంలో పలు కాలనీలు బురదతో నిండిపోతున్నాయన్నారు. గ్రామస్థులు నడవటానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొందని తెలిపారు. అధికారులు కాలనీలను సందర్శించి వెంటనే సీసీ.రోడ్లను వేసేలా చర్యలు చేపట్టాలని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు నరసింహులు, భార్గవ, సుధాకర్, జగదీశ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల రాస్తారోకో

నల్లమాడ : మండలంలోని పీ కొత్తపల్లి గ్రామానికి చెందిన మహిళలు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కరించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రహదారిలో బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలుగా మా గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా సమస్య పరిష్కరించలేదన్నారు. ఉన్న బోర్లలో నీరు అడుగంటి పోయాయన్నారు. అధికారులు స్పందించి మా గ్రామంలో తా గునీటి సమస్య పరిష్కరించాలని వారు కోరారు. ఎస్ఐ గోపీ చొరవతో మహిళలు రాస్తారోకో విరమించారు. ఈ కార్యక్రమంలో మహిళలు నరసమ్మ, ఆదిలక్ష్మమ్మ, శాంతమ్మ, రమణమ్మ, చిన్నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

బొమ్మనహాళ్ : ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ శివయ్య సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో మీ కోసం సందర్భంగా అధికారులతో సమావేశమయ్యారు. గ్రామాలలో ఇళ్లవద్ద, రైతుల పొలాల వద్ద తెరిచిఉంచిన బోరుబావులను మూసివేయించాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవగాహన కల్పించి డ్రైనేజీ, మురుగు కాలువలు శుభ్రం చేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గంగన్న, ఎంఈవో భీమప్ప, ఏవో అహ్మద్‌బాషా, ఏపీఎం రియాజ్‌బేగ్, ఏఈలు ఖలీలుల్లాబేగ్, లక్ష్మీనారాయణ, వెంకటేశులు, రంజిత్‌కుమార్, చెన్నయ్య, ఏపీఎం దేవరాజ్, ఈవోఆర్డీ కొండయ్య పాల్గొన్నారు.





డీ హీరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లులో టపాసులు పేల్చి సంబరాలు చేస్తున్న టీడీపీ నాయకులు

లోకల్ గైడ్
localguide

ఎమ్మెల్యే డైరీ

రాయదుర్గం : శాసనసభ్యులు, గ్రామీణ గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కాలవ శ్రీనివాసులు మంగళవారం అనంతపురంలో ఉంటారు.



రాయదుర్గం : **మధు :** వివేకం
కేబీ ప్యాలెస్ : జయ జానకి నాయక
ఎస్వీ సినిమాక్స్ : లై
కణేకల్లు - **శ్రీ చిక్కణ్ణేశ్వర :** ఫిదా
ఉద్దేహాళ్ : **తాజ్ :** జయ జానకి నాయక

యువత సేవాభావాన్ని అలవర్చుకోవాలి


కంప్యూటర్‌ను అందచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జనార్థన్

రాయదుర్గంరూరల్ : యువత సేవా భావాన్ని అలవరుచుకోవాలని డిప్యూటీ డీఈవో ఉమామహేశ్వరయ్య పేర్కొన్నారు. సోమవారం బీఎన్ హళ్లి ప్రభుత్వ పాఠశాలకు చెర్లోపల్లి గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జనార్థన్ లివింగ్ హార్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కంప్యూటర్, ప్రొజెక్టర్‌ను అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ డీఈవో హాజరయ్యారు. రూ.30 వేలు విలువ చేసే కంప్యూటర్, ప్రొజెక్టర్‌లను పాఠశాలకు అందించడంపై అతనిని అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం మల్లికార్జున, ఉపాధ్యాయులు మల్లికార్జున, అబ్దుల్‌బారి, తిప్పేస్వామి, శ్రీదేవి, వాణిశ్రీ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

బొమ్మనహాళ్ : మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ఉపాధి హామీ పనులను ఎంపీడీవో గంగన్న, ఏపీవో దేవరాజ్ పరిశీలించారు. ఫారమ్‌పాండ్‌లు, నీటి సంరక్షణ కట్టడాలు, పంట కుంటలు, మినీ పెర్క్యులేషన్ ట్యాంకులు, తదితర నిర్మాణాలను పరిశీలించారు. ఉప్పరహాళ్ క్రాస్ నుంచి శ్రీధరఘట్ట వరకు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో ఈసీ మునెప్ప, టెక్నికల్ అసిస్టెంట్లు సోమనగౌడ్, సర్పంచ్‌లు నాగరాజు, గోవిందరెడ్డి, సుభాన్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోండి

బొమ్మనహాళ్ : ప్రస్తుతం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న ప్రత్యామ్నాయ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కే మల్లికార్జున కోరారు. సోమవారం స్థానిక వ్యవసాయ కార్యాలయం వద్ద విత్తన పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు మల్లికార్జున, ఏవో అహ్మద్ బాషా, టీడీపీ నాయకులు మోహన్, ధనుంజయ, నాగరాజు, రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. సోమవారం నేమకల్లుకు చెందిన రైతులకు విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. మంగళవారం లింగదహాళ్, కొళగానహళ్లి రైతులకు అందజేస్తామన్నారు.

గుమ్మఘట్టలో : మండల కేంద్రంలో సోమవారం ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీ సజావుగా సాగింది. 54 మంది రైతులకు 8.4 క్వింటాళ్ల అలసందలు, 165 మందికి 25.45 క్వింటాళ్ల పెసలు, 89 మందికి 83.35 క్వింటాళ్ల ఉలవలు పంపిణీ చేసినట్లు వ్యవసాయాధికారి కృష్ణభగవాన్ తెలిపారు.


విత్తనాలను పంపిణీ చేస్తున్న కన్వీనర్

ఉప ఎన్నికలో టీడీపీ గెలుపుతో సంబరాలు

రాయదుర్గంటౌన్ : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంపై స్థానిక టీడీపీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా సోమవారం మంత్రి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. నంద్యాలలో చేసిన అభివృద్ధే అభ్యర్థి గెలవడానికి దోహదపడిందన్నారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చారన్నారు. ముందుగా వినాయక సర్కిల్‌లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లపూల వెంకటేశులు, మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, రాళ్ల తిమ్మారెడ్డి, వెంకటస్వామి నాయుడు, ప్రవీణ్, కోదండ పాల్గొన్నారు.

బొమ్మనహాళ్‌లో : నంద్యాల ఉప ఎన్నికలో శాంతి, అభివృద్ధి మంత్రమే జయించిందని మండల కన్వీనర్ బలరామిరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షుడు మల్లికార్జునలు అన్నారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ భారీ విజయం పట్ల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉప ఎన్నికలే కాకుండా రాష్ట్రంలో చంద్రబాబు చేపడుతున్న పథకాలు, అభివృద్ధి పనులు, నీటి సరఫరా వీటన్నింటిపై ప్రజలు అభిమానంతో ఓటేశారని అన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున, మోహన్, కెంచప్ప, బాబు, గోవిందరెడ్డి, రామన్న, మోహన్‌బాబు, హనుమంతప్ప, రుద్రగౌడ్, హనుమంతు, నాగరాజు, మురళి, గోపి, దుర్గాప్రసాద్, నవీన్ పాల్గొన్నారు.


రాయదుర్గంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కణేకల్లులో : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి గెలుపొందడంపై స్థానిక నాయకులు సంబరాలు చేశారు. ఆర్టీసీ బస్టాండు వద్ద మండల కన్వీనర్ లాలెప్ప, ఉప సర్పంచ్ ఆనంద్, నాయకులు రాఘవేంద్ర గుప్తా, చంద్రశేఖర్ గుప్తా, ఆనందరెడ్డి, ఈరప్ప, హనుమంతప్ప, బషీర్, రజాక్, కరెణ్ణ, మహమ్మద్, కార్యకర్తలు టపాసులు పేల్చి స్వీట్లు పంచారు. అలాగే ఎంపీపీ స్వగృహం వద్ద ఎంపీపీ షేక్ ఫాతిమాబీ, ఎంపీటీసీ సభ్యుడు షేక్ ఫక్రుద్దీన్ హర్షం వ్యక్తం చేశారు.

డీ హీరేహాళ్‌లో : నంద్యాలలో జరిగిన ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంపై మండల నాయకులు సంబరాలు చేసుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో టీడీపీ మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, కాదలూరు మోహన్‌రెడ్డి, కాంట్రాక్టర్ రాళ్ల తిమ్మారెడ్డి, , జిల్లా కార్యవర్గ సభ్యులు నాగళ్లిరాజు, మండల ఉపాధ్యక్షులు గంగాధర, కల్యం తిప్పేస్వామి, యువజన నాయకులు మొండి మల్లికార్జున, అంగడి రాజశేఖర్, భీమలింగ, మాకాని వెంకటేశులు, ఫోటో శ్రీనివాసులు, గోవిందరెడ్డి, దేవా, గొడిశెలపల్లి బ్రహ్మాయ్య, తదితర టీడీపీ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా జరుపుకోండి

రాయదుర్గంరూరల్ : నిమజ్జన కార్యక్రమంలో ఎలాంటి ఘర్షణలు చోటు చేసుకోకుండా శాంతియుతంగా జరుపుకోవాలని కళ్యాణదుర్గం డీఎస్పీ వెంకటరమణ సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో సీఐ చలపతిరావు ఆధ్వర్యంలో వినాయక భక్త మండలి సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విగ్రహాలు సూర్యుడు అస్తమించేలోగా నిమజ్జనం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో రాత్రివేళ జరుపకూడదన్నారు. నీరున్న చోట నిమజ్జనాన్ని చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, మున్సిపల్ కమీషనర్ మోతీ కృష్ణ, ట్రాన్స్‌కో ఏఈ నారాయణస్వామి, ఎస్ఐ మహానంది, ఫైర్ స్టేషన్ అధికారి ఖాద్రి, ఆర్‌అండ్‌బీ జేఈఈ, సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీఎస్పీ వెంకటరమణ

విద్యార్థికి తీవ్ర గాయాలు

కణేకల్లు : కణేకల్లు క్రాసింగ్‌లో ఉన్న గురుకుల పాఠశాలలో పదో తరగతి చదువుతున్న భరత్ కుమార్ అనే విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పాఠశాల రెండంతస్తుల నుంచి కిందకు పడ్డాడని పలువురు అనుమానం వ్యక్తం చేస్తుండగా పాఠశాల సిబ్బంది భరత్‌కుమార్ కింద నుంచి పైపుపట్టుకుని ఎక్కుతూ కిందపడ్డాడని పేర్కొంటున్నారు. విద్యార్థి పుట్టపర్తి నియోజకవర్గం నల్లమాడ మండలం కురుమాల గ్రామానికి చెందినవాడు. పాఠశాల ఆవరణంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసుకున్న విగ్రహాన్ని ఆదివారం నిమజ్జనం కోసం తీసుకెళ్లగా భరత్ కుమార్ కూడా వారి వెంట వెళ్లినట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. రాత్రి విద్యార్థులకు వార్డెన్‌గా ఉండే ఉపాధ్యాయుడు భరత్‌కుమార్ ప్రత్యేక తరగతులకు గైర్హాజరైనట్లు పేర్కొన్నాడు. ఉదయం 5 గంటల సమయంలో హాస్టల్ దిగువ భాగంలో భరత్ కుమార్ తీవ్ర గాయాలతో పడి ఉన్న విషయాన్ని అక్కడి వంటమనుషులు కనుగొని సిబ్బందికి తెలియజేయగా వారు వెంటనే స్థానిక ఆర్డీటీలో ప్రథమ చికిత్స చేయించి అనంతపురానికి తరలించారు. సంఘటనపై పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసన్నకుమారి మాట్లాడుతూ భరత్‌కుమార్ కింద నుంచి పైపు ద్వారా పైకి ఎక్కాలని ప్రయత్నించి కిందకు పడినట్లు తెలిసిందన్నారు. సోమవారం ఉదయం 5 గంటలకు జరిగి ఉండవచ్చుననే అనుమానాన్ని వ్యక్తం చేశారు. అనంతపురంలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న భరత్ ముఖానికి, నడుముకు, చేతులకు గాయాలైనట్లు తెలిసింది. సంఘటనా స్థలాన్ని తహసీల్దార్ శ్రీవాణి, ఎస్ఐ యువరాజు పరిశీలించారు.


ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భరత్‌కుమార్

వినాయక మండపాల వద్ద అన్నదానం

రాయదుర్గం టౌన్ : వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వినాయక సర్కిల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం జ్యోతి, వైస్ చైర్మన్ నల్లపూల వెంకటేశులు, కౌన్సిలర్లు క్రిష్ణవేణి, గుర్రమ్మ, ముచ్చుగి నాగరాజు వినాయకుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. దాదాపు ఐదువేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ మహానంది, నిర్వాహకులు పాల్గొన్నారు. చంద్రబాబునాయుడు కాలనీలో వరసిద్ధి వినాయక సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. 2వేల మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.


భక్తులకు అన్నదానం చేస్తున్న చైర్‌పర్సన్ జ్యోతి

పూజలందుకుంటున్న విఘ్నేశ్వరుడు


స్వామివారికి పూజలు చేస్తున్న భక్తులు

బొమ్మనహాళ్ : వినాయక చవితి సందర్భంగా నాల్గవ రోజున వివిధ గ్రామాల్లో విఘ్న వినాయకుడు పూజలందుకుంటున్నాడు. గ్రామ కూడళ్లలో అలంకరించిన వేదికలలో వినాయకులకు గణేశ మిత్ర మండలి సభ్యులు, భక్తులు విశేష పూజలు చేశారు. ఉంతకల్లులో గౌరీదేవి ఆలయం వద్ద భక్తులు విఘ్నవినాయకుడికి పూజలు నిర్వహిస్తున్నారు. మంగళవారం నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

రేపు ముక్తాపురానికి మంత్రుల రాక

కనగానపల్లి: మండలంలోని ముక్తాపురం గ్రామానికి ఈ నెల 30న మంత్రులు రానున్నట్లు టీడీపీ మండల కన్వీనర్ జోగి అంజినప్ప పేర్కొన్నారు. స్థానిక పరిటాల భవన్‌లో సోమవారం కార్యకర్తలతో సమావేశమై అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఈనెల 30న ముక్తాపురం గ్రామానికి స్త్రీశిశు సంక్షేమశాఖ మంత్రి పరిటాల సునీత, ఇన్‌చార్జ్ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, గృహనిర్మాణశాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు బీకే పార్థసారథి రానున్నట్లు తెలిపారు. గ్రామంలోని ఆదర్శ కాలనీలో కమ్యూనిటీహాల్‌తో పాటు అంగన్‌వాడీ భవనాలను ప్రారంభిస్తారని తెలిపారు. అదేరోజు మాజీమంత్రి పరిటాల రవీంద్ర జయంతిలో పాల్గొంటారని వివరించారు. కార్యక్రమంలో నాయకులు ముకుందనాయుడు, బాలయ్య, ఆంజనేయులు, సోము పాల్గొన్నారు.

నంద్యాల గెలుపుపై టీడీపీ సంబరాలు





రాప్తాడు, అనంతపురం, కనగానపల్లి మండలాల్లో సంబరాలు చేసుకుంటున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు

రాప్తాడు: కర్నూలు జిల్లా నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించడంతో సోమవారం రాప్తాడు ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో టపాసులు పేల్చి మిఠాయిలు తినిపించుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోనే ప్రజలు టీడీపీకి ఓట్లు వేసి గెలిపించారన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ ఇంద్ర, సర్పంచ్‌లు శ్రీనివాసులు, గోపాల్, నాయకులు డీవీ రాజు, నాగేంద్రరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, కుమార్, శీనా, కిషోర్ పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్ : నంద్యాల ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొందిన సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కన్వీనర్ చల్లా యర్రిస్వామి ఆధ్వర్యంలో స్థానిక కళ్యాణదుర్గం బైపాస్‌రోడ్డు ప్రధాన రహదారిపై టపాసులు పేల్చి కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు వేణుగోపాల్, నాయకులు లక్ష్మీనారాయణ, ఓబుళనాయుడు, రామాంజనేయులు, గంగాధర్, మల్లికార్జున, నాగభూషణం, లింగమయ్య, ప్రకాశ్, దస్తగిరి శీన, హరి, లక్ష్మీనారాయణమ్మ, వెంకటేశ్, ఇమామూల్, వీరనారప్ప, లక్ష్మీనారాయణ, రమణ పాల్గొన్నారు. అదేవిధంగా ఆకుతోటపల్లిలో రాగే మురళి, వెంకటరాముడు, రామాంజి, ఆదినారాయణ, వై నారాయణ, వీరప్ప, పోలేరు పాల్గొన్నారు.

కనగానపల్లిలో: నంద్యాల నియోజకవర్గంలో టీడీపీ అభ్యర్థి విజయఢంకా మోగించడంపై కనగానపల్లిలో పార్టీ నాయకుల సంబరాలు మిన్నంటాయి. టీడీపీ నాయకులు ముకుందనాయుడు, మండల కన్వీనర్ జోగి అంజినప్ప ఆధ్వర్యంలో పెద్దఎత్తున సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు బాలయ్య, ఆంజనేయులు, ముకుంద, నారాయణ, ఆదెప్ప, మనోహర్‌నాయుడు, వినయ్, రాజాకృష్ణ, దామోదర్, సుబ్రహ్మణ్యం, శివలింగ, బాలకృష్ణ, శ్రీరామ్, చలపతి, యువరాజు, కుళ్లాయప్ప, తిరుపాలు, సోము, ఆది పాల్గొన్నారు.

రామగిరిలో: మండలంలో రామగిరి, పేరూరు, దుబ్బార్లపల్లి తదితర గ్రామాల్లో నంద్యాలలో టీడీపీ గెలుపుపై సోమవారం సంబరాలు జరుపుకున్నారు. మాజీ జడ్పీటీసీ సభ్యుడు రామ్మూర్తినాయుడు, మండల కన్వీనర్ సుబ్బరాయుడు, ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, సర్పంచ్ శ్రీనివాసులు, నాయకులు పేపర్ శీనా, గుర్రం శీనా, విశ్వనాథ్, పోతన్న, ఆంజనేయులు తదితరుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున టపాసులు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుని ఆనందాన్ని పంచుకున్నారు.

చెన్నేకొత్తపల్లిలో: నంద్యాల అసెంబ్లీ ఉప ఎన్నిల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంతో టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. చెన్నేకొత్తపల్లిలో సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు విజయం ప్రకటించగానే సంబరాల్లో మునిగి తేలారు. మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ దండు ఓబిలేశు, జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి, కన్వీనర్ రామకృష్ణారెడ్డి తదితరులు స్వీట్లు తినిపించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు చందమూరు విజయ్, లక్ష్మయ్య, రామాంజి, నాగరాజు, రాజు, శివారెడ్డి, ముత్యాలు, గోవిందు పాల్గొన్నారు.

‘బాల్య వివాహాలను నియంత్రించాలి’

రాప్తాడు: బాల్య వివాహాలను పూర్తిగా నియంత్రించాలని సీడీపీఓ శ్యామల తెలిపారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన తరువాత వివాహాలు చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తే తమకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ అన్నపూర్ణ, డిప్యూటీ తహసీల్దార్ ఈశ్వరమ్మ, సీఎస్‌డీటీ శారద, రెవెన్యూ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: బాల్య వివాహాలపై ఈ నెల 30న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఉదయం 10:30 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. అనంతపురం రూరల్ మండలం పరిధిలోని అన్నిశాఖ అధికారులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు హాజరుకావాలన్నారు.

రాప్తాడులో: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో పలు వినతులు వచ్చినట్లు తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. ఇన్‌పుట్ సబ్సిడీ, ఎన్టీఆర్ గృహాలు, ఇంటి పట్టాలు, భూ సమస్యలు కోసం అర్జీలు అందించారన్నారు. అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి గురుమూర్తి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఈఓఆర్డీ సుమలత, ఏపీఎం గోపాల్, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

అనంతపురం సప్తగిరిసర్కిల్: స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసంలో 10 ఫిర్యాదులు వచ్చినట్లు తహసీల్దార్ అన్వర్ హుస్సేన్ తెలిపారు. ఇంటి స్థలాలు, రేషన్‌కార్డులు తదితర సమస్యలపై వినతులు వచ్చాయన్నారు.

ట్రైసైకిళ్ల పంపిణీ

రామగిరి: మండలంలో వికలాంగుల కోసం ప్రభుత్వం అందించిన ట్రైసైకిళ్లను సోమవారం పంపిణీ చేశారు. ఎంపీపీ బడగొర్ల ఆంజనేయులు, ఎంపీడీఓ పూలనరసింహులు, మండల ఉపాధ్యక్షుడు పరంధామయాదవ్ తదితరుల ఆధ్వర్యంలో పంపిణీ చేపట్టారు. 8 మంది వికలాంగులకు ఆరు ట్రైసైకిళ్ళు, రెండు వీల్‌చైర్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం వికలాంగుల కోసం రూ.1500 పింఛన్లు ఇవ్వడమే కాక వారికి ఉపయోగకరంగా పరికరాలు అందిస్తోందని ఎంపీపీ పేర్కొన్నారు. కార్యక్రమంలో స్వర్ణగిరి వికలాంగుల సొసైటీ సీఈఓ తులసీ, మండలపరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ టీడీపీ నాయకుడు మృతి

రాప్తాడు: మండలంలోని గాండ్లపర్తి గ్రామానికి చెందిన టీడీపీ ఎంపీటీసీ కుళ్లాయమ్మ భర్త పుల్లన్న(28) చికిత్స పొందుతూ మరణించాడు. స్థానికులు తెలిపిన వివరాలు మేరకు గాండ్లపర్తికి చెందిన పుల్లన్న 20 రోజులల క్రితం ద్విచక్ర వాహనంలో వెళ్తూ కొత్తపల్లి సమీపంలో రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స నిమిత్తం అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం బెంగళూరుకు తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సోమవారం తహసీల్దార్ నాగభూషణం, మండల టీడీపీ నాయకులు గాండ్లపర్తి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ఎంపీపీ దగ్గుపాటి ప్రసాద్ రూ.20 వేలు, టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి రూ.5వేలు, మరూరు గోపాల్ రూ.5వేలు ఆర్థికసాయం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణస్వామి, దగ్గుపాటి రాజు, ప్రతాప్, చెన్నయ్య పాల్గొన్నారు.

ఘనంగా నిమజ్జనోత్సవం

రామగిరి:మండలంలోని పేరూరు గ్రామంలో సోమవారం వినాయకుడు, గౌరమ్మ నిమజ్జన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. సాయంత్రం 5 గంటల నుంచి ఊరేగింపు చేపట్టి పేరూరు డ్యాంలో నిమజ్జనం చేశారు. వినాయక ఉత్సవ విగ్రహాలన్నీ నిమజ్జనం చేశారు. టపాసులు కాలుస్తూ ఆనందంతో కేరింతలు కొట్టారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

రాప్తాడు: ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తహసీల్దార్ నాగభూషణం తెలిపారు. సోమవారం బుక్కచెర్ల గ్రామ సమీపాన రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మొక్కలు తక్కువగా ఉండటం వలనే సకాలంలో వర్షాలు రావడంలేదని, పర్యావరణాన్ని పరిరక్షించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ నారాయణస్వామి, నాయకులు ప్రతాప్, గోపాల్, డీవీ రాజు, చెన్నయ్య, ఆర్‌ఐ కుళ్లాయప్ప, వీఆర్‌ఓ గోవిందునాయక్ పాల్గొన్నారు.

రైతు సమస్యలపై సీపీఎం జీపుజాత

కనగానపల్లి/చెన్నేకొత్తపల్లి: కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ పాలనలో రైతులకు ఏ మాత్రం న్యాయం జరగలేదని సీపీఎం నాయకులు విమర్శించారు. రైతు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీపీఎం డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, నాయకుడు కదిరప్పల ఆధ్వర్యంలో సోమవారం జీపుజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండల కేంద్రాల్లో వారు మాట్లాడుతూ రైతు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయని, వారి సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. రైతు సమస్యలపై ఈనెల 30న తహసీల్దార్ కార్యాలయాల వద్ద తలపెట్టే రైతుధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కదిరప్ప, పోతలయ్య, ముత్యాలు, లింగన్న పాల్గొన్నారు.

రామగిరిలో: సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన జీపుజాత సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరుకుని తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. రైతు, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జీపుజాత నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఎం రాప్తాడు డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు కదిరప్ప, రామయ్య, పోతలయ్య పాల్గొన్నారు.

కొండప్రాంతంలో రాళ్లు కొట్టడాన్ని అడ్డుకోండి

చెన్నేకొత్తపల్లి: కొండప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా పునాదిరాళ్లు కొడుతున్నారని, వెంటనే నిలిపివేయించాలని మండలంలోని గంగినేపల్లి, యర్రోనిపల్లికి చెందిన పలువురు, తహసీల్దార్ నాగరాజుకు సోమవారం విన్నవించారు. తమ రెండు గ్రామాల పరిధిలోని కొండల్లో రాళ్లను కొట్టి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని, పలువురు విద్యార్థులు ఆ పనులకు వెళ్లి ప్రమాదవశాత్తు ప్రాణాలు పోగొట్టుకున్న సంఘటనలు ఉన్నాయని నాగరాజు, సూర్యభాన్, రమేష్, గంగన్న, కేశప్ప, బయపురెడ్డితహసీల్దార్‌కు తెలిపారు. ఆయన స్పందిస్తూ పరిశీలించి..అనుమతులు లేకపోతే తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

బదిలీ ఉపాధ్యాయులకు ఘన సన్మానం




రామగిరి, రాప్తాడులో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

రామగిరి: మండలంలోని గంతిమర్రి ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులను సోమవారం పాఠశాలలో సన్మానించారు. ఉపాధ్యాయ బృందం చేపట్టిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బలరాముడు,భాస్కర్‌రావు, అంజినమ్మలను ఘనంగా సన్మానించారు. బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయుల సేవలను వక్తలు కొనియాడారు. విద్యాభివృద్ధికి, హాజరుశాతం పెంపునకు వీరు ఎంతో కృషి చేశారన్నారు. పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం, విద్యార్థుల సంఖ్యను పెంచడానికి వీరు ఎంతో కృషి చేశారన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం గోవిందరాజులు, ఉపాధ్యాయులు రాజశేఖర్, గోపాల్‌రెడ్డి, చంద్రమౌళిరెడ్డి, నాగరత్నమ్మ, అంజలి, మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి, ఎస్ఎంసీ చైర్‌పర్సన్ రాధమ్మ, వెంకప్ప, సుదర్శన్, శంకరయ్య, రాజన్న, రమాదేవి తదతరులు పాల్గొన్నారు.

రాప్తాడులో: మండలంలోని మరూరు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన ఉపాధ్యాయినులను ఘనంగా సన్మానించారు. సోమవారం ఆ పాఠశాలలో ఉపాధ్యాయినులు నీరజా, నాగమణి, లక్ష్మీదేవిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ మాట్లాడుతూ మెరుగైన విద్యనందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు లింగన్న, బాలముద్దన్న, విజయలక్ష్మీదేవి, హిమబిందు, దేవమనోహరి, చంద్రారెడ్డి, వెంకట్రాముడు పాల్గొన్నారు.

మీ కోసంకు పలు వినతులు

గార్లదిన్నె : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమానికి పలు సమస్యలపై 15 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ గోపాల్‌రెడ్డి తెలిపారు. వచ్చిన వాటిలో రేషన్ కార్డులు, భూమి వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుకు, పక్కాగృహాల కోసం వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ భాస్కర్‌రెడ్డి, వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి, ఎంఈఓ చంద్రానాయక్, సూపర్‌వైజర్ నాగేశ్వరీ పాల్గొన్నారు.

నార్పలలో : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మీకోసంలో 13 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ శ్రీధర్‌బాబు తెలిపారు. ఎన్టీఆర్ ఇళ్లు, పింఛన్ల కోసం అర్జీలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసులు, ఏఓ వెంకట్‌కుమార్, ఈఓ ఆర్డీ సాల్మన్, ఖాన్, ఆర్‌డబ్ల్యూఎస్ నాయక్ పాల్గొన్నారు.





విప్ క్యాంప్ కార్యాలయంలో మిఠాయిలు పంచుతున్న విప్, టపాసులు పేల్చుతున్న యామినీబాల, గార్లదిన్నె మండలం కల్లూరులో కేక్ కట్ చేస్తున్న నాయకులు

అభివృద్ధే టీడీపీని గెలిపించింది : విప్

శింగనమల: రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధిని చేసూ నంద్యాల ప్రజలు టీడీపీకి పట్టం కట్టారని ప్రభుత్వ విప్ బీ యామినీబాల పేర్కొన్నారు. సోమవారం నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి విజయంపై అనంతపురం క్యాంప్ కార్యాలయంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులతో విప్, ఎమ్మెల్సీ శమంతకమణి, సమన్వయకర్త బలపనూరు అశోక్ స్వీట్స్ పంచి విజయోత్సవాలు చేశారు. 2019లో జరిగే ఎన్నికల్లో కూడా విజయం టీడీపిదే అన్నారు. కార్యక్రమంలో డేగల కృష్ణమూర్తి, మసూల చంద్రమోహన్, రవీంద్రా రెడ్డి, అమర్‌నాథ్‌రెడ్డి, నాగేంద్ర, నాగభూషణ, విజయ్ కుమార్, ఈడిగ శ్రీనివాసులు, వెంకటేశ్, కుళ్లాయప్ప, చంద్రాయుడు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

గార్లదిన్నెలో : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ టీడీపీ అధికారంలోకి వస్తుందని తెలుగుయువత జిల్లా కార్యదర్శి సామాల మధు పేర్కొన్నారు. నంద్యాలలో జరిగిన ఉప ఎ న్నిక ఫలితాలు సోమవారం వెలువడ్డాయన్నారు. వైసీపీ అ భ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27466 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారన్నారు. కల్లూరు



శింగనమలలో ర్యాలీగా వస్తున్న టీడీపీ నాయకులు

గ్రామంలో మాజీ రాష్ట్రపతి నీలం సం జీవరెడ్డి విగ్రహం ముందు టీడీపీ నాయకులు కేక్ కట్‌చేసి, బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కా ర్యక్రమం లో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, ముం టిమడుగు గంగాధర్, వడ్లరాము, వెంకటేసు, కే రామాంజిచారీ, రమణచౌదరి, బాబాయ్య, రమేష్, సుధాకర్‌రెడ్డి, రుద్ర, ముణిశేఖర్, దొడ్డప్ప, బాల్‌రెడ్డి, సత్తి, శ్రీకాంత్, దూద్‌వలి, సుంకన్న, జిలాన్, మాప్పీరా, నల్లపరెడ్డి పాల్గొన్నారు.

నార్పలలో : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానందరెడ్డి గెలుపొందడంతో స్థానిక నాయకులు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. టీడీపీ నాయకులు మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లోనూ టీడీపీదే విజయమన్నారు. కార్యక్రమంలో ఆకుల ఆంజనేయులు, డొక్కా కిష్ట, ప్రతాప్, పిట్టురంగారెడ్డి, తిప్పన్న, పూజారి నరసింహులు, చిలమకూరి భాస్కర్, కాంట్రాక్టర్ ఆది, ఆకుల కిషోర్, జాఫర్‌వలి, రాజన్న, నడిమిదొడ్డి నారాయణస్వామి, రాయల్ అనిల్, సాలెహ, బలిజ రామక్రిష్ణ పాల్గొన్నారు.

శింగనమలలో : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి బ్రహ్మానంద రెడ్డి అత్యధిక మెజారిటీతో విజయం సాధించడంతో స్థానిక నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు జరుపుకున్నారు. సీ వెంకటేశ్, మసూల చంద్రమోహన్, ఫ కృద్దీన్, రాజుబాబు, నాని, ఎర్రిస్వామి, శంకర్, తిరుపతయ్య, పుల్లయ్య, రమేష్, పలువురు కార్యకర్తలు బాణసంచా పేలుస్తూ సంబరాలు చేసుకున్నారు. టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పరశురాం, నాగభూషణం హర్షం వ్యక్తం చేశారు.

యల్లనూరులో : నంద్యాలలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండలకేంద్రంలో ఆ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తంచేస్తూ టపాసులు పేల్చి స్వీట్లు పంచి పెట్టారు. కార్యక్రమం మండల కన్వీనర్ శివయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు జాఫర్, రామక్రిష్ణ, ఆంజనేయులు, దొడ్లో హనుమయ్య పాల్గొన్నారు.

పుట్లూరులో : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ విజయం సాధించడంపై స్థానిక నాయకులు సంబరాలు జరుపుకున్నాయి. బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. నంద్యాల ప్రజలు సరైన నిర్ణయం తీసుకున్నారని అన్నారు. కార్యక్రమంలో కన్వీనర్ బాలరంగయ్య, సుదర్శన్ నాయుడు, సోమశేఖర్‌నాయుడు, ఓబుళనాయుడు, కులశేఖర్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, చంద్ర, చెన్నారెడ్డి, లక్ష్మయ్య, జయుడు పాల్గొన్నారు.

వైసీపీ ఎన్నికుట్రలు చేసినా అభివృద్ధికే పట్టం కట్టారు

- టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు

నార్పల: సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధిని చూసి నంద్యాల ప్రజలు టీడీపీని గెలిపించారని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి 27,466 ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందారని, పార్టీ చేసిన అభివృద్ధిని చూసే ప్రజలు ఓట్లు వేశారన్నారు. ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ మోసపూరితంగా గెలవాలని చూసినా ఆయన పాచిక పారలేదన్నారు. వైసీపీ నాయకులు అసభ్య పదజాలం, రెచ్చగొట్టే మాటలు ఎక్కడా పనిచేయలేదన్నారు. కార్యక్రమంలో నాయకులు పిట్టు రంగారెడ్డి, జాఫర్‌వలి, రాజన్న, బండి చంద్రమోహన్, పప్పూరు అంకన్న నడిమిదొడ్డి నారాయణస్వామి, అంజిన్‌రెడ్డి, రాఘవనాయుడు, నెట్టెం వెంకటరాయుడు, గడ్డంనాగేపల్లి నాగార్జున, నరసాపురం రవి, తలారి కుళ్లాయప్ప పాల్గొన్నారు.

వంటగ్యాస్ లీకై రెండు గుడిసెల దగ్ధం



మంటలు ఆర్పుతున్న ప్రజలు

వెస్ట్ నరసాపురం(శింగనమల): మండలంలోని వెస్ట్‌నరసాపురం గ్రామంలో వంట గ్యాస్ లీక్ కావడంతో రెండు కొట్టాలు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన బాళ్లు లక్ష్మన్న, కొండయ్య దంపతులు కొట్టాల్లో నివాసముంటున్నారు. లక్ష్మమ్మ మధ్యాహ్నం భోజనం చేయడానికి గ్యాస్ స్టౌను ఆన్ చేయగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. పక్కనే ఉన్న మరో కొట్టంలోంచి కూడా మంటలు చెలరేగాయి. చుట్టుపక్కల వారు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను ఆర్పివేశారు. ఆరు క్వింటాళ్ల బియ్యంతో పాటు వస్తువులు, వ్యవసాయ సామగ్రి, బట్టలు, బీరువా పూర్తిగా కాలిపోవడంతో రూ.2.5 లక్షలు నష్టం వాటిల్లిందని బాధితులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి తమను ఆదుకోవాలని వారు కోరారు.

నిరుపేదలకు వరం చంద్రన్న బీమా

శింగనమల : ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదల కుటుంబంలో వెలుగులు నింపుతోందని ప్రభుత్వ విప్ యామినీబాల పేర్కొన్నారు. సోమవారం అనంతపురం క్యాంప్ కార్యాలయంలో శింగనమల మండలం నిదనవాడ గ్రామానికి చెందిన గుత్తిరెడ్డి హనుమంతరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.60 వేలు చెక్కు ఆమె అందజేశారు. కార్యక్రమంలో డేగల కృష్ణమూర్తి, చితంబరదొర, అమర్‌నాథ్‌రెడ్డి, సూర్యప్రతాప్‌రెడ్డి, మసూల చంద్రమోహన్, రవీంద్రరెడ్డి, డీలర్ నాగేంద్ర, సావిత్రమ్మ, బాదే ఆదినారాయణ, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

క్వాలిటీ కంట్రోల్ అధికారుల తనిఖీలు

గార్లదిన్నె: స్థానిక ఫర్టిలైజర్ షాపులో సోమవారం సాయంత్రం క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీలు చేశారు. ఏడీపీపీ విద్యావతి షాపులో పలు రికార్డులను పరిశీలించారు. రికార్డులు, పీసీలు సక్రమంగా లేవన్నారు. రైతులకు బిల్లులు అందించడంలేదన్నారు. మరోసారి ఇలా చేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ ఏఓ ప్రతాప్, ఏఓ శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

నాయనపల్లిక్రాస్ (శింగనమల)లో : మండలంలో ఫర్టిలైజర్ షాపుల్లో నందు నిర్వాహకులు తప్పకుండా ఎరువులు, మందుల ధర పట్టికలను ఏర్పాటు చేయాలని ఏఓ సత్యనారాయణ సూచించారు. సోమవారం నాయనపల్లి క్రాస్‌లోని ఫర్టిలైజర్ షాపును ఆయన తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ షాపుల్లో ధరల పట్టికలు ఉండాలని, ఎక్కడైనా అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

గుండెపోటుతో యువకుడి మృతి

శింగనమల: మండల కేంద్రంలో నివాసముంటున్న చిరంజీవి(33) అనే యువకుడు గుండెపోటుతో మృతిచెందాడు. ఇంత వయసొచ్చినా పెళ్లికాలేదని బాధపడుతుండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆదివారం గుండెపోటు రావడంతో గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లేలోగా మృతిచెందాడన్నారు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు మృతిచెందడంతో తల్లిదండ్రుల రోదన మిన్నంటింది.

వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

శింగనమల: స్థానిక శింగనమల చెరువులో మంగళవారం జరిగే నిమజ్జనం కార్యక్రమానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. అనంతపురం, నార్పల, బుక్కరాయసముద్రం, శింగనమలకు చెందిన వినాయక విగ్రహాలు శింగనమల చెరువులోని దుర్గాంజినేయ స్వామి వద్ద ఒక పాయింట్, చిన్న మరువ కొమ్మ వద్ద మరో పాయింట్‌లో నిమజ్జనం చేయనున్నారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో 200 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయంత్రం నాలుగు గంటల నుంచి జరిగే నిమజ్జనానికి చూడడానికి వచ్చే భక్తులకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. తాడిపత్రి బస్టాండ్ నుంచి వినాయక వాహనాల్లో ఉన్న వక్తులకే అనుమతుల ఇస్తున్నామన్నారు. అనంతపురం నుంచి శింగనమల వరకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

విద్యుత్ తీగలు తొలగింపు

బుక్కరాయసముద్రం: జిల్లాకేంద్రంలోని వినాయకులు శింగనమల చెరువులో నిమజ్జనం చేయడానికి వెళ్లే భారీ వాహనాలకు ఎలాంటి ఆటంకం కల్గకుండా ఇటుకలపల్లి సీఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్ఐ సుధాకర్ యాదవ్ ఏర్పాట్లు చేస్తున్నారు. రోడ్డుకు అడ్డంగా 17 ప్రదేశాల్లో విద్యుత్ తీగలు అడ్డువున్నాయి. ఏమైనా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని సోమవారం ట్రాన్స్‌కో డీఈ నారాయణనాయక్, ఏడీ అనంతయ్య, ఏఈ రఘులతో సీఐ, ఎస్ఐలు చర్చించారు. సాధారణంగా చిన్నలైన్లు ఉన్న విద్యుత్ వైర్లను సోమవారం తొలగించారు. నగరంలో భారీ వినాయకులు 32,35 అడుగుల వినాయకులు వస్తే 220 కేవీ సబ్‌స్టేషన్ వద్ద హైటెన్షన్ విద్యుత్ వైర్లు తగిలే అవకాశం ఉందని పోలీసులు గుర్తించారు. వాటిని తొలగించాలని ట్రాన్స్‌కో అధికారులను కోరారు. హైటెన్షన్ వైర్లను తొలగించడానికి వీలుకాదని, తొలగించాలంటే ఎన్నో సమస్యలు ఉత్పన్నం అవుతాయని తెలిపారు. ట్రాన్స్‌కో రాష్ట్ర అధికారుల నుంచి ఆదేశాలు వస్తే తొలగించే అవకాశాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామకృష్ణయ్య, ట్రాన్స్‌కో అధికారులు పాల్గొన్నారు.




చెరువులో నిమజ్జనం చేయనున్న ప్రాంతం, బుక్కరాయసముద్రంలో ట్రాన్స్‌కో అధికారితో మాట్లాడుతున్న పోలీసులు

'నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవ్'



వంటగదిని పరిశీలిస్తున్న మానిటరింగ్ అధికారి

గార్లదిన్నె: ఆదర్శపాఠశాలలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర అసిస్టెంట్ మానటరింగ్ అధికారి ఓబిలేసు హెచ్చరించారు. స్థానిక ఆదర్శపాఠశాలను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించారు. ఎంత మంది పిల్లలున్నారని, ప్రతి రోజూ ఎంతమంది హాజరవుతున్నారని, ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తున్నారని ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో ఎంతమంది విద్యార్థినులున్నారని, రాత్రి సమయంలో హాస్టల్‌లోనే ఉంటున్నారన్నారని ఆరా తీశారు. హాస్టల్‌కు వార్డెన్ లేడని, రాత్రి సమయంలో ఎవరూ ఉండడంలేదని ప్రిన్సిపాల్ సమాధానం ఇచ్చారు. అనంతరం వంటగదిని ఆయన పరిశీలించారు.

సమయపాలన పాటించండి : పాఠశాలలకు సమయపాటన పాటించాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ చంద్రానాయక్ సూచించారు. సోమవారం స్థానిక తలగాసిపల్లి ప్రాథమిక పాఠశాలను ఆయన సందర్శించారు. పాఠశాలలో రిజిస్టర్‌ను పరిశీలించారు. ఎంత మంది పిల్లలున్నారు, పాఠశాలలో ఏమైన సమస్యలున్నాయని ఉపాధ్యాయురాలును అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం పాతబడిపోడంతో వర్షం వస్తే కారుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. దీనిపై ఎంపీడీఓతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానన్నారు.

ట్రిపుల్ ఐటీకి విద్యార్థి ఎంపిక

పెద్దవడుగూరు : మండలకేంద్రంలోని శ్రీ సరస్వతి హైస్కూల్‌కు చెందిన చిరంజీవి అనే విద్యార్థి ట్రిపుల్‌ఐటీకి ఎంపికైనట్లు కరస్పాండెంట్ మారుతి ప్రసాద్ తెలిపారు. ఎస్సీ రిజర్వేషన్ కోటా కింద విద్యార్థి ఎంపికయ్యారన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.



తాడిపత్రి, పెద్దవడుగూరు, యాడికి, పెద్దపప్పూరులో సంబరాలు చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు

అభివృద్ధిని చూసే టీడీపీని గెలిపించారు

తాడిపత్రి : రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసే నంద్యాల ప్రజలు టీడీపీ అభ్యర్థిని గెలిపించారని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ జిలాన్‌బాషా, నాయకులు తెలిపారు. సోమవారం నంద్యాల ఉప ఎన్నిక విజయోత్సవ ర్యాలీని పట్టణంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ టీడీపీకి రాష్ట్రంలో ఎదురులేదు అనడానికి నంద్యాల ఉప ఎన్నిక అద్దం పడుతోందన్నారు. అందరి అంచనాలను తలకిందులు చేస్తూ ఓటర్లు భారీ మెజార్టీని కట్టబెట్టారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న అభివృద్ధికి ఈ విజయం మచ్చుతునక అన్నారు. టీడీపీని ఓడించేందుకు వైసీపీ ఎన్నో కుతంత్రాలను పన్నిందన్నారు. చంద్రబాబునాయుడును వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఇష్టానుసారం ఆరోపణలు చేసి రాజకీయలబ్ధిపొందే ప్రయత్నం చేశారన్నారు. జగన్ ప్రసంగాలు, అసంతృప్తిని తమ ఓటు ద్వారా తెలియచేశారన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ ఘనవిజయం సాధిస్తుందని వారు తెలిపారు. ర్యాలీలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు చింబిలి వెంకటరమణ, రాష్ట్రకార్యదర్శి అయూబ్, ఎస్వీ రవీంద్రారెడ్డి, డీవీ కుమార్, చింబిలి ప్రసాద్, రషీద్, ఖాదర్, షెక్షావలి, అధికార ప్రతినిధి షెక్షావలి పాల్గొన్నారు.

నాయకుల సంబరాలు : విజయోత్సవ ర్యాలీని పురస్కరించుకొని మున్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్త కూరగాయల మార్కెట్ వద్దనున్న ఎన్టీ రామారావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేశారు. అనంతరం కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్నారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. ఒకవైపు భారీగా వర్షం కురుస్తున్నా విజయోత్సవ ర్యాలీలో పెద్దఎత్తున నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరులో : నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డి అఖండ విజయం సాధించడంతో టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచుకున్నారు. మాజీ నార్త్‌కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ సూర్యప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధిని చూసే భూమా బ్రహ్మానందరెడ్డికి నంద్యాల ఓటర్లు పట్టం కట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఓటర్లను భయభ్రాంతులకు గురిచేసి నగదు ఆశచూపినా టీడీపీవైపే మొగ్గుచూపారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు లక్ష్మీనారాయణ, తాగునీటి సంఘం డైరెక్టర్ వీరారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, అవినాష్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

యాడికిలో : మండలకేంద్రంలో, రాయలచెరువు గ్రామంలో సోమవారం వెలువడిన నంద్యాల ఉప ఎన్నిక ఫలితాల్లో టీడీపీ అభ్యర్థి అధిక మెజార్టీతో గెలుపొందడంపై ఆ పార్టీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. వారు బాణసంచాను పేల్చి డప్పుల మోతతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పరస్పరం మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ అనిల్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ, టౌన్‌ప్రెసిడెంట్ నీలకంఠ, రాజశేఖర్‌నాయుడు, రుద్రమనాయుడు, నాగమునిరెడ్డి, నారాయణస్వామి, చలపతి పాల్గొన్నారు.

పెద్దపప్పూరులో : నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ ఘనవిజయం సాధించడంతో మండలంలో తెలుగుయువత జిల్లా అధికార ప్రతినిధి లోకనాథరెడ్డి ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి స్వీట్లు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షుడు షెక్షావలి, మాజీ కన్వీనర్ చితంబరి, టీడీపీ నాయకులు సుబ్రమణ్యం, వెంకటనారాయణరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, కురుబ శ్రీనివాసులు పాల్గొన్నారు.

మీకోసంకు పలు వినతులు



తహసీల్దార్‌కు సమస్యలు వివరిస్తున్న ప్రజలు

యాడికి : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో పలువురు తమ సమస్యలపై తహసీల్దార్ బ్రహ్మయ్యకు వినతిపత్రాలు అందచేశారు. భూసమస్యలపై, రేషన్‌కార్డు, ఎన్టీఆర్ గృహాల కోసం పలు వినతులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. వచ్చిన వాటిని పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఎంఈఓ కాశప్ప, వెలుగు ఏపీయం హేమలత, ఐసీడీయస్ సూపర్‌వైజర్ పార్వతమ్మ పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారం

యాడికి : మండలకేంద్రంలోని చెన్నకేశవస్వామి కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సోమవారం ఎంపీపీ రంగయ్య, ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ స్పందించి సమస్యను పరిష్కరించారు. రూ.2లక్షలు వెచ్చించి పైపులైను ఏర్పాటుచేసేలా కృషి చేశారు. త్వరగా తాగునీటి పైపులైను పనులు పూర్తిచేయించాలని ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ ప్రవీణ్‌కుమార్, పంచాయతీ ఈఓ నరసింహారెడ్డిలకు సూచించారు.



తాగునీటి సమస్యపై అధికారులకు సూచనలిస్తున్న ఎంపీపీ

చేనేత కార్మికుల ఆందోళన

తాడిపత్రిరూరల్ : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం చేనేత కార్మికులు ఆందోళన చేశారు. వారు మాట్లాడుతూ ముడిసరుకు రాయితీకి అర్హులు కాదంటూ తమ పేర్లను తొలగించారన్నారు. ఇందుకు సంబంధించి పట్టుపరిశ్రమశాఖ కార్యాలయానికి వెళ్లి అడగ్గా స్థానిక తహసీల్దార్ సర్వే చేసి అర్హులా కాదా అని నివేదిక పంపిన తర్వాత వాటిని పరిశీలిస్తామన్నారు. అనంతరం తహసీల్దార్ యల్లమ్మతో ఈ విషయంపై మాట్లాడగా మాకు చాలా పనులున్నాయని, కొంత సమయం పడుతుందని తెలిపిందన్నారు. ఏళ్ల తరబడి మగ్గం నేస్తూ జీవనం సాగిస్తున్న తమను అనర్హులుగా తీసివేయడమేమిటని ప్రశ్నించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వీటిపై ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే సాయం చేయాలని వారు కోరారు.



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న చేనేత కార్మికులు

వాతావరణ బీమాను రైతులకు అందచేయాలి

పెద్దవడుగూరు : రైతులు సాగుచేసిన పంటలు నష్టపోవడంతో ప్రభుత్వం వాతావరణ బీమాను ప్రకటించినా వారి ఖాతాల్లో తక్కువ మొత్తంలో సొమ్ము జమకావడంతో రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. డివిజన్ కార్యదర్శి ఈరేష్, సహాయ కార్యదర్శి దస్తగిరి మాట్లాడుతూ ప్రభుత్వం హెక్టారుకు రూ.4,677 ప్రకటిస్తే రైతుల ఖాతాల్లో అంత డబ్బు పడలేదన్నారు. రైతులు పండించిన పంటలను నిల్వచేసేందుకు గోదాములు ఏర్పాటుచేయాలన్నారు. అలాగే గిట్టుబాటు ధరలు కల్పించాలన్నారు. ఉపాధి కూలీలకు 300 పనిదినాలతో పాటు రోజుకు రూ.200 కూలి పడేటట్లు చూడాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసీల్దార్ సౌజన్యలక్ష్మికి అందచేశారు. కార్యక్రమంలో సీఐటీయు డివిజన్ కార్యదర్శి జగన్మోహన్, మద్దిలేటి, చెన్నమయ్య, చంద్రశేఖర్, చిన్నారెడ్డి, నందగోపాల్, సత్యనారాయణ పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న రైతుసంఘం నాయకులు

లోకల్ గైడ్

localguide



తాడిపత్రి మార్కెట్‌లో కూరగాయల ధరలు

పచ్చి మిరపకాయలు-రూ.30, టమోట-30, ఉల్లిగడ్డలు-40, ఉర్లగడ్డలు-15, అంకుర వంకాయలు- 30, ముల్లంకాయలు: 40, చిక్కుడుకాయలు-30, మొటిక్కాయలు- 24, బెండకాయలు-24, బీరకాయలు-20, కాకరకాయలు-24, క్యారెట్-40, క్యాబేజీ-20, క్యాలీఫ్లవర్-35, బీట్ రూట్- 25, దోసకాయలు:20, ముల్లంగి : 20, బీన్సు - రూ.50.

తాడిపత్రి సినిమాలు

బీహెచ్ మహల్ : ఆనందో బ్రహ్మ (సెల్ ఫోన్ :08558222772), లక్ష్మీనారాయణ : జయ జానకీ నాయక (సెల్‌ఫోన్: 9848957005), విజయలక్ష్మి: వీఐపీ2 (సెల్‌ఫోన్: 08558-223078), వరలక్ష్మి: నేనే రాజు నేనే మంత్రి (సెల్‌ఫోన్:08558-223078), జయలక్ష్మి: ఫిదా (సెల్‌ఫోన్: 08558- 223078), సాయితేజ: అర్జున్‌రెడ్డి (సెల్‌ఫోన్: 08558 -221100), దాదా: వివేకం

యాడికి: లక్ష్మీప్రియ: నక్షత్రం (సెల్‌ఫోన్: 90592 90284)

మాంసం ధరలు

చికెన్ (కేజీ) : రూ.150, స్కిన్‌లెస్ చికెన్ : 170, మటన్ : 440, చేప: 120, గుడ్లు (100) : రూ.410

గ్యాస్ సమాచారం

అందుబాటులో ఉన్న సిలిండర్లు
ఇండియన్ : 345 హెచ్‌పీ గ్యాస్ : 330

ఎమ్మెల్యే డైరీ

తాడిపత్రి : ఎమ్మెల్యే జేసీ ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రజలకు అందుబాటులో ఉంటారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సీఐ

పెద్దవడుగూరు : స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో ద్విచక్రవాహనదారులకు సీఐ నరేంద్రరెడ్డి, ఎస్ఐ రమణారెడ్డి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్‌ను తప్పకుండా ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదన్నారు. ప్రతి వాహనానికి రికార్డులు, ఇన్సురెన్స్, డ్రైవింగ్ లైసెన్సులు కలిగిఉండాలన్నారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాతో పాటు శిక్ష పడే అవకాశముంటుందన్నారు.

పట్టణంలో మోస్తరు వర్షం



పట్టణంలో కురుస్తున్న వర్షం

తాడిపత్రి : పట్టణంలో సోమవారం సాయంత్రం మోస్తరు వర్షం కురిసింది. దాదాపు గంట పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పలుచోట్ల రోడ్లు వర్షపునీటితో నిండాయి. వర్షం కారణంగా పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

పేద మహిళకు కుట్టుమిషన్ పంపిణీ

తాడిపత్రిటౌన్ : పట్టణంలోని రోటరీక్లబ్ సభ్యులు కార్యాలయంలో సోమవారం పేద మహిళకు కుట్టుమిషన్‌ను ఉచితంగా అందచేశారు. టైలర్స్‌కాలనీకి చెందిన ఖాజాబీకి పెద్దమద్దిలేటయ్య కుట్టుమిషన్‌ను ఇచ్చారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు ఇస్మాయిల్, సభ్యులు బాలసుబ్రమణ్యం, శంకరయ్య, రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 3వ వారం నుంచి పప్పుశనగ పంపిణీ

తాడిపత్రిరూరల్ : రానున్న వర్షాలను బట్టి సెప్టెంబర్ 3వ వారం నుంచి రైతులకు విత్తన పప్పుశనగను పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నట్లు ఇన్‌చార్జ్ ఏడీఏ రవీంద్ర తెలిపారు. ఎన్నడూలేనివిధంగా ఈసారి ముందస్తుగా పప్పుశనగ విత్తనం పంపిణీనికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రత్యామ్నాయ పంటల్లో భాగంగా ఇప్పటివరకు 348 మంది రైతులకు 30.84క్వింటాళ్ల పచ్చజొన్నలను పంపిణీ చేశామన్నారు. మంగళవారం చుక్కలూరు, ఇగుడూరు, బ్రాహ్మణపల్లి, గంగాదేవిపల్లి, తాడిపత్రి, చల్లవారిపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని రైతులు విత్తనాలను తీసుకోవాలని ఆయన తెలిపారు.



రెడ్డివారిపాలెం, క్రిష్ణాపురం, 3వ రోడ్డు, జయనగర్‌కాలనీ, వడ్లపాలెం, నంద్యాలరోడ్డు, యల్లనూరు రోడ్డులో కొలువు దీరిన బొజ్జగణపయ్యలు

భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలకు పూజలు

తాడిపత్రిటౌన్/తాడిపత్రి : వినాయకచవితి సందర్భంగా పట్టణంలో ఏర్పాటుచేసిన విగ్రహాలకు సోమవారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. వినాయక ప్రతిమలను తిలకించడానికి ప్రజలు తరలివచ్చారు. శ్రీనివాసపురం, అంభాభవానీ వీధి, కేవీ రెడ్డి నగర్, యల్లనూరు, పుట్లూరు రోడ్డు, వడ్లపాలెం, క్రిష్ణాపురం 3వ రోడ్డు, విజయనగర్‌కాలనీ, ప్రశాంతి నగర్, రెడ్డివారిపాలెం తదితరచోట్ల భక్తులు పూజలు చేశారు. నంద్యాల రోడ్డులో ఉచిత నాటక ప్రదర్శన నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు చేశారు.

నిమజ్జనానికి భారీ బందోబస్తు : పట్టణంలో మంగళవారం జరగనున్న వినాయక నిమజ్జనానికి భారీ బందోబస్తును ఏర్పాటుచేశామని పట్టణ ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. వారిలో నలుగురు డీయస్పీలు, 8మంది సీఐలు, 15మంది ఎస్ఐలు, 40మంది హెడ్‌కానిస్టేబుళ్లు, 158మంది పోలీస్‌కానిస్టేబుళ్లు, 24మంది స్పెషల్‌పార్టీ పోలీసులు, 30మంది హోంగార్డులు, 50మంది సెక్యూరిటీ సిబ్బంది ఉన్నారన్నారు. భారీ బందోబస్తు మధ్య వినాయక నిమజ్జనం జరగనుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు.



పూజలందుకుంటున్న కేవీరెడ్డి నగర్‌లోని వినాయకుడు, యాడికిలో నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు

వినాయక నిమజ్జనంపై అవగాహన

తాడిపత్రిరూరల్ : స్థానిక రెవెన్యూ భవనంలో సోమవారం కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణ, రూరల్ అధికారులతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఫైర్, ఎక్సైజ్, విద్యుత్ శాఖల అధికారులు హాజరయ్యారు. బుధవారం నిర్వహించే వినాయక నిమజ్జనానికి సంబంధిత అధికారులు నిర్వాహకులతో చర్చించారు. ప్రతిష్టించిన వినాయక విగ్రహాల వద్ద ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు చేయరాదన్నారు. ఏవైనా సంఘటనలు, ప్రమాదాలు సంభవించిన వెంటనే తక్షణం అధికారులకు సమాచారం ఇవ్వవలన్నారు. నిర్వాహకులు విద్యుత్ వైర్లను దృష్టిలో ఉంచుకొని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నిమజ్జనం జరిగే సందర్భంలో మద్యం సేవించి అల్లర్లు చేయకుండా చూసుకోవాలన్నారు. సోమవారం రాత్రి 10 నుంచి మంగళవారం రాత్రి 10గంటల వరకు మద్యం షాపులను సీజ్‌చేశామని అధికారులు తెలిపారు. గ్రామాల్లో వీఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, వీఏఓలు వారివారి గ్రామాల్లో నిమజ్జనం సందర్భంగా ఎటువంటి సంఘటనలు, ప్రమాదాల గురించి వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు.

యాడికిలో : మండలంలోని రాయలచెరువు, తూట్రాళ్లపల్లి, పెద్దపేట గ్రామాల్లో సోమవారం వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి వినాయక విగ్రహాల వద్ద నిర్వాహకులు ప్రత్యేకపూజలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం విగ్రహాలను డప్పువాయిద్యాల నడుమ, యువకుల కేరింతలతో గ్రామవీధుల్లో ఊరేగింపుగా తీసుకెళ్లి సమీప నీటికుంటల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఏడు రకాల విత్తనాలే ఇస్తున్నారు

పుట్లూరు : ప్రభుత్వం రైతులకు నవధాన్యాలు ఇస్తామని చెప్పి ఏడు రకాలు మాత్రమే ఇస్తోందని సీపీఐ నాయకులు ఆరోపించారు. ప్రజలను రైతులకు ఉచితంగా అలసందలు, జొన్నలు పంపిణీ చేస్తున్నారన్నారు. కానీ వీటిని పంపిణీ చేసిన రైతులకు రబీలో పప్పుశనగ ఇవ్వరని చెబుతున్నారన్నారు. రైతులను దృష్టిలో ఉంచుకొని ఎప్పటిలాగే పప్పుశనగను ఇవ్వాలని కోరారు. అనంతరం ఏఓ అన్వేష్‌కు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పెద్దయ్య, పెద్దకొండయ్య పాల్గొన్నారు.

నిందితుల కోసం ముమ్మర గాలింపు

యల్లనూరు : మండలంలో మూడు రోజుల క్రితం మండల సీపీఎం నాయకుడు రామేశ్వరయ్య హత్య కేసులో నిందితుల కోసం ముమ్మరంగా గాలింపు చర్యలు చేపడుతున్నట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. మూడు బృందాలుగా ఏర్పడి తమ సిబ్బంది కల్లూరు, తిమ్మంపల్లి, దంతలపల్లి, చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలిస్తున్నారన్నారు. త్వరలోనే నిందితులను పట్టుకుంటామన్నారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

పుట్లూరు : మండలంలోని పశువులకు సోమవారం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారి శివసాగర్‌రెడ్డి తెలిపారు. బాలాపురంలో 80, నాయకునిపల్లిలో 60 పశువులకు వేశామన్నారు. మంగళవారం వెంగన్నపల్లి, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో టీకాలు వేస్తామన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది రమేష్‌బాబు, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్

పుట్లూరు : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఉన్నతాధికారులు మండలంలోని మరుగుదొడ్ల నిర్మాణాలపై స్థానిక అధికారులతో చర్చించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పుల్లన్న, ఎంపీడీఓ నెహయ్య, ఏపీఓ గంగరాజు, ఆర్‌డబ్ల్యుఎస్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఘనంగా వినాయకుల నిమజ్జనం

నార్పల: మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద, కొత్తబస్టాండ్, ఉయ్యాలకుంట కాలనీల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాలను సోమవారం నిమజ్జనం చేశారు. నాలుగు రోజులపాటూ విగ్రహాలకు పూజలు చేసి గ్రామ పొలిమేర్లలోని కుంటలు, వంకల్లో నిమజ్జనం చేశారు.

ప్రత్యామ్నాయ విత్తనాల కోసం బారులుతీరిన అన్నదాతలు

శింగనమల: ప్రత్యామ్నాయ విత్తనాల కోసం స్థానిక వ్యవసాయ కార్యాలయానికి సోమవారం రైతులు భారీగా తరలివచ్చారు. సర్వర్ సమస్యతో 20 నుంచి 30 మంది రైతులకు పంపిణీ చేయగానే ఉదయం 11 నుంచి 12 గంటల వరకూ సర్వర్ సమస్యతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సాయంత్రం వరకు రైతులు అక్కడే ఉండి అలసంద, ఉలవలు, జొన్నతోపాటూ ఇతర విత్తనాలు తీసుకెళ్లినట్లు ఏఓ సత్యనారాయణ, ఏఈఓ శైలజ, ఎంపీఈఓ తెలిపారు.

గార్లదిన్నెలో : రైతులకు ప్రభుత్వం ఉచితంగా ప్రత్యామ్నాయ విత్తనాలను అందిస్తోందని వ్యవసాయాధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. సోమావారం మండలంలోని యర్రగుంట్ల, పెనకచెర్ల గ్రామాల రైతులకు విత్తనాలు అందించామన్నారు. 400 మంది రైతులకు 150 క్వింటాళ్లు పంపిణీ చేశామన్నారు.

నేడు రెండు గ్రామాల్లో : ప్రభుత్వం ఉచితంగా రైతులకు అందచేసే ప్రత్యామ్నాయ విత్తనాలు మంగళవారం ఓబుళాపురం, జంబులదిన్నె గ్రామాలకు పంపిణీ చేస్తున్నట్లు వ్యవసాయ అధికారి శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ ప్రత్యామ్నాయ విత్తనాలు కావాల్సిన రైతులు మిగులు భూమి ఉన్నట్లు, విత్తనాలను సద్వినియోగం చేసుకుంటామని ధ్రువీకరణ పత్రం తీసుకురాలన్నారు.

యల్లనూరులో : మండలంలో వందశాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాలు అందిస్తున్నట్లు ఏఓ ఆంజనేయులు తెలిపారు. కందులు, జొన్నలు, పెసలు, కొర్రలు వంటి విత్తనాలను విత్తుకోవాలని రైతులకు సూచించారు.



శింగనమల, గార్లదిన్నెలో విత్తనాల కోసం వేచి ఉన్న రైతులు

రుణాలకు ఇంటర్వ్యూలు

నార్పల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం ఎంపీడీఓ జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీసీ, కాపు, మైనార్టీ, ఎస్సీ రుణాలకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. గూగూడు, సిండికేట్ బ్యాంక్, చియ్యేడు, కార్పొరేషన్ బ్యాంకు పరిధిలోని 286 మందికి ఇంటర్వ్యూలు చేశారు. మంగళవారం నార్పల స్టేట్‌బ్యాంక్ పరిధిలోని లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల అరుణ, ఈఓఆర్డీ సాల్మన్, ఆయా బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.

యల్లనూరులో : మండలంలో 2017-18 సంవత్సరానికి గాను సబ్సిడీ రుణాల కోసం 30వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యాదవేంద్ర తెలిపారు. ఉదయం 10.30నుంచి 11గంటల వరకు వెన్నపూసపల్లి ఆంధ్రాభ్యాంకు, 12.30 నుంచి 1 గంట వరకు యల్లనూరు ఆంధ్రాబ్యాంకు, 2.30 నుంచి 3.30 గంటల వరకు తిమ్మంపల్లి ఆంధ్రప్రగతి బ్యాంకు పరిధిలోని వారికి ఇంటర్వ్యూలు ఉంటాయన్నారు. అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్న రసీదులను తీసుకొని రావాలన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

శింగనమల: జిల్లా వ్యాప్తంగా ఉన్న మధ్యాహ్న భోజన కార్మికల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలరంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం మీకోసం కార్యక్రమంలో కార్మిక సమస్యలపై అధికారులకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో వరలక్ష్మి, అంకన్న, శివకోటిరెడ్డి, జే వరలక్ష్మి, నాగరాజు, పెద్దన్న పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

నార్పల: మండల కేంద్రంలోని నార్పల క్రాసింగ్ వద్ద సోమవారం ఎస్ఐ రాంప్రసాద్ వాహనాలు తనిఖీ చేశారు. తనిఖీల్లో 23 ద్విచక్ర వాహనాలు, అధిక లోడుతోవస్తున్న మూడు ఆటోలకు రూ.8,600 జరిమానా విధించామన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐలు రామచంద్రారెడ్డి, ప్రవీణ్ పాల్గొన్నారు.